UNIVERSAL
LIBRARY
OU_204986
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T·81/Sh57D Accession No. G.T.56

Author

Title ధర్మపుండరీకము

This book should be returned on or before the date last marked below.

ధర్మఖండము

ఈదులపల్లి భవానీశంకరేంద్ర

ప్రణీతపద్యకావ్యము



శ్రీపీఠికాపురసంస్థానాధీశ్వరుల యాజ్ఞ ననుసరించి

విమర్శాదర్శక

నడకుదుటి వీరరాజకవిగారిచే

బరిష్కరింపఁబడి

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాశాలయందు

ముద్రింపఁబడినది.

1931.

శ్రీదేవాయ నమః

ఉపోద్ఘాతము

కవితాకన్యక విహరించుసుందరోద్యానమునందు పరిఢవిల్లురమ్యతరశ్రేణులు మూఁడు. ఒకటి ధర్మపరిసంగ రంగస్థలాభిశోభితము; వేఱొకటి చారిత్రవిశేషసురద్రుమోపరంజితము; నానావిధపరికృతివిషయమృదులతావిరాజిత మింకొకటి. ఈమూఁడుశ్రేణులును నానందప్రదములును, విజ్ఞానసంధాయకములును, నిసర్గమనోహరములు నై పరస్పరసంబంధము గలిగి విలసిల్లుచుండును. ఈశ్రేణీత్రయములో మొదటిదానియందాకన్యక సంచారముసేయునప్పుడు, భక్తి నీతి వైరాగ్యాదులెల్ల దివ్యమూర్తులం దాల్చి, ప్రీతిమెయి నామెకు స్వాగతమిచ్చి, యనేకప్రస్తావములతో నాయారంగస్థలంబుల నామెతో నర్తించుచుఁ గాలక్షేప మొనర్చుచునుండును; రెండవదానియందామె విహరించునప్పుడు, చరిత్రవిశేషంబు లన్నియు స్థిరతరవృత్తాకృతులను ధరియించి, తదీయామృతసేచనదోహదక్రియలచే శాఖోపశాఖాసంశోభితంబు లై, పుష్పఫలసంపత్సమృద్ధంబు లై వినమ్రిభావముతో విరాజిల్లుచుండును; ఇఁక నాసుందరి మూఁడవవీథిని వాహ్యాళి యొనర్చునప్పుడు, నానారసభావలతాసమలంకృత యగుప్రకృతిదేవి, మందహాసాంచితసుందరవదనార

విందముతో, విస్ఫురద్విశాలనేత్రేందీవరంబులతో, పాటలాభి శోభితగండఫలకంబులతో, రోమహర్షణాభిరామగాత్రయష్టితో నామెకుఁ బ్రత్యుత్థాన మొసగి, మృణాళసుకుమారము లైన బాహువల్లికల నామెను గౌఁగిటం జేర్చి, యామెతో యథేష్ట విహారంబులు సలుపుచుండును. మఱియు సీమాఁడువీథుల యందును నొకదానినుండి వేఱొకదానిలోనికిఁ బోవుటకు నడుమ నడుమ విశాలమార్గము లనేకము లేర్పడియుండును. అక్కన్య కామణి విలాసవిభూషితయై యొకవీథినుండి వేఱొకవీథికిఁ బోయి విహరించుచుండును. ఒక్కొక్కప్పు డానందాతిరేకంబున నామె యమ్మాఁడువీథులయందును స్వేచ్ఛమెఁ జెఱలాడు చుండును. అట్టివేళలయందే నానావిధధర్మపరిపాదకంబు లగు పురాణేతిహాసాదు లావిర్భవించుచుండును.

మనపురాణేతిహాసములప్రప్రథమజన్మస్థాన మార్యావర్త దేశము. అక్కాలమున నద్దేశమును గీర్వాణభాషాయోష పరిపాలించుచుండెను. కాలక్రమమున నామె భారతవర్ష మంత యుఁ దనయేలుబడికిఁ దెచ్చుకొని తుదకుఁ జక్రవర్తిని యయ్యెను! దేశభాషాసీమంతిను లెల్లరు నామెకు సామంతపు రాణు లైరి. దేశమునం దంతట నామెయధికారమే చెల్లు చుండుటచేఁ బురాణాదిగ్రంథము లెల్లయెడలఁ బ్రచారము సేయుచుండెను. ఒక్కయధికారమే యెల్లకాల మొక్కదేశముననే సాగుచుండుట ప్రకృతిలక్షణము గాదు. దానంజేసి కాలము

క్రమించినకొలఁది గీర్వాణవాణిపలుకుబడి తగ్గిపోయెను. సామంత రాజ్ఞీమణులు మేలుకొని తల లెత్తిరి. ఇప్పుడు వారికిఁ బురాణ విజ్ఞాన మావశ్యక మయ్యెను. ఐననేమి ? అది జనసామాన్య మునకు దురవగాహమైన సంస్కృతభాషయందు సంఘటిత మై యుండెను. దానఁజేసి, యీయీయేలికలప్రోత్సాహాతిరేకంబున దేశభాషాకవులు తమతమభాషలలోనికి నాయాపురాణాది గ్రంథములను బరివర్తించుకొనిరి. అట్లే మనయాంధ్రమహా కవులును దత్తత్పురాణవిజ్ఞానము నాంధ్రలోకమునకు విశదము సేయుపొంకు వానిని దెలుఁగుబాసలోనికిఁ దెచ్చి తాము గృతార్థు లగుటయేకాక తమవారి నందఱను జరితార్థులను గావించిరి. ఈరీతిని భారత, భాగవత, రామాయణములేకాక, మత్స్యకూర్మాదులును, శైవ వైష్ణవాదులును నగుపురాణములు ను దెలుఁగులోనికిఁ వచ్చి, యాంధ్రులకుఁ గరతలామలకము లై సుజ్ఞానపదము లైనవి.

వ్యాసమహర్షిప్రణీతము లని చెప్పంబడుపురాణము లన్నిటిలో స్కాందపురాణము మిగుల గొప్పది. దానియం దేఁబదిఖండములు గల పందురు. వానిలో భీమఖండము, కాశీఖండము, శివరహస్యఖండము, నాగరఖండము మొదలగు కొన్నిఖండములు శ్రీనాథాదిమహాకవులచేఁ దెలుఁగింపఁబడి యాంధ్రదేశమున వ్యాప్తిని గాంచినవి. అట్టిఖండములలో మతియొక్కటి యగునీ

ధర్మఖండము

అనుమాసవధర్మప్రబోధకం బగు మేలిభాగమును దరువాతి పాఠకవులలో నొక్కఁడగు

ఈడులపల్లి భవానీశకవి

అనునాఱువేలనియోగిచంద్రుఁడు తెలుఁగులోనికిఁ దెచ్చెను. ఈతఁడు భారద్వాజగోత్రపవిత్రుఁడు; నరసామాత్యపౌత్రుఁడు; శంకరమంత్రిపుత్రుఁడు. ఈతనితల్లి అచ్చమాంబ. ఇమ్మహాకవీంద్రునియిష్టదైవము, 'అమృతలింగ' మని చేర్కొనఁబడు శ్రీశైలమల్లికార్జునదేవుఁడు. ఒకానొకశనిత్రయోదశినాఁ డీతఁడుపవసించి, పార్థివలింగపూజాదికము నెఱవేర్చుకొని విశ్రమించి యుండఁగా, ఆనాఁటినిశీథవేళ నీతనిస్వప్నమున నమ్మహాదేవుఁడు సాక్షాత్కరించి, సమస్తధర్మప్రతిపాదకం బగు ధర్మఖండము నాంధ్రీకరించి తనపేరఁ గృతియ మ్మని యానతీయఁగా, నాతఁడవ్విషయమును దనవిద్యాగురు వగు దిట్టకవి వేంకటరాయకవి సింహునకు విన్నవించి, యాతనియాదేశమున నీగ్రంథరాజమును శ్రీశైలనాథునకుఁ గృతిగ నొసగి, తాను కృతార్థుఁ డై యాంధ్రలోకమును ధన్యమును గావించెను.

ఈభవానీశకవి యెచ్చటివాఁడో, యీతనిచరిత్రమేమో యెంతగాఁ బ్రయత్నించినను నెఱుంగరాలేదు. వీరేశలింగము

పంతులవారికవిచరిత్రమం దైన నీతనింగూర్చిన విశేషవిషయము లెవ్వియు వ్రాయఁబడియుండలేదు. సాధారణముగా నింటిపేరులు గ్రామనామములనుబట్టి యుండును గావున నీ ‘ఈఁదులపల్లి’ యెచ్చటిదో యని విచారింపఁగా, నీపేరు గలగ్రామ మిప్పు డెచ్చటను గానరాలేదు. కాని ‘ఈఁదుల’ యను నక్షరత్రయము మొదటఁ గలగ్రామములు పెక్కులు గానవచ్చెను :—

(1) ఈఁదులపాలెము (గుంటూరు)
(2) ఈఁదులకుంట (ఏలూరు)
(3) ఈఁదులగూడెము (నూజీవీడు)
(4) ఈఁదులఖండిక (నెల్లూరు)
(5) ఈఁదులకోట } (ఎల్లపరము)
(6) ఈఁదులపలస }
(7) ఈఁదులమద్దాలి (గుడివాడ)
(8) ఈఁదులపలస (శ్రీకాకుళము)

ఈపైని జెప్పఁబడినవి గాక,

(9) ఈఁదుపల్లె (రేపల్లెతాలూకా)
(10) ఈఁదురాపల్లె (తెక్కలి)
(11) ఓదులపల్లె (కదిరి)
(12) ఈఁదరపల్లె(అమలాపురము)

అనుగ్రామములును గనఁబడుచున్నవి. వీనిలో 9 వ సంఖ్య గల ‘ఈఁదుపల్లె’ యే పూర్వము ‘ఈఁదులపల్లె’ యై యుండును. గోదావరీమండలములోనియూర్వేలవారు సామాన్యముగ గుంటూరు, నెల్లూరు మొదలగుమండలములనుండి వలస వచ్చినవారే కావున నీ ‘ఈఁదులపల్లి’ వారును నట్లు వచ్చిన వారే యై యుందురు. కాకినాడసమీపమున నడకుదురుంబోలె*

* నడుకుదురు గుంటూరుమండలములోనిది. అక్కడనుండివచ్చిన నడుకుదురుటివారే హిమ్మట నడకుదురుటివా రైనారు. కాకినాడసమీపమున నున్న ‘నడకుదురు’ గ్రామమున కానామము వారివలననే వచ్చినది.

అమలాపురముసమీపమున ' ఈఁదులపల్లె ' యు, కాలక్రమ
మున నిక్కవిపూర్వులపేర నిర్మింపఁబడియుండును. అదియే
యిక్కాలమున ' ఈఁదరపల్లి ' గా మాఱినది గావలయును.
భవానీశకవి యీ యీఁదరపల్లినివాసుఁడే యై యుండెననుట
కుఁ గొన్ని హేతువులును గానవచ్చుచున్నవి. ఎవ్వియన,

(1) ' ఈఁదరపల్లె ' కరణములయింటిపేరు ' ఈఁదర
పల్లె ' వారు. వారిగోత్రమును, మనకవిగోత్రమును నొక్కటియె.

(2) కవిమంత్రగురువు ఇవుటూరి సాంబయ్యగారు. ఇవ
టూరివా రమలాపురముతాలూకాలోఁ బెక్కురు గలరు.

(3) ఇక్కవివిద్యాగురువు దిట్టకవి వేంకటరాయకవి.
ఈవేంకటరాయకవితండ్రి యైనవెఱుతురుఁబల్లి విశ్వనాథకవి
పెద్దాపురసంస్థానాధీశ్వరుఁ డైనవత్సవాయ పెద(ముసలి) తిమ్మ
రాజుగారికిఁ దనశేషధర్మకావ్యము నంకితమొనర్చెను. మఱియు
నాతనిసోదరి పేరమాంబ యప్పటిపెద్దాపురసంస్థానమంత్రి యైన
యేనుఁగు గుర్వరాజు (ఏనుఁగులక్ష్మణకవికిఁ బ్రపితామహుఁడు)
భార్య. ఈహేతువులంబట్టి దిట్టకవివారు గోదావరిమండలము
లోనివారే. మఱియుఁ బైతిమ్మరాజపర్యభువు దాక్షారామ
భీమేశ్వరస్వామిని సందర్శింపవచ్చినప్పు డాతనిమంత్రి యగు
గురువపర్యధాని, (తనబావమఱఁదియైన) విశ్వనాథకవిపర్యజ్ఞావిశే
షాదులనుగూర్చి తనపర్యభువునకు విన్నవింపఁగా, రా జాతనిని
బిలిపించినట్లు శేషధర్మకావ్యమునఁ గలదు. కావున విశ్వనాథ

కవి దాక్షారామ, తత్వాంతర్గామినివాసి యై యుండును. ఆతనినందనుఁడు వేంకటాద్రికవియు(కవిగురువు) నచ్చటివాఁడే. (వెణుతురుఁబల్లివారే బిరుదనామముచే దిట్టకవివారైనారు!) దిట్టకవివారు అమలాపురముతాలూకాలో 'దిట్టము'గా నున్నారు.

(4) శ్రీపీఠికాపురసంస్థానాధీశు లైన శ్రీరావు మాధవ రాయనింగారికిఁ దనవాసవదత్తాపరిణయమును గృతిగా నొసగిన వక్కలంక వీరభద్రకవియు, మనభవానీశకవియు సహాధ్యాయులు. వీరభద్రకవి, అమలాపురముతాలూకాలోని 'పుల్లేటికుర్రు' గ్రామనివాసి యైన *దెందులూరి (అయ్యగారి) లింగనారాధ్యునికిఁ గొంతకాలము శిష్యుఁడై యున్నహేతువునఁ దత్సహాధ్యాయి యైన భవానీశకవియుఁ దత్వాంతమువాఁడగుట నిశ్చయము.

పైవిషయములు, ఏనుఁగు లక్ష్మణకవి జాహ్నవీమాహాత్మ్యములోని యీకొంది సీసపాదములనుబట్టి తెలియవచ్చును.

"సీ. మత్పితామహుమేనమామ వెణ్తురుఁబల్లి
విశ్వనాథకవీంద్రు విపులయశుని

---

* ఈలింగనారాధ్యుఁడు మన్మాతామహునికిఁ బ్రపితామహుఁడు. కూ. తిమ్మకవికి మాహేశ్వరమంత్రగురువు. ఈయనకుఁ బలువురు శిష్యులుండెడివారఁట. వా రాయనను 'అయ్యగారు, అయ్యగారు' అని స్వయహారిందిచుపచ్చటచే నాయన తరువాతివారు అయ్యగారివా రైనారు.

నతనితపఃఫలం బనఁగ జన్మించిన
విద్యావిశారదు వేంకటాద్రి
నతనిమేనల్లునిఁ గృతికర్త వక్కలం
కాన్వయ వీరభద్రార్యవర్యుఁ
దత్సహాధ్యాయి నుత్తమశీలు నీందుల
పలి భవానీపతిప్రౌఢకవిని,''

పై హేతువుల నన్నిటినిబట్టి భవానీశకవి, తూర్పు గోదావరీమండలములోని ' అమలాపురము' సమీపముననుండి ' ఈఁదరపల్లి' యని యిప్పుడు చెప్పఁబడుచున్న ' ఈఁదులపల్లి' నివాసియే యని నిర్ధారణ మగుచున్నది.

మఱియు, భవానీశకవీంద్రుని విద్యాగురు వగు

దిట్టకవి వేంకటరాయకవి

నిగూర్చి యించుక పరిశంసించుట యప్రస్తుతము గాదు. ఈ వేంకటరాయకవి యత్యంతసమర్థుఁడైన విద్వత్కవి యైనట్లు భవానీశకవి, వక్కలంక వీరభద్రకవి, ఏనుఁగు లక్ష్మణకవి మొదలగువారు మిక్కిలిగఁ బొగడియున్నారు. కాని యీతఁడు రచించినగ్రంథము లెవ్వియో తెలియరావు. కావుననే వీరేశలింగముపంతులుగారి కవిచరిత్రమున నాంధ్రకవులపట్టికయం దీతనినామము చేర్పఁబడలేదు. అయిన నీతఁ డేదో లక్షణగ్రంథమును రచియించినట్లుమాత్రము కూచిమంచి తిమ్మకవి

సార్వభౌముఁడు తనసర్వలక్షణసారసంగ్రహము శకటశేఫప్రకరణమున నిట్లు వ్రాసియున్నాఁడు :—

"ఆ. పదము మొదల నిడుదఁ దుదిఁ దద్భవంబుల
శేఫగాని శకటశేఫ గాదు
నిక్క— మనుచు నుగుణనిధి దిట్టకవి వేంక
టార్యవరుఁడు వలికె... ..."

ఇఁక నివ్విషయముల నటుండనిచ్చి

కవికాలము

నుగూర్చి కొంత విచారించెదను. ఆంధ్రకవులచరిత్రము మూఁడవభాగమున 'ఈదులవల్లిభవానీశకవి' నిగుఱించి యిట్లు వ్రాయఁబడియున్నది :—

"ఇతఁడు క్రీ. శ. పదునెనిమిదవశతాబ్దారంభమునుండి 1750 వ సంవత్సరపర్యంతమువఱకు జీవించియుండును."

ఈయభిప్రాయముతోనేకాఁబోలు, వీరేశలింగముపంతులుగారు, కూచిమంచి తిమ్మకవి కి ముందే చేర్పఁబడవలసిన యిక్క—విని, ఆతనితరువాతఁ బదునలువురుకవులను జెప్పిన పిమ్మటఁ జేర్చియున్నారు. వీరికాలనిర్ణయమున నొకింతపొర పాటు గానవచ్చుచున్నది. ఎట్లన,

భవానీశకవి విద్వాంసుఁడైన దిట్టకవి వేంకటాద్రితండ్రి యగు విశ్వనాథకవి తనశేషధర్మకావ్యమును క్రీ.శ. 1550 సం.

మొదలుగ 1607 సంవత్సరమువఱకు రాజ్యముచేసిన వత్సనాయ
పెద తిమ్మరాజుగారికిఁ గృతిగా నిచ్చియున్నాఁడు. ఈరాజు
పరిపాలనకాలము స్థానికచరిత్రమునందును, దానినిబట్టి కవుల
చరిత్రమునందును పేరితినే యుదాహరింపఁబడియున్నది. దీనిం
బట్టి విశ్వనాథకవి, క్రీ.శ. 1600-1605 సంవత్సరములనడుమ
శేషధర్మకావ్యము నారాజునకుఁ గృతిగా నిచ్చియుండును.
ఆనాఁటికిఁ బూర్వమే, " శ్రీరామవిజయయక్షగానము, గౌరీ
వివాహద్విపదకృతి, నిర్దోష్యహరిశ్చంద్రచరిత్ర, సంస్కృత
పారిజాతాపహరణకావ్యము " మొదలగు పౌఢగ్రంథములను
రచియించియుండిన యవిశ్వనాథకవికి శేషధర్మరచనమునాఁటికి
ముప్పదియేండ్ల పాయమైన నుండియుండవలయును. కావున
విశ్వనాథకవిజననము క్రీ. శ. 1570 సం. పాంతమున నై
యుండు నని యూహింపవచ్చును. మనకవిగురువైన వేంకటాద్రి,
విశ్వనాథకవికి నేఁబదియేండ్లపాయమునఁ బుట్టియుండు నను
కొన్నను నాతఁడు క్రీ.శ. 1620 ప్రాంతమునఁ బుట్టియుండవలయు
ను. మఱియు, సుప్రసిద్ధుఁడైన వక్కలంక వీరభద్రకవి, యీ
వేంకటాద్రికి మేనయల్లుఁడు. వీరభద్రకవితల్లి జగ్గమాంబ,
వేంకటాద్రికవికిఁ గడగొట్టుచెల్లె లై యుండు నని భావించుచో
నామె 1630సం.పాంతమున, ననఁగా, విశ్వనాథకవికి నఱువది
యేండ్లవయస్సున నైనఁ బుట్టియుండును. అట్లయినచో వీరభద్ర
కవి యామెకు ముప్పదవయేఁట ననఁగా, క్రీ.శ. 1660 వ సం.

పూర్వభాగమునఁ బుట్టియుండు ననియు, నాతనిసహాధ్యాయి, 'నెచ్చెలి'యు నగు మనభవానీశకవియు దాదాపుగా నాకాల మునకే జన్మించి యుండు ననియుఁ జెప్పుట సత్యదూరము గానేరదు.

ఇదియునుంగాక, క్రీ.శ. 1679 సం. మొదలుకొని 1704 సం.నఱకును శ్రీపీఠికాపురసంస్థానమును బరిపాలించిన శ్రీరావు రామచంద్రమాధవరాయపరిభువర్యునకు వక్కలంక వీరభద్రకవి తన వాసవదత్తాపరిణయమును గృతిగ నిచ్చియున్నాఁడు. ఆంధ్ర గీర్వాణభాషలయందు సునిశితపాండిత్యమును సంపాదించి వాసవదత్త వంటి పూర్ణశ్లేషకావ్యమును దెలుఁగించినవీరభద్ర కవి కానాఁటికి నలువదియేండ్లయిన నుండియుండును. అట్టిచో నాతనిజననమును క్రీ.శ. 1660 సం. పూర్వమే యగును.

పైహేతువులనుబట్టి భవానీశవీరభద్రకవు లిద్దఱును, కూచిమంచి తిమ్మకవికంటె 25-30 సంవత్సరములు పెద్దవా రైనట్లు నిశ్చయ మగుచున్నది. మఱియు, నేనుఁగులక్ష్మణకవి, తనజాహ్నవీమాహాత్మ్యమునందు, గవిస్తుతిసందర్భమున *దిట్ట కవి విశ్వనాథుని, వేంకటాద్రిని, వక్కలంక వీరభద్రకవిని, ఈదులపల్లి భవానీశకవిని గీర్తించిన పిమ్మట నాపద్యమునకే,

---

* ఇంతకుము న్నీపీఠికయందే యుదాహరింపఁబడియున్న "మత్పి తామహుఁ" అను సీసపద్యపాదములను జూడుఁడు.

"వర్తమానకవీశ్వరపదునిఁ గూర్చి
మంచి తిమ్మకవీంద్రుని మదిఁ దలంచి."

అని తిమ్మకవిని వర్తమానకవీశ్వరుఁడు గాఁ బొగడియుండుటయుఁ బైకాలనిర్ణయహేతువులకుఁ దోఁడుపడుచు చున్నది. కాన భవానీశకవి క్రీ.శ. 1660 సం. పాంతమునఁ బుట్టి పదునెనిమిదవశతాబ్దిపారంభమునాఁటికే పౌఢకవియై ధర్మఖండమును రచియించి యుండు నని చెప్పవచ్చును.

ధర్మఖండము

ఈగ్రంథములోని ప్రధానమైన యితివృత్తము వాల్మీకి మహర్షి చరిత్రము. శౌనకాదిమహర్షు లొకప్పుడు సూతమహర్షిని గనుంగొని 'రామదేవుని' నామమునుగూర్చి తెలుపఁ గోరిరి. సూతుండును వారిసంప్రశ్నము నెంతయు నభినందించుచు, నానందపరవశుండై, రామనామమాహాత్మ్యమును బెక్కుభంగుల నభివర్ణించి, తొల్లి కూర్చురుఁడైనకిరాతుఁ డొకడు రామమంత్రమును వ్యత్యస్తముగ జపియించియు వాల్మీకి నాఁ బ్రసిద్ధివహియించి మోక్షసామ్రాజ్యమును జూఱకొనె నని తెలుపఁగా, నమ్మునీందు్ర లవ్వామలూనూద్భవుని యద్భుత చరిత్రము నెఱుంగింప నక్కథకునిఁ గోరిరి. అవ్వాల్మీకికథయే పరిజ్ఞానముగా నీగ్రంథమున నీతి, భక్తి, ధర్మ ప్రతిపాదకంబు

లగు నుపకథలనేకములు ప్రస్తావింపఁబడినవి. ఆయుపకథలలోఁ గొన్నిటియందు శివకేశవాభేదనిరూపణము మిక్కిలి గాఢముగ ను, యుక్తియుక్తముగను గావింపఁబడినది. మఱియు శివునిఁ గాని, విష్ణునిఁగాని నిందించుట మహాపాపహేతు వని చెప్పఁ బడినది. నిజమే. ఏనామముతో నున్నను లక్ష్యభూతుఁ డాజగత్కర్తయే కాదా ? కావుననే,

" పరివాదాస్పద వాదమోద మదిరాపానంబుచే మత్తులై
హరిమేలంచు హరుండు మేలనుచు నాహా! కొందఱీపొందెఱుం,గరు..."

అని సర్వజ్ఞకవియు, నుత్తరహరివంశమునఁ దనవిచారమును దెల్పియున్నాఁడు.

పైవిషయమేకాక యీగ్రంథమునఁ బ్రస్తావవశమున స్వర్గనరకలోకములు, వానిలోనిసుఖదుఃఖములు యథోచితముగ నభివర్ణింపఁబడినవి. అందు పాపానుభవముతోఁగూడిన నరక వర్ణనము మిగుల భయంకరమై, మానవహృదయమును బాప కార్యములపొంతకుఁ బోనీయనంతటిసామర్థ్యముగలదై యొప్పు చున్నది. అట్లే స్వర్గలోకవర్ణనమును, ఆయాసౌఖ్యముల ననుభ వించుటకై మానవులమానసము లుట్టూట లూరునట్లొనరించు చు, వారిని బుణ్యకార్యాభిముఖులను జేయుటకుఁ జాలినదియై, తనరారుచున్నది.

ఇట్లే సందర్భమునసరించి పతివ్రతామాహాత్మ్యము, మార్కండేయహృదయనైర్మల్యపరిశోధనవైచిత్ర్యము, దాక్షా

రామ పీఠికాపుర క్షేత్ర మహిమాద్యభివర్ణనము, దూర్వాసో మహాముసీంద్రవిచిత్రచర్యాకథనము, ప్రహ్లాదగర్వనిర్వాపణకథ, భగవద్గీతాపఠనపరిభావాభివర్ణనము, ఇంకను భారత, భాగవత, రామాయణాదులలోని కథ లనేకములును నాయూహోటులఁ జెప్పంబడినవి. ఈరీతినే పురాణము లన్నిట నీతి, భక్తి, ధర్మ, చారిత్రికవిజ్ఞానపరిబోధకంబు లగు కథలు జనసామాన్యమునకు మరల మరల జ్ఞప్తికిఁ దెచ్చుపొంకె నొకదానిలోనివి వేఱొక దానియందు దఱచుగ వాడియఁబడుచుండును.

ఈగ్రంథములోని యొక్కొక్కకథయందును నీతివిశేషమో, భక్తివిశేషమో, లేక వానినిమ్మేళనవిశేషమో చెప్పఁబడుచు నుండుటయ కాక యనేకధర్మములు సందర్భానుసారముగాఁ బొప్పింపఁబడిగ్రంథనామమును సార్థక మొనర్చుచున్నవి. ఇంతియకాక, యీకావ్యము ధర్మఖండము గావునను, ధర్మపరిబోధమే దీనియందు ముఖ్యలక్ష్యముగా నుద్దేశింపఁబడియుండుటచేతను నాయాయితిహాసములయం దొక్కొక్కచోట నాయాపాత్రములచే ధర్మపరిసంగముచేయించుటకు గ్రంథకర్తయవకాశమును గల్పించుకొన్నాఁడు. మఱియు నీపుస్తకమునఁ జెప్పఁబడిన వైదికధర్మములు విధులును, పౌరాణికధర్మములు యుక్తములును, సాంస్మికధర్మములు తాత్కాలికములును నైనట్లు గన్పట్టుచున్నవి. వీనిం దెలుపునితిహాసములును దదనుగుణముగానే యున్నవి. మొత్తముమీఁద నిక్కొక్క మంతయు

భక్తి, నీతి, వైరాగ్యాదివిశేషములచే నుత్సాహజనకముగానే యున్నది. ఇందు చెప్పఁబడిన యుపకథ లన్నిటికిని మూల మైనది

వాల్మీకిచరిత్రము.

మహాపురుషులజీవితములు మానవలోకమునకు మణి మయాదర్శములు. వారిచరిత్రములు నిరంతరపఠనీయములు. వారిపర్తనము లవశ్యానుసరణీయములు. అట్టిమహాత్ములు జగదుపకారార్థ మప్పుడప్పు డవతరించుచుందురు. వారిలోఁ గొందఱు మహానుభావత్వము బాల్యమునుండియు సువ్యక్త మగుచుఁ దుదకు మహోన్నతస్థితికి వచ్చి పరికాశవంతమై లోక మును రంజింపఁజేయును. పర్హ్లాదాదు లీతరగతిలోనివారు. కొందఱు చిన్నతనంబున నుత్తమపురుషలక్షణములను స్ఫురింపఁ జేసియు, యౌవనదశయందు భర్ష్టులై, తుదకుఁ బూర్వవాస నచే నుత్తమోత్తమత్వమును గానుపింతురు. విపరీతాశయు లాదు లీజాతిలోనివారు. మఱికొందఱు పిన్నబనాఁటనుండియు దుష్టత్వ మేర్పడ నానావిధపాపకర్మముల నొనర్చుచువచ్చి, తుదకుఁ బుణ్యవశంబున మహాపురుషత్వమును గాంచి యాచం ద్రార్కం బగు యశంబును గాంతురు. వాల్మీకిమహర్షాదు లీతెగకుఁ జేరినవారు.

వాల్మీకునియుత్పత్తిం గూర్చి రెండుమతములు గలవు.

ఆందొకటి—ఆతఁడు త్తమబ్రాహ్మణసంశమునకుఁ జెందినవాఁ
డనియు, యూవనదశయందు కిరాతవనితాలోలుఁడై, క్రూరుఁడై
పిమ్మట సాధుపురుషసందర్శనాదులచే మహాపురుషుఁ డయ్యె
ననియుఁ జెప్పుచున్నది. వాసిష్ఠరామాయణము, భక్తవిజ
యము మొదలగునవి యీమతమును దెల్పునవి. రెండవది—
ఈతఁడు క్రూరకిరాతకులసంజాతుఁ డనియు, దరువాత సప్త
మహర్షి సందర్శన సంభాషణ సదుపదేశాదులచే మహానుభావ
త్వముఁ గాంచె ననియుఁ దెలుపుచున్నది. ధర్మఖండము, రఘు
నాథభూపాలునివాల్మీకిచరిత్రము మొదలగునవి యీమతము
లోనివి. కొన్ని హేతువులనుబట్టి యీమొదటిపక్షమును, కొన్ని
యుపపత్తులనుబట్టి యీ రెండవపక్షమును బోషింపఁబడునవియే.
వీనిపూర్వపక్షసిద్ధాంతములను బ్రస్తుతము నిలిపియుంచి, పుళిం
దాన్వయసంభూతుఁడుగాఁ జెప్పఁబడిన యీగ్రంథములోని
వాల్మీకిచారిత్ర మెట్లు నిర్వహింపఁబడినదో యిచ్చట సంగ్ర
హించుచున్నాను.

తొల్లి యొకప్పుడు సప్తమహర్షులు హిమగిరికి నరుగు
చుండఁ, దత్సమీపపక్కణాధిపతియు, నంతకప్రతిమూఁడును,
ధనుర్బాణాదిభయంకరసాధనహస్తుండును నగుకిరాతుఁ డొకఁడు
, పొడలమఱుగున నిలిచి ' పొంచిపొంచి చూచుచు వారిని
గొల్లపెట్టుతలంపున నొక్కఁ డాఁటునఁ బిడుగువలె వారియెదుటఁ
బడియెను. ఆకస్మికముగ సంభవించిన యట్టివిపత్సమయమున

నమ్మహార్షులు తమపూజోపకరణాదులను జేరువ నున్న పొదల మాటునఁ బొఁ దై వెచుటయు, మేనులఁ జెమ్మటలు గ్రిమ్మ భీతి ల్లుటయు మానవసామాన్య మైన వారికళవళపాటును బ్రిదర్శిం చుచున్నను, నొక్కయడు గైనఁ గదల్పక, సకుశములై నిగ్మల ములై న తమహస్తాబ్జములను బై కెత్తి, మృదుమధురసంభా షణము సల్పి, సదుపదేశముచే వానిని దుష్కృత్యములనుండి మరలింపఁ బ్రియత్నించుట వారి తపోధనసంపన్నతను, మనో నైర్మల్యమును, ప్రతిభాతిశయమును, ఆత్మవిశ్వాసమును సూచించుచున్నది. సామాన్యముగా నెట్టిదుశ్చార్యనిమ్నతయు మునం దైనను పుణ్యపాపనిరూపణజ్ఞాన మిముడుకొనియే యుం డును. కాని స్వార్థపరత్వము వానిని ధర్మమార్గమునుండి తాత్కాలికసుఖమార్గమునకు మరలించుచుండును. దానంజేసి సుఖలోలుఁ డగు మానవుం డేదియో యొకసమాధానమును గల్పించుకొని దుష్కార్యముల నొనరించుచుండును. ఈపు ళిందుఁ డట్టివాఁడుగానే కన్పట్టును. కావుననే యాతఁడు, వారి యుపదేశవాక్యములు తనమానసమును గలఁగించినను లక్ష్య ముసేయక, స్వధర్మనిర్వహణము గావించుచుంటి నను విశ్వాస ముతోడను, తన్నుఁ దప్పించుకొనిపోవుటకై వా రిట్లు పలుక్కు చున్నా రను నభిప్రాయముతోడను దారపుత్రాదిసంరక్షణమే తనవిధాయకకృత్య మని చెప్పి వారిధర్మోపదేశముల నెల్ల నొక్కచెడనవ్వుతోఁ ద్రోసివై చెను. ఇంతవఱకు మనమునీం

దుర్గిలసంగీతమునకుఁ జింతకాయలు రాలినవి గావు. కాని, పర్యుత్పన్నమతు లగు వారి కిప్పు డొక్క-పల్లవిదొరకినది! అపల్లవి మనపుళిందనివ్రజకర్క-శహృదయమునుసయితము ద్రవీభూతమును గావించెను. అకారణమున దుర్బలమైన వానిహృత్పిండ మతిక్లేలముగఁ గొట్టుకొనఁదొడంగెను. ఆసంచలనము వలనఁ గలిగెడి యొక్కొక్క-శబ్దమునందును "పాపము! నరకము! బాధ!" అనుపలుకులు ప్రతిధ్వనించుచుండెను. దృఢాతిదృఢ మైన యక్కి-రాతునిమానసమునకు హఠాత్తుగాఁ బరివర్తనమును గల్పించిన యాపల్లవి యేది? "ఘోరతరమైన నీపాపమును నీదారపుత్రాదులు పంచుకొనియెదరేమో చెప్పుము!" అనుప్రశ్నమే!

ఈనంప్రశ్నముచే శాబరరాజస్వాంతము కడుంగడుఁ గలఁతవాటెను. తోడనే కుటుంబముకొఱకు వాఁ డొనర్చిన దుష్కృత్యములు జ్ఞప్తికి వచ్చి, పావభయమును, నరకభీతి నాభీతియుఁ బొడసూపెను. దానంజేసి వానిచిత్తము నావరించియున్న క్రూరత్వము దూరమై, యత్తపోధనులయెడ వినమ్రత్వమును, సదుపదేశపూర్వకమైన వారిప్రశ్నమునకు సదుత్తరము వడయవలయు ననుకుతూహలమును గలిగెను. ఆసాధుపురుషుల సందర్శన సంభాషణాదులవలన నచ్చోరప్రభునిదౌష్ట్యమొకింత యోసరిల్లినను, పూర్వవాసనాబలంబున ధార్ష్ట్యము

మాత్రము పూర్తిగ వానిని విడువలేదు. "మీకుఁ బ్రాణ ములపై నాన యున్నచో, నేను మరలి వచ్చునందాఁక నిచ్చటనే యుండవలసిన దని శాసించి, యట్లుండుటకు శపథములు చేయు నెడల మిమ్ముల నూరక యిచట విడిచిపోవుదును." అని చెప్పి నాఁడు. అప్పుడు మనస్తత్త్వవేదులును, నుచితజ్ఞులును నగు సమ్మహార్షివర్యులు, కొన్ని పాపముల నుగ్గడించి, శపథములఁ గావించిరి. అప్పుళిందుఁ డింతవఱకు నొనర్చినపాతకములముందర మనమహార్షులు వక్కాణించిన యీకలుషములు సాధారణములే యైనను నిష్కళంకచరిత్రులును, సాత్త్వికస్వభావులును; నియమ నిరతులును నగు నాబ్రహ్మర్షులకు నవియే మహాపాపములుగఁ గానంబడినవి! ఇఁక, 'పాపము' అనుశబ్దమునకే భీతిల్లు నవ స్థకు దిగిన యీయెఱుకతోని కప్పటి కాశపథములే సరిపోయినవి! అప్పు డాతఁడు విశ్వాసముమై వారిని వీడ్కొని నిజపట్టణాభి ముఖుఁడై చని, తిన్నగా నంతఃపురమును జేరి ముందుగా దన భార్యనురావించి, యీమెకు సత్యమునుగూర్చియు, పాతివ్రత్య మునుగూర్చియుఁ గొంతవఱకు నుపన్యసించి, "కుటుంబపోష ణముకొఱకు నేను గావించినదుష్కృత్యములఫలమును నీవు పంచుకొనెదవా? లేదా? నిజముగఁ జెప్పుము!" అనియడిగెను. ఆతనిపశ్నమున కాసాధ్వి "నన్నుఁ బోషింపఁదగినవాఁడవు నీవు; నిన్ను సేవింపఁదగినదాననను నేను. నీవు ప్రేమించి యొన గినవాని ననుభవించుటకేకాని నీపాపములను బంచుకొనుటకు

నాకు విధి యేమి యున్నది?" అని వినయ మేర్పడఁ బలికెను. అమాటల కాకిరాతవిభుఁడు విస్మితుఁడై యూమె నేమియు ననఁజాలక, వినయవంతుఁ డైన తనకుమారునిఁ బిలిచి, తా నంతకుము న్నొనర్చినదురితముల నిల్ల నాతనికిఁ దెలిపి, తొంటి యట్లే పరిష్కరించెను. భిల్లనాయకుఁడు వివరించినఘోరపాపకృ త్యముల కాతనిపుత్త్రుఁడు గడగడవడఁకి, "తండ్రీ! నీవు రక్షించుటయు నేను సుఖించుటయు మనధర్మములై యున్నవి. ఇట్టి చో నీపాపముల నే నెట్లుపంచుకొనఁగలను? ఏయుగమునందును నొకరు చేసినదురితములను వే ఱొకరు పంచుకొనినట్లు వినఁ బడదు. అదియునుగాక పుత్త్రమిత్రకళత్రాదిపోషణమునకు దుష్కృత్యములనే చేయవలసిన విధి యెచ్చట నున్నది? కావున నీవు గావించినపాపములఫలమును నీవే యనుభవింపవలయును." అని పరిత్యుత్తరము నిచ్చెను! ఈఘట్ట మీగర్భంధమున ధర్మ నిబద్ధమై, సముచితమై, యుక్తియుక్తమై, స్వభావానురూపమై, హృదయంగమమై యొప్పారుచున్నది.

ఇవ్వట్టునఁ బుళిందవిభుఁడు దారపుత్త్రులను పరిష్కరించుటకు మున్ను గావించిన ధర్మపరిసంగములు—, "క్రూరచోర వ్యాపారమునందే నిరంతరకాలక్షేపమొనర్చునట్టివానికి నింతటి ధర్మవిజ్ఞాన మెట్లు గలిగినది?"—అను సందేహమును గలిగించెడిని. కాని, దానిసమాధాన ము వానియుపన్యాసముసందే పొడకట్టుచున్నది. ఎట్లన, వాఁడు తన పూర్వవ్యాపారముల

నన్నిటిని దనపేర్మియసికడ ని ట్లుగడించినాఁడు :—

"శా. ద్వారద్వారమునందు 1యాచనయు, 2స్వీకర్మముం జల్పుచున్,
3చేరంబాడి, 4కృషీవలుండ నగుచుం బెంబొంది, తృష్ణాంబుధిం
బారం బేమిటఁ బొందలేక యట సంపల్లాభముం గోరి నేఁ
5జోరత్వం బొనరించితిన్ ఖలుఁడనైనోభావతీ! నీకునై."(35పుట.)

ఆబోయవానితొలివృత్తులు నాలుగును జనసామాన్య మవలంబించువృత్తులే. వానివలన నాతనికి లోకముతోడిపరిచయము విశేషముగ నుండియుండకతప్పదు. ఆపరిచయము వలన వాని కాకాలమున ధర్మాధర్మవివేకము గలిగియుండు ననుటయు విరుద్ధవిషయము గాదు. అయిన నేమి? ఒకవర్తనము నుండి వేఱొకవర్తనమునకు వానిని గ్రమముగా నెక్కించుచు నుత్తరోత్తరాభివృద్ధిని గాంచిన తృష్ణాదేవికిమాత్ర మావృత్తుల వలన సంతృప్తి గలుగలేదు. దానంజేసి యామె వాని కైదవ వృత్తినిజూపెను. ఆదుర్వృత్తియందు ప్రవేశించినపిమ్మట వానికి స్వార్థపరత్వమును దానితోపాటు క్రూరత్వమును హెచ్చిపోయెను. మహార్యనిమగ్నుఁడై యున్న వానికప్పుడంతకుమున్ను గలిగియున్న విజ్ఞానమునకు నభివృద్ధిమార్గ మమ్మహారణ్యమునఁ గానరాదయ్యెను. అదియ హేతువుగాఁ దదీయస్వార్థపరత్వమేఘ మండలిచేఁ దద్విజ్ఞానచంద్రిక కప్పఁబడియుండెను.

ఇప్పుడు సాధుపురుషసందర్శన సంభాషణములు తీవ్ర వాయుప్రసారములై వానిహృదయమును దాఁకెను. వెంటనే

వాని మానసాకాశము నావరించి యున్న యామేఘమండలి యోసరిల్లెను. విజ్ఞానచంద్రిక తన దివ్యకాంతులతోఁ దేజరిల్లెను. అయెఱుకు లేని యాధరోపన్యాసపుఁ దళతళ్ళలు తద్దివ్యకాంతి సంభూతములే! ఇఁక నీ గాథా భాగమునకు మరలుదము.

పాణముకంటె నధికముగాఁ దన్నుఁ బ్రేమించు చున్న సహధర్మచారిణియు, దైవముకంటె నెక్కుడుగాఁ దన్నుఁ బూజించుచున్న పుత్త్రుఁడును గూడఁ దనయభిమతమునకు విరుద్ధముగాఁ బ్రతిభాషించుటచే నక్కఱాతుఁడు హతాశుఁడయ్యెను. అప్పు డాతనికిఁ బాప మనునది యెంతదుర్భర మైనదో స్పష్టముగాఁ దెలియవచ్చెను. మఱియు వానిపాపసముదాయ మంతయు నొకభీషణాకృతిని దాల్చి వానియెదుటఁ బ్రత్యక్ష మయ్యెను. అంతట లోకమంతయు రౌరవాదిమహానరకములచే నాక్రమింపఁ బడినట్లు వానికిఁ దోఁచెను. పశ్చాత్తాపానలజ్వాలలచే నొడలంతయు నుడికిపోవుచుండెను. అప్పు డాతనికి భార్య, పుత్త్రులు, రాజ్యము, పరివారము మొదలగు వానియందు గల యభిమాన మంతయు విలుప్త మైపోయెను. ఆగాఢపరితాపముచేఁ గాఁగి కాఁగి తృష్ణాదేవి స్వార్థపరత్వమును వెంట నిడికొని పాఱిపోయెను; అజ్ఞానముతోడ నహంకారమును పటాపంచ లయ్యెను. విచారావృత మై యున్న విజ్ఞానకళ వానిహృదయాంతరాళమున కొక్కసారి మెఱుపుమెఱసినట్లు తళుక్కుమనియెను! అత్తళుకులో వానికి మహర్షిచరణంబులు నవవికసితపద్మముల

సలె మనోహరంబు లై కానవచ్చెను! తచ్చరణంబులుదక్క-
వెఱొక శరణం బేదియు వానికి నగపడుటలేదు! ఆయాశతోనే
యాతఁడు శరవేగమున ముసీంద్రసందర్శనమున్నకై యేతెంచెను.

అప్పటి వాని నిర్వేద మెట్టిదో కాని, దానివలన వానికిఁ
గలిగిన వికారాకారము, తత్పూర్వభీషణాకారము నినుమడించి,
యాబ్రహ్మర్షులకు నీశ్వరసాహాయ్యము నసెక్కింపవలసినంతటి
భీతిని గల్పించెను. ఆనిర్వేదము స్నేహమై వాని విజ్ఞాన దీపికను
బ్రజ్వరిల్లఁ జేసెను. ఆ నిర్వేదముతోనే యాతఁ డమ్మహా
ముసీందులకు సాష్టాంగనమస్కారము లాచరించి తన్నుద్ధరింప
వలసిన దని ప్రార్థించెను.

ఈఘట్టమునందు పశ్చాత్తప్తుఁడును, పాపభీతుఁడును,
తరణోపాయాభిలాషియు, వినయవినమ్రసుభాషియు నగు
నప్పళిందునిచే, గురుసాన్నిధ్యమున హృదయవేదనానివేదనముం
బోలె, నాసంయమీందులసమ్ముఖమ్మునఁ బాపపుణ్యప్రశంస
చేయించుట యెంతయు యుక్తముగా నున్నది. జ్ఞానాతురుఁ
డైన యాతని సంప్రశ్నములకు సహనముమై సమాధాన మిచ్చు
వారుంబోలె, సంయమీంద్రులు సదుపదేశరూపకముగా
బోధించినవియుఁ, దత్ప్రసంగసందర్భమున సూతుఁడు శౌన
కాదులకుఁ దెల్పినవియు నగు వివిధేతిహాసములలోని వివిధధర్మ
ములతో నిండియుండుటచేతనే యీగ్రంథమునకు ధర్మఖండ
మునునామము సార్థక మైనది.

క్రమక్రమముగా మునీంద్రులతోడి సంభాషణ మధిక మైనకొలఁది నాశబరవర్యునకు, ధనతృష్ణాస్థానమున జ్ఞానతృష్ణ ప్రవేశించి యధికము గాఁజొచ్చెను. అప్పు డాతఁడు నిజపాప పరిహారణార్థి యై, తన్ను శిష్యునిఁ గాఁ బరిగ్రహించి, తన కెద్ది యేని మంత్రము నుపదేశించి కృతార్థునిఁ గావింపవలసిన దని యత్తాపసవర్యులఁ బ్రార్థించెను. కాని, యనధికారికి మనూప దేశ మొనర్చుట యనర్హం బనుధర్మము వారిని బాధించుటచే వా రట్లు సేయుట కియ్యకొనలేదు. అంతట వాఁడు హతాశుఁ డై యాఋషీశ్వరులను సంహరింప సంసిద్ధుఁ డయ్యెను!

సర్వసంగపరిత్యాగి యై, సద్గతిలాభాకాంక్షి యై పశ్చా త్తప్తహృదయముతో నాత్మసమర్పణముఁగావించి, తా నొనర్చిన పాపార్జన మంతయు నిష్ఫల మైనప్పుడు, అనన్యగతికుఁ డగు నక్రూరాతకునివంటివాని కంతకంటె నన్యోపాయ మేమి తోఁచు ను? అర్థ సంపాదనకాంక్షయందు పూర్వ మాతని హృదయ మెంతటికాఠిన్యమును వహించి యుండెడిదో, పరమార్థ సంపాద నాభిలాషమునను నిప్పు డంతకౌర్యమును వహించినట్లు పరిద ర్శించి, కవి, యీసందర్భమునం దాతనిసహజగుణమును జక్కఁ గాఁ బోషించినాఁడు. మఱియు, సనాతనధర్మపరాయణులును, నిష్కలంక చిత్తులును నగు నమ్మహర్షిశ్రేష్ఠుల హృదయమునం దట్టి సంశయము గలిగినట్లు చెప్పుటయు స్వభావానుగుణముగనే యున్నది.

ఇప్పట్టునఁ గిరాతునిహృదయ మెంతతీక్ష్ణ మైపోయినదో, అతీక్ష్ణత్వమును గాంచిన మహాముసీంద్రులహృదయమును నంత ముగ్ధమైపోయినది. అప్పుడు వానిభారినుండి తాము విడివడుట కైనను, పాపములభారినుండి వాని నుద్ధరించుట కైనను వారు ప్రయత్నింపవలసియున్నది. కాని యేయుపాయమును నాసమయమున వారికిఁ దోఁపలేదు. దానంజేసి వారికి దైవసాహాయ్యము గావలసివచ్చెను. తుదకు వారు దేవునిం బ్రార్థించి తదుపదిష్టమార్గముననే యాతనికి మంత్రోపదేశమును గావించిరి. [మానసిక శక్తివలన నిష్కలంకచిత్తు లగు మహాత్ము లీశ్వర సందర్శనమును సంకల్పించుకొనఁ గలుగుట యొకయాశ్చర్య విషయము గా దనుటకుఁ బూర్వాధునికదృష్టాంతము లనేకము లు గలవు.]

పశ్చాత్తాపవేదనచేఁ బరిపక్వమై యేకాగ్రితం బొరసియున్న భిల్లుని చిత్తక్షేత్రమునందు, భక్తియం దమృతబిందువుం బోలె నమ్మహామంత్రబీజరాజ మావాపిత మై సత్ఫలసంసిద్ధికిఁ గారణ మయ్యెను. ఇఁకఁ జెప్పవలసిన దేమి? నిరతిశయపుణ్యవశంబున ముష్కరుఁ డైనపులిందునకు మునిత్వము ప్రాప్తించెను! అంతట నాతఁడు దత్సంయమీంద్రులను వీడ్కొలిపి, గురుని యాదేశము ననుసరించి తాపసవేషధారియై తపముసేయ నారంభించెను. ఆతని గురువిశ్వాసమును, తన్మంత్రరాజప్రభావమును నెట్టివో కాని, వానిచారపుత్త్రాదులు, బంధుపరివారాదులు

సభ్యోటికి వచ్చి యెన్నివిధములఁ బ్రార్థించినను నాతనికి వినఁబడనియంతటిగాఢసమాధియం దాతనిని బ్రవేశపెట్టిన వయ్యెను. క్రమక్రమముగా నాతఁడు తన్మంత్రమయుఁ డై బహిష్కరించ మునే మటుచిపోయెను! మఱియు, నాతనియుగ్రతపంబునకు భీతిల్లి, విఘ్నం బాపాదింప దేవేందుఁడు పనిపిన యప్సరోవనితల గర్వోత్కులకుఁగూడ నాతనియసాధారణసమాధిచే భంగపాటు వాటిల్లెను!

"చోరులకున్ జారులకుం
గ్రూరులకు శరారులకును గురుతరమహిమన్
వైరాగ్య మబ్బె నేనియు
వారలకున్ మరల విషయవాంఛ యొదవునే?" (329 పు. 80 ప.)

అని యాతఁడు తొలుత గురుసన్నిధిని గావించినప్రతిజ్ఞ సత్యమై సార్థక మైనది! మఱియుఁ బ్రపత్రిథమమునఁ జోర సందర్శనము కాఁగానే "తపోధనముదక్క మనయొద్ద నేమున్నది?" అని యాముసీంద్రులనుకొనినట్లు పారంభమునఁ గథాబీజమును సంధానించిన మనకవి, యాముసీశ్వరులచేతనే వానికిఁ దపోధనమును జేకూర్పించి కావ్యగుణమును బోషించినాఁడు!

నసిష్ఠశిష్యుం డగు నమ్మునిచంద్రుని తపోమహిమంబు వలన నాతఁ డున్నఘోరవన మంతయు నందనోద్యానమును దృణీకరించునంతటి ప్రభావంబున్ బ్రదర్శింపఁ బ్రవర్తించెను! తొల్లి

యాతనికి మంత్రోపదేశ మొనర్చి, చిరకాలమునకు మార్గవ శంబున నచ్చోటికే వచ్చిన సప్తర్షిసత్తములుసహిత మవ్వనము నానవాలుపట్టలేకపోయిరి ! అత్తపోవనమునం దున్న స్థావర జంగమపదార్థము లన్నిటినుండియు, పంచభూతములయందును రామనామము ప్రతిధ్వనించుచుండెను. అన్నిటను దన్మంత్రాధిదేవత యగు శ్రీరామచంద్రనిమూర్తి దివ్యకళాకలితమై కన్నులకుఁ గట్టినట్లు దోఁచుచుండెను. గురూపదేశంబు వడసి, సర్వంబును మఱచి, యాత్మారాముఁడై తపస్సమాధియం దున్న యమ్మునిశ్రేష్ఠునిభౌతికదేహము, చిరకాలము గతించిన కతన వల్మీకసంయుతంబై గుల్మలతాపాదపపరివేష్టితంబై దృగ్గోచరంబు గామింజేసి యమ్మహర్షిసత్తకము శిష్యసహితం బుగా నత్యంతాశ్చర్యానందనిమగ్నమానసమై యమ్మనోహర ధ్వనిరూపంబులకు మూలము నారయ నలుదెసల విలోకించు చుండెను. అంతట వానికి నారదమహామునిసందర్శనము కాఁగా, వా రాతనిం బూజించి, యాధ్వనిరూపంబులకుఁ గారణము దెలుపవేఁడిరి. అప్పు డాదేవముని వసిష్ఠు నుద్దేశించి " నీశిష్యుం డగు నలనాఁటికిరాతుఁడే యిందు వల్మీకాచ్ఛన్నుండై తపంబు సేయుచున్నవాఁడు. " అని యెఱుంగించి వారియాశ్చర్యానంద ముల వినుమడింపఁజేసెను. పిమ్మట వారు తత్సందర్శనకౌతూ హాంబును బట్టఁజాలక, వెంటనే యవ్వల్మీకంబు గ్రొచ్చి యందు,

"శ్రీ. పుటపాకస్ఖలోభితభూరిప్రభాసాంద్రు
నజినవల్కలనిచయాపృతాంగుఁ
భాటలస్ఫుటజటాపటలాభిశోభితు
రామనామాసక్తరమ్యరసను
సద్గురుపరపాదజలజార్పితేక్షణు
దీప్యమానానలదివ్యతేజు
నవిదితబాహ్యాలోకానీకవర్తను
శ్రీరామచరణాబ్జచింతనాత్ము
గీ. బద్ధపద్మాసనస్థుఁ దపఃప్రదీప్తు..." (నపమా. 266 ప.)

మునివరు నొక్కనిఁ గాంచి యాతని ననేకవిధములఁ బ్రిబోధించిరి. కాని, గురుమంత్రమునే జపియించుచు, గురూపదేశమునే మననముసేయుచు గురుస్వరూపమే బ్రహ్మస్వరూపముగా ధ్యానించుచు, సర్వమును దన్మయముగా ననుభావించుచు నున్న యాతనికిఁ గడపటిగురువాక్య మొక్కటియే తుదకుఁ బ్రిబోధకారణమయ్యెను !

తనపాపవిముక్తికిని, దుఃఖవిముక్తికిని, బంధవిముక్తికిని నిష్ఠనియనుగ్రహము పరిధానాధార మని యాతఁడు విశ్వసించియుండెనో యట్టివసిష్ఠుఁడు, తనప్రార్థనమును దిరస్కరించినప్పుడు, ఒక్కసారిగాఁ క్రోధోద్రిక్తుఁడై యమ్మహాత్మునిఁ జంపుటకు సాహసించుటయం దాతనియహంకార మెంతపరమావధి నందినదో, యిప్పు డీతనిసర్వాత్మకత్వ మంతపరమావధి నందినది. తొలుత భ్రాంతికారణసంపాదనమునం దాతనికెంతపట్టుదల

యుండెనో, పిమ్మటఁ బరమార్థ సాధనవిషయమునందును శం తటి యభినివేశ మున్నట్లు ప్రదర్శించి కవి యాతనిభౌతికాధ్యా త్మికజీవితముల చరమోత్కృష్టమును జక్కఁగాఁ జూపినాఁడు.

ఇఁకఁ జెప్పవలసినదేమి? కిరాతుఁడు వాల్మీకి యై, పర మబ్రహ్మర్షి యై, శ్రీమదారామాయణకర్త యై, యాదికవి బిరుదముతో నప్పటికి నిప్పటికి నెప్పటికినిగూడ నక్షరస్వరూ పుఁడై విరాజిల్లుచున్నాఁడు. ఈయితివృత్తము నాధారము చేసికొనియే కవి యీధర్మఖండ మంతయుఁ బ్రపంచించినాఁడు.

మఱియు, కేవలస్వార్థపరత్వముచే దయాధర్మాదులను, సామాన్యమానవత్వమునుగూడఁ బరిత్యజించి, తుచ్ఛధనలో లుఁడై, కూరదానవునింబోలి, స్త్రీలనక, బాలురనక, వృద్ధు లనక దారుణహత్యలను గావించుటయే యాత్మధర్మముగ నిత్య హింసకుఁడై చరించుచున్న దుష్టబుద్ధి యగు నొకకిరాతాధ మని—ఎవఁడో యొకనిపాదుఁడు క్రౌంచపక్షిని జంపినంతమా త్రముననే—కరఁగిపోవుచున్న హృదయముతోఁ, గొట్టుకొని పోవుచున్న ప్రాణవాయువులతో,

"మా! నిషాద! ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః,
యత్క్రౌఞ్చమిథునా దేక మవధీః కామమోహితమ్."

అనుపబ్రోధవచనములతో ననుతపింపఁగలిగిన పరమ దయాళునిఁగను, బ్రహ్మర్షిఁగను మార్పఁజాలిన యుత్కృష్టధ ర్మములు గల యీధర్మఖండము, రాగద్వేషాద్యరిషడ్వర్గసమా

కులం బయిన మానవలోకము నుద్ధరించుటకుఁ బరమసాధనమై యొప్పుచున్నది.

కవికవిత్వము.

ఈగ్రంథములోని కవిత్వ మంతయు నిరర్గళధారావిలసితమై, లలితపదబంధురమై, పౌఢమై, సలక్షణమై, హృదయరంజకమై యొప్పారుచున్నది. ఇక్కవికి నాంధ్రగీర్వాణభాషలయందు నిరతిశయపాండిత్యము గల దనుటకు గ్రంథమం దంతట ననేకదృష్టాంతములు గలవు. ఆంధ్రకవిత్వమున నీతని కెట్టి సునిశితధార గలదో సంస్కృతకవితయందును నట్టిధారయే యున్నట్లు లీకావ్యమునం దచ్చటచ్చట సందర్భవశమున ఋషిపాత్రములచే నాంధ్రిచ్ఛందోనిబద్ధముగాఁ బలికించిన సంస్కృతపద్యములు దెలుపుచున్నవి. ఆంధ్రకవిత్వమువలెనే యిందు గానవచ్చు సంస్కృతకవిత్వముసయితము క్లిష్టతారహితమై, గంభీరమై, మృదుమధురమనోహరరచనముతోఁ బెలయుచున్నది. చోరుఁడును, కూరుఁడును, ఖడ్గాదిభయంకరసాధనహస్తుఁడును నగుకిరాతుఁడు సప్తమహర్షుల నెదురుకొనినప్పుడు వారు పరస్పరము సంభాషించుకొనిన ఘట్టములందు గలయాయాపద్యములు పాత్రోచితభాషతో నెంతయు హృదయాహ్లాదకరములై విరాజిల్లుచున్నవి. మఱియు నాపద్యములలోఁ గొన్ని సంస్కృతచ్ఛందస్సుతోసంబంధములేని సీసగీతాదులును గలవు. 23, 24, 49, 50 పుటలను జూడఁదగును.

అట్టిధారాళసంభాషణసహిత మగు మనోహరసంస్కృత పద్యరచన మాంధ్రగ్రంథములయం దపురూపమే యని చెప్ప వచ్చును. మఱియు నీగ్రంథము చతుర్థాశ్వాసము 52 వ పద్యము మాయగతిరగడ, 104 పద్యమందున్న (దండకములోని) సంస్కృతభాగము, షష్ఠాశ్వాసము (370) చూర్ణిక—వీని యందు కవి చూపినగీర్వాణకవిత్వరచనాసామర్థ్య మసాధారణ ధోరణిం జూపట్టుచున్నది. ఆంధ్రపద్యములందు గన్పట్టు సంస్కృతదీర్ఘసమానములు సైతము సరళమధురశబ్దగుంభితము లై యున్నవి. మొత్తముమీఁద గవిత్వ మంతయు మనోజ్ఞ రచనా విలసితమై ప్రౌఢమై యొప్పుచున్నది.

ఇక్కవికాలమునాఁటి కాంధ్రదేశమునఁ బ్రబంధరచ నము పెచ్చుపెరిగియుండుటచే నీతఁడును నాయాఘట్టముల యం దవసరము లని తోఁచినచోటులఁ బ్రబంధలక్షణముల నగపఱిచినాఁడు. కాని, యవి విసుపుపుట్టించునవి గాక సముచితముగానే యున్నవి. భవానీశకవి కేవలసాహిత్యపరుఁడే కాక స్వాధ్యాయపరుఁడు నై యుండినట్లు 373 వ పుటయం దున్న వేదపరిభాష గలపద్యము చాటుచున్నది.

పౌరాణికప్రబంధములయందుంబోలె నీధర్మఖండమునం దును బంధగర్భచిత్రకవిత్వములు గలిగినపద్యములు కొన్ని గలవు. మఱియు సంగీతభరతాభినయాదిశాస్త్రములయందును

నీతనికిఁ గలవిశేషపరిచయమును పంచమాశ్వాసమునఁ (136 పద్యము మొదలుగఁ) గనవచ్చును.

ఆంధ్రీకరణము.

మూలగ్రంథమునుబట్టి యీతనిభాషాంతరీకరణ మెట్లుండెనో కనుఁగొనుటకు సంస్కృతధర్మఖండము నాకు లభియింప లేదు. అయినను గ్రంథమంతయుఁ బఠించువారికి, భారతాది గ్రంథములను మనయాంధ్రీమహాకవు లెట్లు దేలుఁగించిరో, యట్లే యథామాతృకముగా నాంధ్రీకరింపక, మూలకథలను మాత్రి మనుసరించుచు యథేచ్ఛముగా వర్ణనాదులను జేర్చుచు నాంధ్రీకావ్యోచితశైలిని గ్రంథమును మనోహరముగాఁ బరిపూర్తి నొందించె ననియే తోఁపఁగలదు. పెద్దవలనఁ బ్రసంగవశమున నప్పుడప్పుడు వినఁబడువానిలో నొండురెండుశ్లోకముల యాంధ్రీకరణమునుబట్టి యీతని భాషాంతరీకరణసామర్థ్యము దేటపడఁగలదు :—

"శ్లో. చత్వారో ధనదాయాదాఃా, ధర్మ్యాగ్న్యృపతస్కరాఃా
జ్యేష్ఠభ్రాత్రపమానేన, త్రయఃా కుప్యన్తి సోదరాఃా. "

"గీ. ధర్మ్య, రాజ, వహ్ని, తస్కరుల్ నలుఱురు
భ్రాత లర్థమునకుఁ బాలివార
లందు నగ్రజాతు నవమాన మొనరింపఁ
గినుక వొడము ముప్పు రనుజులకును. "

"శ్లో. రాజా రాష్ట్రకృతం పాపమ్, రాజపాపం పురోహితః
భర్తా భార్యాకృతం పాపమ్, శిష్యపాపం గురు ర్వ్రజేత్."

"క. క్షితిజనకకృతదురితము భూ
పతిఁ జెందున్ నృపతిచేయుపాతకము పురో
హితుఁ జెందున్ సతిదురితము
పతిఁ జెందుం జెందు శిష్యపాపము గురునిన్."

ఛందోవ్యాకరణవిశేషములు.

ఆంధ్రకవిత్వము పుట్టినదిమొదలు నేటివఱకు నాంధ్ర చ్ఛందోవ్యాకరణలక్షణము లేకనియమబద్ధము లై యుండలేదు. కవిప్రయోగస్వాతంత్ర్యముచే నైన నేమి, లేఖకప్రమాదములు పూర్వకవిప్రయుక్తము లని నమ్మి తరువాతికవులు ప్రయోగించుటచే నైన నేమి, ఇట్టికారణములు మఱికొన్నింటిచే నైన నేమి యాయానిబంధనములు నానాఁటికి ననేకవిధముల మాఱిపోయినవి. వానింబట్టి కవులలోను, లక్షణగ్రంథకర్తలలోను మతభేదము లేర్పడినవి. వాని నెల్లఁ జర్చించుట కది యిదను గాదు గాని, ధర్మఖండములోని ప్రయోగములు కొన్ని కొంద [illegible] గణ్యములుగా గణ్యించిన గొందఱమతమున సాధు [illegible] చేసి [illegible]

ఛందోవిషయములు :—

(1) ఉ—వ్ల యతి :—

"కా, వునఁ జండాలుఁడ వాదు సంధియుములేఁదూపింప" 227 పృ.

ఇది యొకచిత్రమైనయతి. సంస్కృతభాషయందు, ఇ, ఉ, ఋ, ఌ లకు భిన్నాచ్చు పరమైనప్పుడు వరుసగా య, వ, ర, ల అనునవి యాదేశము లగును. దీనికి యణాదేశ మని పేరు. ఆంధ్రచ్ఛందస్సులయందు "ఇ—యి, ఋ—రి, ఌ—లి" అనునవి పరస్పరము యతిమైత్రిఁ జెందుచుండుట యీ యణాదేశక్రియకేతనే యనియు, నట్లే 'ఉ—వ్ల' లుగూడ యతిమైత్రి నొందవచ్చు ననియుఁ గొందఱు కవీంద్రులమత మైనట్లు తోఁచుచున్నది. కాని లక్షణగ్రంథకర్త లీయతిని గ్రహించినట్లు గాన రాదు. అయినను, పూర్వకవులు కొంద ఱీయతిని వాడినారు. ఒండురెండుప్రయోగములనుమాత్ర మిచ్చటఁ జూపెదను:—

"దే, వునకు ననుంగువాఁడ వనిఁయుత్సుకతన్..."

పాల్కు—రికి సోమన, వృషాధిపశతకము, 98 ప.

"కా, వునఁ దగ నర్జునుండుఁ బవఁనోద్భవుఁడున్..."

ఆంధ్రభాగవతిము, దశమస్కం. ఉ. భా. 714 ప.

ఇట్టి వింకను గలవు. కావున మనకవిప్రయోగ మసాధువనఁ జెల్లదు.

(2) రేఫవ్యయమైతి :—

ఈమైతినిగూర్చిన మతభేదము గజకచ్ఛపములపోరుం

ఖోలెఁ జిరకాలమునుండి పరంపరగా వచ్చుచున్నది. ఇది సామాన్యముగా నాంధ్రకవులయందఱగ్రంథములయందును గలదు. సన్నియభట్టారకునికి మున్నే శకటరేఫోచ్చారణము మాఱిపోయినది. ఉచ్చారణభేద మున్నంతకాలము మనవారు దానికలయిక గూడని దనునిబంధనము నేర్పఱిచిరి. అయుచ్చారణము సాంకర్యముఁ జెందిపోయినను, తొంటినిబంధనమువాత్రము కొందఱను బాధించుచునేయున్నది! దీనిచర్చ కిది యదను గామి విరమించితిని. ఉదాహరణములు గ్రంథమునందు చూడనగును.

(౩) పాసభేదము :—

"క. అద్వారంబున నరిగి..., తద్వార 'స్థితుఁడు..." సప్తమా.272ప.

"ప్రాసస్సంశ్లేషు చైక ఏవ స్యాత్ " అనుసూత్రము పరిహారము కడమెడలఁ బ్రాస మేకరీతి నుండవలయు ననుట న్యాయ్యమే కాని కవులప్రయోగవిశేషములంబట్టి ప్రాసవిశేషములును బెరిగిపోయినవి. పైపాసముపంటిది భారతాదిగ్రంథములఁ బెక్కుటఁ గానవచ్చుచున్నది. ఒక్కయుదాహరణము :—

క. ఆద్యపురుషోపలాలిత, 'మద్యోతిత'రోచిరుద్గమోగ్రంబు "
తిక్కనవిరాటప. చతు. 121 ప.

(గీర్వాణసూత్రాధారమునఁ గొంత టిట్టిచోటులఁ బ్రాసాక్షరములన్నిటికిని ద్వితీయము నిచ్చెదరు.)

(4) పృథ్వీవృత్తము :—

నాకు లభించిన లక్షణగ్రంథము లన్నిటఁ బృథ్వీవృత్తము నకుఁ బదిరెండవచోట విశ్రామము చెప్పఁబడినది. కాని, లింగమగుంట తిమ్మనమాత్రము సులక్షణసారమునందు దీనికిఁ బదునాలవస్థానమున యతిని విధించినాఁడు. నన్నియాదికవులు పండ్రెండవచోటనే యతిఁ గూర్చినారు. అల్లసాని పెద్దనామాత్యుఁడు మాత్రము సంస్కృతలక్షణము ననుసరించి తొమ్మిదవయింట దానికి విశ్రామమును గలిగించినాఁడు. మనభవానీశకవియీరెండుమతములను బాటించి రెండుపద్యములను బ్రతిష్ఠించినాఁడు! ఎట్లన,

"ప్రతోదముల గ్రుచ్చియుం ♦ బ్రదర♦రాజిచే నొంచియున్..."
106 పుట. 24 ప.

"చెలంగి ద్విజులం దిర♦స్కృతులఁ♦జేయుటన్" 119 పుట. 72 ప.

తక్కినవానియందు పెద్దనమతమునే స్వీకరించినాఁడు:—

"శివస్తవ చయంబులున్ ♦ శివసహస్రనామంబులున్..."
అష్టమా. 257 ప.

II. వ్యాకరణవిశేషములు:—

(1) నఃకో—కుసన్నకంబు పరం బగు...చ...ఉకారాగమ బుకారంబులకు నగాగమం బగు. (నన్నె. సూత్రము)

ఈసూత్రమును పొగిడి వ్యాకరణవిద్వాంసులు చుదలుగువాథు కొంద అంగీకరింపలేదు. దీనినిగూర్చి...

దానిని నిలిపి ప్రామాణిక కవిప్రయోగములనుమాత్రము రెంటి నుదాహరించెదను :—

" ఆడిగిడుచోటఁ గాల్దెమలినంతనె ' కానుకు' బింద మయ్యెడున్. "
నన్నిచో. కుమా. ఆప్ట. 16 ప.

" నీ,కనినపదంబు డ్రిప్పఁగ జగత్పతి ' పద్మజు కైనఁ' బాడియే ? "
ఎట్టన నృసింహపు. ద్వి. 28 ప.

వీనింబట్టి మనభవానీశుని

" ' ఛా,యాదయితోదయం బవధి ' యాత్మపరాయువు
కంచు' నెంచుచున్ " 158 పుట 216 ప.

అనుప్రయోగము రక్షిత మగుచున్నది.

(2) " ఆగమచకారమునకు ముత్తు పరం బగునప్పుడు పత్వ ము వచ్చును. " అని వ్యా. సూ.

" జనయిత్రిన్ భుజియింపఁ బెట్టక ' భుజింఛం' గాదు. "
256 పుట. 177 ప.

ఇట్టిప్రయోగములు పూర్వాధునికములు లెక్కకు మిక్కిలినవి గలవు. మచ్చునకు మహాకవిప్రయోగ మొకటి:—

క. మించుగ మాగుపులు శి
క్షించిన యాయెక్కిరింత సింగమునకు నూ
' హించ' నొక నాల్గు గడియలు ... ... " కళాపూ.

(3) వానిల్లు—వాని+ఇల్లు. (ఇకారసంధి)

" ఒనరించుచుండ మీరును మేము ' వానింట' " 377 పుట.

ఈసంధి సామాన్యముగా నాంధ్రగ్రంథములయందన్నిటఁ గన్పట్టునదే. ఇతరోదాహరణముల మాని 'ఘాని'శబ్దమునకును, దానివంటిదే యగు 'దీని'శబ్దమునకును సంధిసేయఁబడిన ప్రౌఢకవిప్రయోగములనుమాత్ర మిచ్చట నిచ్చెదను:—

"'వ్యాకరణమునఁ' దునిమెన్ సకేతుహయనూతముగాన్"

జైమినిభా. సప్త. 19 ప.

"ననయమ్మువానిఁ గన్న నయమ్ము గలయింతి
ననయమ్మునఁ దాల్చు 'వాననన్నఁ' జెనకి"

నరసభూ. చతు. 68 ప.

"శుద్ధపౌరులు గాన చూడ 'దీనంక్రులు'..." శైవ. తృతీ. 202ప.

ఇట్లే మోచుక, లేకన్ మొదలగుప్రయోగములు చూపట్టుచున్నవి. కొందఱువ్యాకర్తలు వీనిని దోషయుక్తములుగాఁ బరిగణించిరి. కాని కొందఱిమతమున నివి సాధువులే యైనట్లు పూర్వమహాకవిప్రయోగములు శతసహస్రములుగాఁ జూపట్టుచున్నవి. ఒండు, రెండు ప్రయోగములుమాత్ర మిందు చూపెదను.

"గరళం 'బెత్తుక' క్రోలఁగాఁ దలఁచితే? కష్టాత్మ!" ,

భాస్కరరా. ఆరణ్య. ద్వి. 102 ప.

"బ్రహ్మాస్త్ర మవలీలఁ 'బట్టుక' మ్రింగ" రంగనాథరామా. బాల.

పినవీరభద్రాదు లనేకు లిట్టివానిని ప్రయోగించినారు. ఇఁక వ్యతిరేకక్త్వార్థకమును (లేకన్) గూర్చిన ప్రయోగముల లోఁ బ్రధానమైనది,

"క. అనఘ! యిది యేఁటితప మే
మనుపమదుఃఖితుల మగుట నాధారము లే
కను సంతానోచ్ఛేదం,బున..." నన్నియభా. ఆదిప. ద్వి. 143ప.

అను పారిమాణికాగణ్యపరియోగమే కలదు! దీనిని బలువురు పలుతోవలఁ బెట్టినారు!

గ్రంథపరిష్కరణము

(వాచకపతులు)

ఏతద్గ్రంథపరిష్కరణమున కాధారములైన వాచకపతు లైదు. వానిలో రెండు తాళపత్రపుఁబ్రతులు. ఈ రెండు నసమగ్రములే. ఒకటి సప్తమాశ్వాసము సగమువఱకును, రెండవది అష్టమాశ్వాసముసగమువఱకును గలిగియున్నవి. తక్కినమూఁడును గాగితపుఁబ్రతులు. అందొకటి పైవాని వలెనే యసమగ్రము; ఒకటి సమగ్రమైనదే కాని, దీనిమాతృక దొరకలేదు.* తక్కినమూఁడవకాగితపుఁబ్రతి, పైప్రతులు నాల్గిటినిబట్టి ముద్రణమున కనువగునట్లు విశదమైనలేఖనముతో నున్నది. పైప్రతులు నాలుగును నేకమాతృకాపుత్రికలు గావు గాని, తత్పుత్రికలపుత్రికలో, వానిదాహితృకలో యై

* ఇక్కాగితపుఁబ్రతి యథామాతృకముగా వ్రాయఁబడిన దగుటచే మాతృక లేనిలోపము గానరాలేదు!

యుండు నని కొన్ని కారణములనుబట్టి తోఁచుచున్నది. వివరణ మనావశ్యకము.

మఱియు, నసమగ్రపుఁబ్రతులు మూఁటియందును ననేకము లైనలేఖనదోషములు, ఛందోవ్యాకరణాదిదోషములు, పద, వాక్య, పాద, పద్య, కథాభాగ లోపములు, ఈలోపము లను బూరింపుకొనుటకై కొన్ని చోట్ల విడిచిపెట్టఁబడినస్థలములు మొదలగునవి గలవు. నాలవపతి గ్రంథమంతయుఁ జాలవఱకు లుప్తభాగములు లేకుండ నున్న దన్నమాటయే కాని తక్కిన విషయములయం దెల్లఁ బైవానికిఁ దీసిపోలేదు. పరిశుభ్రముగా వ్రాయఁబడిన యైదవపతియందు సామాన్యము లగు లేఖన దోషములు విశేషముగను, తక్కినదోషము లచ్చటచ్చటఁ గొలఁదిమాత్రమును సవరింపఁబడినవి గాని దానియందును లెక్కకు మిక్కిలినదోషము లల్లే వ్రాయఁబడినవి. మొత్తము మీఁద సందిగ్ధస్థలములయందు పెక్కిటఁ బ్రతులన్నియు నేకవిధసాహాయ్యమునే చేసినవి! * అయినను యథామతిని బరిష్కరించితిని. నాయజ్ఞానమున నిలిచిపోయిన తప్పులను మన్నింపఁ బాఠకులను వేఁడుచున్నాను.

సుప్రసిద్ధవిమర్శకులును, భాషాభిమానులు నగు శ్రీయుత బండారు తమ్మయ్యగారు పరిసంగవశమున నేతత్పుస్తకము

* అష్టమాశ్వాసము సగము మొదలు గ్రంథముకడవఱకుఁ బ్రత్యంతరము లేమింజేసి వానిపరిష్కరణము మఱింతకష్టమును గలిగించెను.

ముద్రింపఁబడినసంగతి విని సందిగ్ధపాఠములను సరిచూచుకొను టకై తాటియాకులప్రతి నొకదానిని దయతో నా కిచ్చిరి. అది యు సంపూర్ణగ్రంథముగాకపోయినను నేను గావించినసవరణము లనేకములు కవ్యభిప్రాయానుసారములే యని తెలిపి నా కత్యం తామోదము నొడఁగూర్చినది. మఱియు, దానింబట్టి కాన వచ్చిన భిన్నపాఠములు, "ముఖ్యపాఠభేదములు" అనుశీర్షికగల పత్త్రమునఁ జూపఁబడినవి.

ఆయా కథలయు, పాత్రములయుఁ బూర్వోత్తరసందర్భ విషయమున నీపురాణఖండము తక్కినపురాణములను బోలియే యున్నది. కాని, యొకచోటఁ గథాన్వయవిభేదముమాత్ర మాంధ్రకావ్యములయం దదృష్టశ్రుతపూర్వముగా నున్నది. ఏది యన,

ఈగ్రంథమునయష్టమాశ్వాసము 271 వ పద్యము మొదలుకొని నవమాశ్వాసము 260 వ పద్యమువఱకు రామాయణకథాసంగ్రహము గలదు. దీనిని శివుఁడు దేవతలకు తన భవిష్యదవతారకథగాఁ జెప్పినాఁడు. కథాప్రారంభమున మన కవి, యఱువదిపద్యములవఱకు శంకరునిచే భవిష్యదర్థక్రియల తోనే దానిని చెప్పించినాఁడు. కాని, పిమ్మట ననఁగా, అష్ట మాశ్వాసము 331 వ పద్యము మొదలుకొని నవమాశ్వాసము 259 వ పద్యమువఱకు భూతకాలక్రియల నుపయోగించినాఁడు.

దీనింబట్టి కవి పరిమాదపడినాఁ డేమో యని సంశయింపవలసి వచ్చును. కాని యట్లు తలంప వలనుపడకుండఁ దరువాతిపద్య ములయందు మరల భవిష్యదర్థకక్రియలనే వాడి కథను ముగింపఁజేసినాఁడు ! ఈహేతువుచేఁ గవి బుద్ధిపూర్వకముగానే యట్లు వ్రాసియుండు నని నిశ్చిత మగుచున్నది. కావున దీని నిట్లు సమర్థించుకొనవచ్చును.

(1) సంస్కృతపురాణములయం దీదృశ మగుసంప్రదా యము బహుళముగఁ గన్పట్టును. అన్నిటికంటెఁ బ్రధానమైన యుదాహరణము, ఆదికావ్య మని ప్రసిద్ధిఁ గాంచిన రామా యణమే. ముందు జరుగఁబోవు నని నారదుఁ డుపదేశించిన రామాయణకథను వాల్మీకి భూతక్రియలతోనే రచియించినాఁడు! ఈధర్మఖండము మూలమునఁగూడ నాంధ్రీమున నున్నట్లే యుండియుండును.

(2) శ్రీరామకథ జగత్ప్రసిద్ధ మైనది. దానిని కడకు వెడల భావికియలతోనే వ్రాయునెడలఁ బాఠకులకును, శ్రోత లకును విసుపుగా నుండు నని భావించి భావికియలతోఁ గథ నారంభించి, భూతక్రియలతో రావణసంహారము చేయించి మరల భవిష్యదర్థకములతో శ్రీరామపట్టాభిషేకము చేయించి, కవి, పూర్వోత్తరసందర్భమును పోషించుకొన్నాఁ డని యైన సమర్థింపవచ్చును.

☞ పై క్రియలమార్పు, ఆశ్వాసమధ్యమునఁ జేయుట కంటె నయ్యాశ్వాసముచివరవఱకు నాక్రియలనే నిల్పుట కొంత వఱకు యుక్తియుక్తముగా నుండు నని యెంచి అష్టమాశ్వాసము 331 వ పద్యము మొదలుకొని యయ్యాశ్వాసము తుది దాఁక భూతక్రియలను భావిక్రియలుగా మార్చితిని. అట్లు గావించుట వలనఁ గవి కవితాధార కేమియు భంగము వాటిల్లలేదు.

గ్రంథముద్రణము

శ్రీమదభినవ కృష్ణదేవరాయ బిరుదాంకితులును, భాషా పోషకులును, ఔదార్యశీలురును, శ్రీపీఠికాపుర సంస్థానాధీశ్వరులును నగు శ్రీమన్మహారాజా, శ్రీరావు వేంకట కుమార మహిపతి సూర్యారావు బహాదరువారు, విశేషధనవ్యయముతో మిక్కిలియరుదైన * యీధర్మఖండమువ్రాఁతప్రతులను సంపాదించునేర్పాటులను గావించి, లేఖకులను నియమించి, కాగితపుఁ బ్రతుల వ్రాయించి, సమగ్రగ్రంథముగా ముద్రింపించి, యస్మ మింపనున్న కవికీర్తిని గాపాడి, భాషకును, ఆంధ్రలోకమునకును

---

* ధర్మఖండమువ్రాఁతప్రతులు మిక్కిలి దుర్లభము లనుటకు—చెన్నపురి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున ప్రథమాశ్వాసమాత్రమే కలదని తెలుపు తత్కోశసముదాయపట్టికయు, సమగ్రమైన గ్రంథము లభ్యమింప లేదని వ్రాసిన ఆంధ్రకవులచరిత్రమును, ఏతత్పుస్తకప్రకటనమునకు ప్రభియించినయసమగ్రపుఁబ్రతులును దారాఁణములు.

మహోపకారమును గావించియున్నారు. ఏతద్విద్యాపోషకుని పితృ పితామహాదు లగు ప్రభువులును, కవీంద్రుల గౌరవించి, పోషించి, వారిచే ననేకగ్రంథముల వ్రాయించి, కృతుల నంది, యపారయశంబును గాంచియున్నారు. కీర్తిమంత మైన యిట్టి సద్వంశమున జనియించి, తమపూర్వులయశంబునకు వన్నె దెచ్చు చున్న యూదార్యశాలు లగు నీప్రభువర్యులను, వీరికుటుంబమును సర్వేశ్వరుం డగు పరమేశ్వరుఁడు, ఆయురారోగ్యైశ్వర్యాదుల నొసగి, యింకను ననేకోద్గ్రంథములఁ బ్రకటింపించి, భాషాసం రక్షణ మితోధికముగ నొనరించున ట్లనుగ్రహించుఁగాక యని నిరంతరము వేఁడుచున్నాను.

పీఠికాపురము
ప్రజాపతిసంవత్సరవిజయదశమీ
జయవాసరము.

ఇట్లు విబుధవిధేయుఁడు

న డ కు దు టి వీ ర రా జు.

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము

ప్రథమాశ్వాసము

శ్రీనగకన్య ముత్యముల
చేఁ దలఁబ్రాలిడువేళ శీర్షగం
గానది చిందుబిందువుల
క్రందున సర్వేసుపర్వకోటి ను
ర్వీనుతవైభవంబునఁ బ
విత్రితగాత్రులఁ జేయుశంభుఁ డా
శ్రీనగరాజమందిరుఁ డ
శేషశుభంబులు మాకు నీవుతన్.

మ. గరిమం గౌస్తుభరత్న బింబితనిజాం
గస్ఫూర్తి వేఱొక్క సుం
దరి యంచున్ సిరి యొచ్చు నత్తఱి నితాం
తప్రీతి సంధిల్ల న
య్యురుభూపామణి తత్కటాగ్రమున నా
యోజించి కేళీకళా
స్ఫురణన్ రంజిలఁజేయుశౌరి దయఁ బ్రో
చు స్మమ్మశ్మనెల్లప్పుడున్. ౨

చ. సురరమణీమణీచికుర
చుంబితపాదసరోజ మారఘు
స్మరనిరవద్యవామలను
సాధనివాసిని యోగిలోకహృ
త్సరసిరుహాభ్రమద్భ్రమరి
సర్వజగజ్జనయిత్రి శీతభూ
ధరవరపుత్రి నిత్యశుభ
దాత్రి ననుం గృతకృత్యఁ జేయుతన్. ౩

సీ. ఏదేవి గాదిలిసై దోడు డై వత
కోటి బుభుక్షు వోమీటుదాత
యే దేవిపాదంబు లింద్రాదిసురమౌళి
రాజమాణిక్యనీరాజితంబు

లేదేవి శంఖపద్మాదిశేషధు లీనుఁ
జంచలనిజకటాక్షాంచలముల
నేదేవికిని గాస్తుభాదీప్తిదీప్తంబు
హారియురఃపీఠిసింహాసనంబు

గీ. కాంతలతికాంతకుంతసంక్రాంతవిజయుఁ
గంతు రతికాంతు నేదేవి గన్నతల్లి
యట్టిజలనిధికన్య లోకైకమాన్య
కలిమిపైదలి మాయింట నిలుచుఁగాత. 4

ఉ. శ్రీకరశోణరత్నరుచిఁ
జెన్నగుప్రస్ననిమేనితోడ బం
ధూకసుమారుణాంబరము
తో నునులేనెలనొప్పు కొప్పుతోఁ
బ్రాకటలోచనత్రయవి
రాజిత మైనమొగంబుతోడ న
స్తోకకృపావిభూతి నిలు
చుఁ భువనేశ్వరి నామసంబునఁ. 5

క. శారద వీణాగానవి
శారద తనుకాంతివిజితశారదశరభృ
న్నారద మామకకృతికిన్
సారదయఁ సలుపుటించుఁ జాతుర్యకళల్. 6

క. నిజముఖమదలోభాళి
వ్రిజముఖరిత్తదిఙ్ముఖుఁ సుహానితాళుఁ
గజముఖుఁ బంచముఖాత్మజుఁ
నజముఖబర్హిర్ముఖనుతు నాత్మ భజింతుఁ. 7

సీ. శ్రీరామనామసుధారసమదవిదిం
దిందిరం బైవ్వాని ధీసమృద్ధి
భారతామ్నాయాదిబహుతరగ్రంథముల్
రచియించె నెవ్వాఁడు ప్రచురఫణితి
నార్య యెవ్వనిజిహ్వ నాత్మీయనఖశిఖ
ర్షములచే బీజాక్షరములు వ్రాసె
శూరుఁ డేశూరుని చారుతరాంగంబు
నిజకిరణావాప్తి నెగడఁ జేసె

గీ. నట్టికవితారమాకలశాంబునిధుల
వామలూరుసముద్భవవ్యాసకాళి
దాసకవిమయూరులఁ దలఁచి కొల్చి
యంజలి ఘటించి ప్రార్థింతు నన్యహంబు. 8

మ. ఎలమి న్నన్నయభట్టుఁ దిక్కనయ భీ
మేశోద్భుని నోమ్ము న
న్యలఘుప్రాభవుఁ బెద్దనార్య ఘనుఁ భో
[illegible] శ్రీనాథుఁ విం

గళిసూరన్నను భాస్కరుఁ డిమలవా
క్చాతుర్యసంసిద్ధికిం
జెలువొప్ప న్వినుతింతు వాంధ్రధరితా
సృష్టిక్రియాస్రష్టలన్. 9

చ. నెఱి గిరిజేశుమాళిఫయి
నేనును దాను వసింతు మెట్లు నా
కుఱవు సుధామరీచి యని
యుమ్మెలపు వ్వినురీతి ముమ్మరుం
డఱచినఁ బ్రొజ్జతోడ సము
డౌనె వృథా కవినంచు నెల్లెడం
దఱుచుగఁ బ్రేలుఁగాక కవి
తారసవాసన తా నెఱుంగునే. 10

క. కోకిల పలికిన నోర్వని
కాకవులతెఱంగునఁ గుకవినిరూక్తులకుం
గాకవు లఱచిన నేమి వి
వేకనిధులు బుధులు చెలఁగి వింతురు కరుణన్. 11

క. కొఱమాలి పలికి మూఢత
నెఱపక సత్సభల కూనినియది నిలుఁదు మీ
రెఱుఁగనియది త ప్పనకుఁడు
పిఱికితనములేని కుకవి బృంఛములార్యా. 12

గీ. అనుచు నిష్టదేవతాదినుసత్కవి
వందనంబుఁ గుకవినిందనంబుఁ
జేసి తెనుఁగుబాస భాసుర మగుగతిఁ
గబ్బ మెలమిఁ జేయఁ గాఁ దలంచి 13

గీ. స్కాందమునఁ దగు నేబదిఖండములను
ధరణిధరములఁ గనకభూధరముకరణి
మేటియై ధర్మఖండంబు మిగుల నలరు
నదియు నానేర్చురీతిఁ జెప్పెద ముదమున. 14

స్రగ్ధర. చంచన్నిర్మాణలక్ష్మీసమధికఫలద
స్కాందకల్యాణవాణీ
పంచాశత్ఖండహారప్రవిమలతరళో
ద్యాసియై ధర్మకర్మ
ప్రాంచల్లీలాస్పదంబై హరమురహరమా
హాత్మ్యశోభాంచితంబై
యొంచఁ శ్రీధర్మఖండం బిది దురితతమో
హేళియై హాళి నొప్పున్. 15

క. అని యూహించుచు నే నొక
శనిత్రయోదశిఁ బ్రదోషసమయంబున శం
భునిఁ బార్థివేశుఁ బూజిం
చి నియతి నున్నంత నానిశీథినియంతన్. 16

సీ. మణిగణాంచిత హేమమయకర్ణకుండల
చ్ఛవి గండమండలిఁ జొకళింప
నలఁతిరుద్రాక్షపేరులతోడ నురమున
హారహారములు క్రొందళుకు లీన
హస్తారుణద్యుతి నామ్రేడితప్రభ
నబ్జరాగాంగుళీయకము లమర
తపనీయమేఖలతళతళల్ కటితటిం
దరుణార్క-రుచులఁ ద్రస్తరు లొనర్ప

గీ. స్వర్ణవర్ణాంగకమున జ్యోత్స్నావిశుద్ధ
భూతి చెలువొంద నొకమహాపురుషవరుఁడు
తళుకుమొగమునఁ జిఱునవ్వు బెళుకుఁగనులఁ
గరుణయుఁ దలిర్పఁ గలలోనఁ గానుపించె. 17

గీ. అచ్చెరువు నొంది యతఁ డెవ్వ రనియు నెఱుఁగ
కే నమస్కృతిఁ గావించి యెదుట నిల్చి
యున్నతటి నన్నుఁ జూచి ప్రసన్నభణితి
నాదరించుచు నతఁ డిట్లు లానతిచ్చె. 18

గీ. సర్వధర్మకర్మసారసంగ్రహశోభి
యైనధర్మఖండ మాంధ్రభాష
నీవు రచనసేయు మీకథ మాపేర
నంకితంబుసేయు మనఘచరిత. 19

వ. అనియె సంత నొక్కమహాత్ముండు మదూహ్యనితేజంగున
నేతెంచి యుల్లస మధురస్వరంబున నిట్లనియె. 20

క. ఇతఁ డమృతలింగ మితనికిఁ
గృతి యొసఁగుము నీదుకోర్కు లెల్ల ఫలించున్
గృతికిఁ గృతి యొసఁగుసుకృతికి
నతులితశుభవిభవలాభ మగు టద్భుతమే. 21

వ. అనియె నాలోనన మేలుకాంచి యుదంచితకౌతూహలాయత్త
చిత్తుండనై. 22

ఉ. శ్రీమయవాగ్విలాసుఁడు స
శేషలిపిప్రవణుండు భూరిశో
భామహనీయమూ ర్తియుఁ బ్ర
బంధనిబంధనబంధురక్రియా
భామహితుల్యసూత్రుఁడు నృ
పాలకపూజ్యుఁడు నంచుఁ దన్ జను
ల్వేమరునెంచ దిట్టకవి
వేంకటరాయకవీంద్రుఁ డొప్పగున్. 23

చ. అతనికృపాకటాక్షవిభ
వాతిశయం బనిశంబు గల్గ నే
నతులకవిస్వీకృతత్వమహి
మాఢ్యతఁ బ్రౌఢిమఁ గంటిఁ గావునం

గృతమతిచేఁ బ్రబంధ మొన
రించుతలంపును స్వప్నముక్ సమం
చితగతి నమ్మహాత్మునకుఁ
జేతులు మోడ్చుచు విన్నవించితిక్. 24

వ. మద్గురుండైన యక్కవివరుండు నత్యంతకృపాతరంగితాంత
రంగుండై. 25

సీ. ధాత్రి భారద్వాజగోత్రపవిత్రుఁడై
సురుచిరాపస్తంబ సూత్రుఁడఁగుచు
నిరతాన్నదానాభినిరతుఁడౌ నీదుల
పలినరసామాత్యపౌత్త్రివరుని
సంతతపూజితశంకరుం డగుశంక
రామాత్యమూళికి నాత్మభవునిఁ
బార్శ్వుని నచ్చమాంబాగర్భశుక్తి ము
క్తామణి నీశ్వరధ్యాననిరతు

గీ. భవ్యశృంగారమంజరీకావ్యరత్న
మాంధ్రిభాష నొనర్చిన యనఘచరితు
శంభునిభుఁ డగు నివృటూరిశంభుశిష్యు
ననుభవానీశనామముఁ గన్గొనుచుఁ బలికె. 26

క. శ్రీకర మత్కారుణ్యర
సాకలనఁ బ్రబంధకర్త వై యలరితి వీ

వీకృతికన్య న్మాన్యన్
శ్రీకంఠున కర్పణంబుసేయుము వేడ్కన్. 27

గీ. అఖిలలోకైకనాయకుం డయిన శ్రీగి
రీశ్వరుఁడు మల్లికార్జునుఁ డిందుమూళి
యిష్టదైవంబుగద నీకు నీప్రబంధ
మంకితముసేయు మీ నమ్మహాత్మునకును. 28

క. చెఱుకున ఫలముం, బసిఁడిం
దఱుచుగఁ దావియుఁ, బటీరతరువున విరియున్
వఱలినగతి నీకృతికిన్
గఱకంఠుఁ డధీశుఁ డగుట గౌరవము మహిన్. 29

వ. అని యానతిచ్చిన. 30

చ. లలితనవీనతాండపవి
లాసవిశేషకపర్దభృజ్జటా
వలయసరిద్ఘళంఘుళర
వప్రతతిప్రతిభాసమానవా
గ్విలసనశాలియైన యల
వేంకటరాయకవీంద్రచంద్రు నే
నలరి నుతించి మ్రొక్కుచుఁ ద
దాజ్ఞఁ బ్రబంధమునేయఁబూనితిన్. 31

మ. హరిశౌర్యుండగు రావుమాధవనృపా
లాగ్రేసరుం గావ్యచా

తురి మెప్పించి తదీయసత్కృప సిరుల్
దోరంబుగా నంది బం
ధురలీజుం డయి వక్కలంకనులపా
థోరాశీరాకాసుధా
కిరణుండై తగు వీరభద్రసుకవిం
గీర్తింతు నానెచ్చెల్లిన్. 32

క. అనుచున్ మఱియు నిదానిం
తనవిద్వత్కవ్రులఁ బొగడి తత్కారుణ్యం
బున నీకబ్బము నానే
ర్చినచందంబునఁ దెనుంగుసేయుదు వేడ్కన్. 33

గీ. అంగనాసంగవామాంగుఁ డర్ధనాంగుఁ
డఖిలకారణకర్త లోకైకభర్త
భక్తవితతికి ముంగొంగుపసిఁడి మేటి
వేల్పు శ్రీగిరిపతివంటివేల్పు గలఁడె. 34

వ. అని తలంచి మ్రొక్కి యమ్మహాదేవునకు. 35

షష్ట్యంతములు.

క. భవునకు సహస్రదళసం
భవముఖ్యనిలింపవినుతపదవిభవునకున్
భవవారిరాశికుంభో
ద్భవునకు ఫాలాక్షవిజితభావభవునకున్. 36

క. ధరణిశశాంగునకును శశి
తరణిరథాంగునకు దైవతభుజంగునకుఁ
సరిదధిపనిషంగునకుం
గరధృతసారంగునకుము గౌతాంగునకుఁ. 37

క. అజరాళిమౌళిరత్న
వ్రజజనితమయూఖపిహితవరచరణునకుఁ
రజతాచలశరణునకుఁ
భుజగేంద్రాభరణునకుఁ ద్రిపురహరణునకున్. 38

క. భూరిశిరశ్చంద్రసుధా
ధారోజ్జీవితశిరోధితలహారితపం
కేరుహభవమస్తకకృత
సారస్తుతిముదితునకును సద్విదితునకుఁ. 39

క. వ్యాళాధిపవృతమంథర
శైలోన్మథితాంబురాశిసంజాతమహా
కోలాహలహాలాహల
లీలాసంహరునకు దళితమారునకుఁ. 40

క. సోమార్ధకలాపునకుఁ
హైమవతీసమ్మదాంచితాలాపునకున్
హేమాద్రిచాపున కుద
స్తామితబలసామజాసురాటోపునకున్. 41

క. సతతదిదృక్షాగతహిత
తత్తత్తిర్థికమానవార్పితస్వర్ణమణీ
చతురనటీకరితురగా
ద్యతిసంభారునకుఁ ద్రిజగదాధారునకున్. 42

క. శ్రీగిరిశిఖరాభ్యున్నత
ధాగధగద్భర్మనిర్మితప్రాసాదా
భోగనివాసున కగజా
యోగార్పితసతతమానసోల్లాసునకున్. 43

క. సాదరకృపామతికిఁ దరు
ణాదిత్యసహస్రశోభనాచ్ఛద్యుతికిన్
వేదావళికృతనతికిన్
శ్రీదవ్రీమాభిరతికి శ్రీగిరిపతికిన్. 44

ప. సభక్తిసమర్పితంబుగా నాయొనర్పంబూనిన ధర్మఖండం బను
ప్రబంధరాజంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 45

శా. శ్రీనిత్యం బయి నైమిశం బలరు థా
త్రి నైన్మానిసింహప్రయు
క్తానూనాధ్వరహోమధూమజలవా
హవ్యాహనిధ్యానసం
ధానాఖండశిఖండితాండవనిదా
నప్రౌఢ షడ్జ స్థిర

స్వానాయోజితనల్లకేక్వణనది
వ్యస్త్రీమనఃకాంతమై. 46

గీ. శౌనకాదు లయిసమూను లాన్వై మిశౌ
రణ్యమున నగణ్యపుణ్యకథలు
వినఁగ నాసఁజేసి వినయసమేతుఁ బ్ర
ఖ్యాతు సూతుఁ బ్రీతిఁ గాంచి యనిరి. 47

గీ. రామదేవునినామంబు ప్రేమతోడ
వినఁగ వేడుక యయ్యె నో యనఘ మాకుఁ
దెలుపవయ్య మహాభాగ ధీసమేత
ఖ్యాతవినుతపురాణార్థజాత సూత. 48

మ. అనినఁ సూతుఁడు శౌనకాదులకు నా
హ్లాదంబుగా నిట్లను
న్వినుతింపం దగు పృచ్ఛచేసితిరి యెం
తే మేలుమేల్ రామదే
వునినామంబు ద్రిలోకపావనతచేఁ
బొల్పారు నానేర్చిన
ట్లానరం దెల్పెదఁ జిత్తగింపుఁడు తదీ
యోదారమాహాత్మ్యమున్. 49

సీ. కమలాత్మ వనమాలికావిరాజితపక్షు
సుస్మితముఖపద్మ సుగుణసద్మ

దరచక్రివరకరు దానవభీకరు
బాణబాణాసకృపాణిఁ బాణి *
సనకాదిసేవ్యు నిర్జరభావ్యు ఘనఘనా
ఘనదేహు నాజానుకలితబాహు
సుందరు ధృతిజితమందరు లక్ష్మణ
శత్రుఘ్నభరతాదిసహితు మహితు
గీ. మారనిభు విభుఁ బ్రిభు నత్యుదారు వీరుఁ
గనకభద్రాసనాసీనుఁ గనకవసను
నవనిజాకాము రాము లోకాభిరాముఁ
దలఁచి నుతియించునరుఁడు సద్ధన్యతరుఁడు. 50
గీ. రాజశేఖరు ఖరదైత్యరాజదమను
నచ్యుతు ధరాత్మజామనోహరు నహీన
రత్నభూషణభూషితు రాము శివు భ
జించుసుకృతి కృతార్థుఁడై కాంచు ముక్తి. 51
గీ. అనఘుమై యాద్యమై పరమాత్మయై ని
రంతరానందమయమై యనంత మగుచు
యోగివరు లాత్మ రమియింప నుల్లసిల్లు
నట్టిబ్రహ్మంబు రామాహ్వయమునఁ దగియె. 52
క. రా యనినంతనె మొగమునఁ
బాయును వృజినవ్రిజంబు వడి నది మరలన్

* కృపాణపాణి—వ్రా.ప్ర.

డాయక యుండ మకార ము
పాయమునఁ గవాట మిడినవగిదిఁ బొసంగున్. 53

గీ. రామ యనినయక్షరద్వయం బెవ్వని
రసన నధివసించుఁ బొసఁగ నతఁడు
జ్ఞాని మౌని పుణ్యశాలి కులీనుండు
సకలవేదవేది సుకృతి జగతి. 54

ఉ. జారుఁడు వేదశాస్త్రగురు
సద్ద్విజనిందకుఁ డార్యగర్హితా
చారుఁడు హేతునిష్ఠకుఁడు
సంతతభోగపరుండు లోభియుం
జోరుఁడు పాపి నాస్తికుఁడు
జూదరియుం బిశునుండు లోనుగా
వీరలు రామనామజప
వృత్తిఁ గృతార్థతముల్ వసుంధరన్. 55

క. దేవారాధనరహితులు
దేవబ్రహ్మస్వహరులు స్త్రీలోలు రస
ద్భావులు పులిందపుల్కస
సేవకులుఁ రామనామసేవఁ బవిత్రుల్. 56

గీ. స్నానసంధ్యాజపాద్యనుష్ఠాన వైశ్వ
దేవవిరహితుఁ డయినభూదేవకులుఁడు

మహితవిప్రోచితాచారసహితుఁ డయిన
శూద్రుఁడును రామజపమున శుద్ధుఁ డరయ. 57

గీ. అధికవర్ణాంగనాగామి యధమవర్ణ
కామినీసంగతుం డుదక్యారతుండు
నిజకులాచారరహితుండు నీతిబాహ్యుఁ
డనయమును రామజపమున ననఘు లవని. 58

గీ. విహితసత్కర్మములు మాని వెస విరుద్ధ
కర్మకరు లగు యాతనాగామివిప్ర
రాజవిట్శూద్రవరులు శ్రీరామనామ
జపమునఁ బవిత్రు లగుట నిస్సంశయంబు. 59

గీ. ఎట్టికూఁకిరు లయిన నెలమి విరక్తు లై
నిర్మలాత్ము లగుచు నియతి రామ
నామజపము సల్పి రామసారూప్యంబుఁ
జెంది సుఖముఁ బొంది యుందు రెపుడు. 60

గీ. అవని సంసారసంస్థితుం డయ్యు రామ
నామజప మొనరించిన నరుఁడు దురిత
సమితి నంటక నిర్మలత్వమున మెఱయుఁ
బంకకీటంబుగతి నతిప్రౌఢరీతి. 61

సీ. మందాత్మదేహాభిమానమాయాస్మయ
పరిముఖముల్ విడనాడి భక్తిఁ బూని

సకలకర్మవిరక్తిఁ బ్రకటించి సంగవి
నిర్ముక్తుఁడై యతినిష్ఠతోడ
నారదాదిమునీంద్రవారపూజిత మగు
శ్రీరామనామప్రసిద్ధజపము
వ్యత్యస్తముగ నైన వరుసతో నైనను
స్మరియించి దుష్కృతచరితుఁడైన

గీ. రుచిరగతిఁ బొందు రామసారూప్యముక్తి
మును కిరాతుఁడు రామసన్మనుజపమున
ననఘులు నుతింప వాల్మీకి యగుచుఁ బ్రబలి
కలుషముల నుజ్జగించినకరణి ధరణి. 62

గీ. అనినఁ గథకునితో శౌచకాదు లనఘ
యాకిరాతుని తెఱఁ గెట్టి దరయ నతఁడు
వామలూరూద్భవుం డెట్టివలన నయ్యెఁ
దెలుపు మచ్చెరు విది యనఁ బలికె నతఁడు. 63

ఆ. వెలయ నక్కిరాతువృత్తము మీకు నే
విన్నవింతు వినుఁడు వీను లలర
సరసఁ బదియు రెండుసంవత్సరము లనా
వృష్టి యయ్యెఁ దొల్లి విశ్వమునకు. 64

చ. అవని కనగ్రహంబుగ గ్ర
హంబులు వక్రగతిం జరింపఁగా

నివిరెఁ గొలంకులు న్నదులు
నెండలచేఁ జెడె సస్యసంఘముల్
జన మటి వర్ణధర్మములు
సంకర మయ్యె నశించె సగ్వజం
తువులును ధారణల్ దొఱఁగి
తోఁచెను క్రూమము పాపధామమై. 65

వ. అక్కాలంబున. 66

క. పన్నిరువురు భాస్కరులుం
బన్నినఁ దనచెలువ వాయని దని లో
నెన్ని హిమగిరికి నరిగిరి
సన్నుతగతి ధర్మపరులు సప్తర్షివరుల్. 67

ఆ. అరిగి కాంచి రొక్కయటవి నసేకప
వదనదానసేకవర్ధితాతి
తుంగశిఖరకుసుమసంగతతారకా
విసరభూరుహములఁ బొసఁగుదాని. 68

సీ. నకులకీచకభీమ శకునిశిఖండిసం
కలితమై భారతకథ యనంగ
శరభ కేసరిగజర్షభగవయాదిస
నాథమై రామాయణం బనంగఁ
బద్మ్యమ్మశంబర రామబృందావన
దక్షత భాగవతం బనంగ

---

*చెలువ, చెలువు—వ్రా. ప్ర.

హరిణీభుజంగప్రయాతాభిరామమై
సలలితవృత్తశాస్త్రం బనంగ

ఆ. నచ్చభల్లఖడ్గ హరిపుండరీకాళి
నహిత మగుచు యుద్ధమహి యనంగఁ
దనరుదాని దేవదానవాభేద్యమై
యమిత-చోరహృద్య మయినదాని.

ఆ. ఇందుమూర్తి రీతి నిల బుుషసేవ్యమై
గౌరి యనఁగ స్థాణుకలిత మగుచు
నగరుతిలకశోభియై కావినియుఁబోలె
నొనరి సిరులు గవయు చున్నదాని. 70

క. ఝిల్లీగణనాదితమై
మెల్లం బగునయ్యరణ్యముం జొచ్చి మిథ
స్సల్లాపంబుల నమ్మని
తల్లజులు చనంజనంగఁ దన్మధ్యమునన్. 71

ఉ. అంతికపక్ష్మణాధివతి
యైనపులిందుఁ డొకండు సర్వజీ
వాంతకుఁ డంతకప్రతిముఁ
డాయతబాహుఁడు నీలదేహుఁ డ
త్యంతనిశాతఖడ్గవిశి
ఖాస్త్రకఠోరకుఠారతూణస

తుఁ్కంతధరుండు నిర్దయుఁడు
గ్రూరుఁడు చోరుఁ డుదారుఁ డెంతయుఁ-

గీ. మాంసఖాదనమధుపానమాంసలుండు
పింగళాక్షుండు పరిణాహపీనవక్షుఁ
డధ్వగామిజనౌఘవిత్తాపహరణ
మరణకరణాతిదృఢకరచరణుఁ డతఁడు. 73

సీ. ధర్మగుణాసక్తిఁ దలఁపనేరక పూని
ధర్మగుణాసక్తిఁ దగ మెలంగి
విప్రవరావనవిధిఁ బరాఙ్ముఖుఁ డయి
విప్రవరావనవిధి భజించి
కనకాంబరధ్యాన గంధ మెఱుంగక
కనకాంబరధ్యాన గతిఁ జెలంగి
యనిమిషభక్తసమాసక్తిఁ జెందక
యనిమిషభక్తశోభనతఁ జొక్కి-

తే. ధీవరాదృతమహిమచేఁ దేజరిలక
ధీవరాదృతమహిమచేఁ దేజరిల్లి
పుణ్యజనఘనవిఖ్యాతిఁ బొందలేక
పుణ్యజనుఁ డనువిఖ్యాతిఁ బొనఁగువాఁడు. 74

తే. కనియెఁ గాపాయవల్కలాజినవసనుల
లలితరుద్రాక్షమాలికాకలితభూతి

ధరుల దండకమండలుకరుల నుదిత
తరణిపావకనిభదీప్తితనుల మునుల. 75

తే. కామసంహరణాతిప్రగల్భ లగుట
హరుప్రతిచ్ఛాయ లనఁ దమోహానసశక్తి
నర్కమూర్ధ్వంతరము లన నలరునట్టి
ఘనరజఃఖండనస్వచ్ఛతనుల ఘనుల. 76

చ. పొదలమఱుంగున నిలిచి
పొంచి కనుంగొని చోరపుంగవుం
డదయత నస్మదీయవిశి
ఖావళి నేఁ డిదె వీరి నొంచెదం
గదిసి సమస్తవస్తుతతిఁ
గైకొని పుత్త్రికళత్రరక్షచేఁ
బూదలెద నంచు నెంచి మదిఁ
బొంగి ముసీంద్రులమ్రోల నిల్చినన్. 77

సీ. బహుళసాలగ్రామ భరితలోహితతామ్ర
సంపుటావళి నికుంజములఁ బెట్టి
వివిధబృసీవరివేష్టితపుస్తక
సంభార మందంద జాఱవిడిచి
వల్కలముద్రిత వరదేవపూజోప
కరణసామగ్రి లాఁగలను మీఁటి

పుణ్యాపగాజలపూరితస్ఫాటిక
స్వచ్ఛకుండికలు పార్శ్వముల వైచి

తే. హాటకచ్ఛాయ నెఱిమించు నంగకములఁ
జెమట లుప్పతిలంగ దిగ్భ్రమము గదిరి
మూనదశపూని గమిగూడి మానసములు
వాయుధుత మగు నావకై వడిఁ జలింప. 78

సీ. యమ ఇవ పాటచ్చరాధమోఽయం సము
పాగతః కర్తవ్య మత్ర కిన్ను
నితరాం నజానాతి నిర్ఘృణోఽస్మాఁ ఖలు
దాతు మస్మై తపోధన మృతే హి
నాస్తి వరాటక మపి బతాస్మత్సదే
శే హరిష్యతి కిన్ను జీవితాని
గంతవ్య మిహ కుత్ర కా వా గతి స్తతో
గంతుం సమర్థా న కాతరాశ్చ

తే. రక్షకః కో ను రామాంతర స్త మేవ
శరణ ముపయామహే వయం సమ్మదేన
రామ ! పాహి ! హారే ! కృష్ణ ! రక్ష ! రక్ష !
యనుచు మానులు కళవళ మంది రపుడు. 79

క. ఆలీల మునులవచనము
లాలించి శరంబు వింట నమరిచి చోరుం

డాలీఢపాదుఁడై తా
నాలో నిలునిలువుఁ డనుచు నరికట్టుటయుక్త. 80

క. సన్మార్గరోధి యయ్యె న
సన్మార్గవిహారి యుల్లసద్వింధ్యమహీ
భృన్మార్గమున హిమావని
భృన్మార్గంబున నటంచు భీతిల్లి మునుల్. 81

తే. జడధియోఽప్యాపదం ప్రాప్య సంతరంతి
తరణ మస్మాక మద్య చిత్రం కి మత్ర
త్యజ్యతాం సాధ్వసం భవితవ్య మేవ
భవతి తన్నాన్యథా యని పలికి మఱియు. 82

సీ. యేన కేనాప్యుపాయేన మనీషిణఃప్రతరంతి భువి బుద్ధిపాటవేన
జడతయా కిం భవిష్యతి తస్కరాధమో
బాణబాణాసనపాణి రేతి
అస్మాభి రిహ ధైర్య మాలంబనీయం కి
లాభాషణీయ స్తథాఽయ మస్తు
సంబోధయామహే సమ్యగేనం తతో
రక్షకో వర్తతే రామ ఏవ

తే. యనుచు నన్యోన్య మూరీతి నాడి మాను
లాపుళిందున కాభిముఖ్యము భజించి

సకుశనిర్మలశయకుశేశయము లెత్తి
సలికి రిట్లని యుచితంపుభాషణముల. 83

చ. జలరుహపత్రనీరకణ
జాలముచందము జీవితంబు చం
చలజలబుద్బుదం బనఁగఁ
జాలు కళేబర మెంచి చూడఁ జం
చలలతెఱంగునం బొదలు
సంపద లింపగుభోగముల్ శర
జ్జలదముచాయలం బరగు
సర్వము నస్థిర మెన్నిభంగులఁ. 84

క. మూత్రపురీషంబులకుం
బాత్రము శోకంబుఁ బెనుచుఁ బలుతెఱఁగులఁ దా
పత్రయదూషిత మగుచుం
గాత్రము నెఱి మించు మించుగతిఁ జంచలమై. 85

చ. ఎముకలు కంబముల్; నరము
లెన్నఁగఁ బెండెలకట్లు; మాంసర
క్తము లనులేపనంబు; పయి
కప్పు త్వచంబు స్రవించు పెక్కు—చి
ద్రములను బూతిగంధకలి
తంబు; రుగాశ్రయ మై చెలంగి దే

హాము దగ నిల్లుసోలెఁ గడు
నస్థిరమై పరగున్ వసుంధర. 86

తే. అస్థిరం బైనయట్టి దేహంబుకొఱకుఁ
గదిసి యన్యాయములు సేయఁ గలుష మొదవుఁ
దాన నిరయాధివాసంబు దప్పఁ దుర్వి
సంతకన్నను గీ డెద్ది యరసిచూడ. 87

సీ. ధరణీవిబుధవిత్తహరణహింసలకన్న
నధికతరంబైన యఘము గలదె
బ్రహ్మస్వహరణపాపమునకు నెనయైన
దెంచ మహాపాపపంచకంబు
ధారుణీనిర్జరదర్వ్యాపహరణాగ్ని
కులతూలికాశైలముల హరించు
ధర నేకవింశతినరకసంగతిఁ దూన్చు
బ్రహ్మస్వహరణంబె భారమయ్యె

తే. సనసిసువిత్తము హరించు నధము లనుభ
వించునారకయాతన లెంచఁదరమె
రహిఁ జతుఃపంచషట్సహస్రముఖు లయిన
విధిశివస్కందపన్నగ విభుల కయిన. 88

క. అని మఘుఁడనచనరచనల
మునిముఖ్యులు ధర్మనూగ్గమున నీగతిఁ బ

ల్కినయాపల్కులు వెడవెడ
విని వికవిక నగి పుళిందవిభుఁ డిట్లనియెన్. 89

ఆ. అటమటించి పోవనిటు చెప్పితిరి మిమ్ము
జరగనీయ నిప్పుడె సవరఁబెట్టి
యొడిసికొందు నొడమి యొగి నాలి బిడ్డల
బందుగులను మనిచి బ్రదుకు గందు. 90

చ. అన విని వానిఁ జూచి మును,
లారయఁ బుత్త్రకళత్రరక్షకై
యనయముఁ గ్రూరవృత్తి మెయి
సర్థము నీవు గణించెదేని నీ
ఘనతరమైనకిల్బిషని
కాయముభాగము వారు గొందురో
కొనరో యెఱుంగఁ దెల్పు మవి
శుంఠితలీల నటంచుఁ బల్కినన్. 91

క. సూరివరు లయినవారల
సారసుధాసారనిభవచస్సంగతిచేఁ
గ్రూరుం డగుచోరుఁడు న
క్రూరుండయ్యెన్ సమస్తగుణమణిఖనియై. 92

ఆ. పూర్వజననసుకృతమున సాధుసంగతి
గలుగు దానఁ దొలఁగుఁ గలుషమనుమితి

యందుఁ జిత్తశుద్ధియగు నందుఁ బుణ్యంబు
లొదవు దానఁ గలుగుఁ ద్రిదివవసతి. 93

క. తులసీసేవయు గంగా
జలములఁ గ్రుంకులయు విష్ణుసంభజనము సా
ధులసహవాసంబును ని
చ్చలు సారము లగు నసారసంసారమునన్. 94

తే. సంగతి దొలంగవలయు నేసరణినైన నఁ
బూని తొలఁగకయున్న సత్పురుషవరుల
సంగతిఁ బొసంగవలయు నిస్సంశయముగ
నదిగదా సంగతి హరించు నౌషధంబు. 95

వ. కావున నవ్వీరుం డగుచోరుండు నిజప్రాగ్జనికృతం బగుసుకృ
తంబున నొదవినయమ్మహామహులసందర్శనసంభాషణధర్మో
పదేశంబులఁ దనతలువతనంబుఁ దొలంగంబెట్టి యతిలలిత
మృదులచిత్తుండై యత్తపోధనసత్తములకు నమస్కరించి
యిట్లనియె. 96

ఆ. ఏ నొనర్చునట్టినృజినంబు నాపరి
జనము సగము పంచుకొనునొ లేదొ
యడిగి వత్తు మరల నరుదెంచునంతకు
నెలమి నిచట నిలువవలయు మీరు. 97

క. జీవితము మీఁదిప్రేమం
బీవలనం గలిగెనేని యిచ్చట నిలువుం

డావల న న్నెఱుఁగుదురే
భీవిరహితు నహితవీరభీషణమూ ర్తిఁ. 98

ఆ. అరిగి తిరిగి మరలు నంతకు నిట మీర
లొండువలన సురగ కుండుటకును
బ్రిత్యయార్థమయిన బాస యొసంగిన
మిమ్ము నునిచి పోదు మిన్న కేను. 99

వ. అనినవార లందఱు నొక్కమాఱుగా నిట్లనిరి. 100

ఆ. ఈవు తిరిగిమరల నేతేరకయ మున్ను
చనినవారమేని శబరవర్య !
కలుగు బ్రిాహ్మణాధికార మొనగ్నని
యతని కైన దురితగతులు మాకు. 101

వ. అనినం బుళిందుం డిట్లనియె. 102

క. ఎందు సముదాయకృత మది
పొం దగునే యొకని దనఁగ భువిఁ గావున మీ
రందఱు నొక్కటఁ బలుకఁగ
నందమె వేర్వేఱ నొడువుఁ డాశపథంబుల్. 103

వ. అనవుడు. 104

సీ. సప్తఘ్రమ్రము లుషస్సాన్నంబుసేయని
చెనఁటిదుర్గతిఁ బో వసిష్ఠమూని
సతతశూద్రగ్రామసంవాసి యగునట్టి
కలుషాత్మగతిఁ బొందఁ గౌశికుండు

వైశ్వదేవము మానివలనొప్ప భుజియించు
పాతకీగతిఁ బోవ గౌతముండు
శ్రోత్రియుం డైనభానురు నుపేక్షించు ని
ర్దయుగతిఁ బో జమదగ్నిమునియుఁ

తే. గశ్యపుఁడు గురుఁ దిట్టినకర్మగతులఁ
గమలహితు *సంజఁ గనువానిగతుల నత్రి
మహి నసాక్షికభోజియౌ మనుజుగతుల
వడి భరద్వాజుఁడును బొందువార మనిరి. 105

వ. అని పునరాగమనంబునంతకు నిలువక యరిగితిమేని యిట్టిదు
ర్గతులం జెందంగలవార మని ప్రత్యయంబుగాఁ బ్రత్యేకం
బును సత్యంబులు వలికిన నతండు వారలపలుకులు నమ్మి
యత్యంతరయంబున. 106

క. కోలహరిహరిణశరభ
వ్యాళశ్వాపదతరక్షువారణగోలాం
గూలాచ్ఛభల్లఝిల్లీ
కోలాహలభరితమయిన కోనం జనియెన్. 107

వ. ఇట్లు చనిచని హరిదంతదంతిశుండాదండాయతప్రశస్తహస్తం
బుల శరశరాసనంబు లలనరించి మెఱుంగుల రంగు లీను
కఱకుంగోఱలు బయల్వడ నిస్తులాస్త్రోకస్తనితఘోషణభీషణ

---

* 'నతుచి' అని వ్యాఖ్యాతపాఠము.

భాషణంబు లడర నీలాంబుదకదంబంబులడంబు విడంబించు కాయంబుల నిరులు వెల్లివిరియించు ఘోరవీరపుళిందబృం దంబుల నందంబయి కీకసభక్షణలోలంబు లై యన్యోన్య జన్యంబు లొనరించుకొలేయకజాలంబులకోలాహలంబులును కాదంబరీఘటానేకపిశితరాశిపరిపూర్ణపణంబులచెంత నేపు మీఱి మిన్నునం బన్ని యెన్నికకు మిగిలి వలయాకారంబున నెఱచిరుచిం బఱచి యెఱకలకరువలి నవకర్వికర్వి లగు విక్రియికజనంబులఁ జీకాకునం జీకులఁ గావించి చంచుచర ణంబుల నవ్యకర్వ్యకబళంబు లాకస్మికంబుగా గ్రహించి ప్రడీనోడ్డీనగతుల నతులజవంబునం బఱచు కాకకంకగృధ్రా ద్యత్తుదర్పితులకలకలంబును గలసి యంభోనిధానానూన ధ్వానంబు ననుకరింప ననేకపతాకానీకధ్వజతోరణపూరణ శరణరాజివిరాజితం బయి సురాహితాలయంబు గావున లంకాపురం బన భోగిసీభుజంగశతసమావృతంబు గావునఁ బాతాళభువనం బన సుకృతిజనదుష్ప్రవేశంబు గావున నం యమనీనగరం బన నింపుపెంపుమీఱు పక్కణంబు బ్రవే శించి నిజసదనంబున కరిగి బంధుజనకృతవందనాలింగనములం బూజితుండై వారల బహూకరించి నూత్నరత్నభిత్తిస్థాపిత హీరవారముకురనికరరంజితంబును స్వర్ణవేదికాంచితంబును చిత్రవితానశోభితంబును కనకరచితంబుననగు కేళీగృహంబుఁ బొచ్చి హంసతూలికాతల్పంబున నాసీనుండై తనమనంబునం

చెనఁగొనిన నంత యంతఃపుం గులకాంతకుఁ దెలుపం
ధలంచి యంతఃపురంబునకు రావించిన. 108

సీ. తెలిగోము గలసోముచెలు వోమునగుమోము
* కంజాతసుషమఁ జీకాకుపఱుప
బలువాలుగల నేలు లలివాలుఁజూపులు
వలరాజుతూపుల వంక లొత్త
నరుడారునెరి మేరుగిరిఁ గేరు గుబ్బలు
జక్కవకవల నుచుక్కుమనఁగఁ
బెనుమించులను మించు ననుపించునెమ్మేను
జాళువానెఱడాలు డీలుపఱుపఁ

ఆ. దేటిదాఁటుఁ బదరి తిరమొప్పు నొప్పుల
కుప్ప యైన కప్పుఁగొప్ప ధనర
నెంచ నంచలకు నుదంచితగతిఁ జూపు
గమన మొప్ప మందగమన వచ్చె. 109

ఉత్సా. వచ్చి యొచ్చె మింతలోక
వారిజాక్షి వీడియంపం
బిచ్చి యిచ్చకమునఁ దాల
వృంత మంత నండి చా
నచ్చి మెచ్చి కంకణక్వ
ణంబు మోవి వీవఁగా

---

* సుషమంబు కాకుపఱుప—వ్రా.ప్ర.

నిచ్చ మెచ్చి చోరవీరుఁ
డిట్టు లనియె నెనయఁగఁ. 110

చ. అడిగెద నొక్కమాట మగు
వా! యది తథ్యమ పల్కు మిథ్యగా
నొడువకు మిథ్యఁ బల్కిన ని
ను స్మృతిలో నెఱుఁగమ్మ మిథ్యగుం
బొడవగునట్టిపాపమును
బొందుగఁ దథ్యవచోనిరూఢికిం
గడచినయట్టిధర్మము జ
గంబున లేదు తలంచి చూడఁగన్. 111

ఉ. సత్యము సాధుసమ్మతము
సత్యముచే నగుఁ బుణ్యలోకముల్
సత్యునిఁ జూచి దేవపితృ
సంఘము మోదముఁ బొందుఁ బొందుగా
సత్యముచే జయింప నగు
శాత్రవవీరుల సత్యహీనుఁడై
నిత్యముఁ జేయుధర్మ మది
నిష్ఫలమై చను నెల్లభంగులఁ. 112

ఆ. సకలజంతుతతికి సత్యంబె ధర్మసం
హతికి మూలకంద మట్లుగాన

సుమహితముగ సత్యసమమైన ధర్మంబు
గలుగనేర దీజగత్త్రయమున. 113

క. అతివకుఁ బతిదైవం బిల
నతనికి మాయావి యైన నది చేసినసు
వ్రతములు నిష్ఫలమై చనుఁ
దతి నశ్రోత్రియున కొసఁగు దానమురీతిన్. 114

సీ. ధవునిసమ్మతి లేక దానధర్మ మొనర్చు
జలజాక్షి గణికయై సంభవించు
దయితు మొఱంగి యిత్వరియై మెలంగిన
యలివేణి సూకరియై జనించు
పతియాజ్ఞ సేయక ప్రతివాక్యములు పల్కు
నబ్జాక్షి శునకియై యవతరించు
భర్తతోఁ గ్రోధించి పలుదెఱంగులఁ దిట్టు
సంగన వ్యాఘ్రియై యడవిఁ దిరుగు

తే. ఘుననయోభరమదమానకలిత యగుచు
మగని సవమాన మొనరించు మచ్చికంటి
కాన నజగరి యై పుట్టుఁ గాన పూని
వరునియెడ భక్తి సలుపంగ వలయు సతికి. 115

వ. అని కొన్నిపతివ్రతాలక్షణంబు లుపన్యసించి యిట్లనియె. 116

క. నినుఁ బ్రోచుటకై చేసితి
ఘనతరవిశ్వాసఘాతఖగమ్యగహింసా

జననింద్యానృతవచనా
ద్యనుపమవృజినవ్రజంబు లంబుజనయనా. 117

శా. ద్వారద్వారమునందు యాచనయు నే
వాకర్మముం జల్పుచున్,
బేరంబాడి కృషీవలుండ నగుచున్
బెంపొంది తృష్ణాంబుధిం
బారం బేమిటఁ బొందలేక యట సం
పల్లాభముం గోరి నేఁ
జోరత్వం బొనరించితిన్ ఖలుఁడనై
శోభావతీ ! నీకునై. 118

శా. శాతాస్త్రంబులు *వింటఁ బూనుకొని య
శ్రాంతంబు గాంతారసం
యాతాయాతజనౌఘవిత్తహరణ
వ్యాపారతం బొంగి ని
ర్భీతిం జేసితిఁ బెక్కుహింసలు సుహృ
ద్బృందంబు రంజిల్ల సం
ప్రీతిం జోరుల కెల్ల నాయకుఁడనై
పెంపొందితిన్ మానినీ ! 119

క. అనయంబును ప్రమ్మిచిచే
ననయంబున సిరుల నలరి హరులం గిరుల

* వెరఁటఁ—ఘాతాంతరము.

వనితల నేలితి నిఖిలా
వనితలమున సాటికులమువారు దనరఁగఁ. 120

క. కొడుకులకు నీకుఁ దొడవులు
గడనకు నెక్కుడుగ నిడితి గడియించితి వ
ర్వ్యులం దత్తడులం గడు
నొడమియు నీయెడయతనము నుడురాజముఖీ! 121

ఆ. నీనిమిత్త మిట్లు పూని యఘుంబులు
వాసిదొఱఁగి చేయవలసెఁ గానఁ
బ్రాకటముగ నిందు భాగంబు గొనియెదో
కొనవో తెలుపు మిపుడు కుందరదన! 122

క. మగఁ డిమ్మొయిఁ *దన్నడిగిన
జిగిగుబ్బలమీఁదిసరులసిరు లంబెరయఁ
పగడంపుఁగెంపువాఁతెఱ
నగవొప్పఁగ సతనిఁజూచి నాతుక వల్కెన్. 123

చ. తనయుల నన్ను బంధుల ము
దంబునఁ బ్రోవఁగఁ గర్త వీవు నీ
వనిశము సేయుపాప మిది
యంతయు నీయదిగాని మాకు రా
ధొనరఁగఁ గల్మషంబుఫల
మొక్కఁ డొసర్చిన నన్యుఁ డందునే

---

*దగ, కొడివిఁ—వ్యాఖ్యతప్తులు.

చన దిది ధీరగర్హితము
శాస్త్రనిషిద్ధము ప్రాణవల్లభా ! 124

సీ. సభఁ బాపవారణశక్తుఁడై యుండియు
నూరకయుండిన నొక్కపాలు
స్నేహమోహాంబులచే ధర్మనిర్ణయ
మొప్పంగఁ జెప్పిన నొక్కపాలు
పత్నీసుతచ్ఛాత్రపాపంబులకు శిక్ష
లోపి సేయకయున్న నొక్కపాలు
సంతతపాపకృజ్జనసంసర్గ
మొసరఁ జల్పినయేని నొక్కపాలు

ఆ. వచనమాత్రమేని వారింప కూరక
యున్న శక్తిరహితుఁ డొక్కపాలు
పంచుకొందు రిట్లు పాపభాగంబులు
ప్రాజ్ఞసమ్మతముగఁ బ్రాణనాథ ! 125

ఆ. చెలఁగి సేయువాఁడు సేయించువాఁడు ప్రే
రించువాఁడు సమ్మతించువాఁడు
పాపపుణ్యములకు భాగార్హు లగుదురు
నలువురును ధరిత్రిఁ జెలున్ర మిగుల. 126

తే. అతివ సహధర్మచారిణి యగుటఁజేసి
పతికృతంబగు సుకృతంబు పాలు గాంచుఁ

గాంతచేసిన సుకృతభాగంబుఁ గొనఁగ
భర్త యధికారి గాఁ డిది పాణిగ్రహణమతము. 127

క. రవణంబులు పుట్టుంబులు
ధవుఁ డొసఁగినఁ దాల్చుకొనుట దక్కఁగ నితర
వ్యవహారంబు స్వతంత్రం
బువిదలకుం గలుగ దెట్టియుగముల నైనన్. 128

వ. అది గావున. 129

క. వాసిగ నన్నేలుకొనన్
గ్రాసము మొసఁగి శిక్షసేయఁ గర్తవు నీ వీ
దోషము వీసముఁ గొన నిదె
నీసేవ యొనర్తు నింతనిజము హృదీశా ! 130

క. అని వనిత వలుకుపలుకులు
విని విస్మితుఁ డగుచుఁ జోరవీరుఁడు సనయం
జనవర్ణనీయవినయం
దనయుం గని యనియె ముద మెదం గదురంగన్. 131

క. వినయాఢ్యశీలగుణములఁ
దనరిన శ్రీమంతు లయిన తనయులు గల రే
వ్వని కతఁడు జగము లన్నియు
ననుపమసుకృతమున గెలుచు నందురు సుకృతుల్. 132

ఆ. జలజసఖునివలన జగములు రంజిల్లు
దీప మిడఁగ నిల్లు తేజరిల్లు

నిల సుపుత్త్రుచేతఁ గులమెల్ల విలసిల్లుఁ
గీర్తి నన్నిదిశల వార్త చెల్లు. 133

క. తలిదండ్రు లున్నతఱి వా
రలకు విధేయుఁడయి యంత పరిత్యబ్దము ని
మ్ములఁ బైతృక మిడి గయకుం
బోలుపుగ నరిగినయతండె పుత్త్రుఁడు ధరణిన్. 134

ఆ. త్యాగభోగములకు ధనమును సత్పాత్రజ్ఞు
లై విధేయు లయిన యాత్మజులును
సద్గుణాఢ్యయైన సహధర్మిణియు నస
దైనతపముఫలమె యవనియందు. 135

క. లేవడి యగు జీవనముం
ధీవిరహితు లయినసుతులు ధృతిఁ బ్రతికూలం
బావర్తించుకళత్రము
పావనతాహీనతయును బాపఫలంబుల్. 136

ఆ. భువిఁ గుబుద్ధు లయిన పుత్త్రికళత్రాదు
లరయుమందిరంబు నిరయవసతి
ధర్మవంతులయిన తనయులు వనితయు
నొదవికేని యదియె త్రిదివవసతి. 137

వ. అని యల్లన పరిసంగంబు దిగిచి తనవర్తనం బిట్లని చెప్పె. 138

మ. ఖలచిత్తంబునఁ బౌరదారకల నా
కర్షించి భూదేవము

ఖ్యుల హింసించి ధనంబుఁ గైకొని యతి
క్రూరుండనై బాంధవా
వళితోడం గలహించి మిత్రచయముఁ
వంచించి దుశ్శీలతం
గలుషంబుల్ దగ నాచరించితి నసం
ఖ్యాతంబుగాఁ బుత్రకా ! 139

క. ఉపపాపమహాపాపము
లపారముగఁ జేసితిఁ సుమాంబువ్యజనా
తపవారణచందనములు
తపర్తువుల నొసఁగనైతి దయ విప్రులకుఁ. 140

చ. అరయఁగ మధ్యదేశమున
నావరణంబుల నిష్ట మొప్పఁగా
హరిహరవారణాననశి
వార్కుల నిల్పి సపర్యసేయ ను
ర్వర ననుబోఁటి కుత్సితకి
రాతుల కర్హత లేకయున్నఁ ద
ద్గురుపరిపూజకద్విజుల
కుఁ ధనమియ్యఁగనైతిఁ బ్రీతితోఁ. 141

సీ. అచ్యుతధ్యానంబు సరయక వారాంగ
నావయోమానసచింతనల మెఱసి

హరికథాకర్ణనాదర మెఱుంగక గణి
కామణీమణితసంగతిఁ జెలంగి
విష్ణుపదార్చనావిధి మాని మానినీ
పాదసంవాహనప్రౌఢిఁ బొదలి
పరమేశనై వేద్యభక్ష్యంబు మెసవక
వేశ్యాసవాస్వాదవిధి మెలంగి

తే. నందనందనమందిరాళిందమహికి
నరుగ కనవరతాహితస్మరశరార్తి
వారముఖ్యాగృహోదారతోరణాప్తిఁ
బూని దినములు ద్రోచితి ధీనిధాన. 142

ఆ. జారచోరసహవిహారసంచారంబు
మరగి సుజనసంగమహము గనక
యాజవంజవసుఖహార్తాప్తిఁ బరలోక
చింత నిముసమైనఁ జేయనైతి. 143

సీ. అభ్వనీనశాంతిహరణార్థమై తరు
వాటికావళి పథావళి ఘటింప
ధర నపాత్రవ్యయదక్షతచే, నగ్ర
జన్ముల కొసఁగ వీసమ్ము సొమ్ము
భవనసమాగతప్రాహుణికుల నల
ర్కములు రేచుటదక్క గ్రాస మొసఁగ

మరుభూమి గ్రీష్మాగమమున నిర్మలతర
సీరపూరప్రపఁ నిలుప నెందు

తే. హరిహరులఁ దులసీబిల్వతరుదళముల
నర్చఁచేసి తదగ్రమునందు లాస్య
మెలమి నొనరింపఁ గరతాళలలితగతుల
నరిగె యీవన మిట్లు నిరర్థకముగ. 144

తే. మాఘకార్తి క్వైశాఖమాసములఁ బ్ర
యాగ గోదావరీప్రముఖార్హ్యదివ్య
తీర్థములఁ గ్రుంకి హరిపాదతీర్థజలము
ద్రావివలేనై తిఁ దులసి కర్ణములఁ దుఱిమి. 145

క. తతదురితచరితసంగతి
సతతము పితృమాతృదుహితృజామాతృమనో
గతహితరతిఁ బొదలక దు
ర్మతినై చరియింప వత్సరంబులు గడచెన్. 146

చ. వ్రతహితతీర్థయాత్ర లుప
వాసముఁ జేయఁగమాని పూని నేఁ
బ్రబలి హరివాసరౌఘశివ
రాత్రులయందు భుజించి మించి సం
తతగణికామణీనిధువ
సప్రమదాంబుధి నోలలాడుచున్

ధృతిమెయి భారతాదికథ
లెన్నఁడు వీనుల నింప నింపునఁ. 147

ఆ. ఉద్ధరింపనైతి సద్ధర్మగతిఁ జూపు
శాదమగ్నయైన సారజ్ఞయి
నస్మదీయమందిరాజిరధర భూసు
రాంఘ్రిజలము చిక్కఁదయ్యె నకట. 148

చ. హరి భజియింపనైతి లల
నాపయవామితపర్ణనాస్థ న
స్థిరమతి నర్థలోభరతిఁ
జేయఁగ నైతిఁ బరోపకార మి
ద్ధర శరదాదయాకలిన
తాగుణముల్ సహజంబు లయ్యె నె
ట్లరయుదు నీయపారకలు
షాబ్ధికిఁ దారణయానపాత్రమున్. 149

వ. అది గావున. 150

చ. ఇలఁ గల భూరిరేణుగణ
వృష్టికణంబుల కెక్కుఁడైన నా
కలుషచయార్ధభాగము త
గం గొనుమా తదవంతరంబు ని.

శ్చలగతి శేషితాఘఘన
శాదము *నిర్మల గాంగవారిలోఁ
దొలఁచి సుఖించెదఁ విగత
దోషమనీష ధరిత్రిఁ బుత్రకా! 151

క. అని నై జాంహోభాగము
గొను మని ప్రార్థించునట్టి గురువచనంబుల్
దనమనమునఁ గుత్సించుచుఁ
దనయుం డిట్లనియె మృదుసుధామధురోక్తిన్. 152

చ. అటెముటి నీయపారదురి
తావళి వీనులఁ జేర్చినంతనే
వెఱపును రోమహర్షణము
వేపథువుం జనియించె నింక నీ
యుఱనగునట్టిపాపభర
మోపి వహింపఁగ నెట్లు నేర్తు నె
త్తఱిఁ దరమౌనె లేఁగకు ను
దగ్రభరం బగు బండి మోయఁగఁ. 153

తే. కార్యకారణరూపసంగతిఁ జెలంగి
పుత్రజనకాహ్వయంబులు పూనినట్టి
మనకు నిరువుర కార్యసమ్మతుల నతుల
పోష్యపోషకవృత్తులు పొసఁగె జగతి. 154

---

* 'నిమ్మతి' అని ప్రాఁతప్రతులు.

చ. జనకుఁడ వీవు రక్షణము
సల్పఁగ శిక్ష యొనర్పఁ గర్త వి
క్లైనసిన నీదు ప్రాపుఁ గని
యేసుఖవంతుఁడ నౌట దక్క నీ
యనుపమపాపలేశ మది
యందఁజుమీ మును పేయుగంబులఁ
విను మొరుపాపకర్మములు
వేఱొకఁ డాఁగెనె మాట లేటికిన్. 155

చ. మతియును నొండు సెప్పెదఁ గ్రమ
మంబున సంతతముం దురంతమై
పఱపగు నీయుదగ్రతర
పాతకజాతము పోష్యవృత్తి చే
వఱలు కళత్రపుత్ర హిత
వార ముదారత లేశమైన ని
న్నెఱిఁ గొనువారు గారు తగ
నీకనుభావ్యము తత్ఫలం బిలఁ. 156

తే. అనిశశమదమసంపన్ను లయినఘనులు
ధర్మకర్మంబె సలుపుచు నిర్మలముగఁ
బుత్ర మిత్ర కళత్రాదిపోషణంబు
సేయుచురు గాని దురితముల్ సేయ రెందు. 157

క. పరిజనములు భవదాహృత
వరధనములు గొనఁగఁ బాలివారలు సీదు
స్తరతరదురితము నిరతము
వరుస న్నీ వనుభవింపవలయుం దండ్రీ. 158

వ. అని. 159

శా. సూనుం డీగతిఁ బల్కు-పల్కు- విని ద
స్యుం డెంతయు నిర్విస్మితుం
డై నిశ్వాస మొనర్చి బందుగుల భా
ర్యాపుత్ర్రమిత్రాదులఁ-
దా నిందించుచు నాత్మపాపముల కా
త్మ న్నిష్కృతిం గోరి యా
మానిశ్రేష్ఠులచెంతకుం జనియె సు
మ్లానాతిదీనాస్యుఁడై. 160

క. ధనురాశుగకరుఁ డయ్యు వి
పినసరణిఁ వేషమాత్రభీషణుఁ డగుచున్
జనియె. న్నిరహంకృతిచే
ఘనశాంతి నైర్వర ముడిగి గతమత్సరుఁడై. 161

వ. ఇట్లు గేహంబుపై మోహంబు వదలి యమ్మహారణ్య
మార్గంబున నిరర్గళగతి నరుగుచుం దనసంకల్పంబు వికల్పం బగుటకుం జింతించి మనంబున నిట్లని వితర్కించె. 162

ఉ. ఏ మును పాజవంజవసు
ఖేచ్ఛ సతీసుతరక్షణార్థమై
పామరవృత్తిఁ బాపము ల
పారము చేసితి ధర్మకర్మ మిం
దేమియుఁ జేయనైతి జని
యెల్ల నిరర్థక మయ్యె నక్కటా!
యేమి యొనర్తు నేది తెరు
వేమిటఁ బుణ్యుఁడ నౌదు నిద్ధరన్. 163

క. మఱి కార్యాకార్యము లే
నెఱుఁగక బంధులకు ధనము లిచ్చితిఁ బిదపన్
గుఱికొనెతి దురితముల కే
మఱియుం ధర్మంబు సేయ మతిరహితుఁడనై. 164

క. పరలోకసహాయంబై
పరగినయది ధర్మనిరతి బాంధవపుత్రో
త్కరమిత్రకళత్రంబులు
పరిపంథిసమూహ మనుచుఁ బలుకుదు రార్యుల్. 165

ఉత్సా. ధీరబుద్ధి నింద్రియములఁ ద్రిప్పలేక భోగులై
మేరమీఱువారు పుత్రమిత్రదారరక్షకుల్
క్రూరవృత్తి దినము ధనముఁ గూర్చి పేర్చువారు దు
ర్వారనారకంబుఁ జేరువారు సిద్ధ మిద్ధరన్. 166

ఆ. అర్థవంతు లయ్యు నత్యంతలుబ్ధులై
పాత్రములకు లేశమాత్రమైన
నిడక యనుభవించు హీనాత్ము లవని న
పారనారకములఁ జేరువారు. 167

క. అతిమినపరిజనరక్షకుఁ
దఱుచుగ నొనరించు దుష్కృతము లెన్నఁటికిఁ
దఱుఁగవు తదనుభవమునకు
గుఱియైతిం దగ ననేకకోట్యబ్దంబుల్. 168

ఉ. పావనులై నభూసురుల
భావము వేగమె మార్దవం బగుఁ
సేవ యొనర్చినం గరుణ
సేయుదు రాశ్రితకోటి కెప్పుడున్
గావున నిమ్మునీంద్రుల న
కారణబంధుల నాశ్రయింతు వీ
రేవిధినైన సం బాతకని
వృత్తి యొనర్ప సమర్థు లెంతయున్. 169

చ. శ్రుతిహితసూక్తిచే నలరు
చు న్నిఖలాగమసారవేదులై
సతతము పక్షపాతగతిఁ
జాల ననంతపదానురక్తులై

ధృతిఁ జెలువొందు నీద్విజత
తిం బ్రతిభం గనుటాది గాఁగ నా
మతి ప్రమదంబునం బొదలి
మత్సర మంతయు డిందెఁ బొందుగ్రక్కఁ. 170

క. అని తలఁచుచుఁ జోరుం డ
మ్మునిముఖ్యులనికటదేశమున్ వెసఁ జేరం
జన వానిఘోరరూపముఁ
గని వారలు మానసములు గడుఁ జలియింపఁ. 171

పంచ. అయం సమాగతో మలిమ్లు చాధమః పునః ఖలః
స్వయం తరక్షువద్గిరీంద్రచారుకందరా దహో
క్వ యామహే భియా వయంతు కాననే భయావహే
దయాఽస్య నాస్తి ఘాతుక స్సదా యటంచుఁ బల్కుచున్.

ఆ. ఇతరచింతయాఁఽల మిహ రక్షకో రామ
ఏవ తం భజామహే జగంతి
తేన సర్వదాఽ వితాని తస్మై నమో
యనుచు రాముఁ దలఁచి యప్పుడు మఱియు. 173

మత్త. శ్యామలావయవం చరాచర సద్గురుం వనమాలికా
ధామశోభితవక్షసం వరదైర్ధ్యబాహుయుగాంచితం
భ్రామయంత మరం శరం మృదుపాణినా విమలేన వం
దామహే రఘురామ మేవ ముదా యటంచుఁ దలంచుచున్.

ఉత్సా. చింతయామహే ఽనుజేన సీతయా సనున్వితం
కంతుకోటిసుందరం జగత్పతిం రఘూత్తమం
సంతతాభయప్రదం ప్రసన్నవదన మీడ్య మ
త్యంతనీలఘనఘనాంగ మనఘ మాయతేక్షణమ్. 175

క. శరణం భజామహే స
త్కరుణావరుణాలయం జగద్భరణం సం
సరణార్ణవతరణం వర
తరుణారుణకంజమంజుతరకరచరణమ్. 176

తే. ఇట్లు నుతిసేయుమునులపైఁ గృప దలిర్ప
జానకీయు లక్ష్మణుండు పార్శ్వములఁ గొలువ
బాణతూణీరకోదండపాణి యగుచు
సరసగతి రాఘవుండు ప్రసన్నుఁ డయ్యె. 177

క. మరకతదూర్వాదళనిభ
వరతేజు రాముఁ గాంచి వారలు జగమున్
వరుసఁ దదాత్మకముగఁ గని
యురుగతి బాహ్యంబు మఱచి యుండిరి భక్తిన్. 178

తే. తలఁచువారి కభీష్టముల్ దయ నొసంగు
నట్టిరఘురాము సర్వలోకాభిరాముఁ
గాంచి హర్షించి మునులు తస్కరునివలని
భయ మెఱుంగక నిలిచిరి పటిసరమున. 179

చ. ఘనమునిచాతకౌఘము న
కల్మషజీవనవృత్తిఁ బ్రోచి స
ద్వినుతపిశంగచేలవర
విద్యుదుదారతఁ దేజరిల్లి సాం
ఘన శరచాపముల్ మెఱయఁ
బూని నిరంతరమేచకచ్ఛవిం
దనరెడు రాఘువాంబుదము
తాపము వాపుట దోద్యమే ధరణి. 180

వ. ఇట్లు రామసందర్శనామందానందసుధార్ణవంబునం దేలి నిశ్శంకం గొంకక యున్న యమ్మునికంఠీరవంబుల యుపకంఠం బకుంఠితోత్కంఠంజేరం జని వారలకు సాష్టాంగం బొఱిగి లేచి ప్రాంజలియై దోరవీరుం డిట్లనియె. 181

క. స్వామిలయానతిఁ బనివిని
జామాతృభ్రాతృదుహితృజాయాదాయా
దామితహితసుతవితతి
న్నామకదురితాంశములు గొనంగ నడిగితిఁ. 182

వ. అడిగిన వార లిట్లనిరి. 183

ఆ. నీయుపార్జితార్థనిచయభాగంబుల
నేము గొనఁగఁ దగుదు మింత నిజము
నీయొనర్చుదురితనికరంబు నీయది
కాని యందు నొక్క కాని గొనము. 184

క. అనుపల్కులు విని విస్మయ
మును జింతయు నంతరంగమునఁ బెనఁగొన ని
మ్మున వెడలితి వితథోద్యమ
మున మునుపటిదురితచరితమునకు మునుకుచుఁ. 185

మ. జనతాఖండనచండతాండవరిరం
సాచిత్రకాయాదిస
త్త్వనికాయాంచితకాననాంతరతరు
వ్రాతచ్ఛదాచ్ఛాదితా
యనసమ్యగ్గమనాగమశ్రమము స
ద్యస్సంభవం బైన యీ
యనుతాపంబున డింద; వచ్చితి నితాం
తాపారవేగంబునఁ. 186

చ. ఋతగతియందు నేమఱక
తృష్ణ దొఱంగి యధర్మకర్మవ
ర్జితమతి నప్రమత్తతఁ జ
రించి యలోలుపతాగుణాఢ్యుఁడై
సతతము ధర్మకర్మములు
సల్పుచుఁ బుత్రకళత్రమిత్ర...
తతిఁ దగఁ బోషించునట్టి యతి
ధన్యులు మాన్యులుగా వసుంధరన్ 187

తే. కలిమికొలఁదిఁ బ్రదాతలై యలరి పాప
భీతులై పుణ్యకర్మసంప్రీతు లగుచు
బంధురక్షణ మొనరించు ప్రాజ్ఞమతుల
కే నమస్కృతి యొనరింతు నిది నిజంబు. 188

క. చోరులు శరారులును మఱి
జారులుఁ గ్రూరులును సూరిజననిందకులుఁ
దారాత్మజవశగతులు
న్నారక్షమున కరుగువారు ననుఁబోలి ధరన్. 189

తే. సజ్జనద్వేషి యగుపంచజనున కీహాముఁ
బరము దూరంబులుగఁ గల్గు నిరయవసతి
మంగళం బగు సత్సంగమంబువలన
నదియు బహుపుణ్యలభ్యమై యమరు నంద్రు. 190

తే. అవని సత్సంగకారణం బగు మదీయ
పూర్వజనికృతసుకృతసంభూతికతనఁ
బద్మపావనమూర్తులై పరగు మిమ్ము
నింపు మీఱంగ నేఁడు దర్శింపఁ గంటి. 191

సీ. నీహారకరకరనికరప్రసంగతిఁ
గతిపోపలంబులు గరఁగుకరణి
సూనవితానసంధానవిధానతఁ
బేటిక వాసన బేర్చురీతి

వేధిరసాసారవిసరప్రసరయుక్తి
నశ్మసారము హేమ మగుతెఱఁగునఁ
దతవిభ్రమభ్రమద్భ్రమరసంగతిఁ గీట
కము తదాకారమై యమరుమాడ్కి.

తే. సత్పురుషరాజితోడ దుర్జనులు గదిసి
మృదుతఁ గాంచి తద్వాసన నెససి రుచిర
వృత్తిఁ జెన్నొంది యటఁ దదాకృతి వహించి
పర్బలుదురుగాదె జగములఁ బ్రౌఢి మెఱసి. 192

క. గతమత్సరు లగుమీసం
గతి గలిగినయదియ మొదలుగా నామతి స
ద్రతిఁ బొదలుచుఁ గల్మషవ
ర్జితగతిఁ జెలువొందె మౌనిశేఖరులారా ! 193

తే. ప్రాగ్జననకృతసుకృతసౌభాగ్యగరిమ
సారముగ నిష్ణు విప్రతీసార మొదవెఁ
గాని మత్కృతదురితనికాయ మెన్నఁ
గమలభవునకు నైన శక్యంబు గాదు. 194

క. పాపాకూపారము మీ
ప్రాపనుతెప్పం దరించి బ్రతుకుదు ననుచుఁ
శాపానుగ్రహసామ
ర్థ్యోపేతుల మిమ్ము శరణ మొందితిఁ బ్రీతిన్. 195

క. ప్రతిగిరిపరపురపక్కణ
వితతారణ్యములఁ బుడమివేల్పులు లేరే
కృతులై మీతెఱఁగున స
న్మతి యెసఁగఁగ లేరు గాక మాదృశుల కిలన్. 196

కవిరాజవిరాజితము.

ప్రమ సరిమిత్రులపొ్రిమి లొక్కఁ తే
అంగునఁ గాంచి యనారితమున్
సుమహితవృత్తి ఋజుత్వము దప్పక
శోభిలి సత్పథసంచరతన్
దమము వెలార్చి ముదంబున సద్ద్విజ
తాపముఁ బాపి శుచిత్వముచే
నమరి కళానిధు లై ద్విజరాజత
నందినవారలు మీర లిలన్. 197

వ. అని పల్క- చోరుండు మఱియు ని ట్లనియె. 198

క. జననంబున శూద్రుండై
జనయిత్రీజనకరచితసంస్కారమునన్
గొనకొని కర్మము సలుపుచు
వెనుక ద్విజుం డనఁగఁ బరగు విప్రుఁడు పుడమిన్. 199

తే. వెలయ స్మృతికారణంబున విప్రుఁ డనఁగఁ
బరగు విపా్రర్భకుఁడు శుద్ధతరుఁ డతండు

సర్వధర్మాధికారియై యుర్వీ బర్వీ
బ్రికటచితాగ్నిర్ధరచితభిత్తిక యనంగ. 200

క. నిర్మలమతి విప్రుఁడు స
త్కర్మమున సచిత్రభిత్తిగతి నుతిఁ గనుఁ ద
ద్ధర్మం బెడలిన యాదు
ష్కర్ముఁడు పతిరహితయైనసతిగతి నొనరుఁ. 201

క. ఆరూఢిగ నిజకర్మ
ప్రారంభం బెడల విడిచి పామరతం దు
ర్వీరాఘుకారియై తగు
పాఱుఁడు వ్రాత్యుండు నాఁగఁ బరగు ధరిత్రిఁ. 202

సీ. గర్భసంస్కారంబుఁ గనక వేదాక్షరా
భ్యాసవర్జితుఁ డైన భూసురుండు
స్నానసంధ్యాదివిహీనతచే వేష
భాషారతుం డైన బాడబుండు
వేదశాస్త్రపురాణవిముఖుఁడై దుర్మతి
నలరి సర్వాక్షేపియగు ద్విజుండు
కరవాలశరచాపకరుఁడై సమీకాభి
రతిచేఁ బ్రీనర్తించుబ్రాహ్మణుండు

తే. నవరవర్ణసేవాపరుఁ డై తదీయ
నిరతసంగతిఁ దగు ధరణీసురుండు

గణకలేఖకవృత్తి వికర్మ్మఁ డైన
విప్రుఁడును వాఁత్యసంజ్ఞచే వెలయువారు. 203

తే. నిత్యమును వాఁత్యసంసేవనిరతి సలుపు
నగ్నిజుండు మహావ్రాత్యుఁ డనఁగఁ బరగు
నాతఁ డాత్మాఘచయతారణాసమర్థుఁ
డొరుల నేరీతిఁ దరియింప నోపు నవని. 204

ఉ. పూనిక వ్యర్థకర్మములు
పూని జఘన్యజనత్రభోజియై
స్నానము బ్రహ్మయజ్ఞమును
సంధ్యయు హోమము వైశ్వదేవముఁ
మానితతర్పణక్రియయు
మంత్రజపంబును దేవపూజయుఁ
మానుగ సప్తఘనక్రములు
మానినఁ బాతకి యీ ద్విజుం డిలఁ. 205

తే. హేయభోజన మగు స్నానహీనభక్తి
యగ్నిమ యజపి సేయునాహార ముర్వీ
గ్రిములఁ దిను టగు వేల్పక నములు టరయఁ
బరుల కొసఁగక మెసవినఁ బలలసమము. 206

సీ. అలసుఁడై శూద్రజనానీతకుశసమి
జ్జలఫలములఁ గర్మ్మసమితి సల్పి

స్నానహీనతఁ జెంది క్షుణదాధృతాంశుక
సహితుఁడై ప్రొద్దున సంధ్య వార్చి
నదిలో మునుంగక సదన భాండస్థ మం
దోష్ణోదకస్నాన మొనరఁ జేసి
రథ్యల నడచుచోఁ బ్రజ్ఞావిరహితుఁడై
ఫలమూలతాంబూలములు భుజించి

తే. శ్వపచతతి నంటి యశుచియై జలము గోరి
ధీరబుద్ధి సాలగ్రామతీర్థజలము
సప్తరాత్రముల్ గోరక దీస్తి దటిగి
పాతకుం డగు విప్రుండు భూతలమున. 207

సీ. కులపతియన్నంబు కులటాన్నము పరాన్న
లోలుపాన్నంబు దేవాలయాధి
కారియన్నంబు సనారతదుష్ప్రతి
గ్రహశీలునన్నంబు గణికయన్న
మతియాచకాన్నంబు యత్యధీనాన్నంబు
ధరణీసురదర్వ్యహరణదక్షు
నన్నంబును గణాన్న మాచారహీనద్వి
జాధమపిశునజనాన్నములును

తే. వ్రాత్యభృత్యాన్నములు హోమవై శ్వదేవ
రహితదుష్టాన్నమును బరద్రవ్యహరణ

హరిహరద్వేషపాషండకాన్నములు భు
జించి చాంద్రాయణములు చరించవలయు. 208

ఆ. బంధకియును వారభామయుఁ జండాలి
కయు రజస్సులైన కన్యకయును
నెఱి సగోత్రకామినియు వృషలీసంజ్ఞ
వెలయువారు వీరు విశ్వమునను. 209

క. అతిదుర్మతి వృషలీసం
గతి సంతతి వడయునట్టిఖలచిత్తుఁడు వి
ప్రతఁ దొఱఁగి నిరయగతిఁ గను
నతనికిదన్నము భుజింప నఘ మగు మిగులన్. 210

తే. సాధుసంతాపకృత్తలజారచోర
సమయభేదకపాషండషండపిశున
హీననటవిటగాయక హేయకర్మ
కర్మఠులు దానపాత్రముల్ గారు ధరణి. 211

తే. క్రోధనోగ్రప్రతిగ్రహక్రూరవేష
భాషణాభక్ష్యభక్షణభారవాహ
హైతుకపరాన్నలోలుపహూతుకద్వి
జన్మలకు దాన మొసఁగఁ బొసంగ దండ్రు. 212

క. పరకార్యనాశకులుసుం
బరహింసారంభకులును బకవృత్తులు దు

ర్భరతరపరాపవాదులు
నిరతము దానవిధివర్జనీయులు పుడమిన్. 213

చ. ఎసఁగఁగ నంధుఁ డంధుఁ దరి
యింపఁగ నేరనియ ట్లనార్యుఁడై
పొసఁగిన యగ్రజన్మఁ డొక
పుణ్యము సీయఁగలేఁడు దాతకున్
వసమరి యై యపాత్ర మగు
వానికి నిచ్చినదాన మెన్నఁగా
భసితమునందు హవ్య మిడు
భంగిఁ దలంప నిరర్థకం బగున్. 214

తే. వేదశాస్త్రపురాణసద్వృత్తి దొఱఁగి
స్నానసంధ్యాజపాద్యనుష్ఠానహీనుఁ
డయిన విప్రుని ధార్మికుఁ డైనరాజు
నీచకర్మాధికారిగా నిలుపవలయు. 215

క. పరలోకవిచారజ్ఞులు
పరోపకారులు పరాన్నపరివర్జకులున్
హరమురహరనామస్మృతి
నిరతులు నిరతమును బూజనీయులు ధరణిన్. 216

తే. పురుషసూక్తము శతరుద్రీయమును జపించు
వారుఁ ద్ర్యంబకపరిగ్రహుల్ ధీరవృత్తి

నఖిలవస్తువిర క్తిచే నలరునట్టి
యనఘమతులు జీవన్ముక్తు లగుట నిజము. 217

సీ. సత్యవంతులు జనశ్లాఘులు శాంతులు
దాంతులు జపహోమతత్పరులును
శివపూజనాసక్తచిత్తులు శాస్త్రార్థ
చింతనప్రాజ్ఞులు శేషభుజులు
నతిధర్మనిష్ఠులు కృతపంచయజ్ఞులు
స్నానసంధ్యాహరిధ్యానపరులు
నతులితపుణ్యతీర్థాప్లవపరిపూత
దేహులు సంతుష్టధీరమతులు

తే. సతతమితహితభాషణుల్ సాధువృత్తి
నిరతులుఁ బ్రయత్నమునఁ బూజనీయు లిట్టి
వారి నవమాన మొనరింపవలవ దెపుడు
నెలమి నాయుర్యశశ్శ్రీలు వలయునేని. 218

తే. కొసరి యాయుర్యశశ్శ్రీలు గోరు భూమి
వల్లభుండు స్వరాష్ట్రనివాసు లయిన
వృత్తి కర్శితమహితసద్విప్రవరుల
మది నుపేక్ష యొనర్పక మనుపవలయు. 219

వ. అని సత్సంగతి నుదయించిన యనూనజ్ఞానంబుకతంబునఁ
జోరవీరుం డీరీతిం బలికి క్రమ్మఱ నమ్మునిపుంగవులం
గనుంగొని యిట్లనియె. 220

క. చోరుఁడ శరారుఁడ దురా
చారుఁడఁ గ్రూరుండ నుఱియు జారుండను నే
మీర లుదారులు గిరిసర
ధీరులు నాసంశయంబుఁ దీర్పఁగవలయున్. 221

వ. ఎ ట్లనిన. 222

తే. కొంద ఱానందహీనతఁ జెందువారు
మందమతు లయి కొందఱు గుందువారు
కొంద ఱామయబాధచేఁ గొందలంబు
నంది యందంద పుడమిలో వందువారు. 223

మత్త. కొంద ఱభ్యవహారదూరతఁ
గుంది యాచన సేయుచున్
మందభాగ్యము నొంది కుత్సిత
మార్గులై ప్రతిమందిరా
ళిందభూముల కేఁగ నందుల
లేదు లే దని తోర్పియఁగాఁ
గంది దీనతఁ జెంది యుండఁగఁ
గాంతు మెందును ధారుణిన్. 224

ఆ. తొలుత వీర లెట్టిదురితం బొనర్చిరో
తెలుపవలయు మీర లలఘుకరుణ
నతులభవదనుగ్రహమునఁ గృతార్థతా
మహిమఁ జెందువాఁడ మహానులార. 225

వ. అనిన వానికి నమ్మును లి ట్లనిరి. 226

తరళ. భళిభళీ తగుఁ జోర నీదగుప్రశ్న మిమ్మహి మానవుల్
చెలఁగి దుర్మతులై యఘంబులు చేసి నారకయాతనం
గొలఁది మీఱిన వత్సరంబులు గూడి తత్ఫలభోక్తలై
కలుషశేషముచే జనింతురు గ్రమ్మఱఁ సుఖహీనులై. 227

క. ధనయౌవనవిద్యామద
మున ఘనుల హసించు కలుషమున మఱుమెయి దు
ర్జనులై సౌఖ్యవిహీనత
జనియించెద రాత్మహేయజనికి వగచుచున్. 228

ఆ. ధర్మకృజ్జనములఁ ద్రస్తరిచేఁ దిర
స్కృతి యొనర్చు దురితగతులకతన
మందబుద్ధు లగుచు రెందును మఱుమేన
శూరతావిహార ! చోరవీర ! 229

తే. ఎంచ దురితార్జితసుఖాప్తిఁ గాంచిరేని
వారు మఱుమేన రుగ్బాధ వందువారు
దురిత మాచంద్రతారకస్థిరతఁ బరగు
సౌఖ్యముఱు నశ్వరంబులై చను ధ్రువంబు.

సీ. స్థలజలఫలమూలతాంబూలతండుల
చేలాన్నదధిఘృతక్షీరశాక
ములు నమస్కృతిపూర్వముగ యాచకులకు య
థాశక్తి నొసఁగక యాశఁ జెఱచి

సంశాపములు వల్క- శ్వానభృత్యులఁ గవ
యించి సాధ్వస మొదవించునట్టి
దురితాభినిరతులు దురిత శేషంబున
నశనాంబరార్థమై యాచ్ఞ నూని
ఆ. పాత్రిపాణు లగుచు ధాత్రి నదాతల
ఫలము లిట్టి వనుచుఁ దెలుపురీతి
దీనవృత్తిచేఁ బ్రతిద్వారసీమల
కరుగువారు దుఃఖితాత్ము లగుచు. 231
కే. ఎందుల నణుమాత్రం బై
నం దమ కొదవమికిఁ జింత నలఁగి నిజజనిన్
నిందించి బుభుక్షం బ్రతి
మందిరములఁ దిరిగితిరిగి మరలుదు రాశ్ర. 232
వ. అనిన విని చోరుండు మఱియు ని ట్లనియె. 233
చ. అడిగినయంతమాత్రమున
నద్భుతలీలఁ జెలంగ వాంఛకుం
గడవఁగ రత్నభూషణని
కాయముఖాఖిలవస్తుసంతతుల్
దొడరి జనంబు లాదరము
తో నొనఁగం గడు నప్రయాసత్ర
బుడమిని గొంద ఆర్యజన
పూజ్యతఁ జెందుదు రేమి చోద్యమో. 234

క. వారలఁ గనుఁగొని నంతనె
ధీరత దేవతలఁ గనిన తెఱఁగున మనుజుల్
స్మేరముఖాంబుజు లగుచు ను
దారధనము లొసఁగి పూజఁ దనుపుదు రుర్వీ. 235

వ. మఱియు. 236

ఉత్సా. అన్నవవ్రదీనతం బ్రియాస మంది కుంది సం
పన్నమందిరముల కరిగి మానహీనవృత్తు లై
యన్నకొనినపామ నోమి యల్పవస్తులబ్ధిచేఁ
గన్నువొంద కుండువారిఁ గాంతు మెందుఁ గొందఱఁ. 237

క. పరితినగరప్రత్యూటజ
ప్రతిగేహద్వారముల నిరంతరయాచ్ఞన్
ధృతి దటేఁగి తిరిగి యొగి న
ల్పతరదవ్యవరలాభపరు లగుదు రిలన్. 238

వ. వీర లెట్టి కారణంబున నిట్టితెఱంగు వార లై రేఁగింగిం
పవలయు ననిన సమ్మహాత్ము లి ట్లనిరి. 239

సీ. అతిథు లేతెంచిన నాశ్మజనిర్వ్యశే
షముగఁ బ్రియంబున సత్కరించి
భదర్శిం బడిగి యర్ఘ్యపాద్యాసనాంజలి
ప్రతతి దోపచారము లొసర్చి
రత్నభూషాంబరరజతచామీకర
పరిముఖనానావస్తుసముదయంబు

పాకటభక్తిపూర్వకముగ నిరతంబు
గురుతరవిభవంబుకొలఁది నొసఁగు

ఆ. నట్టివారు సుస్వో యపర్యాసమున న
ఖర్వవస్తుసమితిఁ గాంచి మించి
యలఘుసౌఖ్యమున నిరామయు లై ధరఁ
బూజ్యతానిహాఁడిఁ బొల్చువారు. 240

సీ. అర్థులఁ గాంచి ప్రత్యర్థులఁ గాంచిన
ట్లత్యంతరోషరక్తాక్షు లమర
సభిశాప మొసరించి యదయతఁ గలహించి
తనుఁ బుత్రదారలు తగ దనంగఁ
దరలించి యర్ధచంద్రిపాప్తిచే బహి
ర్గతులఁ గావించి యుద్ధతిఁ గవాట
మిడి వారు మొఱ యిడ *గడు విడి తడవునఁ
గొసరించి తన్మాతృ యొసఁగి యనుపు

ఆ. నట్టివారు సుస్వో యాచకు లై ప్రతి
ద్వారదేశమున ననారతంబు
తిరిగి తిరిగి మఱి యతిప్రయాసంబున
నల్పవస్తులాభు లగుదు రవని. 241

క. అడిగెడుధనికులు కడు లే
వడి మా కని యతిథిఁ దిట్టి స్వల్ప మొసఁగి యా

* కిడువడిఁ దడవున కొసరించి—పాఠాం.

కడఁ బశ్చాత్తాపితు లగు
జడమతులకు నల్పసుఖము సమకూరుఁ దుదన్. 242

తే. ఏల రా నిచ్చి తని ద్వారపాలుఁ గినిసి
యతిథిఁ గడ నిడి కడువడి నారగింప
కిష్టమృష్టాన్నపానీయతృప్తుఁ జేయ
వలయు నై శ్వర్యకాము లై వఱలువారు. 243

క. సురవరవరుణధనేశ్వర
హరిహరదండధరముఖుల కయినఁ ధర సు
స్థిరమతి నొరులకు నొసఁగక
యరు దయినపదార్థజాత మనుభవ మగునే. 244

తే. ఇందుసూర్యోపరాగములందె తక్క
నొనర ద్విజమాత్రునకు దాన మొసఁగ వలప
దతఁడు దాతల నిరయసంస్థితులఁ జేయు
వాని కీడుకంటె దానంబు మాను టురవు. 245

మణిగణనికరము.

గుణమణిఖను లగుగురుజనములకున్
మణిగణనికరము మహిమ నొసఁగి యా
పరిణుతసుకృతమునఁ బటుగతి రమణీ
మణులఁ గలసి సుఖమహు లగుదు రిలన్. 246

తే. హరిహరహిరణ్యగర్భాదిసురల కయినఁ
గృతశుభాశుభకర్మసంతతి దలంప

ధర సవశ్యానుభావ్య మై పరగు ననినఁ
బరిహరింపఁగ వలఁతులే పంచజనులు. 247

దోధకము.

దాన మొనర్చినధన్యతరాత్ములఁ
కానల నై ననుఁ గాంతురు సౌఖ్యం
బా నెఱి లేనిదురాత్ములు సదఁ
వ్యానుభవంబుల నందరు ధాత్రిఁ. 248

క. పాయక దురితము వాయం
బ్రాయశ్చిత్త మొనరింప ననుఁ పగు దానం
గాయంబు పావనం బగు
నాయతసంస్కారపూత మగుఁభిత్తిగతిఁ. 249

క. వ్యవధానంబున నేనియు
నవలం దుష్కర్మనాశ మగు నిష్కృతిచే
భువి సేతుబంధగత మై
జవమఱి యవికారఁ మైనసలిలంబుక్రియన్. 250

తే. సారె కూలంకపాలహారీరయంబు
గదిసి నిలుపఁగ శక్యంబు గానియట్లు
నిష్కృతివిహీన మై తగుదుష్కృతాళి
మతిశయం బగు ననివార్య మై ధరిత్రి. 251

క. ఇది వేదవాదిసమ్మత
మదిగావునఁ గర్మమాసములు మనుజుల్

మదమున దురిత మొనర్పక
మృదుగతి వర్తింపవలయు మీఁ డెటిఁగి తగఁన్. 252

ఆ. నిరతకృచ్ఛ్రిముఖ్యనిష్కృతు లొనరింప
నేల మున్నె తెలిసి యిద్ధబుద్ధి
మోహలోభరోషములఁ బాపములు సేయ
కొడిఁగి మిన్న కుండు టురవుగాదె. 253

చ. అరుదుగ వేదశాస్త్రముల
యర్థ మెటిఁగినపుణ్యపూరుషుల్
దురితముత్రోవఁ బోవ రిది
దుష్టజనంబులు గానలేరు గా
యరయఁగఁ దన్నివృత్తియె మ
హాఫలదాయక మై వసుంధరం
దిర మగుతత్ప్రవర్తనము
ధీరవిగర్హిత మెన్ని చూడఁగన్. 254

చ. నరుఁ డురుధర్మకర్మము లొ
నర్చియుఁ బాపము లోపి చేసియుం
జిరతరసౌఖ్యదుఃఖములఁ
జెందుఁ గ్రిమంబున నట్లు గావునం
బరువడి ధీరభావమునఁ
బాపనివృత్తి యొనర్ప మే లగున్

ధర నదియే తపఃఫలము
దానము నధ్యయనంబుఁ బుణ్యమున్. 255

వ. అనిన విని చోరుండు వెండియు ని ట్లనియె. 256

ఉ. కొందఱు కాంతిమంతులును
గోమలపాణిపదుల్ పరిసన్నరా
కేందుముఖుల్ విశాలజల
జేక్షణులున్ స్మితపూర్వభాషణుల్
కొందఱు గర్భనేత్రులును
గుత్సితగాత్రులు వామనాంగులున్
నిందితవక్రపాణిపద
నీరజులుం గల రుర్వి మానవుల్. 257

వ. ఈయిరుదెఱంగులవారలు నెట్టిసుకృతదుష్కృతంబులు
గారణంబులుగ నిట్టివారలై జనియించి రెఱింగింపవలయు
ననిన నమ్మహాముని ల ట్లనిరి. 258

సీ. పల్లవమృదుపదపాణులు ద్విజులకు
నభ్యంజన మొనర్చునట్టివారు
ఆయతేక్షణులు స్నేహపూర్ణదీపికా
కలికానికాయంబు నిలుపువారు
సౌందర్యశేవధుల్ చందనభూషణాం
బరదానవిఖ్యాతిఁ బరగువారు

సౌరభ్యతనులు కాశ్మీరకస్తూరికా
ఘనసారదాతలై తనరువారు

తే. సురుచిరాస్యులు ధారుణీసురవరులకుఁ
జెలఁగి తాంబూలదానంబు సేయువారు
సంతతానందవంతులు సజ్జనాళి
వచనరచనల సలరించువార లవని. 259

ఉ. ఆమునఁ బ్రాణిహింసనము
నార్యవినిందయు మాలికాహరి
ద్రాక్షాముఖవస్తుచౌర్యముఁ బ
తత్త్రిపదచ్ఛద సూనశోభితా
రామ విఖండనంబులుఁ ది
రంబుగఁ జేయుటచేఁ గుహూపులై
యీమహిఁ గేకరాక్షులును
హేయకరాంఘ్రిలు నౌదు రిమ్ములన్. 260

వ. అనిన విని చోరుం డత్యంతసంతుష్టాంతరంగుండై ధర్మ
నిదానశ్రవణకుతూహలంబునఁ గ్రిమ్మఱ నమ్మునుల
కిట్లనియె. 261

తే. అవనిఁ గరోద్భవంబులై యతిశయిల్లి
నిరయలోకంబు నాకంబు నెఱయు; వీని
నెట్టిమనుజులు పొందుదు రెఱుఁగఁ దెలుప
వలయు మునివర్యులార ! మీ రలఘుధిషణ. 262

వ. అనిన వానికి మును లిట్లనిరి. 263

తే. నెలయ నిజధర్మరతులైన విప్రరాజ
వైశ్యశూద్రులు పతిభక్తి వఱలుచున్న
యట్టిపుణ్యాంగనలును నెయ్యంబు మీఱ
స్వర్గమున కేగువారు నిస్సంశయంబు. 264

ఆ. శీతభీతు లయిన క్షితిసురవర్యులు
సమరభీతు లయిన జనపతులును
పహ్నిభీత లయిన వనజాతముఖులును
స్వర్గమునకుఁ జనరు శబరవర్య ! 265

తే. కండనియుఁ బేషణియు నంతికయును సలిల
కుంభినియు మార్జనియు నన కోమరుమిగులఁ
నైదుతెఱఁగుల జీవసంఘాతులహతుల
చేత గృహి నాకలోకంబుఁ జేరఁ డండ్రు. 266

క. విశ్రుతవర్ణియు గృహియు వ
నాశ్రిముఁడును భిక్షుకుండు ననవరతంబున్
స్వాశ్రమధర్మస్థితులై
యాశ్రమమున స్వర్గమునకు నరుగుదురు తగన్. 267

వ. తద్ధర్మం బెట్టి దనిన. 268

క. ఇరుపొద్దు పేర్మి భిక్షా
నిరతియుఁ తీర్థాభిగమననిష్ఠయు గురుస

త్పరిచర్యయు స్వాధ్యాయా
దరమును వర్ణికిని స్వర్గభర్మము లరయన్. 269

మ. అజరప్రీతిగ వైశ్వదేవముఖస
ద్వ్యాపార మేపారఁగా
యజనాదుల్ దగ నాచరించుచును స
మ్యక్సత్యసంపన్నుఁడై
వృజినం బెయ్యెడఁ జేరనీయక జగ
ద్విశ్రాంతి నాశ్రాంతముల్
నిజదారాభిరతి న్మెలంగవలయున్
నిష్ఠన్ గృహస్థుం డిలన్. 270

మ. జటిలై యింద్రియముల్ గుదించి నియతిం
జాయాసమేతంబుగా
నటపీదేశమునందుఁ గ్రుమ్మరుచు వ
న్యాహారసంతృప్తుఁడై
యట దేవాతిథిపూజ లేమఱక సం
ధ్యాస్నానహోమాదు లూ
రట నేపార్చిద్దును జల్పఁగాఁ దగు వన
ప్రస్థుండు ప్రస్థానతన్. 271

శా. శాంతుండై నిరహంకృతిం ద్రిషవణ
స్నానం బొగిం జేసి సు

స్వాంతుండై మఱి వీతరాగమున ని
స్సంగస్థితిఁ మించి ధీ
మంతుండై తగ సర్వజీవులకు నే
మం బాత్మఁ జింతించుచున్
దాంతుండై యతి బ్రహ్మభూయమునఁ జెం
దం బాత్రుఁ డౌ నుర్వరఁ. 272

ఆ. స్వర్గలోకమునకుఁ జననేరఁ డవకీర్ణి
యైన వర్ణ పతితుఁడైన గృహియు
గ్రామసంస్థుఁ డయిన ఘనవనప్రస్థుండు
నలఘురాగకలితుఁడయిన యతియు. 273

ఆ. ఆత్మధర్మవిముఖుఁ డై పరధర్మంబు
లాచరించు మనుజుఁ డశుభ మొందు
నాత్మభర్తృవిముఖి యై జారుఁ జెందిన
యబ్జవదన యసతి యైనకరణి. 274

తే. విహితసద్ధర్మరహితుఁడై విపుల్రీ డూర్ధ్వ
లోకమున కేఁగలేఁడు విలూనపక్ష
మయిన నీడోడ్చువంబు విహాయసమున
కెగయనేరని తెఱఁగున నిద్ధమహిమ. 275

తే. అవనిసురుఁడు షట్కర్మము లాచరించి
యధికతరుఁ డగు నటుసేయ నలసుఁడై నఁ

ద్రివిధకర్మంబు లొగి నాచరింప మేలు
సకలలోకంబులు జయింపఁ జాలు నతఁడు. 276

సీ. స్నానసంధ్యాతపస్స్వాధ్యాయపితృతర్ప
ణాదులు సంప్రీతి నాచరించి
దేవార్చనము వైశ్వదేవము నక్లిష్ట
నియతియు నింద్రియనిగ్రహంబు
యజనయాజనములు నధ్యయనాధ్యాప
నంబులు మఱియు దానప్రతిగ్ర
హము లనుకర్మంబు లహరహంబును జేసి
సద్వృత్తమును నహింసయును దయయు

తే. నాత్మదారాభిరతియు విద్యాపరతయు
నడర నతిథిఁ బూజించుచు నార్యచర్య
నలరు నతఁడు ద్విజశ్రేష్ఠుఁ డనఁగఁ బరగు
నట్లు గాకుండెనే నాస్తిక్యుఁ డగు నిజంబు. 277

సీ. ప్రజ నిజాత్మజులుగా భావించి పాలించి
రిపునృపతుల సంహరించి మించి
విప్రదేవక్షేత్రవృత్తులు వెలిచేసి
కరము షష్ఠాంశభాగంబుఁ గొనుచు
దండార్హు లగువారి దండించి సాధుక
దంబకరక్షణదక్షుఁ డగుచుఁ

దస్కరబౌధఁ జెందఁగనీయ కనిశంబు
దృఢవిక్రమంబునఁ జేజరిల్లి

ఆ. స్వస్వధర్మవిధుల వర్ణాశ్రమంబులు
నిలుపఁజేసి దాంతనిష్ఠ మూని
వేదశాస్త్రసరణి విడువక వసుమతీ
పాలనం బొనర్పవలయు నృపతి. 278

ఆ. గర్వమై యకార్యకార్యము లెఱుఁగక
కుపథవృత్తి ఁ దిరుగుగురువు నైన
ధారుణీశ్వరుండు దండించుటకు నర్హుఁ
డనుచుఁ బల్కుఁదురు మహాత్ము లవని. 279

ఆ. ఆత్మధర్మనిముఖు లగు చతుర్వర్ణాశ్ర
మస్థు లయినవారి నునుజవిభుఁడు
స్నేహమోహాయు క్తి శిక్షింపకున్నఁ ద
ద్దురిత మతనిఁ జెందు ధరణియందు. 280

క. కావున నుత్పథవర్తుల
భూవల్లభుఁ డుచితదండమున శిక్షింపం
గావలయు నాత్మపాలిత
భూవలయమునందు ధర్మము న్నిలుపుటకై. 281

ఆ. దండనార్హజనుల దండించి సజ్జనా
వళులఁ బ్రోచుభూమినరుఁడు జగతి

నారవీందుతారకారూఢ మగుకీర్తి
నలరు సాధుబృంద మహా ననంగ. 282

క. ధర్మము మీర్మ మెఱింగిన
నిర్మలవిపశ్చినుమతి ననిందితమహిమన్
ధర్మంబు నధర్మంబు న
హర్ముఖమునఁ జింతసేయ నగు జనపతికిన్. 283

క. సంతతమృదుగతిచే ధీ
మంతుండై తిగ్మదండమహనీయుండై
దాంతుండై యురుభుజబల
వంతుం డగు నట్టి భూమివరుఁడు సుఖించున్. 284

సీ. ఈలీల సద్వృత్తి నృపుఁ డిలఁ బాలింపఁ
గురియించు వర్షము ల్గులిశపాణి
సస్యసంపత్తి యజస్రంబు నిరవొందు
ధర్మంబు నాల్గుపాదముల నడచు
సద్వృత్తమునఁ దపస్స్వాధ్యాయనిరతులై
సవనంబు లొనరింతు రవనిసురులు
ప్రతిసగరగ్రామభవనముల్ వేదశా
స్త్రపరిపూరితములై రహిఁ జెలంగు

తే. వసుధ యస్వర్థనామయై వన్నె కెక్కు
యాచనామతి యొక్కనికైన లేక

యఖిలజనములు దాతలై యలరఁగలరు
సత్యలోకంబుడంబున జగము దనరు. 285

క. అదనునఁ బర్జన్యోపమ
వదాన్యతయు మతియు సత్యవాగ్వైభవమున
మది నీశ్వరభావనయుఁ
స్వదాసనిరతియును వలయు జనపతి కెపుడుఁ. 286

వ. వెండియు ధరామండలాఖండలుం డాఖండలవైభవంబున రిపుబలంబుపై నాయోధనంబునకు వెడలునప్పుడు బాణ బాణాసనకృపాణవారశిరస్త్రాణతూణాది పరికరనికరసన్న ద్ధుండై సమదసామజఘీంకారసంకులంబును పవనజవన రంగత్తురంగహేషాభీలంబును స్యందనసందోహనేమిఘన స్వనకలితంబును వీరగర్జనగర్జితంబును ధనుశ్శింజినీటం కారయోధవీరహుంకారభేరీభాంకారరవాన్వితంబును రు ధిరపానలోలభూతబేతాళపిశాచరవభైరవంబు నై చం దోదయసమయచండవాతోద్ధూత ఘూర్ణమానార్ణవం బు గ్రేణిసేయుచు శూరజనబృందానందకరంబును భీరు జనహృదయవిదారణకారణంబును నగు ప్రథనరంగంబు నిశ్శంకం గొంకక చొచ్చి వీరనృత్యంబు సల్పుచు మున్నీరుగలంచు కవ్వంపుఁగొండమవ్వంబునఁ జతురంగబలం బులం జక్కఁడచి నిజసాయకనికాయలూనానూననానా శూరవీరవారమాంసహస్తమస్తకాద్యవయవశకలంబులు

శోణితనదీప్రవాహంబునం దేలియాడంజేయుచు సురనికరం బంబరంబున నచ్చరలుం దారును విమానారూఢులై నిల్చి తనసత్యసంగరంబు విలోకించి మెచ్చి యచ్చెరువున్ నొంద విజయలక్ష్మీకరగ్రహణమహోత్సవంబునం దేజరిల్లవలయు మఱి యట్లుగాక వైరుల కగ్గలంబై రణరంగంబునం బంచత్వంబు నొందెనేని మార్తాండమండలంబు భేదించికొని చని పరమపదమునం బ్రాపించు నెట్లును శూరు లయినధారుణీనాథులకు సంగ్రామంబు సేయుటయె పరమధర్మంబు దానికిఁ బరమం బగు ధర్మంబు లేదు గావున. 287

తే. ఆత్మధర్మపరుం డగు నట్టివాని
కిహముఁ బరమును సిద్ధించు నిష్ట మొందు
నాత్మధర్మంబె సర్వసుఖాస్పదంబు
కామగవి కల్పకంబు చింతామణియును. 288

ఆ. వైశ్యవృత్తి యగుచు వర్తిలు వాణిజ్య
మతఁడు నైజధర్మగతి మెలంగి
యగ్నిజన్మచేత నణుమాత్రలాభంబు
గొనక విక్రయించుకొనుట యురవు. 289

తే. విప్రసేవాదినిజధర్మవృత్తివలన
నుభయలోకంబులు జయించునూరుభవుఁడు

నృపవణిక్పాదభవులకు నెల్ల విప్ర
పాదసేవయ ధర్మమై పరగుఁ బుడమి. 290

వ. కావున దేవభూదేవసేవాదినిజధర్మంబున వైశ్యుండు లో
కంబుల జయించుట ధ్రువంబు. 291

ఉ. భూసురసేవ శూద్రునకుఁ
బొందుగ నుత్తమధర్మమై తగున్
వాసిగ నంద చెందుఁ ద్రిది
వం బది సేయక దుష్టబుద్ధియై
భూసురుఁ గ్రూరదృష్టిఁ గని
పోలఁగ హుంకరణం బొనర్చి య
ద్దోసము గారణంబుగ న
ధ్వోగతి నొందు నతండు నిచ్చలున్. 292

తే. కపిలపా ల్గోరి బ్రాహ్మణకాంతఁ గవిసి
జపము గావించి వేదంబుఁ జదివి విప్రు
పరిహాసం బొనరించియుఁ బాదభవుఁడు
యమనగృహమున కతిథి యై చను నిజంబు. 293

క. కావున స్వధర్మనిరతుం
డై వఱలిన శూద్రుఁ డనఘుఁ డై కను శుభముల్
తా వైదికకర్మస్థుం
డై విప్రుని ధిక్కరించి యమపురముఁ గనున్. 294

క. ధరఁ బంచయజ్ఞహీనులు
ధరణీసురవిత్తహారణదక్షు లుషస్సా
నరహితు లపాత్రదాతలు
వరుస న్నిరయమున కరుగువారు దలంపఁ. 295

క. పరకామిన్యనురక్తులు
పరాన్ననిరతులు వికర్మపరులును ధరణీ
సురవరగురునిందకులుఁ
నిరయమునకు నరుగువారు నిజ మూహింపన్. 296

తే. ఎలమి మ్లేచ్ఛాంగనల రమియించువానిఁ
దత్సహాభాషణక్రీడఁ దగులువాని
నందు సంతానజనకుఁడై యలరువాని
జముఁడు గని సమ్మదమున లాస్యంబు సలుపు. 297

ఆ. యవనవేషభాష లలవరించుట వారి
చేఁ బ్రతిగ్రహంబు సేయుటయును
వలదు ప్రాణవాయువులు కంఠగతములై
నట్టివేళ నయిన నార్యతతికి. 298

తే. మ్లేచ్ఛనిలయనివాసంబు మ్లేచ్ఛసేవ
యలతి యగుకల్మషంబులఫలము గాదు
మ్లేచ్ఛభోజ్యాభినిరతియు మ్లేచ్ఛవేష
ధారణము మ్లేచ్ఛతాదాత్మ్యకారణములు. 299

క. శ్రుతియును స్మృతియుఁ బురాణము
నితిహాసము నప్రమాణ మెవ్వనికి నతం
డతినీచుఁడు తత్సేవా
తతయాచ్ఞాలాపములు పతనకారణముల్. 300

క. వేమరు బలవంతమ్ముగఁ
గామినులం గవయు నట్టిఖలుఁడు నగమ్యా
గామియు దారత్యాగియు
నీమువ్వురు సంయమనికి హితమిత్రు లిలన్. 301

సీ. అడిగినవారల కిడక మృష్టాన్నంబు
నిష్టంబుగా భుజియించునతఁడు
విద్వజ్జనులసాధువృత్తుల నదయతఁ
జేరి నిర్బంధంబు సేయునతఁడు
శ్రోత్రియు లయినవిప్రుల కుపద్రవముగ
వృత్తి ఛేదన మొనరించునతఁడు
పరధనక్షేత్రాపహరణాంధబుద్ధియై
పరదారల రమింపఁబరగు నతఁడు

తే. దీనజనములయాశ గుందించునతఁడు
మార్గరోధనకారియై మలయునతఁడు
తెలిసి పతితునియన్నంబు దినునతండు
నిరయమున కేగువారలు నిక్కువంబు. 302

క. దూపటిలియున్న మొదవుల
కాపద లొనరించి జలము లాసకయుండం
గోపంబున నరికట్టిన
పాపాత్ముఁడు నారకమునఁ బడు నిక్కముగన్. 303

తే. అధికవధాంగనాగామి యగునతండు
హీనజాత్యంగనాగామి యైనవాఁడు
నేకవింశతిసంఖ్యాక హేయనరక
రాశిఁ బడుఁ బునరావృత్తిరహితుఁ డగుచు. 304

క. ఇంతి విటావళిసంతతిఁ
గంతుసుఖక్రీడ సలుపఁ గడుఁ జెడుఁ బుణ్యం
బెంతయుఁ బతిత యగుం దా
నంతట నారకమునందు నధివసియించున్. 305

క. సైర్వరిణి యగుటకు నెక్కుడు
నారికిఁ గలుషంబు గలదె నలిఁ గావునఁ దా
నారూఢి శీల మెవ్వఁడు
నేరుపుచే నలవరించి నెగడఁగవలయున్. 306

ఆ. శీలరక్షణంబు చేసినవనితగు
ణంబు లెట్టివైన డంబుమీఱు
శీలరక్షణంబు సేయనిసతి సద్గు
ణంబు లైననిష్ఫలంబు లుర్వి. 307

సీ. పతిభక్తి సతులకుఁ బరమధర్మము దాని
కెక్కుడుధర్మ మెయ్యెడల లేదు
దురితాంబునిధిసముత్తరణంబు నిందిరా
భరణకారణము తత్పాదభవంబు
స్వర్లోకనిశ్రేణి శర్మప్రదాయిని
ప్రాణనాథునిసేవ భూమినులకు
పతికి సమ్మతమైనపని యెట్టిదైనను
వైఫల్యరహితమై వన్నెకెక్కు—

తే. ప్రియునియనుమతిఁ జేయుగౌరీవ్రతాది
నియమములు సఫలంబులై నెగడుఁ బుడమిఁ
గావున స్వధర్మవతులైన కమలవదన
లఖిలలోకంబులు జయింతు రతులగతుల. 308

ఆ. పతిహితంబువెలిగ సతి యన్యధర్మంబు
కారణముగ మేలు గోరెనేని
కంఠసీమ తాయిగట్టి తరంగిణిఁ
దరణ మాచరించుకరణి కాదె. 309

క. తరుణి పతియాజ్ఞ వెలిగా
నురుధర్మ మొనర్చెనేనియు నిష్ఫల మగుం
గరిభుక్తకపిత్థముగతి
ధర నశ్రోత్రియున కొసఁగుదానముభాతిన్. 310

సీ. మాయాకరండంబు మైథునాహారత
త్పరము శౌచాచారవిరహితంబు
నస్వతంత్రంబు పరాధీన మపవిత్ర
మాయతచింతాశతాకులంబు
దురితాలయంబు సందుష్టంబు రుష్టంబు
నతిజుగుప్సితము నిందాన్వితంబు
సారహీనంబు తృష్ణాలతాగహనంబు
చంచలాసన్నిభచంచలంబు

తే. నగు స్వభావంబు లలనల కలరు నైన .
భర్తృపదభక్తి నవ్యయభవ్యసుఖముఁ
గాంతు రది యుజ్జగించి వికర్మకరణ
భరణ లై రేని సిద్ధించు నిరయవసతి. 311

క. జననీజనకులు బాల్యం
బున, నాథుఁడు జవ్వనమునఁ, బుత్త్రులు జర నే
పునఁ దనుఁ బ్రోవఁగ మనఁజనుఁ
దనయిచ్చ న్మెలఁగఁ జనదు తరుణీమణికిన్. 312

చ. యతియును బ్రహ్మచారి విధ
వాంగనయున్ ధృతిఁ గాయశోషణ
వ్రితమును బ్రిహ్మచర్య ముప
వాసము నింద్రియనిగ్రిహంబు స

న్మతి నొనరింపఁగావలయు
మత్సరముం ద్యజియించి మించి సం
తతము సభక్ష్యభక్ష్యవిహి
తంబు లెఱింగి భుజింపఁగాఁ దగున్. 313

తే. కాయసంశోషణవ్రతగతులు సలుప
వలయు హోమాదివిధి విధవలకు వలదు
నాథునకుఁ దృప్తి యొదవ దానము లొసంగ
వలయుఁ గనకాంబరాన్నాదివస్తుసమితి. 314

సీ. యాచకుం డగుచుఁ దృష్ణాతురవృత్తిచే
విత్తసంగ్రహముఁ గావించెనేని
వైరాగ్యమున మున్ను వదలినగృహకర్మ
ములు పలుమఱు మదిఁ దలఁచెనేని
మంత్రోపదేశదంభమున లోభాత్ముఁడై
శిష్యసంగ్రహణంబు చేసెనేని
వనితలతోడ మంతనమునఁ గదిసి భా
షించి హసించి క్రీడించెనేని

తే. సంగలంపటలీలఁ బొసంగెనేని
భోగసంగ్రహ మొనరింపఁబూనెనేని
యగ్రశాఖాధిరోహణం బాచరించి
యతి యధోముఖుఁడై నిరయమునఁ గూలు. 315

క. యతి యతివలఁ దలఁచుట రా
గత నితవుగఁ గనుట నర్మగర్భోక్తి లసం
*గతగతిఁ బలుకుట నతిదు
ర్మతి రతిఁ గాంక్షించుటయును మానఁగవలయున్. 316

చ. అన విని చోరవీరుఁ డపు
డామునిముఖ్యులఁ జూచి పల్కె ని
ట్లనుపమధర్మవంతు లగు
నార్యజనుల్ గమనింప నర్హమై
యెనసిన స్వర్గమార్గ మది
యెట్టిది యందులసౌఖ్య మెద్ది నే
వినియెదఁ దెల్పఁగాఁ దగు స
విస్తరతన్ గృప యుల్లసిల్లఁగన్. 317

వ. అనిన విని వానికి మౌనిపుంగవు లిట్లనిరి. 318

క. స్వర్గమున కరుగుమార్గ మ
నర్గళ మగు సుకృతవంతు లగువారలకున్
దుర్గమ మగు సుజనేతర
వర్గమునకు నెపుడు నది యవారణమహిమన్. 319

తే. మృదులహైరణ్యవాలుకామేదురంబు
కాంచనోదరవేదికాభ్యంచితంబు

---

* గతిరతి—ప్రా. ప్ర.

సుముదమితోపలాబద్ధకుట్టిమంబు
దృష్టిరమ్యంబు సౌమ్యంబు త్రిదివపథము. 320

తే. కమ్రితరఫలభరనమ్రికంటకఫల
దధిఫలశ్రీఫలాదికతరుచయంబు
కాయమానసమానమై కాయగముల
నలరుగుత్తులఁ దలిరుల నలరు నచట. 321

తే. నిఖిలతరుమూలములు భర్మనిర్మితంబు
లయిన మెఱుఁగుటరంగుల నతిశయిల్లు
నందుఁ బొందుగ నిల్చి కరాంబుజముల
నందికొనఁ దగి తత్ఫలబృంద మమరు. 322

తే. సూనృతవ్రితచరితులు సుమతు లొరుల
తుష్టిపాసా ర్తి హరియించు శుద్ధమతులు
విప్రినిర్బంధములు మాన్పు విశదయశులు
నరుగఁ గలవార లప్పుణ్యసరణియందు. 323

మ. సురలోకాధ్వగులైన ధర్మపరు ల
స్తోకానుభూతి న్మనో
హరపుష్పాపచయక్రియాదిలలిత
వ్యాపార మేపారఁగాఁ
దరుమూలాంచితహైమవేదికల మీఁ
దం బ్రీతి నాసీనులై

గరిమం దత్ఫలముల్ భుజింపుదురు మా
ర్గశ్రాంతి యల్లార్చుచున్. 324

క. స్థిరతరసౌరభలహరీ
భరితము లగువిరులు మధురఫలములు మును భూ
సురవరులకుఁ బస నొసఁగిన
సరసతచే వారి కిట్టిసౌఖ్యము గల్గున్. 325

క. మొండుగ సభినవనవమణి
మండితతోరణవిరాజమానములై యుం
దుండుం జలిపందిరు లా
ఖండలకోదండదండఖండములగతిన్. 326

వ. ఆచలిపందిరులయందు. 327

క. ఏలాలామజ్జకత
కోలకచాంపేయముఖ్యకుసుమామోద
శ్రీలం దేలుం జల మను
కూలతచే శాతకుంభకుంభశతములన్. 328

తే. సారకాపిత్థఫలసవసౌరభంబు
లూర నాగరలవణజంబీరనీర
పూరితం బయి యించుక పులుసు గలిగి
శక్రదుర్లభ మయినట్టి తక్రి మమరు. 329

చ. ఎలసినజున్ను గ్రొంబెరుగు
నేలకియున్ మిరియంబు డంబుగా

నలమఁగ శర్క-రాచిత
మై విలసిల్లి రసాలసాలస
త్ఫలరసమేళసంబుస సు
ధారసధారల గేరు పానకం
బలరుఁ గటూహామధ్యముల
నవ్యయభవ్యసుఖైక హేతువై. 330

తే. అంతఁ బానీయశాలలయంతికములఁ
జేరువారల రావించి గారవించి
శ్రమముఁ దీర్తురు తాళవృంతముల విసరి
కోరి తత్రత్యు లైనట్టి ధీరమతులు. 331

చ. అలరుచు స్వాగతం బరసి
యర్చ యొనర్చిసుపక్వగోస్తనీ
ఫలరసమిశ్రితం బయిన
పానక మానఁగఁజేసి జాళువా
వలువలు గట్టనిచ్చి చెలు
వంబుగ మేనుల నష్టకర్దమం
బలఁది ప్రియం బొనర్తు రన
యంబును బాంథుల కమ్మహామహుల్. 332

చ. పరుపడి నశ్వనీనుల పి
పాసలు దీఱ వనాధ్వనీమలఁ

మరుధర వేసవిం బ్రిప ల
మర్చియు సువ్యజనాతపత్రసుం
దరసుమచందనాంశుకవి
తానమృదుత్వగుపానదోషుముల్
తిరముగ దాన మిచ్చియు సు
ధీసతి గాంచు నుదారసౌఖ్యముల్. 333

వ. ఇ ట్లెఱంగున సుకృతవంతు లగుచుఁ బాంథులు పాసియశాలల
నందంద విశ్రమించుచుఁ జనంజన నమ్మ్రుండిరి. 334

సీ. ఫలవన్న తాంశుమత్ఫలఫలపూరజం
భలఫలలాంగలీపాదపములు
మధురమధుద్రిమమహిలాద్రిమాభ్యాస
మధురసామాధవీమంటపములు
బాలానిలాలోలదేలాలతాజాల
నాగవల్లీవృతపూగకములు
మరువకకురువకమల్లీమతల్లికా
రామణీయకసుమారామకములు

తే. చంచరీకపరివరవరచక్రచక్రి
సారసారసహంససంసద్విహార
హారికైరవనవసారసాకరములు
రంగు మీఱంగ నచటఁ బొసంగు మిగుల. 335

వ. మఱియును. 336

తే. రుచిరమణిబద్ధసోపానరుగ్మవాలు
కైరవక్షీరనారికేళాంబుమధుర
నీరపూరప్రసారకాసారవార
వాపికాకూపసంతతి వఱలు నందు. 337

ఆ. రంగదనిలచలతరంగసుసంగత
పంచవర్ణజలజభాసురములు
వెలయు ద్విరదరదనవిశదసరసబిస
షండమండితములు సరసు లచట. 338

సీ. సురుచిరకాంతిభాసురు లైన తెరువరు
లాసారసాకరహారివారి
యందుఁ గృతస్నాను లై తమతాపంబు
దీఱఁ దత్తీరకర్పూరపులిన
తలముల నిలుచుచుఁ దతమణిభూషణ
జాంబూనదాంబరసమితిఁ దాల్చి
ఘనసారచందనగంధధురంధర
ఫలసముత్కరము లిం పలర మెసవి

ఆ. మేర మీఱు మధుసుధారసాసారకా
సారనీరధార సారెసారెఁ
గ్రోలి మెలఁగుదురు నికుంజపుంజంబుల
ముదమందగతుల నందముగను. 339

చ. ఫలితతరు ల్విప్రజాతులకు
భక్తినొసంగుటయుం గతోదక
స్థలములఁ బ్రాణిలోకము హి
తంబునకై సరసీతటాకముల్
నిలుపుటయు న్మహాత్ములకు
నెంజిలి దీర్చుటయుం దలంప నీ
యలఘుసుకర్మపంక్తులు త
దవ్యయమార్గసుఖైకహేతువుల్. 340

వ. అచ్చటఁ దరలిపోవం బోవ. 341

క. కొందఱు సుందరు లపుడా
ముందర మాకందపనసమోచాఫలముల్
పొందుగఁ గానుక లిడుదు ర
మందానందమునఁ జతురిమం బథికులకున్. 342

ఉ. ఆలలనామణుల్ మణిగ
ణాభరణాంబరభక్ష్యభోజ్యతాం
బూలసుగంధమాల్యములు
పొందుగ నిచ్చి యుదారవైఖరి
దాలలయాన్వితంబుగ ము
దంబుగఁ బాడుచు లాస్యగీతికా
శ్రీల సుఖింపఁజేయుదురు
చేకొని నిర్మలధర్మకర్ములన్. 343

క. వారలు మును పథికుల కుప
కారం బొనరించుసుకృతకారణమున న
న్నారులు గావించినయుప
చారములను బొందుదురు విచారరహితులై. 344

ఆ. అందు నివ్విధమున నాతిథ్య మొనరించి
మగువ లనుప ననుపమాననోర
భాభిరామకుసుమితారామసీమల
సరణి నల్లనల్లఁ జనఁగఁజనఁగ. 345

సీ. వంజులవంజులకుంజమంజులములు
సురసాలసురసాలసురుచిరములు
పాటలాపాటలపటలమనోజ్ఞముల్
కేసరకేసరభాసురములు
తరుణకదంబకదంబసుందరములు
ఘనపూగపూగపూగపీయములు
శ్రీఫలశ్రీఫలశ్రీఫలీహృద్యముల్
చాంపేయచాంపేయసలలితములు

తే. సారసారంగసారంగజాలబాల
శారికాశ్రీకాపికదారికాము
యూరికామధుమధురపికారనినద
పూరితంబులు నగువనంబులు నెలుంగు. 346

సీ. తగ మగరాల వింతగ నొనరించిన
వాట మైనట్టికవాటములును
కొత్తచాయలఁదళుకొత్తుముత్తియముల
తానకం బైనవితానములును
నెలతాల నలరి వెన్నెలఁ గరంగుచు సుగ
తాయనం బయిన వాతాయనములు
రంగుబంగారుమెఱుంగులగోడలఁ
జిత్రమై మొనసిన చిత్రములును

తే. బరగి దర్పణమణిగణాభరణభరణ
చేటికావీటికాహేమశాటికాది
నిస్తులాస్తోకశస్తసమస్తవస్తు
కలితలలితనివేశముల్ గలుగు నందు. 347

ఆ. యవనికావితర్దికాదులరచనల
నలరుచున్న తద్గృహాంతరముల
భక్ష్యభోజ్యలేహ్యపానీయచోష్యముల్
షడ్రసోపయుక్తసరణి నమరు. 348

వ. తత్పురోభాగంబున. 349

చ. ఖచరవిహారయోగ్యవిధు
కాంతలసచ్ఛయనీయహృద్యముల్
రుచిరచిరత్నరత్నమయ
రుక్మవిమానము లుండు మెండుగా

నచట మరుచ్చలద్ధ్వజప
టాంచలహస్తము లెత్తి కింకిణీ
నిచయరవంబులన్ సుకృత
నిష్ఠ యొనర్చినవారిఁ జీఱుచున్. 350

క. మతములు మణిగణసంశో
భితములు తరుణారుణార్క-బింబవిభారా
జితములు ఘంటాశతనా
దితములు తదర్థిమము లఖిలదిక్పతినుతముల్. 351

సీ. కర మొప్పు మృదుపదకరము లందమ్ముచేఁ
దమ్మలు మాకుఁ గెందమ్ము లనఁగఁ
బగ లంధకము లని పగటుకనుంగవల్
గలువలమ్మోఁదఁ గాఁకలు నెలార్పఁ
సరు లెఱుంగక తెలిసరు లానుకుచములు
గిరుల రాకొట్టుచు గిఱులుకొనఁగఁ
దులలేనిదేహకాంతులచిరప్రభలచేఁ
దటిదురుచ్ఛాయ లెంతటి వనంగ

తే. తెరల తేనియ లొదవువా తెరలరంగు
బింబఫలములు మాపతిబింబము లన
వఱలు నచ్చటఁ బచ్చయోవరులఁ దరుల
దరుల సిరుల మెలంగుసుందరులఁ బిండు. 352

తే. సారకాశ్మీరఘనసారగంధ
సారము లలంది నిలుతు రద్దారిఁ జేరి
హారకేయూరమంజీరతారహార
వారముఖ్యపరిష్కారవతులు సతులు. 353

ఉ. శంబరశోబనేత్ర లని
శంబు ముదంబున వీణ లెత్తి తో
రంబుగ మేళవించి సుక
రంబుగఁ దంత్రీలు మీఁటి తద్విమా
నంబుల నిల్చి పాడఁగ ఘ
నంబులు చిన్కఁ గరంగి రత్నరా
జంబులు నీరగు న్మఱి ఱు
జంబులు పూవులు పూచు నింపుగన్. 354

మ. ఫలభారానతచూతపోతలలిత
పల్లవ్యగ్రశాఖాశిఖా
వలిపై ఁ గోకిలకేకిలోకములు శే
వ న్నిల్చి మాధుర్యధు
ర్యలసత్పంచమషడ్జనిస్వనము లో
య్యం బ్రేమ నందియ్య వీ
ణలు వాయింతురు మీనలోచనలు గా
నప్రౌఢిఁ దచ్ఛాయలన్. 355

చ. కొలఁకులు దాఁటి కప్పురపుఁ
గుప్పలు మెట్టి యలంత స్వల్పసం
బొలసి వనావనిం గలుగు
పూవులతావులు సంగ్రహించి యా
చెలువలగుబ్బగుబ్బలులఁ
జేరి కవుంగిటఁ దార్చు నిచ్చలుఁ
మలయసమీరవారములు
మక్కువఁ జేయు విటాళికిఁ బడిన్. 356

క. గగనాతీతం బయి మణి
గణఖచితవిమానవితతి ఘనతరగతి రో
హణగిరి నగం బదారో
హణమున సురలోకమునకు నరుగుదు రసఘుల్. 357

ఆ. కలహశూరులును సుకర్మశూరులు దాన
శూరులును ధరిత్రి వీరు ముగురు
వాటమయిన తత్క్రవాటపాటనమునఁ
బాటవంబు గలుగుమేటిదొరలు. 358

వ. ఇట్లు సుకృతవంతు లనూనవిమానారోహణంబున నాక
లోకంబున కరుగుతెఱంగు దెల్పిన నాకర్ణించి నితాంత
సంతోషితస్వాంతంబునఁ జోరవీరుండు మునివర్యుల కి
ట్లనియె. 359

ఆ. ధర్మకర్మనిర్మితము స్వర్గమార్గము
వినఁగ నతులసౌఖ్య మొసరె నింకఁ
దెలుపవలయు మీర లలఘుదయామతి
నరకలోకమునకు నరుగుతెఱఁగు. 360

తే. ధర్మరాజానుచరులు దుష్కర్మపరుల
నెవ్విధంబునఁ గొని చని యెట్టిబాధ
సలుపుదురో దానిఁ దెలియ నిస్సంశయముగ
వినఁగ వేడుక యయ్యె నోయనఘులార. 361

వ. అని యడిగె నని చెప్పిన విని నైమిశారణ్యపుణ్యమహా
ర్షులు తదనంతరకథావృత్తాంతంబు దెలుపు మని యడు
గుటయును. 362

శా. అద్రీంద్రాత్మతనూభవాకుచతటీ
వ్యాలిప్తకాశ్మీరస
న్మద్రీముద్రితకాయ కాయజధను
ర్మల్లీకృపీసూనాంబకో
న్నిద్రీప్రాభవభీతదారువనమా
నిస్తోమరామామనో
హ్లాదవ్యాకృతియోగ యోగకలనా
హేవాక లోకక్రియా. 363

క. ఉరగేశ్వరశింజితసుర
గిరిచాపవిముక్త మంథగిరిధరశరవీ
స్ఫురణాహతపురదానవ
వరవైభవ భవ నిలింపవందిత యభవా. 364

మాలిని. భూరికారుణ్యసంపూర్ణపూర్ణేక్షణా
పారికాంక్షీశహృత్పంకజేందిందిరా
దారితాఘౌఘపాతాళగంగానదీ
వారికేళీకళావైభవాభ్యున్నతా. 365

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యీడులపల్లిశంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
స్కందపురాణంబున ధర్మఖండం
బను ప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము



ద్వితీయాశ్వాసము



శ్రీతోషితచంద్రమతీ
ఖ్యాతిసతీదత్తమల్లికాదామాఖ్యా
ఖ్యాతశుభనామ మునిజన
చేతోజలజాతభృంగ శ్రీగిరిలింగా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనప్రఖ్యాతుం డగు
సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు వసి
ష్ఠాదిమునీశ్వరు లమ్మునిముచ్చున కిట్లనిరి. 2

క. యమకింకరవిరచితసం
యమనీమార్గస్థయాతనావళి ఖలబృం
దములకు ననుభవ మగుచం
దములు సవిస్తరత: దెల్పెదము వినుమహా. 3

క. ఖదిరాంగారమయంబై
యొదవిన సప్తతిసహస్రయోజనదూరా
స్పదమై యమ్మార్గంబున
నది దనరుఁ వైతరణి యనన్ భయదంబై. 4

వ. ఆ వైతరణీతరణం బుదగ్దిశాగమనులకుం దక్కుం దక్కిన
పుండెడువున నరుగువారల కెల్ల నావశ్యకంబు. 5

తే. బ్రహ్మనిష్ఠులు హరిహరారాధకులును
రాగవైరవిరహితులు యోగరతులు
జాపకులు యతులును వీతపాపు లగుచు
నుత్తరాయణమున మృతినొందువారు. 6

తే. ఉత్తరాయణమృతి యగు నుత్తములకు
నమరు ఖలులకు దక్షిణాయననిధనము
నిదియె గుఱు తగు సుకృతదుష్కృతచరితుల
*తతి నుదగ్దక్షిణాధ్వసంగతులఁ జేయ. 7

తే. అన్నవస్త్రనివాసార్థ మన్యమార్గ
నిరతు లగువారి కడ్డమై నిలుచుఁగాని
యమ్మహాంగారతటిని ప్రయాణవేళ
సాధుజనులకు దృష్టిగోచరము గాదు. 8

శ. గొనకొని చని యాధునిఁ గనుఁ
గొనినంతనె బెడరు గదురు గుండె లదరు నే

* రతి నుదగ్దక్షిణాధ్వసంగతులఁ జేయు—క్రా. ప్ర.

మనఁదగుఁ దత్తరణముతఱి
మనముల నగువెలకతలు మనుజావళికిన్. 9

చ. అచట వినీలశైలవికృ
తాకృతులై భుగ్నకటీభయానక
పృచలితఫాలభాగు లయి
భాసుంవహ్నికణారుణాక్షులై
రుచిరతటిద్రసజ్జు లయి
రూఢనిశాతకృపాణహస్తులై
ప్రచురకృతాంతకింకరులు
వ్యాప్తి వసింతురు సాధ్వసావహుల్. 10

ఉ. ఆయెడ కేఁగుదెంచు దురి
తాత్ములఁ దాళసమానమానకృ
ష్ణాయసముద్గరపరిహతి
నంగము లెల్లను జర్జరంబులై
పాయఁగఁ జేసియుం గశలఁ
బల్మఱు మోఁదియు దాఁటఁజేయు న
వ్వాయుసఖసన్నిభంతి సమ
వర్తిభటావళి భీషణక్రియన్. 11

తే. ధర్మరాజానుజీవులు ధర్మపరులఁ
గాంచి హర్షించి సురుచిరాకారు లగుచు

నెలమి శుచివచనంబులు వలికి కరుణఁ
జూచి దాఁటింపుదురు చాని సుఖతరముగ. 12

సీ. ధేనుసాలగ్రామతిలశైలకన్యకా
కలధౌతదాతలై యలరువారు
నధ్వన్యజనతాసుఖావహాశ్వత్థాది
వృక్షషండముల నిర్మించువారు
వృత్తిక్షమక్షేత్రివివిధోపదావిధి
విప్రప్రతిష్ఠ గావింపువారు
దేవభూదేవతాదీసగోకులసాధు
నిర్భంధహరణులై నెగడువారు

తే. స్థవిరయతికృతసేవచేఁ దనరువారు
నతిథిసంతర్పణ మొనర్చునట్టివారు
హరిహరధ్యానపూజలఁ బరగువారు
దాఁటుదురు సుఖలీల వైతరణి ధరణి. 13

ఆ. నిత్యకర్మరతులు నిర్మత్సరులు దయా
వరు లుదారసత్యభాషణులును
గురుబహుశ్రుతులును బరతాపహారు ల
త్తటిని నశ్రమమున దాఁటువారు. 14

వ. ఏతద్విరుద్ధ లయినదురితాత్ములు భూదిరానలసంతప్తగా
తుర్తిలై నడువంజాలక దండధరకింకరసముద్దండగదాతాడ

నంబుల నొచ్చి శోకించుచు నొక్కతెఱంగున నయ్యంగా
రవాహిని నుత్తరింపఁ దత్తటంబున. 15

మత్త. ఆజనంబులవెంటఁ గావలి యై గమింపుదు రంతఁ బం
కేజమిత్రసుతానుజేంద్ర లకృత్రిమపతిమాన్వితుల్
యోజనద్వయదైర్ఘ్యకాయు లయోముయోగ్రగదాయుధుల్
రాజితాయతదంష్ట్రికాతికరాళితాననులుద్ధతుల్. 16

తే. పరికటితాతపతాపితసికతిలంబు
కీలికీలాకలాపసంకేలితంబు
శాతకంటకసంరుద్ధచత్వరంబు
నైన కాపథ మొక్కటి యమరు నెదుట. 17

వ. అందు. 18

క. కాయలుఁ బండ్లును రిక్తము
లై యలరులు లేక దారుణాహివృతములై
ఛాయావివర్జితము లై
యాయెడ నొకకొన్నితరువు లమరుఁ దిరంబై. 19

తే. పాతకిజనమ్ము లచట గవ్యాతిదైర్ఘ్య
యాతనాదేహములు దాల్చి యరుగు నపుడు
నావనీతకృతంబు లనంగఁ దనరి
యవియుఁ గోష్ణాసహంబులై యమరు మఱియు. 20

క. కుసుమసుకుమారగతి జతు
రసకీసలయరాగభాసురతచేఁ దగి రా

జనుభోచితంబులై సా
ధ్వసకలితము లగుచు వెలయుఁ దత్కాయంబుల్. 21

తే. అనలసంతప్తసూచ్యంకురావృతాధ్వ
సీమ నడువంగ లేక మూర్ఛిలఁగ వారి
సంత నంగకకింకరు లంతసంత
నడరి కనుఁగొని క్రోధతామార్తిఁ లగుచు. 22

క. ఒకనికిఁ బదువురు వేవురు
పరికటితగతిఁ జుట్టుకొని పరశ్వధకొఱ్ఱే
యకకుంతభిండివాలాం
బకములచే నొంపుదురు కృపావిరహితులై. 23

పృథ్వి. పరితోదముల గ్రుచ్చియుం బ్రదరరాజిచే *నొంచి యు
ద్ధతిఁ మెడల రజ్జువుల్ దవులఁ దార్చి క్రొన్నెత్తురుల్
స్రుతిం దొరుఁగ నీడ్వ దుష్కృతు లొగిం గృతాంతాప్తులఁ
స్తుతింపుదురు భీరులై సొలయుచు న్నితాంతవ్యథన్. 24

వ. అచ్చోటం దరలి పోవంబోవ నమ్మందర. 25

ఉత్సా. ఋక్షకేశపుండరీకనృకలులాయఖడ్గహ
ర్యక్షముఖ్యఘోరసత్వరాజి శమనకింకరా
ధ్యక్షశాసనమునఁ జేరి యాస్యగుహాలు దెఱచి యు
ద్వీక్షణముల నిప్పు లురుల నెగసి కఱచు వారలఁ. 26

క. ముఖగహ్వరముల మారుత
సఖశిఖలు వినిర్గమింప సక్రోధగతిఁ

---

* నొచ్చి—వాగ్. ప్ర.

సఖదంష్ట్రాయుధములచే
సఖలావయవములఁ జీరు నార్తి గొఱలఁగఁ. 27

లయగ్రాహి.

క్రూరవిహగంబు లతిఘోరగతితో శ్రవణ
దారణగతిఁ మొరయఁ గారుకొని రక్తాం
గారథలభారసతనీరసతరుల్ వెలయ
దారిఁ బలుమాఱు శ్రమవారి గురియన్ వే
సారి యమకింకరులు గేరుచు నిశాతశర
ధారలఁ గుఠారములఁ బేరురము ద్రెయఁగ
దారుణభుజంగము లపారముగఁ జుట్టుకొనఁ
బోఱుదురు కుంజములఁ దూఱి దురితాత్ములో

ఆ. శ్యామశబలనామసారమేయంబులు
దారి సిరుగెలఁకులఁ దారితారి
దశనకాంతు లమగ దశయోజనాయామ
కాయములు మలంచి కాయు నచట. 29

క. అక్కొలేయకయుగ్మము
చక్కిలములు నమలునట్టి చందమునను బే
రుక్కున నక్కిరిశాత్మ్రులఁ
గ్రక్కున నమలుచునె వెడలఁ గ్రీయుఁ బురలఁ. ౩౦

క. సామ్మసిలి రక్తపూరము
గ్రమ్మఁగ లేనంగ లేని గడుసరులం గృ

క్రమ్ములు సీహామృగములు
నెమ్మిక లదరంటఁ గఱచి యెఱచి భుజించున్. 31

తే. వజ్రముఖము లయోముఖవదనములును
యోజనాయామకాయంబు లొనరఁ దాల్చి
యైందవారుణవాయవ్యయామ్యకాక
నికరములు వారిఁ జేరి కనికర మెడలి. 32

క. కఱచి పలలంబు మెసవఁగ
వెఱగొఱలఁ దదీయతీవ్రవేదనచే బి
ట్టఱచి సమీరజవంబునఁ
బఱతురు వా రరపుడు లేచి పడుచుం బడుచున్. 33

సీ. తతపూతిగంధవాసితదూరసరణులై
విణ్మూత్రకుండముల్ వెలయునెడల
గుంజాసమత్కరగురుకాంతిఁ బ్రబలిన
యంగారరాసులు పొంగునెడల
క్షారసీసితటాకసంపూరితములైన
*యూషక్షేత్రంబు లొనరునెడల
జ్వలనసంతాపితోపలశకలంబులు
మిఱ్ఱుఁబల్లంబులై మెఱయునెడల

తే. నడచి యమభటకృతబాధ నలఁగి యలఁగి
ఘనబుభుక్షాపిపాసార్తి గలఁగి మెలఁగి

---

* యూషభూములఁ జేరి యొఱయునెడల—వా. పా.

ద్యోతవాతపరిపీడచేఁ దొలఁగి మలఁగి
యరుగుదురు దుఃఖభాజను లగుచు ఖలులు. 34

సీ. దగఁ దీర్చు మీకు శీతలజలం బిది యని
తప్తసీసరసంబు ద్రావ నొసఁగి
యాతపోష్మము కిది యుష్ణకర్దమ మని
క్షారకర్దమ మంగకముల నలఁది
తములంబు నములుఁ డందముగ మీ రని నోర
ననలకణంబు లింపలరఁ జొనిపి
ఘనసారరజము వాసనఁ జూడుఁ డని పూతి
గంధవస్తువు నాసికలఁ గదించి

తే. బాధ యొనరింపుదురు మహార్భటులు భటులు
నిరతపరధనవరదారహరణలోలు
లై మదోద్ధతి దురితాత్ము లయిన వారి
వారియాతన లెన్న నెవ్వారితరము. 35

ఉ. దుష్పథవర్తు లిక్కరణి
దూతలబాధ నలంగి కన్నులం
బాష్పజలంబు చిప్పిల న
పారముగా హతజనుల్ గ్రమ్ముటం
బుష్పితకింశుకస్ఫురణఁ
బోలినగాత్రిము లొప్ప నార్తిచే

గోప్పదదేశ మామ డయి
కొంకుచుఁ బోవుదు రల్లనల్లనన్. 36

సీ. ధర్మశాస్త్రార్థ మంతర్వాణి దెల్ప న
హంకృతిచే విన నైతి ననియు
యీవనదివ్యకులాభిమానంబుల
నలరి ధర్మవిరోధి నైతి ననియు
సతతంబు దుర్జనసంగతిఁ గదిరిన
యఘకర్మములు మాన నైతి ననియు
స్పర్ధచే నైన వంచన నైన మాయచే
నైనఁ బుణ్యము సేయ నైతి ననియు

తే. యమభటార్చటిఁ గుందఁ బో లయితి ననియుఁ
గర్మ మనుభవమునఁ గాని కడవ దనియు
భావసీమల నెలయు పాగ్భవకృతాఘ
మకృతసుకృతజనం బెంచు నరుగునపుడు. 37

వ. మఱియును. 38

క. మతిహీనత నన్యాయా
ర్జితధనమున ధర్మ మాచరించితి నది దు
ర్గతిఁ జేర్చెను దప్తాయ
స్థ్సితసీరకణంబుకరణిఁ జెడి విఫలం బై. 39

తే. అన్యవిత్తంబుచే ధర్మ మాచరించు
నాఁడు బడలికఁ బడియెడువాఁడు గాని
మిాఱి తత్ఫలభోక్త గా నేరఁ డవని
నర్థ మెవ్వని దతనిద యగు ఫలంబు. 40

ఉత్సా. ఒనరఁ జౌర్యభావమునఁ బరోపతాపవృత్తిచే
ధనముఁ గూర్చి సేయుధర్మతతి నిరర్థకం బగున్
వినయశూన్య లయిన ఖలుల విత్త మెలమిఁ దెచ్చి పా
వనుల కొసఁగవలయుఁ బుణ్యవాంఛ గలుగుమానవుల్. 41

క. భావింపఁగ మానవులకు
యీవనముఁ ధనము ప్రభుత యవివేకయుఁ
దావలములు నిరయమునకు
నావేళల సుగుణవంతు లైయుండఁ దగున్. 42

ఆ. కలుషసముదయంబు సలిపినారము మును
నెఱి జగత్త్రయము తృణీకరించి
తత్ఫలానుభవతఁ దగఁ బరిశుద్ధుల
మగుదు మని వివేకు లగుచు నరిగి. 43

మ. నడువంజాలక మూర్ఛఁ జెందుటయు నం
తం గింకరుల్ పగ్గముల్
మెడలం గట్టిగఁ గట్టి యీడిచియు నె
మ్మేనుల్ వడిఁ రక్తముల్

వడియం గత్తుల నొత్తి యింపముల నొ
వ్వం జీరియుఁ మోజి సం
దడిగా నార్చియు క్షారనీరములు మోఁ
దం జల్లియు నొనింపఁగఁ. 44

శా. వారల్ జర్జరితాంగులై పొరలి దు
ర్వారవ్యథన్ ధన్యులా
రా ! రక్షింపుఁడు మీరె దిక్కని తమిం
బ్రార్థించి మ్రొక్కంగ ని
ష్కారుణ్యాత్మకులై యరుంతుదకశా
ఘాతంబుల నొనించి య
న్నీ రేజాప్తసుతాప్తు లాకృపణుల
న్నిందించుచుం గ్రూరతఁ. 45

వ. ఇట్లని పలుకుదురు. 46

క. తరువులు విరులుం దలిరులు
దిర మొప్ప నదీనదములతియ్యనిజలముల్
కరచరణంబులు గలుగఁగ
హరి సారాధింపఁ దగదె యనిశము మీరల్. 47

ఆ. అన్యకర్మవిముఖితాత్మకులోచితా
చారములఁ బరోపకారములను
దానధర్మవిధులఁ దగఁ బూజితుం డగుఁ
గ్లేశనాశకుండు గేశవుండు. 48

తే. ఏయుపాయంబుచే నైన నెట్టిదేహి
కయిన సమ్మద మొదవించునట్టికతన
శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గధరుఁడు
ప్రీతిఁ జెన్నొందు నది నేయ రైతి రెందు. 49

సీ. అంఘ్రియుగ్మము గల్గ నతిభక్తి నేపొద్దు
హరిహరాలయముల కరుగఁ జనదె
కర్ణముల్ గలుగ నాకర్ణింపఁ బూనఁగదే
పొగడిచే వివిధపురాణకథలు
హరినామకీర్తనం బొచరింపఁగ రాదె
సరస మై యొనరు రసజ్ఞ దనర
స్వాయత్తమై తగి కాయంబు చెలువొందఁ
గంగాదినదుల మునుంగఁ దగఁదె

తే. యతిబుధోత్తమగురుపతివ్రతలఁ గాంచ
రాదె దీప్తవిశాలనేత్రములు గలుగ
సతతదానాదికక్రియల్ సలుపఁ దగఁదె
హస్తయుగళము గల్గఁ బ్రశస్తసరణి. 50

క. హరినామస్మరణంబున
నరులకు నిర్బంధమును వినాశము శ్రమమున్
ధర నర్థహానియును లే
దరయఁగ నది సల్పరైతి రనయము నకటా. 51

సీ. విద్వత్ప్రసంగంబు విలసిల్లునెడఁ బరా
జ్ఞుఖతచే వర్ణించి ముఖరు లగుచు
గాయకవిటనటగణికావశంవద
వృత్తిచేఁ బ్రబలి దుర్వృత్తు లగుచు
బాలిశులై ప్రజఁ బాలింప నొల్లక
కారించి కల్మషకారు లగుచు
దీనులై పరగు శ్రోత్రియభూసురులకు జీ
విక లొనగూర్పక వికలు లగుచు

తే. నలరి హింసార్జితద్రవ్య మనుభవించి
సకలసంపద్విహీన మచ్చటనె డించి
కర్మనశమున నిప్ప డేకాకు లగుచుఁ
బడితి రీగతి క్షత్రియభాసులార ! 52

ఆ. ధీనిధానదీనమానవు లడిగిన
రాజ్యగర్వమునఁ బరాకుఁజేసి
కేరి కామినులకుఁ గ్రీడామృగంబుల
రీతి నుందు రెపుడు నృపతులార ! 53

సీ. దీనమానవుల కార్తి జనింపఁగాఁ జేసి
తొడరి మతిల్లె నీదోర్బలంబు
శిష్టజనంబు నాక్షేపించెఁ బలుమాఱుఁ
గదియుచు నీయూన్యగహ్వారంబు

క్రౌర్యంబున నకార్యగమనోత్సుకం బయి
పరగు నెల్లపుడు నీపదయుగంబు
నొరులకుఁ బరితాప మొనరించి పొదలె న
ఖర్వగర్వమున నీగాత్రయష్టి

తే. రమ్యకరుణాసముద్రి శ్రీరామభద్రుఁ
దలఁప దొకయప్పుడై ననీతలఁపు మెలపు
వలచి మునుసేయు పాతకానళిష్టలంబు
లనుభవింపుము తప్పింపనగునె కుజన. 54

సీ. శరశరాసనధరు జనతాశివంకరు
ననిలజసేవ్యు బ్రిహ్మాదిభావ్యు
వనజాక్షు సజ్జనావనదక్షు నీలాంబు
ధరనిభకాయు సీతాసహాయు
దిక్పాలగణనుతు ధీజనవందితు
సురమునినుతిపాత్రు శుభచరిత్రు
జాంబూనదాంబరు సద్గుణాడంబరు
మహితసుందరవేషు మణివిభూషు

తే. కంతుశతకోటిమోహనాకారు ధీరు
రవికులాంబుధిచంద్రు శ్రీరామచంద్రు
సంతతాక్షయశరధి దాశరథి నెపుడుఁ
దలఁచి కొలిచిన నశుభంబు ధలఁగు టరుదె. 55

సీ. వీణాక్వణనసత్ప్రవీణులు నారద
ప్రముఖులు గానంబు పరిఢవింపఁ
నవసర మిచ్చించి యమరగణంబులు
ద్వారాంగణభ్రోణిఁ దారసిలఁగ
సనకసనందనాద్యనుపమయోగప్ర
సిద్ధులు కెలఁకులఁ జేరికొల్వఁ
గనకసచ్ఛాయాంగి జనకరాజాత్మజ
డాపలికుఱువున నేపుమీఱ

తే. రత్నమంటపమధ్యవిభ్రాజమాన
కనకపీఠంబుపై నోలగమున నున్న
సారకారుణ్యశరధి దాశరథిఁ దలఁచు
ఘనులకుఁ బరాభవము త్రిలోకములఁ గలదె. 56

ఆ.వె. అనుచు ధర్మరహితు లగుమహీసురనృప
వైశ్యశూద్రులకును వనితలకును
బోధచేసి చేసి బాధించు చుంత సం
యమనిఁ జేర్పుదురు కృతాంతభటులు. 57

వ. అని సంయమనీపురమార్గంబు తెఱంగుఁ దెల్పిన విని గడ
గడ వణంకి రోమాంచకంచుకితశరీరుండై చోరుం డజ్జడ
దారులం గనుంగొని మహాత్ములారా! దీనాంధకృపణు
లం గృపఁజూచుట మిముబోఁటి సాధువులకు నైసర్గిక
గుణంబు గావున నన్మార్గోపదేశం బొనరించి యసన్మా

ర్గవర్తి నగు నన్నుం గృతార్థునిం జేయవలయు నని పా
ర్థించిన వార లిట్లనిరి. 58

చ. కలుషలతాలవాలము న
కారణవైరధురంధరంబు దు
ర్విలసితచౌర్యకార్యఘన
విశ్రుతముఖ మలినాలయంబు నై
వెలయుకిరాతజాతిఁ బ్రభ
వించి కులోచితకర్మకర్తనై
మలసిన నీసమాన మగు
మానవుఁ గానము మానవోత్తమా ! 59

తే. జాతి చండాలతాసమాఖ్యాతి గాని
కర్మచండాలవిఖ్యాతి గలఁడె నీకు
జాతిఁ జండాలుఁ డగువానిజని సుఖంబు
కర్మచండాలుఁ డగు వానిఘనత కీడు 60

వ. ఈయర్థంబునకుఁ బురందరదండధరసంవాదం బనునితి
హాసం బార్యవర్యాదరణీయంబై ప్రవర్తిల్లు నది వచియిం
చెద మని యిట్లనిరి. 61

తే. యముఁడు చండాలవేషంబు నవధరించి
శునకపలలంబు సురఁ గూర్చి పునుకఁ దుట్టిమి
చర్మమునఁ గప్పి పితృవనజ్వలనకీలఁ
బాక మొనరింప వీక్షించెఁ బాకభేది. 62

వ. నితాంతాద్భుతాశ్చర్యాంతస్వాంతుండై యింద్రుండు, దీనికి నెక్కుడైన యపవిత్రవస్తువు గల్గునో యని తలంచి యతని నడిగిన సతం డిట్లనియె. 63

క. సురభూసురవిత్తంబులు
నిరతిన్ హరియించునట్టినీచాత్ములపా
దరజంబు దొరఁగు ననువెఱ
గరిమం బునుకపయిఁ దోలు గప్పఁగవలసెన్. 64

ఉ. ఈవిధి దుష్టతం బరగు
హేయపుమాంసము భక్షణక్షమం
బై విలసిల్లు; విపర్ధన
హార్లపాదరజంబు చిందినం
భావనహీనమై యది య
భక్ష్య మగుం మముబోఁటివారికిఁ
ఏవముకన్న నేవమగు
నిద్ధరఁ దచ్చరణాబ్జరేణువుల్. 65

వ. అనిన నిందుఁ డిట్లనియె. 66

ఆ. అవని దుష్టభావు లగుచు దురాచారు
లై జనింతు రుర్వి నధమజనము
లీ వెఱుంగుదేని యెఱిఁగించి నాసంశ
యంబు దీర్పఁదగు నయంబు మీఱి. 67

వ. అనిన విని యాచండాలుం డిట్లని తెల్పె. 68

క. వినుఁ పూర్వాధృష్టవశం
బున దుష్టజనంబుతోడఁ బొందగుఁ దద్వా
సనఁజేసి తాదృశాకృతి
జనులు దురాచారు లగుచు జనియింతు రిలన్. 69

తే. జగతి దుర్జాతిసంగతి సలిపెనేని
యచటఁ దద్వాసనాహూఢుఁ డగుచు జీవుఁ
డవలిభవమున దుర్మతి యగుచుఁ దనరు
నిరయగతిఁ జెందుఁ బాయనినిందఁ గుందు. 70

వ. అట్లు గావునఁ గర్మచండాలురసహవాసంబు పరిహరణీ
యంబు. 71

పృథ్వి. చెలరంగి ద్విజులం దిరస్కృతులఁ జేయుటఁ వేదముల్
లలిం బరిహసించి యిల్లడ లలంచి యాకుండుటం
బ్రిలోభత ద్విజామతార్థములు పోషింపం దోఁచుటం
గులంబు లకులంబులై కొఱలు గుప్తపాపంబులై. 72

క. వృత్తవిహీనుఁడె హీనుఁడు
విత్తవిహీనుండు హీనవృత్తుఁడె తలఁపన్
విత్తము పోవున వచ్చున్
వృత్తము రక్షింపఁదగు వివేకులు పుడమిన్. 73

తే. కరితురగధేనుబృందముల్ గలిగెనేని
వృత్తహీనతఁ బరగి దుర్వృత్తి మనిన

యాకులము కాకులం బయి *యాకులత్వ
మొందుఁగాక సువృత్తి నింపొందఁ గనునె. 74

ఆ. తపము దమము నన్నదానంబు బ్రహ్మావి
త్త్వము తితిక్ష మఖము శమము నెచట
నమర నుండు నది మహాకుల మగు నవి
లేకయున్నకులము కాకులంబు. 75

ఉ. ఎవ్వఁడు సాధువృత్తి మను
నెవ్వఁడు ధర్మ మొనర్చు సూనృతం
బెవ్వఁడు వల్కుఁ గీర్తిలత
కెవ్వఁడు మూలము వాఁడు పుట్టఁగా
నవ్వల దూష్యమైనకుల
మైన మహాకులమై చెలంగి తా
నివ్వసుధ న్మహోన్నతి వ
హించు దమాదిగుణప్రసిద్ధమై. 76

ఆ. చండకర్మ కర్మచండాలుఁ డుదయింపఁ
గుల మకులతఁ దనరి కొదవ లొదవు
సాధుకర్మనిరతుజననంబుచే నకు
లంబు కులతఁ దగు నిలాతలమున. 77

వ. వెండియుఁ జండాలసహవాసంబును జండాలాన్నభక్షణం
బును వర్జింపవలయు. 78

---

* యాకులంబుఁ బెందుఁగాక — వ్రా. ప్ర.

ఉ. మే లగు భైక్ష్యజీవనము
మే లగు శాకము దింట యంతకున్
మే లగు సంబుపాన మట
మే లగుఁ బంచదినోపవాసముల్
మే లగు దైన్యజీవనము
మే లగుఁ బ్రాణివిసర్జనంబు చం
డాలునియన్నభక్షణము
డాసి యొనర్చుటకంటె నొంటిగన్. 79

క. చండాలవేషభాషల
మెండుగఁ దద్భక్తి మెయి నెంచుచు న
చ్చండాలసేవ సలుపఁగ
దండిం దాదాత్మ్య మబ్బు దచ్చేష్టలతోన్. 80

తే. మీఱి చండాలచేష్టల మెలఁగుకంటె
హాలహాలభక్షణంబు దిగంబరతయు
వ్యాఘ్రముఖగిరిమరుదేశవాసములును
గాననావాసమును మేలుగాదె తలఁప. 81

వ. ఏతద్విషయంబైన యొక్కయితిహాసంబు పురాతనం బ
యినది గల దది వివరించెద. 82

ఆ. ఉంఛవృత్తియైన యొకబ్రాహ్మణుఁడు సత్య
సంధుఁ డఖిలవేదశాస్త్రవిదుఁడు

నిర్జితేంద్రియుండు నిర్మత్సరుఁడు కృపా
కరుఁడు ధర్మపరుఁడు గలఁడు తొల్లి. 83

తే. దయయు సత్యంబు నీతనితల్లి దండ్రి
శాంతి దాంతియు నీతనిసహజగుణము
లనఁగఁ ద్యక్తప్రతిగ్రహుం డగుచు నతఁడు
పుణ్యనదిచెంత నొకవనమున వసించు. 84

క. పావనతారుచిరములై
శ్రీవనితాధీశభక్తసిద్ధధ్వజసం
భావనత నలరి వెలయుఁ
భూవినుతము లగుచుఁ దత్తపోవనమహిమల్. 85

శా. ఆతం డీగతి ధర్మకర్మపరుఁడై
యప్పుణ్యగణ్యాపగన్
బ్రాతస్స్నాన మొసర్చి చేతులఁ బవి
త్రింబుల్ దగం దాల్చి సం
ప్రీతి న్నిత్యము నిత్యకర్మము సమా
పిం జెఁదఁగాఁ జేయుచున్
సీతారాముల నాత్మలోఁ దలఁచు న
క్షీణానుభావోన్నతిన్. 86

సీ. మందారతరుమూలమణిగణఖచితసిం
హాసనాసీనుఁడై యలరువాని

నీలజీమూతేంద్ర నీలనిభప్రభ
నలరారుమేచాయచెలువువాని
హారసారసనకేయూరకంకణముఖ్య
భూషణాలంకృతిఁ బొదలువాని
భానుసంభవమరుద్భవముఖవానర
సేనలు గొలువంగఁ జెలఁగువాని

తే. తామరసపత్త్రనేత్రు సీతాకళత్రుఁ
గోటిభాస్కరతేజు సద్గుణసమాజు
భర్మమయరమ్యచేలుఁ గృపావిశాలు
రాము నరపాలకులలాము భ్రేమఁ దలఁచు. 87

క. కల్పద్రుమసుమమాల్యా
కల్పిత సామోదయష్టికర్దమచర్చా
నల్పతరశరన్నీరద
కల్పిత ఫణిశల్పుఁ దలఁచుఁ గడు వేడుకతోఁ. 88

తే. నిమిషమైనను మఱి యర్ధనిమిషమైన
విష్ణుఁ జింతించు నెవ్వండు విహితసరణి
నతఁడు కులకోటిఁ గూడి శ్రీహరినివాస
మైన వైకుంఠపథమున నధివసించు. 89

సీ. కావున నవ్భ్రుఁ డీవిధిఁ జింతించి
రాము మానసపూజ భ్రేమఁ దన్పి

యభ్యంతరంబు సౌహ్యము తన్మయంబుగఁ
దలఁచి సాంద్రానందజలధిఁ దేలి
యట నికటస్థితపుటభేదనంబున
నలరువై దికగృహంబులకు నరిగి
యాయవార మొనర్చియందు యథాలాభ
సంతుష్టనిర్మలస్వాంతుఁ డగుచు

తే. నిజతపోవనమున కేఁగి నియతితోడ
స్నానసంధ్యలు దేవపూజయును సల్పి
యతిథిసంతర్పణముచేసి యంతఁ గుడిచి
సత్కథాశ్రవణంబునఁ జరుపుఁ బ్రొద్దు. 90

క. చండాలుం డాపురి నొకఁ
డుండున్ ధనధాన్యసంపదుజ్జ్వలుఁడు దయా
ఖండు సుజనప్రియుండు న
ఖండితదానఖని సుకృతకాముఁడు ధరణిన్. 91

క. ఒకనాఁ డావిప్రుఁడు పా
వకనిభతేజుండు విప్రవాటిఁ జరింపన్
బ్రకటితమతిఁ గని యాతం
డకుటిలమతిఁ దలఁచె నిట్లు లని మదిలోనన్. 92

క. ఏతాదృశపాత్రంబున
నేతఱియున్ ధనంబు లిడనేక నే

నేతరి నయితిఁ మఱి యిం
కేతరిఁ దరియించువాఁడ నీదురితాబ్ధిఁ. 93

ఆ. హితము గోరుమనుజుఁ డెలమి సత్పాత్రంబు
నరసి యొసఁగవలయు గరిమ వెలయ
ధర నపాత్రములకు దాన మొసంగి యా
ఫలము గనక నిరయపథముఁ గాంచు. 94

ఉ. ఇంత కృతార్థజన్మునకు
నీయనియర్థము వ్యర్థ మయ్యె నా
యంతవివేకశూన్యుఁ డొకఁ
డవ్వల నెవ్వఁడు గల్గు నింక నే
నెంతటనైన నీఘనుస,
కీప్సితవస్తు వొసంగి భద్రముల్
గాంతు నటంచు సర్వగుణ
గౌరవుఁడై తలఁచె న్మనంబునఁ. 95

తే. మొదల నితఁ డపగతిగ్రహుం డదియుఁ గాక
యిపుడు చండాలధనము గ్రహించువాఁడె
యైన నొకయుక్తి చేయుదు ననుచు నెంచి
యాతఁ డొకవైశ్యతోడ సఖ్యం బొనర్చి. 96

వ. వానితో నిట్లనియె. 97

వసమయూరము.

కోరి ధన మిచ్చెద నకుంఠితగతిం బే
హార మొసరింపు మతి యందు గల లాభం
బారసి సగంబు గొను మంతే బెఱసాముం
బాఱుల కొసంగుము శుభస్థితి చెలంగఁ. 98

ఆ. అని యసంతమైన ధన మిచ్చి యవ్విభుని
గుఱుతు చూపి యతనిగుణము దెల్పి
లూమహానుభావుఁ డేమైన నడిగిన
నెంతయర్థ మయిన నితని కిమ్ము. 99

తే. అడుగఁ డేనియు నుడుగక యతులభక్తి
మించి సేవించియైనఁ బ్రార్థించియైన
నేయుపాయంబుచేనైన నితని కొసఁగి
ననుఁ గృతార్థునిఁ గావింపు మనఘచరిత. 100

ఆ. అనుచుఁ గీర్తికాముఁ డై దివాకీర్తి త
నేరి గారవింప నూఱుభద్రుఁడు
ధనముమీఁదియాశ మనమునఁ బెనఁగొన
నీయకృత్యమునకు నీయుకొనియె. 101

సీ. అర్థాతురుండైన యతఁడు సద్గురువృద్ధ
బంధులపైఁ బ్రియభావ మెడలు
దేవభూదేవతాదీనధనంబులు
హరియించు దురితంబు లాచరించు

నీచసేవ యొనర్చు నిందకు రోయఁడు
కార్యంబు దెలియఁ డనార్యవృత్తి
యూహాపిశాచికావేశవశంబునఁ
బూడలి యెవ్వరినేనిఁ బొగడుఁ దెగడుఁ

తే. బరుల నెలయించు సభ్యులఁ బరిహసించుఁ
దొడరి కోశస్థితాసి నా దుస్స్వభావ
మెఱుకపడనీఁ వంచన నేపుమీఱు
సాధ్వసమున నమస్కృతుల్ సలుపు మెలపు. 102

వ. విశేషించియు నతండు దరిద్రుండును వైశ్యుండునుం గా
వున హేయంబునకు రోయఁడయ్యె నంత నొక్కనా డప్ప
ణ్యవీథిం జరించునప్పుణ్యుం గని సాష్టాంగం బొఱిగి
వినయావనతుండై యి ట్లనియె. 103

క. ధన్యుండ నైతిఁ దిగ్విజ
యన్యన్య ! భవద్దర్శనమున మత్పితృతతియుఁ
ధన్యతఁ బరఁగె స్నిపద
విన్యాసరజంబుచేఁ బవిత్రుఁడ నైతిఁ. 104

ఉ. విప్రులు లేరె భూస్థలిఁ బ
విత్రచరిత్రు లఖర్వసర్వవి
ద్యాప్రతిభాతియోగ్యులు ద
యామయ ! వారలు నీకు సాటియే

యపగతిమార్గనిస్పృహుఁడ
నై భువనంబు దృణీకరించి సీ
తాప్రియభక్తియుక్తి దురి
తంబులు దోలెద వీవు నిచ్చలున్. 105

తే. దినము రామార్పితాన్నంబు దినఁగ మాని
యలరి రాము భజింపని యధమనరులు
పూని యుచ్ఛిష్టకర్దమభుక్తి నలుచు
కాకభేకంబులకు నీడుగారె తలఁప. 106

తే. రాముఁ బూజించునవియె కరములు ప్రేమ
రాముఁ గనునవి కన్నులు రాముఁ దలఁచు
నదియె హృదయంబు రామకథార్థ మరుగు
నదియె పదయుగళంబు కృతార్థనతను. 107

క. సీతానేత్ర శుభసం
ధాత్ర దాత్ర భజించు నరుఁ డుర్వరునుకృతో
చేతఖ్యాతుఁడు దురిత
వ్రాతం బాతనికి నాకలవంబును గలఁడే. 108

సీ. ఇన్నిసద్గుణముల నెన్నిక ఁ జెందిన
పూర్ణకాముఁడ వార్యపూజితుఁడవు
కృతకృత్యుఁడవు పుణ్యమతిథి ని స్తాంచిత
నామాముఁ గాంచినయట్ల నాదు

పాపముల్ దొరఁగె శుభంబులు పెరిఁగె నేఁ
డని యాత్మమందిరంబునకు నతనిఁ
గొని చని వ్యజనవీజనమున శ్రమ మార్చి
యష్టకర్దమము దేహమున నలఁది

తే. కుసుమదామంబు లొసఁగి యక్కు_మతి యపుడు
పుత్త్రపౌత్త్రసమేతుఁడై పూజసేయ
దీవన లొసంగి పొంగి యద్విజవరుండు
చనియె నల్లన తనపర్ణశాల కెలమి. 109

క. వేషము నమ్మఁగఁ దగ దిల
వేషము దోషాస్పదంబు వెలయఁ బరిత్రా
ద్వేషమున దశగ్రీవుఁడు
భీషణగతిఁ గొని చనండె పృథ్వీతనయన్. 110

క. రంగన్నేపథ్యాదుల
రంగుల దుర్జనుఁడు తన్నుఁ బ్రిచ్ఛాదించున్
రంగాజీవుఁడు మెలఁగుతె
అంగున సజ్జనుల నెల్ల భ్రమయించుటకున్. 111

ఆ. చేయి మృగయుఁ డేచి మృగములు చెదరంగ
ఘంట మ్రోయఁ జేయుకరణి సుజను
మోహపఱచుఁ గుజనుఁ డూహచే నటుగాన
శీల మెఱిఁగి మైత్రి సేయు టొప్పు. 112

వ. అమ్మహానుభావుం డవ్వణికుఁ లాధము దంభకుంగా నె
ఱుంగక యతం డొనరించిన యుపచారంబునకు నచ్చెరు
వొందుచుఁ దనమనంబున. 113

చ. ఫలితరసాలసాలముల
భంగిఁ జెలంగి పరోపకారవం
తులజననంబు లొప్పు నతి
దూరతరోన్నతిఁ జెన్నుమీఱి ని
ష్ఫలత వెలుంగుబూరుపుల
చందము నొందుఁ బరోపకారహీ
నులచరితంబు వారలఁ గ
నుంగొనఁ గోరిక దీర దారయ్య. 114

ఉ. ఎంతకృపాళుఁ డెంతకృత
కృత్యుఁడు వైశ్యకులోత్తముండు నేఁ
డెంత ప్రియం బొనర్చె ననిఁ
యెన్నుచుఁ దత్కృతసత్కృతుల్ మదిం
జింత యొనర్చి సంతసము
చిప్పిలనొప్పగనుండువేళఁ దా
నంతట వచ్చి యవ్వణిజుఁ
డాయనకు న్వైన మ్రొక్కె నమ్రుఁడై. 115

క. బృందావనాంతికమున న
ముందానందమున నక్షమాలిక చెవి నిం

పొంద బృసీమధ్యంబున
నందముగా నున్న యమ్మహామహువలనక్. 116

వ. కొన్నిధర్మంబులు విని చని మరల వచ్చె నిట్లు. 117

ఉ. పొందుగ సత్కథ ల్వినుచుఁ
బోవుచు వచ్చుచు నమ్మహాత్ముతోఁ
బొం దొనరించి తత్సుగుణ
ముల్ వెస నభ్యసనం బొనర్ప క
మ్మందుఁడు వంచనాగుణము
మానక పూనిక మీఱె నట్ల యౌఁ
జందనవృక్షవాసి యగు
సర్పము దర్పము మాసనేర్చునే. 118

వ. కిమ్మఱి నమ్మూఢుం డమ్మహాత్ముని వంచింపందలంచి
యుపాయంబు గానక యనుదినంబు మైత్రి వాటించుచు
ననేకదినంబు లుండు నంత నొక్కనాఁ డాద్విజకులతిల
కుం డన్నగరంబునకు భిక్షార్థియై చనినం గని నేఁ డెట్లై
అంగుననయిన నీభూసురపుంగవునకు మతంగపుంగవువి
త్తంబు నొసంగవలయు నని తలంచి సంతుష్టాంతరంగం
బున నిజమందిరంబునకుం దోడ్కొ ని చని తొంటియట్ల
యర్ఘ్యపాద్యంబు లొసంగి పూజించి పుణ్యకథలు విను
చుం గొండొకతడవు నిల్చి యతం డరుగ నుద్యుక్తుం
డయిన నిట్లనియె. 119

చ. మిటమిట నెండ మెం డమర
మిత్రుఁ డమిత్రునిరీతి లోకముల్
వెటవెట వేఁపఁ బొచ్చె నతి
భీష్మతరోష్మత గ్రీష్మ మెంతయున్
బటపట నేల ప్రక్క లయి
పాయఁగఁజేసె నలంత సభ్యులున్
కటకటఁ జెంది వంద వడ
గాడుపు వీవఁగఁబొచ్చె హెచ్చుగన్. 120

తే. ఇట్టిబె ట్టగు వెట్టకు నట్టుఁ జెంది
జడలఁ జదలేఱు దాలిచెఁ జందమూఢి
శ్వాసనమిత్రుఁడు చేఁబూని విసనకఱ్ఱ
కడమవారలకథ లింక నొడువనేల. 121

చ. రణమున శౌర్యధుర్యుఁడు క
రంబుల శాతశరంబు లేర్చి భీ
షణగతి వైరివీరుల వె
సం బస నేసిన వైఖరి స్నుతో
మణియుఁ దపర్తున్ గగన
మధ్యగుఁడై జగ మేఁవఁబొచ్చె దా
రుణకిరణప్రసారణత
రుద్యనిమూ ర్తి యతండు గావునన్. 122

సీ. ఘనసారమృగమదగంధసారోదార
యక్షకర్దమచర్చ నలరవలయు
మరిచధూళీగుడగురుకపిత్థోర్వారు
ఫలభక్షణావాప్తి బరగవలయు
మహితసారభలసన్మల్లీమతల్లికా
దామసందోహముల్ దాల్పవలయు
సారపన్నీరసన్నీరచుంబితసూక్ష్మ
గౌరచేలంబులు గట్టవలయు

తే. కుందరదనాపయోధరకుంభికుంభ
శైశిరస్థలి వాసంబు సలుపవలయుఁ
జెలఁగు వైశాఖమున నిట్లు సలుపలేని
మతివిహీనులు జీవవంచితులు నిజము. 123

సీ. గజవాజిరథములు కమనీయగేహముల్
బంధుపోషణము సద్భాషణంబు
సర్వవిద్యావిచక్షణతావిధేయులై
పొదలు కళత్రసత్పుత్రచయము
ధనధాన్యసంపదయును సుఖాపావాప్తి
యనవరతంబు దేహంబు దృఢత
యతిథిపూజయు ధర్మమతి రాముపై మతి
ధృతి జాహ్నవీసరిత్తీరవసతి

తే. చిరతరాయువు సజ్జనాదరనిరతియు
జానకీజానిఁ గొలువంగలేనివాని
కెత్తెఱంగున నబ్బుఁ దా నెంతపతిభ
పూనెనేనియు భూరివిద్యానిధాన ! 124

ఆ. భోజ్యవస్తు పమర భుజియించుశక్తియు
మెలఁత యొదవ రతులమెలపుశక్తి
ధనము గలుగ దాన మొనరించు శక్తియు
వరతపఃఫలములు వసుధయందు. 125

ఆ. రోగపీడనము కురూపతాప్తియు
దీనతయును వృత్తిహీనతయును
సారశూన్యగృహము సర్వానుసరణంబు
నలఘుదురితకర్మఫలముగాదె. 126

క. పరగేహనివాసంబును
బరులఁ *భజియించుటయును బరదేశములం
దిరుగుటయుఁ గుపుత్రాప్తియు
దరిదృతయు దుఃఖములు సదా యూహింపఁ. 127

తే. అతిథిపూజ యొనర్చుచు నధికనిష్ఠఁ
దపము సల్పుచు సత్కర్మతానిరూఢు
లయిన మీ కీదరిద్రత యర్హమగునె
కావున ధనార్జనంబుపైఁ గాంక్ష మేలు. 128

* పారియించుటయును—వ్రా. ప్ర.

సీ. ఏను వైశ్యుండఁ గులీనుండ మఖముఖ
సకలసుకర్మముల్ శాస్త్రసరణి
నలుప నర్హుండ నావలనఁ బ్రీతిగ్రహిం
చిన నీకు దురితముల్ చేరఁగలవె
మణిగణకనకాదిమహనీయవస్తువు
లొసఁగెదఁ గొని సుఖం బెసకమెసఁగ
పుత్రకళత్రాదిపోషణం బొసరించి
దేహసంశోషణస్థితి దొఱంగు

ఆ. మార్యవర్య ధర నకార్యశతంబైనఁ
జలిపి తల్లిఁ దండ్రి సతుల సుతుల
నతులగతుల మనుప నగు నని పాఱ్ఱులు
దెలుపునీతిపాలుపు దెలియ వినమె. 130

వ. అనిన విని యవ్విప్రుం డిట్లనియె. 131

ఆ. రహిం విరక్తునకును రాజ్యంబు తృణ మగు
దాత యగునతనికి ధనము తృణము
జూడగాని కధికసుఖము తృణం బగు
సారె నిస్పృహునకు జగము తృణము. 132

ఉ. రామకథాసుధారసని
రంతరనిర్వృతమానసుండు సు
శ్రీముని నైన వానరుతె
అంగునఁ జూచు నృపాలకీటక

స్తోమముఁ జెప్పనేల పరి
శుద్ధత రాముఁ దలంచుచుఁ మదిఁ
రాము భజించుకంటె సుఖ
రం బగు సౌఖ్యము గల్గనేర్చునే. 133

క. దానముఁ గొనువానితపో
హానియు మఱి నిత్యకర్మహానియు నగు న
ద్దానంబుఁ గొనియెనేనియుఁ
బూని మరల నిత్యకర్మముల్ సలుపఁదగుఁ. 134

తే. ఉగ్రమద్దానవస్తుపరిగ్రహంబు
సలుపఁ బరలోకనాశంబు గలుగు నట్లు
గాన పరలోకభీరువు లైనవార
లుగ్రదానపరిగ్రహం బుడుగవలయు. 135

ఆ. రహిఁ బరాన్నభుక్తి రసనయు మఱి ప్రతి
గ్రహము కారణముగఁ గరము నన్య
లలనవలనఁ జిత్తజలజంబు బల మఱి
శక్తి ద్విజున కెట్లు సంభవించు. 136

క. అమవసఁ బరాన్న మెవ్వఁడు
నమలు న్నెలనాళ్ళు వాఁ డొనర్చిన హోమ
పరిముఖసుకర్మావళిఫల
మమరఁగఁ దద్దాతఁ జెందునందురు సుమతుల్. 137

తే. ధర బరాన్నము దినుచు నేధరణిసురుఁడు
కర్మ మొనరించుచుండుఁ దత్కర్మఫలము
నందు నొకభాగ మాతనిఁ జెందుఁ బదప
నన్నదాతల భాగత్రయంబు సెందు. 138

క. వర్ష్మాశనమున బ్రితుకుచు
హర్షంబును జెందు నెవ్వఁ డావిప్రుఁడు త
ద్వర్ష్మకృతకర్మఫల మ
వ్వర్ష్మాశనదాత కీడు ధ్రువం బూహింపన్. 139

ఆ. గజము మ్రింగువెలఁగకాయ రూపావళి
ష్టత వహించునట్టిచంద మమర
నవనినిర్జరుఁడు పరాన్నంబు మెసవిన
సారహీనుఁ డగు నిజంబు ధరణి. 140

సీ. అపరితిగ్మప్రఁ డైన యవనీసురోత్తము
నుతియింపఁదగు నని శ్రుతులు నొడువు
నదనున విప్రుఁ డాపదతఱి నైనఁ బ్ర
తిగ్రహింపఁగరామి తెల్ల మరయ
నతిదరిద్రుఁడైన నైన నతిధని నైన నాఁ
కలి సమంబయి ప్రాణములు హరించు
విరసభోజన మైన సరసభోజన మైన
నమృతోపమాన మై యమరు నప్పు

తే. డట్లు గావున శోకమూలాశనమునఁ
దృప్తిఁ బొందుమఁ గాని పరిత్యగ్రహింప
నిట్లు నిర్బంధ మొనరింప కేఁగు మనినఁ
బాఱుసకు నిట్టు లనియె నయ్యూరుభవుఁడు. 141

ఉత్సా. పోవ యాయనరము సేయఁ బ్రొద్దు గలదె యామమా
త్రావశిష్ట మయ్యె దివస; మయ్య నేటి దేవపూ
జావిధానపాకవిధికిఁ జాలుమాత్రి మైన స
ద్భావమున నొసంగెదం గృపం బరిగ్రహింపవే. 142

క. శ్రద్ధ గలచోరుఁ డొసఁగిన
యద్ధనము పరిగ్రహింప ననువగు మఱి యా
శ్రద్ధ గలముని యొసంగిన
యద్ధనము పరిత్యజింప నగు ననిరి ఘనుల్. 143

తే. అనుచుఁ బ్రార్థించి సాష్టాంగవినుతి నేయ
సమ్మహాత్ముఁడు నాఁటిపాకార్ధవస్తు
వందికొన సమ్మతించెఁ దా నప్పు డాతఁ
డంత సంతోషితస్వాంతుఁ డగుచు నగుచు. 144

చ. ఎనయఁగ శాలితండులము
లిక్షురసోపమ మైనతైలముం
గనకసమూపసూపమును
గప్పిపుఁదావులఁ బొల్చు నాజ్యమున్

ఒనసరసాలముఖ్యఫల
పంక్తియు రామతమ్ముఁ ఘటింబు లిం
ధనములు చింతపండు లవ
ణంబు గుడంబును శృంగబేరమ్ము. 145

చ. ఉరుకదళీదళావళులు
నొట్టునియావయు జీలకట్టయున్
మిరియము గోదుమల్ మటియు
మే లగుగందము తమ్మలంబులుం
బెరుఁగును గూరగాయలును
బ్రీతిఁ దలిర్పఁగఁ దెచ్చి యమ్మహీ
సురవరుముందర న్నిలిపిఁ
జూచి యతండు ముదంబు నొందఁగన్. 146

తే. ఆత్మబంధులు దాను సయ్యగ్యవర్యుఁ
డప్పదార్థముల్ దెచ్చి యయ్యవనిసురుని
మందిరంబునఁ జేర్చి యమందమోద
మగ్నమానసుఁ డగుచు నమస్కరించె. 147

వ. అంత. 148

ఆ. అన్న మెసఁగి గెలుచు నన్నుల సద్వస్త్ర
సమితిఁ గట్టి గెలుచు సభలఁ బ్రీబల
మొగ్గిక్కి విప్రనికరముల గెల్చు శీలంబు
పసఁ గులంబు గెల్చు పాగ్ధిఁ డవని. 149

తే. నెలఁతలకు భోజనంబును నిధువనంబు
హితము లగు నవి గల్గినగృహము గృహము
పతియె పతి యవి లేని తద్భవన ముగ్ర
వనము తద్వల్లభుండు జీవన్మృతుండు. 150

ఉ. కావున నమ్మహీసురుని
కాంతయు వైశ్యుఁ డొసంగినట్టి య
ప్పావనవస్తుసంతతులు
పల్మఱు గన్గొని విస్మితాత్మయై
భానమునఁ ముదం బొదవ
పాక మొనర్చి నిజేశు దేవపూ
జావసరం బెఱింగి విన
యంబున నాయితపెట్టె నత్తఱిఁ. 151

ఆ. దేవపూజ సల్పి నైవేద్య మొనరించి
యతఁడు సుతసమేతుఁ డగుచు భక్ష్య
భోజ్యలేహ్యచోష్యములు సాధ్వి వడ్డింప
నారగించి ప్రీముదితాత్ముఁ డయ్యె. 152

క. అపడఁతియు నవశిష్టము
లై పరగినయట్టి షడ్రిపాన్నాదికముల్
సూపాపూపాజ్యప్రము
ఖోపేతంబుగ భుఁజించె నురుహర్షమునన్. 153

ఉ. అంత సనంతదివ్యమహి
మాద్భుతసత్కళల దినాంతప
ర్యంతము పొద్దువుచ్చి యతఁ
డర్హవిధుల్ దగఁ దీర్చి మందిరా
భ్యంతరసీమ నల్లన ల
తాంతశరాహవదోహలస్థితిఁ
గాంతఁ గవుంగిలించి కడఁ
కఁ బుతువాసర మూట యెంచుచుఁ.154

క. ఆతతదృఢభోజనసం
జాతహృదఙ్జాతజాతచకితుం డగుతా
నాతరుణికి ఋతుదిన మఁట
యాతనితమకంబు వేఱ యడుగఁగ నేలా. 155

ఆ. అతులగతులఁ జొక్కి యాతఁడు సురతాంత
తాంతగాత్రిఁ డయ్యె నంత నంత్య
జాతవస్తుజాత రేతఃపరిష్కృత
మగుచుఁ జూలు నిల్చె నతివ కపుడు. 156

తే. జనులు భుజియించుచున్నంబు జఠరపిఠరి
నొనరు భాగత్రయం బయి యొకట మనము
నొకట వీర్యము మలము వేఱొకట నగుచు
గమరియుత్త మమధ్యమాధమనిరూఢి. 157

ఆ. శిష్టభోజనంబుచే సాత్వికం బగు
మానసంబు జనసమాజమునకు
దుష్టభోజనమునఁ దుష్టి పొందిన మాన
సంబు తామసాస్పదంబు గాదె. 158

ఉ. కావున శిష్టభోజనము
కాంక్ష నొనర్చి దురాన్నభీతిచేఁ
దా విలసిల్లునట్టియతి
ధన్యుఁ డమర్త్యుఁడు గాక మర్త్యుఁడే
పావన మైనదివ్యమును
బాకము భాండము నబ్బెనేని స
ద్భావన శిష్ట మా సదియు
భక్ష్య మభక్ష్య మెఱుంగఁబొప్పదుగా. 159

తే. వంగకాయయు మాడినవంటకంబు
పొసఁగ నిందుగుకాయయుఁ బుచ్చకాయ
మేడి మారేడుకాయయు మెసవు నెవ్వఁ
డాతనికి దూరతరుఁ డగు సచ్యుతుండు. 160

తే. కదిసి నట్రివ యఁగుసారకాయ యెట్టి
మునుగయును రక్తరూపశాకినియు రక్త
మూలకంబును బచ్చలి ముదముతోఁ భు
జించి చాండాలయణం బాచరించవలయు. 161

తే. తుమ్మి బలుసును గందమూలమ్ము నసఁటి
యుసిరికయుఁ గర్మవిధికి నత్యుత్తమములు
పులగమును బాయసమును జక్కిలములును యు
వాన్నమును దేవతార్పణార్హములు తలఁప. 163

క. తల్లియుఁ బినతల్లియుఁ దన
యిల్లాలుం దాను సుతుఁడు హితశిష్యుండుఁ
జెల్లెలును మేనయత్తయు
నెల్లెడఁ బాకంబుసేయ నెంతయు నర్హుల్. 163

సీ. పాకంబుసేయ మృద్భాండముల్ మే లవి
నిత్యనూత్నంబులై నెగడు టొప్పు
పాఞ్జసమ్మతిఁ గాంస్యపాత్రంబున భుజింపఁ
బ్రజ్ఞాయశోబలప్రతిభ లమరు
రజతసువర్ణపాత్రంబులఁ గుడిచిన
వానికి సిరి తాన వలచి పొందు
భిన్నపాత్రంబులఁ బ్రీతిచే మెసవిన
యతఁడు దరిద్రతావాప్తిఁ గుందు

తే. తాడి తుమ్మికి రేచకిదళములందు
రావిమఱ్ఱులఁ బుట్టుపర్ణములయందు
మొగలి జిల్లేడుతలిరులఁ దగ భుజించి
మించి చాందాయణంబు చరించువలయు. 164

ఆ. బ్రహ్మమేడియాకు పాలాశమును నిప్ప
యాకు తామరాకు ననఁటియాకు
నమరు కొడిసెయాకు నతిపవిత్రంబులు
వానిలోనఁ గుడిచిరేని మేలు. 165

చ. అది యటు లుండెఁ దద్ద్విజని
జాంగనదుర్భరగర్భ మిట్లు తో
మ్మిదినెలలుం భరించెఁ దత
మేచకచూచుకపాండుగండసం
పద యువరస్థళాబకుని
భావము పుల్క-నతాగ్రజన్మతా
స్పద మని తెల్పు మెల్పమర
సారె సుఖప్రసవాప్తి గోరుచున్. 166

క. పదియవమాసంబున న
మ్మదవతి సుకుమారుఁ డగుకుమారునిఁ గని నె
మ్మది ముదము గదురఁ బెనుపఁగ
నదనున మూఁడేండ్లు పెరిఁగి యబ్బాలుండున్. 167

ఉ. చౌలము సల్పునీడున స
సంభ్రమతం బసరంపుఁబుమ్మకల్
మాలికగా నొసర్చి గళ
మధ్యమునన్ దవిలించి మించి చం

డాలునిలీల నాశ్రమము
డగ్గఱ శైశవకేళిఁ దేల న
బ్బాలు నదల్చి తండ్రి వెసఁ
బొఱఁగఁ జిమ్మి తదస్థిహారములో. 168

తే. అతఁడు స్నానార్థమై నది కరిగె నరుగ
నంత నర్భకుఁడును దొంటియట్ల యస్థి
మాలికలు గేలఁ దాల్చి చండాలులీలఁ
గేలి సల్పె జనంబులు గేలిసేయ. 169

క. అమలమతి నప్పు డాభూ
మ్యమరుఁడు నియతుఁడయి దూర మరిగి బహిఃస్థా
ర్యము దీర్చి మృత్తికాశౌ
చము సేయఁగఁ గణఁగె నంత శాస్త్రోక్తముగన్. 170

తే. ఒనర నొకపరి మేహనంబున గుదమున
మూఁడుమాఱులఁ గరముల నేడుమాఱు
లంఘ్రియుగమున ముమ్మాఱు నవల నెడమ
పాణిఁ బదిమాఱు లొనరించెఁ బ్రౌఢి మెఱసి. 171

క. ఇనుఁ డుదయించినపిమ్మట
ననువునఁ బలుదోము నెవ్వఁ డప్పంచజనుం
డినుఁ గబళించినదురితముఁ
గనుఁ బిత్రవంశమున కెల్ల ఘాతకుఁ డగుచున్. 172

తే. నెలయుఁ జిటికెనవే్రలంత వలము గల్గి
కంటకక్షీరయుక్తంబు గాఁ జెలంగి
ద్వాదశాంగుళమానమై తగినపుడుక
దంతధావన మొసరింపఁ దనరు నండ్రు. 173

ఆ. అట్టిసీతి యెఱిఁగి యమ్మహామహుఁడు శౌ
చమును దంతధావనము నొనర్చి
స్నానముఖ్యవిధు లనూనముగాఁ జల్పి
సత్వరమున నరిగె సదనమునకు. 174

వ. అప్పు డెప్పటియట్ల యాశ్రమాభ్యాసంబున నస్థిమాలికా
ధరుఁడై చండాలచేష్టలం గ్రీడించుకుమారునిం గాంచి
చంచలితతనేత్రుఁడును భయకంపితస్వీన్నగాత్రుఁడును
నై భార్యం జూచి యిట్లనియె. 175

శా. బాలత్వంబున నీకుమారకుఁడు చె
ప్పం జిట్టగా మీఱుచం
డాలక్రీడల నస్థిమాలికలు వే
డ్కం గంఠసీమంబునం
గ్రాలం గేలి యొనర్పఁ జొచ్చె మది శం
కాలేశమ్ము లేక యిం
కేఁగా నూటలు సీదుపాపమున న
య్యెఁగాడె యీచందముల్. 176

క. తురగంబుగఁబొక నుఱుమును
నిరతము వర్షంబు గురిసి నిలుచుటయును సుం
దరిమనము పురుషభాగ్యము
సుర లెఱుఁగరు నరుల కెఱుఁగఁబొప్పడునె ధరన్. 177

తే. దురితనిరతంబుచేఁ గ్రూరచరితమైన
పువ్వుబోఁడులమానసం బెవ్వఁ డెఱుఁగు
మొలకనగవులు నమృతంబు చిలుకుపలుకుఁ
గాంచి భ్రమఁ జెందుఁ బురుషుండు కామినులకు. 178

మత్త. సారెఁ దా రపవాదభీతిఁ బొసంగి యుందురు గాని దు
ర్వారమారశరాహతిన్ వసివాడి వీడినవీడలం
దారి వారిజలోచనల్ సతతంబు డంబున మంజులా
కారపూరుషుఁ జూచి సంగమకాంక్ష నేయుదు రెంతయున్.

క. రూపవతు లై నయువతుల
నేపునఁ గామించి పురుషుఁ డిది దురితౌఘ
ప్రాపక మని కవయం డది
పాప మనుచుఁ దలఁప దింతి పరపురుషేచ్ఛన్. 180

క. ఆహారము ద్విగుణం బగు
నూహయొనర్పంగ బుద్ధియుఁ జతుర్గుణ మూ
సాహసము షడ్గుణం బగు
నాహా! మగువలకుఁ గామ మష్టగుణ మగున్. 181

ఉ. అంతిపురంబులందుల ని
జాంగనలం దగ నుంచి ధారుణీ
కాంతులు ద్వారదేశములఁ
గావలిగా నిడి రక్షసేయ న
య్యింతులు రూపహీను లని
యెంచక కుబ్జజడాంధవామనా
ద్యంతికవర్తులం గలసి
యంగజకేళి యొనర్తు రింపుగన్. 182

చ. మన సాకచోట నుంచి నెఱ
మక్కువ యొండొకదండ నుండ వం
చన గననీయ కెంతయు స
సాధ్వసవైఖరి యుల్లసిల్లఁ దా
రెనసి ప్రియుం బ్రియోక్తి భ్రమ
యింపుదు రింపుగ నట్లు గావునన్
వనితల భక్తియుక్తులు ధ్రు
వమ్ముగ నమ్మఁగఁ బోల దేరికిన్. 183

క. పతిరతిఁ గవయుచు సతి తన
మతి నెవ్వనిఁ దలఁచుఁ దత్కుమారకుఁడు తదా
కృతిఁ దాలిచి తత్కర్మం
బతులితగతి నభ్యసించు ననిమును వినమే. 184

ఆ. సతియుఁ బతియుఁ బ్రేమ సమముగా రతిసల్పు
తఱిఁ బరస్పరంబు దలఁచిరేని
తల్లి యాకృతియును దండ్రిగుణంబును
బూనుఁ దత్సుతుండు పుట్టఁబోఁడి. 185

క. సుతునిగుణోన్నతిఁ గనుఁగొను
మతివా ! చండాలలీల నలవఱుచు ను
ద్ధతిఁ గీకసమాలాలం
కృతుఁడై యిటు లున్నవాఁడు క్రీడాపరతన్. 186

వ. అనిన విని యాసాధ్వి యతని కిట్లనియె. 187

సీ. అనఘ ! మీ రానతిచ్చినయది నిజ మగు
నైన దుర్గుణవతు లైనసతులు
కొంద ఱింతియె కాని యందఱు సుందరు
లకు నట్టిదుష్టశీలంబు గలదె
సత్యవ్రతంబును సత్యశీలంబును
దమకు నిత్యంబులై తగఁ బూసంగి
ధృతి మనోవాక్కర్మరతిఁ బతిసేవ నే
యుచుఁ దదన్యసుఖంబు లుజ్జగించి

తే. యుదియె నిఖలాధికం బయి ముద మొసంగ
సర్వలక్షణవతు లయి సంవిశుద్ధ
మతుల నతులమహాకులోన్నతుల నలరు
సతతభాగ్యవతులు పతివ్రతలుఁ గలరు. 188

క. అందముగాఁ బతిసేవా
నందంబునఁ జొక్కునట్టి నారులు శయ్యా
మందిరభూషణతోషణ
నందనచందనసుఖంబునం బొదలుదురే. 189

మ. పతిపాదాంబుజసేవనాదరసుధా
పానప్రమోదంబుచే
నతులానందము నొందుకాంతలకు బ్ర
హ్మానందము న్బూరి యాఁ
బతి దైవంబు నితంబినీతతికిఁ ద
ద్భక్తిప్రభామారసం
శ్రితధర్మంబు శ్రియైకహేతు వగు సు
స్థేమప్రభావోన్నతా. 190

వ. ఇందుల కుదాహరణంబై యొక్కపురాతనేతిహాసంబు
పెద్దలవలన వినంబడు నది యెట్లనిన. 191

మ. ఒకవిప్రుం డతిదుర్భగుండు దురితో
ద్యోగానురక్తుండు కా
మకలాలంపటుఁ డాతతాయిజనసం
భావ్యుండు దుశ్శీలుఁ డా
త్మకులాచారవిదూరుఁ డార్యగుణనిం
ద్యక్రూరకర్ముండు ము

న్నొకయూర స్వసియించి హేయగుణసం
యోగంబున స్వర్ధిలుఁ. 192

ఉ. ఆయనభార్య యార్య యరు
ణారుణపాణి విసీలవేణి ప
ద్మాయతపత్త్రనేత్ర కన
కాభశుభాంచితగాత్ర దర్పణ
ప్రాయకపోల ఖండశశి
ఫాల ప్రవాళజయాతిలోహి తా
మేయసుధాధరాధర సు
మేరుపయోధర యెన్నఁ జెన్నగున్. 193

క. పతిసేవాహేవాక
వ్రతవతియై సుగుణశీలవతియై ధృతి న
ప్పతిదేవత మెలఁగుం దన
పతి పతితుం డనక కినుకఁ బదరక నియతిఁ. 194

ఆ. అతనివిధివశాన ననిలరుగా ర్తిచేఁ
జరణములకు గమనశ క్తి దఱుగ
సిరియుఁ దొలఁగె నట్లు చెడినదురాత్మునిఁ
దొలఁగ కేల నిలుచు జలజనిలయ. 195

ఆ. శీలవంతుఁ జేరు సిరి శీలవంతుని
గాంచి జనత ప్రీతిఁ గారవించు

శీలహీనుఁ జేరు జెట్ట రోగంబులు
బలయుఁ జనము దినము పరిభవించు. 196

వ. అప్పు డప్పల్లవాధరి వల్లభు నెల్లిదంబుసేయక యుల్లంబు రంజిల్ల దేవభావంబున సేవించుచు లేవడి గావున నతని నిజస్కంధంబుపై నిడికొని భిక్షార్థం బన్నగరంబునఁ గ్రిమ్మరుచున్న నొక్కయెడ. 197

చ. అలరుమొగంబు కైవగయు
నబ్జనిరూఢిఁ బొసంగ లోచనం
బులు నవలగ్ననీమయును
బుష్కరవైఖరి మీఱ నోష్ఠముల్
వలనగునంఘ్రియుగ్మముఁ బ్ర
వాళరుచి న్నిరసింప నయ్యెడం
జెలు వమరంగ నొక్కవెల
చేడియ యీడితకాంతి నొప్పుచున్. 198

సీ. పంచమమద్దవిపంచీస్వరంబులు
పికమయూరములకుఁ బ్రీతిఁ జెనుప
మోవి బింబభ్రాంతి ముసరి కీరంబు ల
య్యారవోదారత నభ్యసింపఁ
గుచతటనికటసంగుప్త మా సారకాయఁ
గని పెఱతుంబి యూహనతఁ గోర

నాలాపతతికి వనాగముల్ నాగముల్
దలిరించి కరఁగి యందముగఁ జొక్క-

తే. నాగవాసంబులో మదనాగయాన
నాగకన్యానిరూఢి నందముగఁ బొడి
పీఁక వాయించె సిబ్బితి వీడనాడి
పల్లవులు మొల్లముగఁ జేరి యుల్లసిలఁగ. 199

మ. అపు డాపైదలిఁ గాంచి మోహావివశుం
డై భానురాభాసుఁ డా
చపలాక్షిం దలపోయుచుం బొరలి య
స్వస్థాత్ముఁ డయ్యెం దమిం
గృపణుఁ- యాచకు వ్యాధిబాధితకరాం
క్షిం దీనునిం బూని ని
ష్కృపచే నేఁచు మరుండు తన్మహిమలుం
జిత్రంబు ధాత్రీస్థలిన్. 200

మత్త. సారె దిక్కులు చూచు నూరుపు సారెసారె విదిర్చు వే
సారే గన్నుల నీరు నించుచు సారె నీరము గ్రోలుఁ బ
ల్మాఱు వారవిలాసనీసుకుమారభావము లెంచు వే
మాఱు మారునిఁ జాక విప్రకుమారుఁ డెంతయుఁ జింతిలున్.

తే. ధరణిఁ గామాంధునకును నిద్దురయు సుఖము
తృపయు మతిఁ బరలోకచింతనము గలదె

యస్థిచర్మావశిష్టుని నన్నహీన
కాయునై ననుఁ గాయండు కాయజుండు. 202

క. మరునికిఁ గృపయు దరిద్రిన
కురుతరసౌఖ్యానులబ్ధి యొనరుటయు దిగఁ
బరునకు లజ్జయు విధినా
తరుణికి సురతమును లేమ తథ్యం బరయన్. 203

వ. అంతఁ గంతువ్యథ నత్యంతచింతాక్రాంతస్వాంతుండైన కాంతుం జూచి యతనికులకాంత యంతరంగంబు గలంగ భీతయై యత్తెఱం గతని నడిగి తెలిసి తత్తఱంబున నబ్బిత్తటి యున్న యెడకుం జని ప్రియోక్తిం దేల్చి నిజ ప్రియుండు రతిప్రియునిములుకులకు నులుకుటయుఁ దనోత్సాహంబును నవ్వీరారోహకుం దెల్పి యభీష్టం బగుధనంబు మనంబు దనియ నొసంగి యొడంబఱిచి పురబహిరంగణగోత్రశాలాపర్యంతదేశంబునకు రాత్రి నేతెంచు నది యని సంకేతం బొనర్చి యక్కార్యంబు సంఘటించి యచ్చందం బందంబుగాఁ గాంతున కేకాంతంబునఁ దెలుప నతండు దుస్తరపారావారనిర్మగ్ననకుఁ దరణికరణిఁ దగినయత్తరుణివచనంబు లాకర్ణించి సంభ్రమోజృంభణంబునఁ బొదలి యథావిధి బ్రీవర్తిల్లుచు సూర్యాస్తమయంబు గోరి యిట్లని వితర్కించె. 204

కవిరాజవిరాజితము.

అరుదుగ నేకరథాంగశతాంగము
నశ్వము లాఱును నొక్కటిపై
నురగసమూహము లొప్పగు పగ్గము
లూరుపిహీనుఁడు సారథి యప్పరుసదినంబునఁ బొటిలె మాంద్యము
భవ్యసువస్తువు లబ్బినచోఁ
జరమగిరీంద్రిముచాయకు జూఱఁడె
చాయమగం డతివేగమునన్. 205

చ. ఇతనితనూభవుండు యముఁ
డెంతయు దుష్కృతవంతు నొంచు నా
కృతియు సమంజసం బతని;
కీతఁడు దారుణలీల ద్వాదశా
కృతులు సహస్రిపాదము ల
కృత్రిమలీల వహించి లోకసం
హతి నుడికించుఁగాడె తప
నాహ్వయుఁడై యితఁ డెల్లకాలమున్. 206

తే. తరణి యన నేల వహ్నికి నరణి గాఁడె
మిత్రుఁ డన నేల కువలయామిత్రు నితని
లోకబంధుఁడె యీతఁడు కోకబంధుఁ
డినుఁ డనఁగ నేల గ్రహమైనఘనుఁడు గాక. 207

క. మం దేహ లితని నొంచుచుఁ
గ్నిందున విపార్శ్వతోయకణహతు లైనఁ
మందగుఁ డయ్యెనొ మును వా
రందఱు తనుఁ జుట్టుముట్టి యల్లఁచుటకతనఁ. 208

క. ఈరీతి నల్ల నల్లన
నీరవి చరియించుపొంచె నితనికుమారుం
డొర శనైశ్చరుఁ డయ్యెం
గూరిమికొమరునకుఁ దండ్రిగుణ మెంతురదొకో. 209

క. రాకామధ్యగతుండై
యాకువలయహితుఁడు సూర్యుఁ డను నాహ్వయముం
గైకొని విరహుల నేఁచుఁ న
దాకృతి సూర్యాభిధాన మది యెట్టిదయో. 210

తే. తా వికర్తననామంబు దాల్చి జగము
లదన నిర్దయుఁడై త్రుంచు నధియుఁగాక
ద్వాదశాత్మజన్మసంస్థానముల వ
సించి జనముల నెల్లఁ గుందించు మరల. 211

ఉ. అంతఁ దదీయమైన విర
హంబు గనుంగొన లేనిరీతి భా
స్వంతుఁడు గ్రుంకెఁ దత్సురత
సంభ్రమసంఘటనేచ్ఛ చేబలెఁ

ధ్వాంతము గప్పెఁ దద్రతివి
ధంబు గనుంగొనుమాడ్కిఁ జుక్క లు
చ్చెంతఁ బొసంగెఁ దద్గతి హా
సించె ననఁ వికసించెఁ గల్వలుఁ. 212

వ. అయ్యవసరంబున. 213

శా. త్రాసం బింతయు లేక ప్రాకటతమి
స్సిం బ్రిస్ఫుర ద్ధైర్యమై
యాసాధ్వీమణి ప్రాణనాయకు నిజా
సారూఢుఁ గావించి వే
శ్యాసీమంతిని మున్ను రమ్మనిన యా
సాంకేతికాగార మ
త్యాసక్తిఁ వెసఁ జేరఁబోవఁగఁ దద
భ్యాసానుదేశంబునఁ. 214

క. ఖాఖుతపయి నొక్కచోరుం
డతిముఖీఁ బ్రిణావశిష్టుఁ డై యుండఁగ న
త్తెఱవ యెఱుంగక చనున
త్తటిఁ దత్పతిశిరము వానిఁ దాఁకెం బెలుచన్. 215

ఉ. వేదనఁ జెంది తస్కరుఁడు
వే ననుఁ నొంచినవాఁడు రేపు సూ
ర్యోదయ మైనఁ జచ్చు ననిం
యుగ్రతమం బగుశాప మిచ్చె నా

పై దలి యాయవాచ్యతర
భాషణముల్ విని యోర్వలేక ఛా
యాదయితోదయం బవధి
యాత్మవరాయువు కంచు నెంచుచున్. 216

తే. స్థిరతరధ్వాంతవార్ధికిఁ దరణియైన
తరణి యుదయింపకుండ నత్తరుణి యుగ్ర
శాప మొనఁగూర్చి దోయిట జలము లెత్తి
చల్లె వైధవ్యమునకుఁ దా నుల్ల మెరియ. 217

సీ. సతి యిత్తెఱంగున శాపం బొసంగ న
హస్కరుం డుదయింపఁ డయ్యె నంత
సంతమసవ్యాప్తి జగ మాకులం బయ్యె
స్నానసంధ్యాదులు హీన మయ్యె
స్వాహాస్వధాదివషట్కర్మములు హవ్య
కవ్యతంత్రములు యాగములు నడఁగెఁ
బాకశాసనపాశిపావకయమసోమ
యక్షరక్షఃపక్షితక్షకాహి

తే. వాలఖిల్యాప్సరోమరుద్వసుగణంబు
జంగమస్థావరవ్రీపంచంబు నప్ప
డప్పతివ్రీతతేజోమహత్త్వమునకు
నచ్చెరువు నొంది యందంద యభినుతించె. 218

ఆ. అయ్యుదంత మంత నఖిలామరగణంబు
లజున కెఱుఁగఁజేసి యతఁడు తాము
హరిఁ బురస్కరించి హరునకుఁ దెలుపఁగ
నరిగి రపుడు రజితగిరికిఁ బ్రీతి. 219

వ. అందు. 220

సీ. స్ఫటికాభశుభగాత్రు శశిసూర్యశిఖినేత్రుఁ
జంద్రకిరీటుఁ బశ్యల్లలాటు
నగకన్యకావిభు నరుణకోటిప్రభు
హాలాహలాహారు నహిపహారు
సర్వలోకశరణ్యు సన్నుతకారుణ్యు
ధరణీశతాంగు సాగరనిషంగుఁ
గాయజసంహారుఁ గరటిచర్మాంబరుఁ
గలుషవినాశు నాకాశకేశు

తే. నఖిలలోకైకరక్షణవ్యగ్రు నుగ్రు
సురమునీశ్వరగురుతరస్తుత్యు నిత్యు
సతతరజతమహీధ్రనిశాంతు శాంతు
దారితకూర్మరదైతేయదంభు శంభు. 221

ఆ కాంచి నతులు నుతులు గావించి వచ్చిన
తెఱఁగు భక్తియుక్తిఁ దెలుపుటయును
ననిమె వారితోడ ననుకంపఁ బెంపున
శంకరుండు లోకశంకరుండు. 222

సీ. పాతివ్రతంబైన భవ్యతేజముఁ గని
సర్వతేజంబులు సంచలించు
వలనుమీఱఁగఁ బతివ్రతలు గావించిన
పని యన్యుచేఁ జక్కఁబడునె యెట్లుఁ
గావున నప్పతిదేవతసన్నిధి
కరిగి పార్థింపుఁ డీ రనుచుఁ బలుక
నపుడు సావిత్రియు ననసూయ శచియు భా
రతియు నరుంధతి రమయు నుమయు

తే. వేల్పుఁబెద్దయు వెన్నుఁడు వేల్పుగమియు
నప్పతివ్రత యున్నెడ కరుగుదెంచి
ప్రస్తుతి యొనర్చి పేర్చి యప్పద్మనయన
వరుఁ జిరాయురుపేతుఁగాఁ బఱ పొసంగి. 223

ఆ. లోక మంతయును నిరాకులగతిఁ జెంద
సూర్యు నుదితుఁ జేయు మార్య యనిన
సతియు నర్ఘ్య మొసఁగి శాపంబు మరలింప
నరుణకిరణుఁ డుదయ మయ్యె నంత. 224

మణిగణనికరము.

వరము లొసఁగి సురవరు లరిగిన భూ
సురుఁడు సుకృతమున సురుచిరగతియున్
దరుణతయును సిరితరి గని చని య
త్తరుణిఁ గలసి చిరతరముగ మనియెన్. 225

వ. అని కథ చెప్పి యాబ్రాహ్మణి యిట్లనియె. 226

సీ. ఈరీతి ధారుణీధారణకారణ
మతిమతులగు పతివ్రతలు గలరు
వారలచరణసేవకురాల నాథ ! మీ
యంఘ్రిభక్తి యె కాని యన్యమెఱుఁగ
సత్యంబు పలికితి నిత్యంబు నిర్దంభ
విస్రంభయోగ్యనై వెలయుదానఁ
గావున దోషస్వభావంబు తెఱఁగు మీ
వలన నైనదియె కావలయు నిపుడు

ఆ. ధీయుతులకు నైనఁ బాయక మోసంబు
గలుగు నాకుఁ గొడిమె గట్టఁదగునె
మీరు ధీరవృత్తి మీఱి విచారింప
వలయు దురితసరణివలను మిగుల. 227

క. ఏరీతి నిజముఁ బల్కి-యు
నారులు విశ్వాసకారణత మెలఁగుదురే ?
వారక సూనృతగతిఁ జె
ల్వారినయగసాలి పుణ్యుఁ డని నమ్ముదురే ? 229

వ. అని యిప్పగిది నప్పతివ్రత పల్కి-పల్కి-లు విని యప్పు
డప్పుడమివేల్పు సత్యం బని యత్యంతత్వరితంబున నిశాం
తాభ్యంతరంబున కరిగి శుచియై వార్చి పోడశోపచా
రంబుల రామదేవుం బూజించి తదనంతరంబ పద్మాసన

గతుండును సమకాయశిరోధరుండునునై ప్రాణాయామ
త్రయం బొనరించి యల్లనల్లన రామనామంబు జపియిం
చుచు ఘనఘనాఘనశ్యామగాత్రుండును పుండరీకదళ
నేత్రుండును బీతాంబరధరుండును శంఖచక్రగదాధను
ర్బాణకరుండును హారకేయూరసారసనకిరీటకుండల
వలయాంగుళీయకాదిభూషణుండును (నిజాశ్రితజనతోష
ణుండును) వసిష్ఠవామదేవసనకసనందననారదహనూమ
త్ప్రముఖార్చితుండును దివ్యచందనచర్చితుండును వన
మాలికావిరాజితవక్షుండును జగదుత్పత్తిసంహారకారణ
దక్షుండును రాకానిశాకరప్రతీకాశముఖుండును లక్ష్మణ
సఖుండును సీతాలింగితాంగుండును రణరంగాభంగుం
డును నగు కరుణాసముద్రు శ్రీరామభద్రుం దనహృద
యారవిందంబున నందంబుగా నిల్పి యాభిధ్యానమా
ర్గంబున నవిశ్వరూపునియందు నిలానిలానలజలమహా
బలాది పంచమహాభూతంబుల శింశుమారచక్రచందా
సూర్యాదిగ్రహనక్షత్రధ్రువారుంధతుల వాలఖిల్యగౌత
మాది మహర్షుల గంధర్వయక్షరక్షఃపక్షితక్షకానంత
కర్కోటకాదు లయినపాతాళనివాసుల బలిభృతిరాక్ష
సులఁ గపిలాదిమునీంద్రుల మేరుమందరహిమవద్వింధ్య
లోకాలోకాదికులపర్వతంబుల సప్తద్వీపంబుల సముద్ర
సప్తటాకంబుల దిగ్గజంబుల రంభాద్యప్సరసల స్వర్లో

బ్రహ్మలోకవైష్ణవేంద్రలోకాదిలోకంబుల నగ్నిష్వాత్తాది
పితృగణంబులఁ గళాకాష్ఠాలవక్షణముహూర్త పరిహరా
హోరాత్రపక్షమాస ర్త్వయనసంవత్సరాత్మకంబు లయిన
కాలంబుల దర్శపూర్ణమాసయజమానయాజకయూప
పశుస్వాహాస్వధాకార వషట్కార వేదికాపస్తర హవిః
పురోడాశదర్భపాత్రాదియోగయాగంబుల శ్రుతిస్మృతి
పురాణేతిహాసాగమ ధర్మశాస్త్రాద్యఖిలవిద్యల భూర్భు
వాదిచతుర్దశభువనంబులస్థావరంబులజంగమంబుల భూత
భవిష్యద్వర్తమానవర్తనంబులం గాంచి నెండియు నిజా
శ్రమప్రదేశంబును దన్నును బట్టసంబును జండాలవైశ్య
సంబంధంబును వైశ్యస్పార్థసంబును వైశాఖమాసంబునఁ
జండాలదత్తపాకవస్తుప్రతిగ్రహంబును దదన్నభోజనరీత
స్సంగతంబైన నిజాంగనాగర్భసంభవంబును సంశమాత్మ
పరివేశంబునఁ గుమారుండు చండాలచేష్టలం గ్రీడించుట
యును నిఖిలంబును నిరవశేషంబుగా జ్ఞానసమాధిం గనుం
గొని ధ్యానావసానంబున నేతోర్మిస్మేలనం బాచరించి
భార్యకు నయ్యార్యుం డిట్లనియె. 229

సీ. అతివ ! నీకతమున నైనదుష్కృతము గా
. దది నావలన వచ్చిసదియెకాని
యతివదాన్యుం డైనయంత్యజన్మఁడు ధర్మ
మొనరింపు మని ధనమొసఁగి పనుపఁ

దద్యోశ్వరి యై దనరువై శ్యుఁడు దెచ్చి
మన కిచ్చె పాకసామగ్రి వినవె
యది యంది నీవు బ్రహ్మోసందమును బొంది
యెలమిఁ బాక మొనర్చి తెఱుఁగుదుగద

తే. ఆరగించితి మదియు క్షుధాగ్ని యార
మనముఁ గన్నులుఁ దనియంగ మనము మును త
దన్న రేతోంశభవ్యుఁ డైన యాత్మజుండు
మించి చండాలచేష్టఁ గ్రీడించె నిట్లు. 230

తే. అప్రమత్తతఁ జరియించు చలరు నెవ్వఁ
డతఁడు సకలసుఖావాప్తి నతిశయిల్లు
దుఃఖభాజనుఁ డగుఁ బ్రమత్తుఁడు దలంపఁ
దరుణి ! యప్రాంతమును మనకరణి ధరణి. 231

సీ. తతదుర్వినీతిచేఁ దనరు సాధువుతోడ
భువిఁ జంచలుం డైన బుధునితోడ
మాయావి యైన సంబంధబాంధవుతోడఁ
గృతపాపుఁ డైన పండితునితోడ
స్వార్థపరుం డైన యత్యంతవృద్ధుతో
నతిదురాచారుఁ డౌ నధముతోడ
నర్థార్జనాసక్తి నలరు యతీంద్రుతో
మతిహీనుఁ డగు బహుశ్రుతునితోడ

తే. సర్వవంచనశీలుఁ డై జగము లెల్ల
వేషభాషల భ్రమయించు విపరీత
వరులతో సఖ్య మొసరింప వలవ దెపుడు
వారి దవ్వుగఁ దొలఁగఁగ వలయు సొలతి ! 232

క. నీరముఁ గోరిలి వనావని
నీరములం గసవు మెసవు మృగముల మృగయుల్
గారించి యవిరతము ని
ష్కారణవైరమున హింస గావింతు రిలన్. 233

ఆ. ఆత్మజీవనార్థ మై సాధువృత్తుల
హింససేయుదురు విహీనబుద్ధు
లట్లు గాన సాధు లపరిమత్తతఁ జరి
యింపవలయు నెట్టియెడల నైన. 234

సీ. ఈకల్మషమునకు హేతుభూతుండైన
యన్నీచవైశ్యుని యన్వయంబు
శాపం బొసంగి భస్మంబు గావించెద
నని కోపితాత్మాక్షుఁ డగుచు లేచి
యపుడు విధూమకాలాగ్నిచందంబున
నెలకొని కనుఁగవ నిప్పు లురుల
మృత్యుభీషణుఁడై యమేయరయంబునఁ
బరువడి యవైశ్యభవనమునకు

ఆ. నరుగుదెంచుటయు లయాంతకప్రీతిము న
య్యనఘుఁ జూచి వాఁడు నతిభయా ర్తి
వడఁకి మేనఁ జెమట వడియంగ సుతసతి
ప్రీతిఁ గాంచి యెయ్యఁ బలికె నిట్లు. 235

ఉత్సా. స్వాపతేయలోభమున నిషాదధనముఁ దెచ్చి నేఁ
బాప మనక యెసఁగినాఁడ బ్రాహ్మణునకు వస్తుదా
నాపరాధకారణమున నతఁడు భీషణాకృతిం
గోపమున శపింపఁ బూనెఁ గులము నీఱుసేయఁగఁ. 236

తే. ఇతనికోపాగ్ధంబు వారింప నెవ్వఁ డోపు
నహివిషంబును మఱి బడబానలంబు
నొక్కరుని నొంచు విప్రులయుగ్రకోప
మవల నిశ్శేషముగఁ జేయు ననృయంబు. 237

సీ. అనుచు వారలుఁ దాను నవ్విప్రపదజల
జాతంబులకుఁ జక్కఁ జాఁగి మ్రొక్కి
గడగడ వడఁకుచు గద్గదస్వరమున
వినుతించి క్షమియింపు మనుపు ! మనుచుఁ
గ్రూరచిత్తుఁడ దుర్వికారవంతుఁడ నని
యంగ్రఘులు విడువక యభినుతింప
దీనులై సంత్రస్యమానులౌ తత్కులా
పాలికాబాలికాపాళిఁ గాంచి

తే. యతికృపాళుఁడు గావున నయ్యవార్య
రోష ముపసంహరించి నిర్దోషవృత్తి
శాప మొసఁగెఁ ననినవిచార మెడలి
యమ్మహీసురుఁ డాత్మ ని ట్లని తలంచె. 238

తే. ఎంచ నపరాధియైనట్టి పంచజనునిఁ
గరుణ రక్షించునతఁడె రక్షకుఁడు గాక
ననపరాధుల రక్షించు టరుదె యట్లు
గాన కోపోపశమనంబు కార్య మిపుడు. 239

సీ. అపరాధి యగువాని ననుకంపఁ గాచిన
యతఁడె మునీశ్వరుం డదియె తపము
కోపంబు తపమునకును హాని యగుఁ గోప
వశుఁడు కృతాంతునివశుఁడు దలఁపఁ
గోపవశంబునఁ బాపంబు మిగులుఁ ద
త్పాపంబు నారకపథముఁ జేర్చు
క్షమయె దానంబును సత్యంబు విద్యయు
ధర్మంబు నర్థంబుఁ దపసులకును

తే. క్షమయె తపమును బరలోకసంగ్రహంబు
క్షమయె బంధులు మిత్రులు క్షమయె తొడవు
లనుచుఁ జింతించి యపు డమ్మహామహుండు
పలికె ని ట్లని యూరుసంభవునితోడ. 240

పృథ్వీధర. ఓరా క్రూరాత్మ మున్నొక్కవసరమునఁ బొ
కార్హాసద్వస్తువారం
బారూఢార్చావిధానోద్యమత నొసఁగి త
య్యర్థ మెవ్వారిదో వి
స్తారోదారోక్తిచేఁ దథ్యముగఁ దెలుపు మి
థ్యావచోపక్త వేనిఁ
గోరూపవ్యాఘ్రిమా ! నీకుల మకులతచేఁ
గూల శాపింతుఁ జుమ్మా. 241

మ. అనిన గోమటి వేపమానతనుఁడై
యత్యంతదైన్యాత్ముఁ డై
యనఘా! మాలనిసొమ్ము నీ కొసఁగి నే
ననాయముం జేసితిఁ
ధనలోభంబునఁ గన్నుఁ గానక దురం
తదోహచిత్తుండనై
యనుకంపామతిఁ దప్పు గావు మనుచుఁ
బ్రార్థించుచుఁ బ్రొక్కినఁ. 242

సీ. వారుణీపాని కుదారసత్యంబును
గోద్రవంబులయందు గురురసంబు
నామిషాహారున కమలకారుణ్యంబు
పాపకర్మునకును బహుళధర్మ

మాఁకట నలసినయతని కభక్ష్యంబు,
శమవంతునకు ననహ్యమగుతలఁపు
మహిఁ గాముకునకు నమందమందాక్షంబు
నాశ్రీయూశికి నదాహ్యోర్థసమితి

తే. ద్రవ్యలోలుపునకు మిత్రతాగుణంబుఁ
బతితుఁ డగువాని కతులసన్మతియు గతియు
దుర్జనాళికి సుగుణగణార్జవంబు
వెదకి చూచిన లేవుగా విశ్వమునను. 243

మ. లలిఁ బ్రారంభమునన్ సుఖం బొదవు తా
నచ్చాయచందంబునఁ
నలఁపఁ దుర్జనమైత్రి యంతమున సం
తాపంబు గావించు సా
ధులకుం గావున రూపయౌవనమదాం
ధు న్వంచకుఁ లోలుపుం
గలుషోద్యోగిని రాజు నైన విడువం
గాఁ బాడియౌ దవ్వులఁ. 244

తే. ఆశ ధర్మవినాశంబు నాచరించుఁ
దృష్ణ భోగనికాయంబు దీలుపఱుచు
లోభ మన్నిటఁ బోకార్చుఁ బ్రాభవమును
వీని మూఁడింటి నార్యులు విడువవలయు. 245

మ. సరసంబైనను నీరసంబయిన భ
క్ష్యం బౌ క్షుధాశాంతి కా
దర మొప్పారఁ గుటీర మైన మఱిసౌ
ధం బైన మే లున్కికిఁ
ధర యైనఁ శయనీయమైనఁ దగు ని
ద్రం జెంద దుష్టాంశుకో
త్కర మైనఁ వరచేలమైనఁ దగు శీ
తంబు న్నివారింపఁగఁ. 246

ఆ. దుర్జయుండు వీఁడు దురితాత్మకుఁడు దయా
స్నేహవర్జితుండు సిద్ధ మరయ
రామ రామ యనుచు నామహీసురుఁడు ని
జాశ్రమమున కరిగె నశ్రమమున. 247

ఉ. కోమటిదుష్టచేష్ట నొనఁ
గూడినవంతకుఁ జింత నొందుచుఁ
ధామముఁ జేరి సూరిజన
స్తావినుతప్రతతప్రభావుఁడై
యామృదుమానసుండు విగ
తాఘునిఁ గా నొనరించెఁ బుత్రకుఁ
రామమనూపదేశము తి
రంబుగఁ జేసి గరిష్ఠనిష్ఠతోఁ. 248

శా. పాపారణ్యహుతాశనంబు శుభసం
పద్భాజబీజంబు స
ర్వాపద్ధ్వాంతవిభాకరోదయము మశే
షామ్నాయవంద్యంబు సం
తాపాంభోనిధికుంభసంభవ మవి
ద్యామత్తమాతంగబీ
థీపంచాననవిక్రమక్రమము గా
దే రామనామం బిలన్. 249

క. సుర బ్రాహ్మటయును ధరణీ
సురహాననము గురునితరుణిసురతంబును భా
సురకార్తస్వరచౌర్యము
నరయఁగ నివి నాలుగును మహాపాతకములే. 250

తే. అంత్యజన్మునిఁ గాంచుట యంటుటయుఁ ద
దన్నభోజనవేషభాషాభిరతియుఁ
బుష్పిణీగణికామ్లేచ్ఛపుల్కసాది
భామినులఁ గలయుట యుపపాతకములు. 251

తే. ఆననాంచన్మరుద్ధమితాన్నభోజ
నంబు లశునంబుపెలుచశాకంబు లశున
సహితశాకము గోమాంససమ్మితములు
ప్రకటితం బగు క్షుద్రపాతకము లవియు. 252

క. వెస నొకచే జలపానము
నసమానసశబ్దమైనయాపోశనముఁ
బసఁ ద్రామ్రపాత్రముస గో
రస మానుట యనఁగ నివి సురాసదృశంబుల్. 253

తే. అంబువులఁ గ్రుంకి కట్టిన యార్ద్రిచేల
కమున సమ్మార్జనము సేయఁగాదు మేను
పూని యవ్విధిఁ గావించి రేని మఱియుఁ
దాన మొనరింపకున్నఁ బాతకముచెందు. 254

వ. ఇట్టిమహాపాతకోపపాతకక్షుద్రపాతకంబులు రామనామ
జాపకునియందు సాగరంబున మహానదులు నామరూపం
బులు విడిచి యడంగుచందంబు నొంది డిందు నని కథ
చెప్పినఁ జండాలభూమికాధారుం డైన యంతకునకు
బలాంతకుం డిట్లనియె. 255

క. నీకంటెఁ గష్టతరుఁ డై
లోకంబున నిందఁ బొందు లోలాత్మకుఁ డీ
లోకమునఁ గల్గునేనియు
నాకుమతిం దెల్పు తెలియ నగు వికృతముగ. 256

వ. అనిన నతం డిట్లనియె. 257

సీ. బ్రాహ్మణద్వేషియై పరగి తద్ద్రోహాప
హారుఁ డై క్రూరుఁ డై నట్టివాఁడు

దేవభూదేవతాదికదూషణాసక్తి
నసృతుఁడై పిశునుఁడై నట్టివాఁడు
భూసురారాధనపుణ్యంబునకు నంత
రాయంబు గావించుమాయలాఁడు
శాంతుఁడై దాంతుఁడై సత్కర్మనిష్ఠచే
మించువిప్రుని నువేక్షించువాఁడు

తే. వేదవిరహితుఁ డైనట్టి విప్రకులుఁడు
సమరమున భీతిఁ జెందిన క్షత్త్రియుండు
స్త్రీభ్రూణగోఘ్నోపదేశంబు సేయునతఁడు
ధరణి నాకంటె ఘనకష్టతరులు వీరు. 258

తే. కర్మచండాలు రీవిధుల్ గలుగునరులు
సర్వకర్మబహిష్కృతు లుర్వి నరయ
విద్యఁ గులమున వయసున విత్తమునను
వృద్ధు లైనను మత్సముల్ వీరు గారు. 259

వ. అనిన. 260

ఉత్సా. వారివాహవాహుఁ డనియె వాహవైరివాహుతో
నోర యూర వారుణీరసార్ద్రశోనకామిషా
హారి వీవు నీ కభక్ష్యమైన దొకటి గల్గినఁ
వేరు లేక దానిఁ దెల్పు వినఁగ వేడు కమ్మెడిన్. 261

వ. అనిన నతం డిట్లనియె. 262

క. నాకంటెఁ గష్టతరుఁ డని
నీ కిపు డేఁ జెప్పినట్టినీచులయన్న
స్వీకార మనర్హం బగు
మా కాపద్వేళ నయిన మరుదారాధ్యా. 263

తే. క్షత్త్రియుఁ డహరహంబు దోషము లొనర్చు
నతనియన్నంబు శోణితప్రతికృతి యగు
నవనిసురులకు నది యభోజ్యముగఁ బలికి
రనుపమితధర్మమర్మజ్ఞు లైనమునులు. 264

క. యజమానుం డొనరించిన
వృజినము లన్నమున నాశ్రయించుట నది దు
ష్టజనము లయిన భుజింపరు
ద్విజులు భుజింపంగరామి తెలుపఁగ నేలా. 265

వ. అనిన విని యింద్రద్యుండు పరాన్నంబు భుజియించినవారల
కెట్టిగతి గలుగు నీ వెఱింగినతెఱంగునఁ జెల్పు మనిన
నతం డిట్లనియె. 266

సీ. అన్నంబు బహువిధం బగు నభోజ్యంబును
భోజ్యంబు ననుభేదములఁ జెలంగి
సారిది క్షత్త్రియవైశ్యశూద్రుల యన్నంబు
పరిహరణీయమై పరగు నందు
శాస్త్రార్థవిదులైన క్షత్త్రియవైశ్యుల
యన్నంబు దిన నర్హమగుఁ బలుఁపఁ

శూద్రాన్న మాపద చొప్పడు తతీ దక్క
నితరవేళల భుజియింపఁదగదు

తే. వెలయ భుజియించెనేనిఁ బవిత్రమాన
సంబున దినత్రియోపవాసంబు సల్పి
యంతమీఁదట గోదాన మాచరించి
శుద్ధతరుఁ డగు ధారుణీసురవరుండు. 267

ఆ. వాంఛ నేతదితరవర్ణాన్న మనిశంబుఁ
గుడువ నిహపరముల గొడవ యొదవు*
నిందు నిందఁ జెందు నందుల యాతన
లందుఁ గంధు క్షితిసురాన్వయుండు. 268

సీ. ఈనియమం బనుష్ఠానహీనులకును
బారదారకదుర్వివాహులకును
వ్యక్తసంధ్యాజపాధ్వరతపోధనుల క
భక్ష్యభక్షణరతిపాత్రులకుఁ
గఠినాశయులకు దీర్ఘనిద్రాళులకు నిరం
తరశూద్రసంపర్కతత్పరులకు
దుష్టమార్గులకు వ్రాత్యులకు లేఖకులకు
వరవేషభాషావివర్జితులకుఁ

తే. బావనేతరసేవోపజీవులకును
గాదు పతితులకును; బాతకములు గలవె

---

*కొడవనొదవు—వ్రా. ప్ర.

శిష్టమతులైన సద్ద్విజశ్రేష్ఠులకుఁ
దెలుపు మహిమంబు గాని సుఫీసమేత. 269

వ. శిష్టు లెట్టివార లనిన. 270

స్రగ్ధర. సాయుపాత్తర్హ్ల తాగ్నుల్ సమధికసుకృతుల్
శాస్త్రనిష్ఠాగరిష్ఠుల్
స్వాయత్తన్మార్గవృత్తప్రకటగుణమణుల్
పంచయజ్ఞప్రవీణుల్
శ్రేయోహేతుపరిచారోర్జితమతు లనఘుల్
శీలశాలుల్ సమగ్రా
మ్నాయామేయార్థవేదుల్ మథితమదులు ని
ర్మాయు లత్యంతశుద్ధుల్. 271

తే. అతిథిపూజాపరాయణు లగుచు శమము
దమము నాహారనియమంబు దయయు క్షమయుఁ
దమకు నైజంబు లయినవ్రతములు గాఁగఁ
బూని మెలఁగుచు నుందు రప్పురుషవరులు. 272

తే. వృత్తవిద్యాతపఃక్రియావృత్తి మనిస
వాఁడు శ్రోత్రియుఁ డనఁ జనువాఁడు పుడమి
నవ్వి శిష్టుండు శిష్టాన్న మారగించి
యనఘుతరుఁ డగుఁ గలుషంబు లంట వతని. 273

చ. అన విని యింద్రుఁ డిట్లనియె
నట్టివిశిష్టులు శిష్టభోజ్యు లై

యనఘుతఁ జెంది రేనియుఁ బ
రాన్ననివృత్తులు వార లెట్లు లా
ఘనులకుఁ బంచయజ్ఞముఖ
కర్మము లేగతిఁ జెల్లుఁ దత్క్రియం
బనుపుగఁ దెల్పు మా కనిన
నయ్యముఁ డిట్లనియెం బ్రియంబునన్. 274

చ. అనఘ విశిష్టదత్త మగు
నన్నము మున్నగ వైశ్వదేవ మిం
పున నొనరింపఁగావలయుఁ
బొందుగ మాతులునింట మామయి
టను గురునింట బాంధవగ
ణంబులనిండుల శిష్యునింట స
జ్జనములయిండ్ల భోజనము
సల్పఁ బరాన్నము గాదు మేదినిన్. 275

మ. బలిమిం బెట్టిన నేనియు న్మతి మహా
పద్ధ్వేళలం జోరబా
ధల నానామయసంకటంబులఁ బరా
ర్థంబై పరాన్నంబు తా
నలవోకఁ భుజియించి భూసురుఁడు పు
ణ్యావాప్తిఁ జెన్నొందు ని

చ్చలు నారీతి భుజించెనేని యఘసం
సద్భాసి యౌ వాసవా ! 276

ఉ. శ్రీకరవేదశాస్త్రపరి
శీలురు సధ్వరకర్మక ర్తలున్
బ్రాకటసత్పురాణచయ
పారగులు న్నియతవ్రతుల్ స్వయం
పాకమొనర్చుకోఁదగిన
భవ్యులు భిక్షుఁడు బ్రహ్మచారియున్
బాక మొనర్చుకోఁదగరు
పాతకవృత్తులు మున్నుగా ధరన్. 277

తే. యతికి నతిథికి నొసఁగక యతులగతి భు
జించి చాందాయణంబు జరించవలయు
నతిథి భగ్నాశుఁడై గృహాపతిసుకృతము
కొని తనదుదుష్కృతం బిడి చను నిజంబు. 278

ఆ. మునుపు వైశ్వదేవమునకుఁ దెచ్చినయన్న
మతిథి కిడినఁ గర్మహాని గదుర
దతని కిడక సేయుహుతకుంభశతసమి
ద్ధితహోమవిధి నిరర్థకంబు. 279

తే. అన్న మసంస్కారకారణం బనఁగవలయు
వైశ్వదేవము నప్పు డావశ్యకముగ

నాత్మసంస్కారకారణం బనఁగవలయు
నతిథి కొసఁగెడువేళ గృహాధినేత. 280

సీ. వేసర కతిథికి గ్రాసమాత్రంబైన
గబళమైనను హంతకారమయినఁ
దతి నిడఁదగు గృహపతి మయూరాండపరి
మాణమై తగి గ్రాసమాత్ర మమరుఁ
దచ్చతుర్గుణమైనఁ దగుఁ గబళం బయి
దానినాల్గంత లై తనరి హంత
కారంబు చెల్వారు మిఁకు నాథ్యత గల్గె
నేని పూర్ణాహార మిడఁగవలయు

తే. నన్నజలఫలమూలశాకాదికంబు
లడిగి కుడువఁగ నగు శ్రోత్రియాలయముల
శ్రోత్రియాన్నము హోమవిశుద్ధశేష
మతిథిభుక్తాన్నశేషము నఘహరములు. 281

వ. అనిన. 282

క. ఎవ్వఁడు శ్రోత్రియుఁ డనఁ జను
నెవ్వనిఁ బూజించి నరుఁడు వృజినవ్రజమున్
నెవ్వపఱచు ననియడిగిన
నవ్వాసవునిం గుఱించి యముఁ డిట్లనియెన్. 283

ఉ. మౌనము దంభవేషమును
మాటలు శ్రోత్రియుతాగుణంబులే?

జ్ఞానము హోమముం దపము
సాత్వికభావము గల్గి సర్వవి
ద్యానిధి యైన భూమిసురు
నార్యులు శ్రోత్రియుఁ డందు రట్టి స
న్మానితకర్మకర్మకుఁ గ్ర
మంబునఁ బూజ యొనర్ప మే లగున్. 284

ఉ. అలీలం దగుశ్రోత్రియోత్తమని బ్ర
హ్మలోకనాసక్తునిఁ
సాలగ్రామముఁ బూజసేయఁ దగు ని
చ్చల్ ధర్మకర్మాప్తికై
సాలగ్రామనివాసితావసథ మ
చ్చంబై నిరస్తాభమై
శ్రీలక్ రంజిలుఁ దన్మహాఫలహిమ చ
ర్చింపఁ ధరన్ శక్యమే? 285

క. సమసంఖ్య యుత్తమంబు వి
షమసాలగ్రామచయము చను సధమంబై
సమమున రెండుఁ మతీయు వి
షమమున మూఁడుం ద్యజింపఁ జను నర్చ కిలఁ. 286

సీ. పండ్రెండు గండకీప్రభవశిలల్ పూజ
నేయు నతండై నారాయణుండు

*సరి నవి పుష్క-రసమ మాటఁ బుష్క-ర
సలిలావగాహనఫలముఁ జెందుఁ
దన్మూర్తి వితతి సీతారామసంజ్ఞచేఁ
జెన్నొందెనేని పూజించునరుఁడు
శ్రీరామసామీప్యసారూప్యసాయుజ్య
ములు గాంచి యానందమునఁ జెలంగు

తే. వెండి యవి నూటయిరువదియుండునట్టి
యాలయం బది వైకుంఠ మదియె కాశి
హరిహరహిరణ్యగర్భాదు లచట నిల్తు
రతులపుణ్యాత్ము డాగృహపతి నిజంబు. 287

సీ. అర్థి సాలగ్రామతీర్థపానమున సం
తతజన్మకృతదురితములు దొలఁగు
వటులు సాలగ్రామవారికణావాప్తి
గంగాదినదుల మునుంగుఫలము
భవ్యసాలగ్రామపాదోదకంబు సం
సారసంతాపనివారకంబు
తివిరి సాలగ్రామతీర్థపావనజలం
బిల సర్వసంపత్సమృద్ధిదంబు

తే. నలువ మును తారతమ్యంబు దెలియఁ గోరి
సర్వతీర్థాంబుజలఫలసంగతమున

* సవిసయపుష్క-రసమమగుట — వా. ప్ర.

నెనయఁ దులఁ దూన్ప ములుచూపె ననఘువృత్తి
స్థిరతరముగ సాలగ్రామతీర్థఫలము. 288

శా. సాలగ్రామబిలాంబుబిందుతులసీ
సమ్మిశ్రనైవేద్య మి
చ్చాలీలఁ భుజియించుమానవుఁడు శ
శ్వద్యాగముఖ్యక్రియా
జాలస్ఫారఫలాప్తిచేఁ బొదలి వి
శ్వస్తుత్యచారిత్రుఁడై
శ్రీలక్ష్మీశసమానుఁడై గుణగణ
శ్రీనిత్యుఁడై భాసిలున్. 289

క. ముక్తాబిందుసమప్ర
వ్యక్తం బగు గండకీప్రవంతీగ్రావా
సక్తజలం బీఁజాలఁదె
ముక్తులు బాహ్యోదకముల ముమ్మఁగఁగ నేలా. 290

క. మే లగుగంగాజలమును
సాలగ్రామాభిషేకజలమును శ్రీల
క్ష్మీలలనేశార్చనముఁ
హాళిం దత్కీర్తనంబు నతిపావనముల్. 291

క. మును సాలగ్రామోదక
మున శుచియై నిత్యకర్మముం జలుపఁదగున్

వినుమతీర్థము సోమము
ఘనముగ హస్తమునఁ గొలిఁ గాదంత్రు బుధుల్. 292

స్రగ్ధర. ధరసాలగ్రామతీర్థోదక మను దినముం
దాగివఁగా సోమపానం
బరుదారం జేయుపుణ్యం బగు వపురవభో
గ్యామయాధివ్యథాదు
స్తరసంతాపంబు దీఱు జమభటతతి వి
స్రస్తచింతానురక్తిన్
జరగున్ జేరంగలేక జడియుచును బున
ర్జన్మదోషంబు జాఱున్. 293

శా. మాలూరచ్ఛదనంబులం దులసిచే
మల్లీప్రసూనావళిన్
సాలగ్రామముఁ బూన్చువానిఁ గని స్వ
స్థానగ్రహాశంకచే
నాలేఖ్యర్షభముఖ్యనిర్జరులు చిం
తాక్రాంతులై యుందు ర
ట్లాలీలం గృతకృత్యుఁడైన నరుఁ డా
గ్యం బెన్న సామాన్యమే. 294

శా. లాలిత్యం బగు ప్రాజ్యపూజ్యనుతసా
లగ్రామతీర్థప్రసా

దాళిప్రాభవ మెన్నఁగాఁ దరమె యా
ల్పాయుర్నరశ్రేణికిన్
హాళి న్మున్నొకభూసురుండు పతితుం
డై తన్మహత్త్వంబుచే
సౌలభ్యస్థితి ముక్తిఁ జెందె నది యెం
చఁ జిత్ర మిద్ధాత్రిలోన్. 295

వ. అక్కథ యెట్లనిన. 296

ఉ. అక్షయపుణ్యశీలుఁ డఖి
లాగమశాస్త్రవిశారదుండు భా
లాక్షసదృక్షలక్షణుఁ డ
హమ్మతిదూరుఁడు నిర్జితేంద్రియుం
డక్షతసూనృతవ్రతప
రాయణుఁ డింగితవేది మేదినిన్
సాక్షరనామధేయుఁడు ధ
రామరుఁ డొక్కఁడు డుండు నొక్కట. 297

మాలిని. అతఁడు పురము క్రంతన్ హాళిగా నేఁగి యంతన్
శ్రుతిహితగతిఁ బొడం జూచెఁ దా నొక్కవాడన్
శతదళదళనేత్రన్ జాతరూపాభగాత్రన్
వ్రతిసుకృతవిరామన్ వారకన్యాలలామన్. 298

శా. ఆలోలేక్షణఁ జూచి సాక్షరుఁడు కా
మాయత్తుఁడై యత్తఱిన్

జాలం దత్తర మంది చిత్తము రితం
సావృత్తి వర్తిల్లగా
దాళంజాలక యూవిలాసవతిసాం
దర్యంబుఁ దత్కీడలుం
దా లో నెంచుచు నంత నిట్లని మదిఁ
దర్కించె నుద్యన్మతిఁ. 299

క. పామినుకు లెల్లఁ జదివితిఁ
గామించెద నిపుడు వారకామిని నకటా
నేమమున నేమి చదివినఁ
గామాంధున కది విపేకకారణ మగునే. 300

మ. బలవత్పాభవ మింద్రియాశ మది నిఁ
ర్బంధించుచో ధీరచి
త్తులనేనిఁ మటిఁ గూతుతోడనయినం
దోఁబుట్టుతోనైన ని
చ్చలు నేకాంతమునఁ వసింపఁ గడు మో
సం బన్నచో నన్యకాం
తలసాన్నిధ్యమున న్వసించు టఘసాం
తర్యంబు వాటిల్లదే. 301

క. పరనారీసంగమమున
నరయు ననాచారమూలము నాచారంబుఁ

ఇరలోకము దూరము లగు
నిరతము న న్నార్యవితతినింద యొనర్చున్. 302

మ. అని చింతించుచుఁ జిత్తసంభవధను
ర్జ్యాముక్తసూనాస్త్రమే
దనచే నోర్వక యూనితంబినిపద
ద్వంద్వార్పితానర్ఘ్యర
త్ననికాయాంచితనూపురంబు లనిశ
స్నానార్ద్రిభావాతిపా
వనతాత్మీయశిరోరుభూషణతచే
వర్తిల్లఁగా మ్రొక్కుచున్. 303

క. భూసురుఁడ వేదవిద్యా
భ్యాసం బొనరించినాఁడఁ బండితజనతా
గోసరుఁడ నన్ను మనుపుము
నీసేవ యొనర్తు నింత నిజ మలివేణీ. 304

ఉ. ఓమదిరాక్షి ! యోసుముఖ !
యోయరుణాంబుజశోణపాణి ! నన్
గామునిఁడు నిర్దయుండయి ని
కామశరాహతి నొంచె వంచనన్
నీమధురాధరామృతము
నెమ్మి నొసంగి పొసంగి కామకే

లీమహనీయతాండవము

లెస్సగఁ జూపి ముదాత్మఁ జేయవే. 305

మ. అని ప్రార్థింపఁగ నానితంబిని నితాం

తాశ్చర్యయై పల్కె- నో

యనఘా ! విష్ణుపదానురక్తిఁ జెలువై

యత్యంతసంశుద్ధిజీ

వనసద్రూఢి రజోవిఖండనగుణ

వ్యక్తాచ్ఛభావుండవై

ఘనతన్ మీఱిన నీకుఁ జెల్లునె తమఃకాండోద్ధతిన్ వర్తిలన్. 306

సీ. ధారుణీసురుఁడ వధ్యయనపూర్ణుఁడవు కు

త్సితకార్య మిది యని తెలియలేవె

యేవంకఁ జదువఁగ నిడితివి సన్మతి

విద్యాతపోధర్మవృత్తవృత్తి

విను మైహికము క్లేశమునకుఁ దా వగు నది

గాన యాముష్మికకాంక్ష యొదవ,

క్షణికసుఖంబైన గణికామణీరతి

సద్గతి కెవ్విధిఁ జనియెఁ దీవు

తే. పరసతీసంగమాసక్తిఁ బరగె నేని

ధనము నాచారమును మాఱుధనముఁ గులముఁ

ద్రపయుఁ బోలివోవు లోకనిందయుఁ భూసంగు
భవని నింతకు మిగులంగ నవలఁ గలదె. 307

చ. కృమికులసంకులాధ్య మయి
కేవలమూత్రపురీషపాత్రమై
యమరుచుఁ బూతిగంధయుత
మై శుచి లేక యనిత్యమైన గా
త్రము మలినాలయం బనుచుఁ
బ్రాజ్ఞులు రోయుదు రజ్ఞు లెప్పుడున్
భ్రమఁగొని సౌఖ్యహేతు వని
పాయఁగలేక రమింతు రెంతయున్. 308

మ. పరనారీరత మాయురర్థసుగతి
ప్రజ్ఞల్ దొలంగించు సుం
దరతన్ మీఱు తదీయకక్షకటినే
త్రస్ఫార్శులుం దత్పదో
ధరముల్ మాంసవికారభజంబులు వఱిం
దర్మించి యీహేయతా
కరదుష్కర్మము మానువా శుభపవి
త్ర భూసుత్రగాహనే. 309

క. అని యాగణికామణి యి
ట్లానరఁగ బోధించుచుఁ దదీయ చిత్తమునుఁ

స్వనరామణీయసంపద
తనవీనులఁ జొచ్చి హృదయతాపము మేపన్. 310

ఖా. మానంజాలక సీతి వో విడిచి ప్రే
మ స్థామమోహాంధుఁడై
దీనారంబులు వే యొసంగి యతఁ డిం
తిం గూడి కేళీరతిన్
సూనాస్త్రుం జరితార్థుఁ జేసె నపు డ
చ్చో నివ్విధిం గ్రొవ్వి తా
నావందాంబుధిఁ దేలెఁ గొన్ని దినముల్
హాసాస్పదీభూతుఁడై. 311

సీ. ఆభూసురాభాసుఁ డట కర్మక్రమమున
వారవిలాసినివలలఁ జిక్కి
యెనసి సర్వధనంబు నిచ్చి దరిద్రుఁడై
పూని యర్థార్థియై పురములోనఁ
జౌర్యకార్య మెనర్పఁ జాగిన నయ్యూరి
పౌజ లెల్ల నతని దుర్మార్గుఁ డనుచుఁ
గశలచేఁ దోలినఁ గ్రమ్మఱ వెత నొంది
యవ్వెలవెలఁదుక నాశ్రయించి

తే. పాదసంవాహనాదిసేవాదరమునఁ
దద్గృహోచ్ఛిష్టభోజియై దానియిల్లు

కన్నపెట్టఁగ నదియు నాగ్రహముతోడ
నిడుమఁ గారించి వాని నీ లోడల నడఁచె. 312

సీ. పడపడి యాబ్రహ్మబంధుండు చండాల
పుల్క-నాంగనలతోఁ బొందు మరగి
యతిజుగుప్సితమతి నఖిలవర్ణాలయ
నికరంబులకు నేఁగి బికిర మెత్తి
పలలకలంజాద్యభక్ష్యభక్షణమున
నలరి యాసవపాన మాచరించి
రే లెల్లఁ జోరుఁడై ప్రోలు గుమ్మరి మతి
పవ లెల్ల నిధువనభ్రాంతుఁ డగుచు

తే. పతితుఁ డైనఁ గనుంగొని పౌరజనత
వీడు వెడలంగనడపిన వెడలి యొక్క-
కాననంబున వెలివాడచానఁ దగిలి
యందు మృగముల వధియించి యమునిఁ బోలి. 313

లయగ్రాహి.

అక్షయధనంబున కపేక్ష యెసరించి నిశి
శక్షురిక కేలఁ గొని రాక్షసుఁడువోలె-
దక్షు లగు పాంథులఁ బరీక్షఁ గొని నిర్దయత
రూక్షతరఘోరవిషమేక్షణము లొప్ప-
శిక్ష యెసరించుచు వనక్షితిఁ జరించుమృగ
పక్షివరమాంసము లలక్షగతితోడ-

భక్షణ మొనర్చి సుకృతక్షయకరుం డగుచు
సాక్షరుఁడు వర్తిలె నిరక్షరునిఁ తిన్. 314

తే. అంత శతవృద్ధుఁడై యతఁ డనిలపైత్య
కఫవికారాదిరోగసంకలితుఁ డగుచుఁ
గంఠఘుర్ఘురశబ్దంబు గడలుకొనఁగ
మేను గంపింపఁ గన్నులు గాన కపుడు. 315

ఆ. అవ్వనంబు వెడలి యల్లనఁ జనిచని
సరసమైన యొక్కసరసిఁ దటిసి
నిలిచి దూపటిల్లి నీరానఁ జాలక
పడియెఁ దత్తటమున బడలి యడలి. 316

సీ. మకరాదివాసమై మదనధ్వజమువోలె
హరిసానుగతి విహాయసమువోలె
ననిమిషరమణీయ మై నాకపురివోలె
నిష్పంకవృత్తి మౌనిమతివోలె
భ్రమరగీతోద్వృత్తి భాగవతమువోలె
రహి చక్రసహితమై రథమువోలె
శంబరోన్నిద్రమై చంద్రబింబమువోలెఁ
గమలాప్తి శార్ఙ్గివక్షంబువోలె

తే. సత్కవిసమాగమత రాజసమితివోలె
భంగసంగతి దుర్మతిభవమువోలె

లక్ష్మణాదృతి సాకేతలక్ష్మివోలె
రుచిరగతి నెన్నఁ దగుఁ దత్సరోవరంబు. 317

సీ. అచటికి నాసమయంబున నొక్కభూ
సురుఁడు ధర్మవిదుండు శుద్ధబుద్ధి
చనుదెంచి యందుల మునిఁగి సంధ్యాదిస
త్కర్మంబు దీర్చి పాకంబు సల్పి
నీలోత్పలంబుల నీరజాతముల బి
ల్వీదళంబులఁ దులసీదళములఁ
బ్రేమ సీతారామనామసాలగ్రామ
పూజ యొనర్చి సంపూర్ణభక్తి

తే. ప్రబల నైవేద్య మిడి విష్ణుభక్తవితతి
కలర బలి యిచ్చి శేషాన్న మూరగించి
రామనామకథాసుధారసముఁ గ్రోలి
చనియెఁ గృతకృత్యుఁడై యథాసరణి నంత. 318

క. వటవిటపినికటమున నా
వటముగ వసియించునట్టివాయసయుగ మ
చ్చటితీర్థావటమున నా
ర్భటిఁ బడి బలిఁ గొనుచు నెగసి పాఱెం బెలుచన్. 319

తే. కాకచంచూపరిచ్యుత మై కడంగి
తత్ప్రసాదకణంబుఁ దీర్థంబుఁ బడియె

సాక్షరునినోరఁ బ్రాణనిర్యాణవేళ
నతఁడు శుద్ధాత్ముఁడై మృతుఁ డయ్యె నపుడు. 320

క. విద్యుత్పుంజాభంబై
యుద్యద్గంధవహసఖశిఖోజ్జ్వల మగుచున్
బ్రబ్యోతనశుభ్రాంశుమ
హాద్యుతి గల యొకవిమాన మరుదెంచె వెసన్. 321

ఉ. నీలబలాహకాభకము
నీయశరీరముఁ జంచలప్రభా
జాలపిశంగచేలమును
శంఖసుదర్శనకౌస్తుభంబులున్
బోలఁ జతుర్భుజంబులుఁ బ్ర
భూస్థితిఁ దాలిచి సాక్షరాఖ్యుఁ డ
వ్వేళ సరూపముక్తిఁ గని
వేడుక నెక్కెను వ్యోమయానమున్. 322

తే. అతఁడు మును ఖలుఁడయ్యుఁ దీర్థాంబుకణవి
శుద్ధుఁడై యచ్చరలు దనచుట్టుఁ గొలువ
రత్నభూషణకాంతివిభ్రాజమాన
గాత్రుఁడై యంత విష్ణులోకమున కరిగె. 323

వ. అ ట్లరిగి రంగత్తుంగతరంగకులసంకులంబు లై సుధారస
ధారాపూరవిరజాఖ్యతరంగిణీ పరివేష్టితంబు లైన సీమా
ప్రదేశంబులవలనను నిరపేక్షిత కమలమిత్రకుముదమిత్ర

వాయుమిత్రతేజస్సమూజఁబులై విశ్వతోవ్యాప్తత్ప్రేయ
నై సర్గిక్రప్రభావంబుల నద్భుతంబు నాపాదించు గోపురం
బులవలసను ముక్తావితానవితానాలంకృతంబులై హీర
కవాటస్ఫాటికరాజిరాజిత భిత్తి కార్పణదర్పణ భాసురంబు
లైన నూత్నరత్నస్తంభకనత్కనకసుందరమందిరంబుల
వలసను భద్రవిద్రుమమూవక్రశక్తినీలజాలప్రముఖమణిగణ
బద్ధశుద్ధసోపానంబుల రంజిల్లి యమృతమాధురీధురీణ
పావనజీవనంబుల సారసారభంబులు వెదచల్లు విమల
కమలకైరవకల్హారంబుల విహారంబులు సలుపు చంచ
చ్చంచరీక కాదంబకదంబ సారసరథాంగవిహంగ మానా
నూనధ్వానంబుల ముఖరితకకుబంతంబు లయిన యనలత
వాహికాకాసారంబులవలసను సుగంధబంధురఫలభరనమ్ర
కమ్రశాఖాశిఖాసువనోమనోహరంబులై కాయమాన
మానమానితకల్పకుజకల్పంబు లయిన యనల్పరంభా
రసాలసాలపూగపనసఖర్జూరనారికేళాద్యఖండ వనమండం
బులవలసను వాసుదేవానుభావంబునం జొక్కి తద్దర్శనా
నందమహోత్సవంబునఁ జింత యావంతయు లేక ప్రాజ్ఞు
లై నిఖలభోగంబు లనుభవించుచు మహాభాగులైన
భాగవతవతంసంబులవలసను గరంబలరు వైకుంఠపురంబు
సొచ్చి యందు మెఱుపులకు నొఱపులు గఱపు నెమ్మేను
లలరగరగరికలు దొడ్రపులకుం దొడవులై యుల్లసిల్ల మరు

నురులసిరుల పటులి నల్లమొగుళ్ల పెల్లునఁ గప్పంగొప్పుల
నెఱులు తావుల క్రోవు లగు సంపంగిబిరుదులనరు లసయుం
బునుం బూని వానికి నలికి యులికిన తేఁటిదాఁటుల
నూటాడింపఁ గమ్మఁదనమ్ము గుమ్మరించు తమ్ములఁ
దమ్ము లనం దగి యుండమ్ము లయిన నెమ్మొగంబులు
జిగికందునం గుందు నిండుజాబిల్లి నెల్లిదమ్మనేయ నెలఁ
బ్రాయపుమగకొడమలమెదలఁ దూఁగునేరుపున వలరాజు
తూపులకుం బాపు లయిన చూపులు చీకటి నాఁకట
నేఁకటం బడు వెన్నెలపులుగుల సిలుగుల్ఁ బెట్టఁ బగడం
బుడంబునఁ జక్కఁదీవు లగుమోవుల తేవలు వలరాయని
తత్తడిమొత్తంబులకు దొండపండు లను నిచ్చ నెచ్చరింప
నగివు వెన్నెలలు వెల్లివిరియించు మోమునందుఱులచెంతం
బంతంబున నిలిచిన కతంబున వీరియకయున్న తమ్మి
మొగ్గల యుద్దిక కొద్దిక లయిన గుబ్బగుబ్బల్లు రేయుఁ
బాయు జక్క వక్కవల నెక్కసక్కియంబు లాడఁ
బిఱుందులవ్రేఁగున. సింగంపుఁగొనులు వడంక నల్లనల్లన
నడచు నడపులు మావంతు లిడు వంతలం జిక్కి సింగం
బులదండ నుండక పఱచు సేనికకొడమలనడలఁ ద్రస్తరి
యొనర్ప నెన్నికగన్న యన్ను లెన్నికకు మిగిలి కలిమి
కొమ్మయెమ్మె నెఱపఁ గగనంగొనుచుం జని చని శంఖ
చక్రగదాహస్తులును శాస్తృభవనమాలికాపీతకౌశేయాది

శుభవిభవపరిశిష్టులును నై సారూప్యంబునఁ జేజరిల్లుచుఁ
దమకుం జక్రికిఁ జిహ్నాంబులు నిహ్నవంబు లేక సమం
బయ్యు శ్రీవత్సరహితవక్షంబుల కతంబున భేదంబు
గానుపింపఁ బెంపుమీఱు పార్శ్వదు లనేకవిమానంబు
లాలోహించి నెంట నంటి రా గరుడారోహణుండు లక్ష్మీ
పద్మ్మలాక్షీసమేతుండై యెదురుకొని బహూకరింప నప్ప
రమపదంబున నతండు సుఖం బుండె నని చెప్పిన విని
యిదు ర్గిండు వెండియు నిట్లనియె. 324

క. గుణదోషవిశేషజ్ఞత
గుణఖని యనఁ దగినవిప్రకులుఁ డెయ్యది గా
రణముగ దుర్గుణుఁడై గ
ర్హ్యణ మొందె నెఱుంగఁ దెలుపుమా వినవలయున్. 325

తే. అనిన వై వస్వతుఁడు వల్కె నతనితోడ
నద్ధరామరుఁ డాది నత్యంతశుద్ధుఁ
డయ్యు దుర్జనుతోడ సఖ్యం బొనర్చి
దుర్జనుం డయ్యెఁ బిదప నద్భుతనిరూఢి. 326

వ. కావున, 327

తే. దుర్జనునిమైత్రి ధర్మంబు దొలఁగు దురిత
మెక్కు డగు సాధురుం డైన హీనమనుజుఁ
బన్నగాశితమణి దుష్టభావుపొందుఁ
బరిహరింపఁగ మే లగుఁ బంచజనుఁడు. 328

ఆ. అవని బండి నైదుహస్తముల్ వీతి నీ
రైదుహస్తములును హస్తి నూఱు
హస్తములుఁ దొలంగ నగు దుష్టమానవు
దవ్వుగాఁ దొలంగఁ దగు నరుండు. 329

క. అవమతి యగు రాజు నుప
దర్శితసహితం బైన వృత్తి రహి నిర్లజ్జ
దవిలిన విధవ దుర్జనుఁ
గపగూడక దవులఁ దొలఁగఁగా వలయు బుధుల్. 330

చ. అనిశము వృత్తిహీనుఁ డయి
యూఁకటఁ గ్రుస్సియు విత్తకాంక్ష దు
ర్జనములతోడఁ బొం దమరఁ
జల్పగఁ బోలదు భూతధాత్రి దు
ర్జనుఁడును గృష్ణసర్పమును
సామజముం దటి యైనఁ జంపు నె
మ్మనమున సౌహృదోదయము
మాని యమానితమానసంపదన్. 331

వ. దుర్జను లెట్టివా రనిన. 332

సీ. దేవపూజావైశ్వదేవవిరహితుఁడై
కొసరి పరాన్నంబు మెనవుపాఁడు
వేదశాస్త్రవిరుద్ధవృత్తిచే స్నానసం
ధ్యాదివిదూరుఁ డై నట్టివాఁడు

కదిసి యభక్ష్యభక్షణ మొనరించి న
దాచారహీనుఁ డై నట్టివాఁడు
రూపయౌవనధనగర్వితుఁడై గ్రామ్య వి
ద్యామదోన్మత్తుఁ డై నట్టివాఁడు

తే. అగ్నిదుండును గరదుండు నస్త్రపాణి
యన్యవిత్తాపహార్తయు ననన్యవనితఁ
గోరువాఁడును క్షేత్రాపహారకుండు
ద్విజులలో దుష్టజనములు త్రిదశవర్య. 333

సీ. జార్ఘుఁడు చోరుఁడు షండుఁడు సమయభే
దకుఁడు భూమిసురద్రవిణహార్త
విపక్షవిద్వేషియు విపక్షనిందకుఁడును
గుండుఁడు బహ్వశి గోళకుండు
అవిజితేంద్రియుఁడు బ్రహ్మఘ్నుఁడు నీచక
ర్మాభిరతుండు మిత్రాధికారి
హింసకుఁడును గర్మహీనుఁడు ధర్మక
ర్మాంతరాయకరుండు నాత్మఘాయి

తే. జ్ఞానహీనుఁడు నవకీర్ణి యైన ఋణి
గ్రామసూకరతులసమానప్రకృతియు
నంగనాధనలోలాత్ముఁ డై నయుతియు
దుర్జనులు మీర లవనిలో దురితశాత. 334

తే. దుర్జనుని లేఖకుని ఫణిఁ దులను నిల్పి
యజుఁడు సరిపడఁ దూచ్చె ము న్నట్లు గాన
నేయుపాయంబుచే నైనఁ బాయవలయు
వారి మనుజులు సౌఖ్యంబు గోరికేని. 335

వ. అనిన నిందుర్ం డి ట్లనియె. 336

క. చండాలుఁడు ధర నీదృగ
ఖండితపాండిత్యసత్యకలితుఁడె ? మాయా
చండాలుండవు నీ వె
వ్వండవు కలరూపుఁ దెలుపవలయున్ మాకున్. 337

తే. అనిన విని యాతఁ డిట్లను నంతకుండ
నేను సంయమనీపురం బేలువాఁడ
ధీరమతి ధర్మజిజ్ఞాసఁ దిరుగునీకు
ధర్మ మెఱుఁగింప వచ్చితి దనుజమథన. 338

క. అని కొంతదడవు రవినం
దనసంకర్ిందను లొగిన్ మిథస్సల్లాపం
బొనరించి సురలు గొలువఁగ
ననువుగ నిజలోకములకు నరిగిరి వేడ్కన్. 339

క. మును లివ్విధిఁ గథ దెల్పిన
విని చోరుఁడు హర్షవనధి వెలివిరియ వసి
ష్ఠుని మంతర్ిం బుపదేశం
బొనరింపు మటంచు వేఁడె నుదుతరభక్తిన్. 340

వ. అనిన నైమిశారణ్యవాసులటమీఁదటి కథావృత్తాంతం
బె ట్లయ్యెం దెలుపు మని యడుగుటయు. 341

చ. మురుదరవింద వైరియజమానవియత్సలిలాబ్ధిమేఖలా
హారితహారిపరిభంజనసంభూష్ణవిశిష్టతనూవిలాసవి
స్ఫురితజగన్మయత్వవరిశోభిత వైభవ వైభవాభ్య ది
గ్వరవరమిత్ర మిత్రశశివహ్నిసమీక్షణ లోకరక్షణా. 342

క. *శుత్యంతవచోవీథీ
నిత్యాధ్వగసూరిజనవినిర్మలఫణితి
స్తుత్య శిలాదమునీంద్రా
పత్యాచలపుణ్యతమతపఃఫలరూపా. 343

మాలిని. సకలసుజనరక్షా సమ్యగున్నిద్రదీక్షా
పరికటితగుణవారా భక్తచేతోవిహారా
యకుటిలతరభావా యవరిమేయప్రభావా
శకలశశికలాపా శశ్వదానందరూపా. 344

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితా వైభవ
యీఁదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతం బైన
స్కందపురాణంబున ధర్మఖండం
బను ప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

---

* శుత్యంతవచోవీథీ—ఎ. ప్రతి

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము

తృతీయాశ్వాసము

శ్రీతతవక్షఃకలితవి
ధాత్రీకిరోహార త్రిపురదనుజతిమిపి
ద్యోతన శార్ఙ్గకేతన
శీతాద్రినుతావ్యాదీశ శ్రీశైలేశా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనప్రఖ్యాతుండగు సూతుండు శౌనకాదిమునిముఖ్యుల కిట్లనియె నట్లు ప్రార్థితుండై మునిశ్రేష్ఠుండగువసిష్ఠుండమ్మునిముచ్చున కిట్లనియె. 2

క. చోరత్వం బాసరించుచుఁ
గూరిరాత్ముఁడ వై పులిందకులజన్ముఁడ వై
కారుణ్యరహితుఁడగు నీ
కారయ మంత్రోపదేశ మర్హమె చెపుమా. 3

తే. ఆస్తికత గల్గి శ్రద్ధచే నతిశయిల్లి
నిత్యకర్మాభినిరతి వినీతవృత్తి
నలరి శుచి యయి విద్వాంసుఁ డైన యవని
దివిజుఁ డర్హుఁడు మంత్రోపదేశమునకు. 4

క. పరహింసయును బరాన్నము
నరుదుగ దుస్సంగతియు దురాలాపము నుఁ*
ద్దురదుష్పతిగ్రహంబును.
వరుసఁ మంత్రార్థి విడువవల్లయు సుఖాపేక్ష. 5

ఆ. సదయహృదయుఁ డగుచు శమదమవంతుఁ డై
యనఘమూర్తి యగు మహత్మునకును
నిర్జితేంద్రియునకు నియతి మంత్రోపదే
శంబు సేయఁదగు నయంబు మీఱి. 6

తే. సారహీనుండు గుటిలుండు జడుఁ డశుచియు
నైనవిపుల్ల ఉపదేశ మాచరింప
కచలమతి నన్ను రక్షింపు మనుచుఁ దొల్లి
భార్గవ్యాణినిగూర్చి సావిత్రి వల్కెఁగాదె. 7

క. ధర మద్యమాంసరతిచే
నిరతము పెంపొందునట్టి నీచాత్మలకుఁ
బాపాత్ములు దూరమగుదురు
తిరముగ వారికి మనూపదేశము లేదనెఁ బ్రీతిన్. 8

* ఱును, దుర్ధరప్రతిగ్రహంబున్, దుష్టప్రతిగ్రహంబునుఁ — వ్రా. ప్రే.

తే. భూసురుఁ గుటిలమతి యని పోవవిడిచి
భాసఁగ శూద్రుని కుపదేశ మొసఁగఁదగునె
పాలు పితికెడు నైచికిఁ బాఱఁద్రోలి
రాసభికి నాసపడుదురే వాసి దొఱఁగి. 9

తే. భూసురుఁడు కుత్సితుండైన బూజ్యతముఁడు
నియతుఁ డైనను శూద్రుఁడు నీచజన్ముఁ
డాతనికి మంత్రి మొసఁగిన యవనిదివిజుఁ
డధమగతిఁ జెందుఁ బదపడి యాత్మఁ గుందు. 10

వ. ఈయర్థంబున కుపోద్ఘాతంబైన యొక్కయితిహాసంబు
నిఖిలదురితహరంబును గీర్తికరంబును శ్రోతృజనమనో
హరంబును సైనయది గల దది యెట్లనిన వేదవేదాంగ
పారగుండును సకలశాస్త్రసారగుండును ధర్మిష్ఠుండును
గరాగ్నుష్ఠానని ష్ఠుండును సత్యవాదియు నిత్యమోదియు
దీర్ఘయాగియు మహాయోగియు శుద్ధాంతరంగుండును
సంత్యక్తసంగుండును జీర్ణపర్ణసమారనీరనీహారభక్షుండును
నిర్జితాక్షుండును రామార్చనపరుండును సుకృతకరుండు
ను నై భాసురుండైన యొక్కభూసురుం డొక్కనదీ
తీరంబునఁ బుణ్యాశ్రమంబున వసియించు నదియును
ఫలితలలితసారసహకారనారికేళదాడిమీక్షు కదళీఖర్జూర
ప్రముఖ వనషండ మండితంబును సర్వర్తుకుసుమితచంపక
వకుళ మల్లీ తులసీ లసిత ప్రసూనారామాభిరామంబును

గూజత్పికశుకకులసంకులంబును నీరస్తజాతివైరపరస్ప
రానురాగసమాసక్తహరి కరి హరిణ తరక్షు ముఖ్యజంతు
సంతతిసమాక్రాంతకాంతంబును నై నీలకంఠవాసంబు
గావునఁ గైలాసంబున కనుప్రాసంబై సుమనోమనోజ్ఞం
బగుకతంబున నాకలోకప్రకాశంబై హరివిహారయోగ్యం
బగుట వైకుంఠపురంబునకుం దిరంబై గాలవశాండిల్య
కౌశికవ్యాసాధిష్ఠానంబు గావున సత్యలోకంబునకు జో
డై భుజంగవిహారక్షమం బయ్యుఁ గామసంచరణహారిణ
పార్శ్వంబై పుణ్యజనాకీర్ణంబయ్యుఁ గారుణ్యశరణ్యంబై
యుల్లసితధూమకేతుశతావృతం బయ్యుఁ బ్రశాంతోప
దర్శనంబై యొప్పు నందు సమదృఁదృష్టులును జితేంద్రియు
లును జితాహారులును నియమవ్రతకర్శితులును పదక్రమ
స్వరసంధివిశేషవేదవిదులును వల్కలాజినవసనులునునై న
తపస్వులు పరివేష్టింప నక్కలపతి కృపాళుండై
యవ్వనంబు పరిపాలించుచు నుండు నంత. 11

చ. సుచరితవృత్తి యైన యొక
శూద్రుఁ డుదారత వీతరాగుఁడై
యచటికి వచ్చి యయ్యసఘు
నాశ్రమవాటికఁ బెంపు నందు న
త్యచలతపఃప్రభావు లగు
నమ్మునిముఖ్యులసొంపు గాంచి త

ద్వచననిరూఢి నచ్చట ని
వాసము సల్పఁగఁ గోరె ధీరతఁ. 12

ఉ. ఎచ్చట విద్యయుఁ ధనము
నెచ్చట నాత్మసుఖాగమంబు లే
దచ్చట నొక్కనాఁ డయిన
నర్హము గాదు వసింప; బాధ లే
కెచ్చోటు రమ్యమై పరగి
యుచ్చకు పచ్చు నివాసయోగ్య మా
నచ్చోటు మానవావళికి
సవ్యయసౌఖ్యవిధానదక్షమై. 13

శా. క్రూరుండైన శఠాత్ముఁడైన నతిమూ
ర్ఖుండైన సత్సంగతిఁ
సారాచారవిశారదుం డగు జన
శ్లాఘ్యుం డగున్ వృత్తి శ్రీ
నారంభంబున నాధిఁ జెందియును శా
కాహారుఁ డయ్యుఁ సుదు
ర్వారక్రోధి వసింపఁగాఁ దగుఁ దద్యజిం
పఁ గాదు సత్సంగమున్. 14

శ. హరిభజనంబును భారత
ధరణిం బుట్టువు మనుష్యతయు సత్సేవా

దరనిరతియు ననవరతము
నరయ నకృతసుకృతఫలుల కతిదుర్లభముల్. 15

మ. అని యాతండు దదాశ్రమాంతికమునం
దారూఢిచేఁ బర్ణశా
ల నితాంతత్వరఁ గట్టి యందు నధికా
హ్లాదంబుతో నుండె న
మ్మునిసేవాపరుఁడై స్వధర్మనిరతిన్
మోదంబుచే నంతఁ బా
వనుఁడై పాతకజాత మంతయును బో
నాద్రోలి మే లొందుచున్. 16

ఉ. అమ్మని యొక్కనాఁ డచటి
యాశ్రమవాసులు గానుపింపఁ బా
దమ్ములమీఁద వ్రాలిన ము
దమ్మున నమ్మహితాత్మకుండు మో
ముమ్మున కంతరాయ మని
కానక వానిఁ బరిగ్రహించెఁ ద
థ్యమ్ముగ భ్రాంతి సెందు మఱి
దైవవశంబున నెట్టివారలన్. 17

సీ. తతవివేకులు ప్రమత్తత యుజ్జగింపుదు
రదికార్యమునకు విఘ్నద మటంచు

నది గాన కాధరాత్రిదశుఁడు మత్తుఁడై
యాశూద్రుతోడ సఖ్యం బొనర్చె
నది హేతువుగ మలినాదర్శసన్నిభుఁ
డగుచు నిస్తేజస్కుఁ డయ్యె నపుడు
నీచవర్తనునితో నెయ్యంబు సల్పిన
యతఁడు తేజోహీనుఁ డగుట యరుదె

తే. స్నానసంధ్యాద్యనుష్ఠానహీనజాతి,
మాత్రవిప్రాధమునితో దినత్రయంబు
చెలిమిసేయుట గీ డనఁ జెనఁటిశూద్రు
చెలిమి గడు మోస మా నని తెలుప నేల. 18

ఆ. నీచసఖ్యములను నిందితకర్మంబు
లాచరించు నెవ్వఁ డాతఁ డవని
నెంతశాంతుఁ డయ్యు నెంతమహామతి
యయ్యు నధమగతులయందుఁ జెందు. 19

ఆ. అంటఁగానిదాని నంటు టభక్ష్యభ
క్షణము సేయుటయు నసభ్యవితతి
తోడఁ గూడి మాట లాడు టపేయపా
నంబు నిరయకారణములు గావె. 20

తే. మొనసి దుర్గంధవస్తుపు మూరుకొనుట
నిందితధనార్జనంబును నీచసేవ

తతవణిగ్భావమును దురితంబు లిఖియు
గంగలో గౌతమిని ముసుఁగంగఁ బొలఁగు. 21

ఉ. వీతమదుండు నిర్మలుఁడు
విశ్రుతవేదవిదుండు నయ్యు ము
న్నాతఁడు భావిదుర్వ్యథల
కంకురలీల ఘటించు నట్లు శూ
ద్రాతతసఖ్యభావనని
యంత్రితుఁ డయ్యెఁ బలంప నట్ల యా
నేతటి నెంతబ్రహ్మవిదుఁ
డేనియుఁ గర్మముఁ దోఁచియునేర్చునే. 22

చ. అతులితభక్తియుక్తి మెయి
సంప్రీతుఁ డమ్మునిరాజసేవ సం
తతమును సల్పుచుండె నతి
ధార్మికుఁడై యట కొన్ని నాళ్ళకుం
చిత్తదిన మేఁగుదెంచుటయుఁ
బ్రీతి దలిర్పఁగ వన్యవస్తువుల్
హితమతిఁ గూర్చి విప్రులకు
నియ్యఁగఁ బూనె ససంభ్రమంబునన్. 23

తే. అమ్మహీసురుఁ డచటికి నరుగుదెంచి
యపుడు విధ్యుక్తముగఁ దత్ప్రీతికరతాపలాప

మంతయును జేయ నియమించి యాదరమున
నతనిఁ గృతకృత్యుఁ గావించి యంత మఱియు. 24

తే. మంత్రి ముపదేశ మొనరించి తంత్రవిధియుఁ
గఱపె నిరుపమకారుణ్యగరిమ నాతఁ
డట్ల యగుఁగాఁ దె యాత్మార్థ మైన విడిచి
పరులకార్యంబు లొనరించుఁ బండితుండు. 25

క. ఆశూద్రిం డది మొదలుగ
దేశికుఁ డుపదేశ మిచ్చు తెఱఁగున నపవ
ర్గాశ స్వధర్మపరుఁ డై
ధీశుద్ధిం బ్రిబలి కొన్నిదినముల కంతన్. 26

తే. అంతమును జెంది రాజన్యుఁ డై జనించి
నేల నాలుగుచెఱఁగులు నేలుచుండె
ధర్మమార్గానుసరణ; స్వకర్మనిరతు
లై నవారల కొన్నత్య మబ్బు టరుదె. 27

సీ. శూద్రుఁడు ద్విజసేవ భద్రిము ల్గనుఁ దపో
ధ్యానదానక్రియల్ వూన నేల
సతులకుఁ బతియును సచ్ఛాదితతికి ధ
రామరుఁడును దైవ మర్హ్యసరణి
నేతదన్యం బైన హీనధర్మ్ములకును
భూమిఁ దత్ఫలంబులు బొందు నెట్లు

స్వస్వధర్మావాప్తి వర్ణాశ్రమములకు
స్వర్గాపవర్గముల్ సవదరించు

తే. పాదజుం డేడఁ జతురఁగబలసమృద్ధ
రాజముఖ్యాన్వవాయసంప్రభవ మేడ
నీచతరులు ద్విజాశ్రయనిష్కలిమిఁ
గాంతితరు లయి సన్నుతిఁ గాంతు రిట్లు. 28

ఆ. అమ్మహాసురుండు నవకార్యకరణత
వేదశాస్త్రవృత్తి వీటివోవఁ
దపము నిష్ఫలముగఁ దత్పురోహితుఁ డయి
పుట్టె నంత మందబుద్ధి యగుచు. 29

ఉ. ఎవ్వఁడు జన్మసన్మహిమ
నిద్ధతపంబునఁ జెన్ను మీఱుఁ దా
నెవ్వఁడు ధర్మకర్మముల
నింపగు నాతఁడు నీచసేవచే
నవ్వల ముక్తిఁ జెందఁగ న
ర్హుఁ డగుఁ మఱి సందియంబు లే
దివ్వసుధామరుండె గుఱి
యీదృగనర్థఫలానులబ్ధికిన్. 30

సీ. ఇత్తెఱంగునఁ బురోహితుఁ డై జనించి య
ఖర్వవిద్యావిచక్షణత మెలఁగ

భూవిభుండును నిజపుణ్యవశంబున
జాతిస్మరత్వవిఖ్యాతి గలిగి
యావిపు్ర నొక్కనాఁ డభివీక్ష యొనరించి
తమమిథోజన్మవర్తనము లరసి
యితనితేజస్సమున్నతియు విజ్ఞానంబు
మత్సంగదోషసామగ్రికతనఁ

తే. బోయెఁ బ్రిదోత్తనోదయస్ఫురణవలన
తుహిన మణఁగినకైవడి నహహా యిట్టి
యవనిసురసత్తములకు నీచానుసేవ
యవనిఁ బాతిత్యకారణం బగుఁ దలంప. 31

చ. అని మది నెంచి దానసమ
యంబున మంత్రవిధిజ్ఞు నాతనిం
గనుఁగొని నవ్వె నవ్వుటయుఁ
గాంచి యవాఙ్ముఖుఁడై యపత్రపా
వనధి మునింగి యింటికిఁ న
వారణమైఁ జనుదెంచి రాజున
వ్వీనకు నిదాన మాయఁగ
నోప కతండు వగం గృశించుచున్. 32

ఉ. అమ్మహనీడు రాజనిల
యంబున కెప్పటి యట్ల యేఁగి దా

నమ్ము ప్రతిగ్రహించుతఱి
నవ్వోనతం డది కారణంబుగాఁ
గ్రమ్మఱ లజ్జితుం డగుచు
గారవహీనతఁ జెంది తుంది గే
హమ్మున కేఁగి నిద్దురయు
నన్నవు మున్నగ మాని దీనతన్. 33

క. ఇవ్విధమున దినదినము
నవ్వఁగ రాజన్యనవ్వునకు హేతువు తా
నెవ్వలన నరసి కానక
యవ్విప్రుం డొకవివిక్త మగుసమయమునన్. 34

వ. అమ్మహీపాలున కిట్లనియె. 35

సీ. అఖిలజనస్తుత్య మైనయనూచాన
వంశసంభవుఁడనై వఱల ననియె
ఘనతరశ్రేయఃప్రకారణం బగుపురో
హితకృత్య మంతయు నెఱుఁగ ననియె
వేదవేదాంగాదివిద్యార్థజాతంబు
ధీవిశారదుఁడ నై తెలియ ననియె
బాల్యచాపల్యంబుపస మంత్రితంత్రవి
స్ఫురణంబు తడఁబాటు వొరయు ననియె

తే. స్నానసంధ్యాదికర్మముల్ సలుప ననియె
బేలతన మేమి గాంచియో గేలిచేసి

నవ్వుదువు రాజకుంజర నన్నుఁ జూచి
తెలుపు మక్కారణంబు సందియము దీఱు. 36

చ. అనుడు నృపాలుఁ డిట్లనియె
నన్నిటఁ బూజ్యుఁడ వీవు నీకు నా
కును గిరిసర్షపాంతరము
గౌరి యొనర్చితి మున్ను నీపదా
ర్చన మిటు పూర్వజన్మమున
సంస్మృతి దాన జనించె నాదున
వ్వ్యసకును గారణం బదియేఁ
బో వచియించెదఁ జిత్త గింపుమా. 37

తే. నేను మును శూద్రకులుఁడ నై నెవ్వఁ డొంది
వృత్తిహీనతఁ గుంది దుర్వృత్తి కోర్చి
బికిర మెత్తఁగ నదియును బెట్ట కపుడు
నాగరులు నిర్దయాత్ములై ననుగుఱించి. 38

క. వడి గలిగినవాఁడన్న లే
వడి వందఁగ నేల భారవహ మొనరింపం
గడి మాడనేయు భోజన
మిడుదుము భిక్షాటనం బి దేలా నీకున్. 39

సీ. అని యుల్లసము లాడి హాసం బొనర్చిన
నాఁకట నలఁగుచు నడవి కరిగి

యందు ఫలంబుల నాహార మొనరించి
వనచరసాహాయ్యమున వసించి
యల జుగుప్సితమైన యాటవికమ్లేచ్ఛ
శబరదుస్సంగతిఁ జాల రోసి
సత్సంగమముఁ గోరి చని యొక్కమునిపతి
యాశ్రీమావనిఁ గని యచట రుచిర

తే. కిసలకోరకసత్ఫలకుసుమవిసర
భరనమితపాదపాంచితోపవనవాటి
యఖిలజంతుమనోహరం బగుటఁ గాంచి
యది నివాసార్హ మగు నని యాత్మ నెంచి. 40

తే. ఇదియు దేవగణపార్శ్వ మిడ్యమహిమ
నహహ ననుబోఁటిదురితాత్ము లైనయట్టి
హీనజన్ములు చొరఁబోల దేమొ యనుచుఁ
గొంకి యల్లనఁ బొచ్చితిఁ గోరి కలర. 41

క. ఫలమూలజీర్ణపర్ణా
నిలఖరకరకిరణజాలనీహారాహా
రులు శాంతిదాంతినిష్ఠులు
జ్వలనాధికతేజు లందు వసియించుమునుల్. 42

శా. ఆమౌనీంద్రులదర్శనంబున మనం
బానందవిస్ఫూర్తి చేఁ

గామక్రోధవివర్జితం బగుడు ను
త్కంఠం దదీయాంతిక
శ్రీమత్పుణ్యతరంగిణిన్ మునిఁగి సు
స్నిగ్ధద్యుమచ్ఛాయలన్
సామోదంబున నున్న నన్ను ఋషిక
న్యల్ గాంచి కారుణ్యతన్. 43

తే. భిక్ష మారసి యొసఁగ సంప్రీతి మెసవి
యంతఁ దత్కృత్యమానిజనాంఘ్రిసేవ
యాచరించుచు వారలయనుమతమున
నధివసించితిఁ గొన్ననా ళ్ళలఘుచరిత. 44

క. ఆసౌఖ్యము వాసవునా
వాసంబున నచ్యుతునినివాసంబునఁ గై
లాసంబునఁ బరమేష్ఠిని
వాసంబున లేదు విప్రవర యూహింపన్. 45

తే. అంతఁ గ్రమమున నయ్యాశ్రమాధినేత
యైన కులపతిదర్శనం బాచరించి
సేవ సలుపఁ గృపాళుఁడై చేసె నతఁడు
మంత్రితంత్రోపదేశంబు మహితలీల. 46

క. దీనుం గృపణు దరిద్రుం
బూన్ని సుహృద్భావ మెలయఁ బుధుషప్రవరుల్

ధీనిధులఁ జేయుదురు స
న్మానించి దయారసార్ద్రమానసు లగుటన్. 47

తే. అతనిసన్నిధి సన్నిధి యగుచు నన్ను
నిట్లు క్షితిపతిఁ గావించె నేమి చెప్ప
నమ్మనీందుర్ఁడు నీవె సు మ్మనఘ! మనకు
నిట్టిపుట్టువు లొనగూడె నిరువురకును. 48

క. భావింప సేవ్యసేవక
భావము దుష్కర్మమున విపర్యయ మొందుం
గావున నకర్మకరణత
భూవిబుధుం డధమగతులఁ బొందుట యరుదే. 49

క. విను మాపదతఱినై నన్
మనుజుఁ డకృత్యంబు సేయమాని యనిశమున్
వినుతశ్రుతిహితకర్మముఁ
బనుపడి యొనరింపవలయు భద్రాపేక్షన్. 50

వ. అనిన విని పురోహితుం డాపత్కాలం బెయ్యది
యదియును ధర్మాధర్మంబులును నీ వెఱుంగుదేని యెఱిం
గింపు మనిన నమ్మహీపతి యిట్లనియె. 51

సీ. తనతండ్రిగూర్చిన ధనము భూమియుఁ జోఁట
ప్రభుసన్నిధియు నిరుపద్రవములు
నింద్యకర్మము సేయు నీచాత్మకుఁ దా రాజ
దండనార్హుం డగుఁ దలఁచి చూడ

ధన మొనగూర్చు విద్యయుఁ దపంబును హీన
మైన నాపత్కాల మదిమె చువ్వో
యవకార్యకరణత నర్థ మార్జించిన
నదియు నాపత్కాల మనఁగఁ జెల్లుఁ

తే. బ్రిభువు దుర్మార్గవర్తియై బాంధవులు వి
రక్తకరు లయి క్షేత్రధనాదికము వి
నాశమునఁ జెందె నేని యద్దేశవసతి
యనఘ యావద్దశాహ్వాయం బగు నిజంబు. 52

తే. అన్యధర్మపరిత్యాగ మాచరించి
నై జధర్మజ్ఞుఁ డై పరాన్నంబు గొనక
శాస్త్రనిష్ఠాగరిష్ఠుఁ డై సత్యసంధుఁ
డై నవిపుత్రుని నుతియింతు రమరవరులు. 53

మ. సమరక్షోణులఁ గొంకులేక యనల
స్ఫులింగ్రశాతాస్త్రవ
ర్షముచే వైరుల నోడ్చుభూపతి ప్రశం
సాయోగ్యుఁ డాయుత్తమో
త్తముఁ డింపార వసింపఁ డేశము పవి
త్రం బాతఁ డాత్మీయధ
ర్మమునన్ విష్ణుపురాధివాసుఁ డగుఁ బో
వుఁ సాన్వయుఁ డై తగన్. 54

క. ధరణీవిబుధుఁడు శూద్రిన
కురుతరమంత్రోపదేశ మొసఁగవలవ దు
ర్వర నిట్లు చేసెనేనియుఁ
బరలోకము దూర మగు విపద్దశ చెందున్. 55

మ. అని పల్క నివ్వని యూపురోహితుఁడు భూ
పాగ్రేసరుం జూచి యి
ట్లనియెన్ శూద్రిఁడ వీవు కర్మతతి నే
యంగాదు నీ కివ్విధం
బున రాజత్వము గల్గెఁ దెల్పు మనఘా
ము న్నన్యకర్మార్పి చే
జనముల్ తామసయోనిఁ బుట్టుదురు సం
సారవ్యధాఖిన్నులై. 56

సీ. అనిన భూపాలకుం డతని కిట్లను వినుఁ
వినుపింతు నట్ల యవ్విధము దెలియ
నంఘ్రిజన్మ్మలకు ధరామరశుశూర్షి
పరమధర్మం బగు భవ్యచరిత
యతఁడు తదన్యకర్మానురక్తి మెలంగఁ
బాతిత్య మగు నని పల్క విందు
నది గాన నిజధర్మ మై విలసిల్లిన
విప్రసేవాదిసత్ప్రీతికలన

తే. రాజ నై పుట్టి జాతిస్మరత్వమహిమఁ
దేజరిల్లితి తూదోర్పదేశకలన
వలనఁ బొనర్చవాప్తి గలిగె నీకు
నియతిఁ గైవల్యమును జెందనేర నైతి. 57

క. భూవిబుధుఁ డన్యకర్మం
బావిలమతి నాచరించి యశుచి యగు న్మ
న్నీ వకలంకుఁడ వయ్యును
ధీవర మాలిన్య మొందితి వకృత్యకృతిన్. 58

క. అని నరపాలుఁడు దెల్పిన
విని విప్రుఁడు పూర్వజన్మవృత్తము సకలం
బును బ్రీత్యుష్ముగాఁ గని
ఘనతరచింతాబ్ధి మునిఁగి కళవళపడుచున్. 59

క. మును దననిశ్శ్వాసార్థము
గనరాని తెఱంగు దెలియఁగా నిశ్శ్వాసం
బొనరించుచు రాజన్యుని
గనుఁగొని యి ట్లనియె ద్వైస్యకలితాననుఁడై. 60

తే. ఆశ్రమస్థుండనై యున్న యతులనిష్ఠ
యడఁగి నరపాల స్వప్నభ్రమైంద్రజాల
మాయ తెఱఁ గయ్యె నీసఖ్యమహిమవలన
నెద్ది గతి యేమిసేయుదు నెఁదుఁ బొత్తు. 61

వ. అని యివ్విధంబునఁ దన్ను నిందించుకొను పురోహితుం
గని రాజట్లనియె నీశ్వరునిసంకల్పంబు బలీవత్తరం బజ్ఞాన
వంతుం డగు జీవుండు స్వతంత్రుండు గాఁడు, అజ్ఞానం
బున నహమ్మతి యుదయించు నందుఁ బదునాల్గులోకం
బులు భ్రమఁజెందు సాగరంబునఁ గులకుధరంబులు
నణఁగు రేణువులుం దరతమభావంబు లేక మునుంగు
తెఱంగున నమ్మాయాసాగరంబున బ్రహ్మాదిపిపీలికాంత
జంతుసంతానంబులు మునుంగు స్వేచ్ఛాకల్పితశరీరుండై
పరమాత్మ యగు రాఘవుండు బొలుండు బొమ్మల
నాడించు కైవడి స్థావరజంగమంబుల నిజేచ్ఛంగ్రీడాపరత
నాడించు బ్రహ్మాదివైభవంబు లతనిమాయావినిర్మితంబు
లై తారతమ్యకర్మంబుల విలసిల్లు జీవాదృష్టసహాయం
బున జగంబు సృజియించి స్వయంప్రకాశుండైన
యయ్యీశ్వరుం డందుఁ బ్రవేశించి కర్తయుం గార
యితయు నగు జీవాదృష్టంబు సుకృతదుష్కృతసంజ్ఞల
నిరుతెఱంగై యొప్పు నందు సుకృతంబున దేవత్వంబును
దుష్కృతరబున నీచజన్మంబును దదుభయకర్మంబుల
మనుష్యత్వంబునుం గల్గి భోగసంపత్తియు నిరయవాసం
బును జెందును రామమాయామోహితులై పుణ్యంబు
సేయక యేతత్ఫలంబు బపేక్షించియుఁ బాపంబుసేయుచుఁ
దత్ఫలంబు గోరకయు నిట్లుండు టనిన విప్రుం డిట్లనియె. 62

తే. ఈశ్వరుఁడె కర్త యేనియు నేల నేయు
నొకనిఁ బాపాత్ము నొక్కని సుకృతమతిగఁ
బట్టుపాతంబుగలదె యీప్రభుని కెందు
జనకునకుఁ బుత్త్రు లందఱు సములు గారె. 63

వ. అనిన నరపాలుం డిట్లనియె. 64

సీ. అత్తెఱం గెఱిఁగింతు నవనీసురోత్తమ
తెలియుంగ వినుము సందియము దీఱ
నిగమంబు లీశ్వరనిశ్వసితములు తద్వచనముల్ విధినిషేధములు దెల్పుఁ
దత్ప్రవర్తననివర్తనవిధానంబున
నిఖిలలోకంబులు నివ్వటిల్లి
యెనరుఁ గావున సకలోపాధివర్జితుం
డయి సాక్షి యగు పరమాత్మ యంద

తే. రూఢ మై యుండుఁ గర్తృతారోపణంబు
నిజముఖవినిస్సృతంబు లై నెఱయు శ్రుతులు
కర్త లగుట నతండు దా గర్త గాఁడె
సైన్యముజయంబు భూపాలుజయము గాదె. 65

తే. అనిన భూసురుఁ డిట్లను నతనితోడ
నట్లు సకలజగత్సాక్షి యైనశివుఁడు
వేదములు లేక కర్త యై వెలయఁ గాడె
తా స్వతంత్రుండు గాఁడె యీత్మచరిత్ర. 66

వ. అని యడిగిన నతనికి భూపాలుం డిట్లనియె వేదంబులు నిర్మింపక యున్న మర్యాదాతిక్రమంబై జగం బంధుం డై నపాంథుం డడుగడుగునఁ బడురీతి నడవనేరక యడంగు వేదోక్తమార్గంబునఁ జతుర్ముఖుండు చరాచరం బైన జగంబు సృజియించు లోకపాలకమనువసుగ్రహతారకంబులును వసిష్ఠవాలఖల్యపరాశరరోమశమార్కండేయ పర్వతనారదపరిభృతు లయినమహర్షులును పృథుభగీరథ యయాతి దిలీప నహుష రఘు కల్మాషపాద భరతాదు లయినరాజర్షులును వేదజ్ఞానంబునం బుణ్యంబు లొనరించుచుఁ బాపంబుల నివర్తింపుదురు గావున నప్రమత్తుండై వేదవిహితపుణ్యకర్మంబులు సేయునతండు కృతకృత్యుండగు వేదంబు నాదరింపక ప్రమత్తుండగు నతండు దుర్గతిం జెందు భగవంతునకు సుకృతదుష్కృతప్రేరకత్వంబు సమానంబు పుణ్యపాపంబులకు వేదజ్ఞానంబె కారణం బని యెఱుంగు మనినం బురోహితుం డిట్లనియె. 66

క. ఏ నీక నెద్ది యొనర్చిన
భూసుతగతి బ్రహ్మభూయమును జెంది యజ
స్రానందంబునఁ బొదలుదు
భూనాయక యవ్విధానముం దెలుపు దయ్య. 67

సీ. అనిన ధరిత్రీశుఁ డతనికి నిట్లను
బ్రాహ్మణ్య మతిదుర్లభంబు సువ్వో

నరులు విపత్త్వంబు తరులు యూపత్వంబు
పశువులు గోత్వంబుఁ బడయఁగోరుఁ
బదిజన్మముల వేదభాసురుం డగు వేద
విదుఁ డగు శతజన్మవిలసనమున
నాథాని యగును సాహస్రజన్మంబుల
మఖి యగు లక్షజన్మముల నంత

తే. నుత్తమబ్రాహ్మణత్వసంయుక్తిఁ దనరు
భూసురుఁడు దాన విజ్ఞానపుణ్యకలన
బ్రహ్మభూయంబు జెందునే భవ్యచరిత
వేదశాస్త్రపురాణసద్వృత్తి దొఱఁగి. 68

ఆ. ఇత్తెఱంగుఁ దెల్పు నితిహాస మొక్కటి
గలదు వినుము నిఖిలకలుషహారము
మును మతంగుఁ డనఁగ మునితుల్యుఁ డొక్కభూ
సురవరుండు గలఁడు శుద్ధబుద్ధి. 69

శా. ఆతం డధ్వరకర్మకర్తలకుఁ దా
నార్త్విజ్యముం జేయుచున్
శ్రౌతస్మార్తవిధిజ్ఞుఁడై నిఖలదే
శస్తుత్యసద్వీర్యుఁ డై
ధూతాఘుండు వినిర్జితేంద్రియుఁడు సం
తుష్టాంతరంగుండు నై

ఖ్యాతి స్సర్వమహీసురపర్వనృపలో
కాచార్యుఁడై వర్తిల్లు. 70

తే. సతత మార్యానురంజనచతురుఁ డగుచు
మఱియు ద్విజరాజశేఖరమహిమ గాంచి
యలరి సర్వజ్ఞతాఖ్యాతి నతిశయిల్లె
నతఁడు కేవలమనుజుఁడే హరుఁడు గాక. 71

తే. మఖము సేయుము నొక్కచో మానివరులు
యాజకత్వం బపేక్షించి యతనిఁ బిలువఁ
బనుపుటయు దూతజనులసంప్రార్థనమున
నపుడు గమనోత్సుకుం డయ్యె నచటి కంత. 72

క. ఖరిదీని హరికిని బుట్టిన
యురుతర మగు వేసడమ్ముల నొగిఁ గట్టినయెఱు
క్కరదంబు నెక్కి యతిప
త్వరమున రొప్పుచును సమ్మతంగుఁడు చనఁగన్. 73

తే. అంచు నొకవేసడంబు నిజాత్మజునకు
న్యన్య మొసఁగుచు నిల్వ నతండు కోప
తామ్రముఖుఁ డయి కశఁ గొని దాని నేయ
నదియు ననిలజవంబున నరుగఁజొచ్చె. 74

వ. అప్పు డప్పిల్లయు నాఁకట నలంగి నడువనేరక నిజజనని
యగువామిం జూచి గద్గదస్వరంబున నిట్లనియె. 75

శా. తల్లీ ! యీఁకటిఁ జెంది దూపటిలి సం
తాపంబునం గుందు నన్
జెల్లంబో యిటు లుజ్జగించి చన మె
చ్చే యన్యకార్యత్వరో
ద్యల్లీలన్ సుతమోహముం దొఱఁగ నా
యంబే దయాహృన్యచి
త్తోల్లాసంబున రామరామ దురితో
ద్యుక్తిం బ్రవర్తిల్లుదే. 76

మ. అనినన్ గర్దభి వాని కిట్లనియె వ
త్సా ! నేఁ బరాధీననై
చనుదుష్కర్మ మొనర్చితిన్ మొదల నీ
చండాలుఁ డింపొంద నె
క్కినయానంబు వహించి నిల్వనగునే
క్రీడానురక్తిన్ గవా
శనచండాలురఁ గొల్చువారలకు నై
జంబుల్ గదా దుర్వ్యథల్. 77

ఆ. ఇట్లు వెతలఁ గుంది తే మన మనతొలు
బాముసఁదు ఘోరపాపవితతి
సలిపినార మగుటఁ జండాలుఁ డెక్కిన
రథము తిగియఁదగియెరా కుమార. 78

వ. అని యూరార్చినయవసరంబున మతంగుండు సర్వజీవ
భాషాభిజ్ఞుండు గావున నప్పచనంబులు విని విస్మితుండై
యరదంబు డిగ్గ నుఱికి యిది దేవతాస్వరూపం బగు నని
యగ్గర్ధభికిం బ్రదక్షిణంబుచేసి యిట్లనియె. 79

చ. పొదలి విశిష్టవిప్రజన
పూజ్యమహాకులసంభవుండనై
చదివితి వేదశాస్త్రములు
శ్రౌతము సర్వము నభ్యసించితిన్
నదమలనిత్యకర్మములు
సల్పుదు మత్సము నెందుఁ గాన నే
ర్పొదవె సమస్తవిద్యల న
యో నను నీగతిఁ బల్కఁబాడియే. 80

సీ. సంధ్యాదినత్కర్మసమితి యుద్వాసింప
శాస్త్రార్థవిదుల దూషణము సేయ
నవనీశసభ విప్రు నాక్షేప మొనరింప
నారామవిచ్ఛేద మాచరింప
యతిథుల కాసఁగక యూరాగిణముసేయ
నవనీసురదవ్య మపహరింపఁ
దతపాపమతి గృహదాహంబు గావింప
స్త్రీగోద్విజులఁ దిరస్కృతి యొనర్ప

తే. నగ్నిగురుయతిశుశ్రూష యూదమఱవ
నొనర నాత్మీయకర్మంబు లుజ్జగింప
నన్యజాతీయ మగుకర్మ మాచరింప
నేల చండాలుఁ డనియె దీవేల నన్ను. 81

మ. అనినఁ గర్దభి పల్కె నీ వనుట తథ్యం బీవు శాస్త్రార్థచిం
తను గర్మం బొనరింతు గాని విను మం
తస్సారహీనుండ వె
ట్లనినఁ భూసురకాంత మంగలికి నె
య్యంబొర ని ర్గాంచెఁ గా
వునఁ జండాలుఁడ వౌదు సందియము లే
దూహింప నిప్పట్టునఁ. 82

తే. అనినఁ గటకటఁబడి యిట్లు లనియె నతఁడు
జాతిచండాలి వీ వంటఁజనునె నిన్ను
నవని గర్దభకాకగృధ్రాదికములఁ
నంటి తానంబు గావింప సర్వమంత్రు. 83

ఆ. దేవదారుయూపదేవలచండాల
చర్మకారదురితకర్మలోహ
కారరజకకుంభకారకువిందుల
మొట్టరేని నీర మునుఁగవలయు 84

క. అగ్రజునకన్న మును పా
ణిగ్రహణం బొనరించునీచు వికర్మో
దగ్రుం గృతఘ్నుం దూషకు
నగ్రమునం గాంచి జలము లాడఁగవలయుఁ. 85

ఆ. నీచజాతి వయ్యు నింద యొనర్చెద
వకట నన్నువంటియార్యజనుల
నెరయు వైరబుద్ధి నీ వనుమాటలు
పాటిసేయఁదగునె పలుకు లేల. 86

వ. అనిన గర్దభి యతని కిట్లనియె. 87

క. నిను నిందసేయుదునె యే
నొనరఁగ నీపట్ల నాకు నొంటిమి తగ దే
లినవానిం దూషించి శ
మనపురియాతనలఁ గుందుమనుజులఁ గనమే. 88

సీ. నీకూర్మిరవృత్తిచే నిర్ణయించితి నీదు
హేయదుర్జన్మం బ డెట్టు లనినఁ
బేరెండఁబడి దగ నోరెండునాచిన్ని
కొమరునకును జనుగుడుపనీయ
కదలించి నొంచితి వదయత బొలెంత
యక్కట దుర్బల యనక కీనుక
దృఢశక్తి గలిగినతెఱవల కయిన రూ
పము బలంబు పరిస్రూతి యగుటకతనఁ

తే. బుత్రవతు లైన సతు లెల్లఁ బురుషులకును
దయకుఁ బాత్రము లగుటఁ దద్రక్షణంబు
సేయువారలు నాకంబు చేరి నిఖిల
సౌఖ్యములు గాంతు రందు నిస్సంశయంబు. 89

క. హృదయం బదయం బయి నీ
కొదవెఁ గశాఘాతముల నయో నొంచితి వీ
విధి మృత్యున్నగతి నిట్లా
పదఁ జెందితి నడువ నెట్లు పదములు వచ్చున్. 90

తే. ఇట్లు కష్టంబు నొందితి మేమి చెప్ప
నోయి నీకతమునఁ దనయుండు నేను
నట్లు గావునఁ గ్రూరకర్మాభిరతుఁడ
వీవు చండాలజన్ముఁడ విది నిజంబు. 91

క. అన విని భగ్నోత్సాహం
బునఁ గ్రిమ్మటి యాత్మనిలయమునకు నరిగె నొ
య్యన నతఁ డయ్యెడ జనకుం
డనఘా కుశలంబె నీకు నని యడుగుటయున్. 92

ఆ. అప్పు డవనతాస్యుఁ డై కుశలంబు నా
కిట్టితల్లి గలుగ నేమి బ్రాఁతి
యనుచుఁ బల్కఁ యొకరహఃప్రదేశమునకు
నాపెఁ జీటి యిట్టు లనియె నతఁడు. 93

క. అనులోమంబునఁ బుట్టిన
తనయులకున్ ముఖ్యజాతి దగుఁ బ్రతిలోమం
బునఁ గలిగినతనయులకున్
వినుమీ చండాలజాతి విస్పష్ట మగున్. 94

తే. క్షత్త్రియాంగన విప్రునిసంగమమునఁ
గనిన యాత్మజుఁ డుత్త మక్షత్రియుండు
భూసురాంగన క్షత్రియుపొందువలనఁ
గనినతనయుండు మానవాఖ్యాతి నమరు. 95

క. నీవలనం బుట్టిన నా
కేవపుఁజండాలజన్మ మేగతిఁ గలిగెన్
నీ వడఁచిన నాజన్మం
బావల గర్దభి పరికాశ మగునటు చేసెన్. 96

తే. ఎవ్వనికులంబు జన్మంబు నెఱుఁగఁబడవు
వానినడవడి నెఱుఁగంగవలయు నవియుఁ
దనదుచెయ్వులు దాఁపఁగ ననువు గాదు
యతికి నైననుఁ ధారుణీపతికినైన. 97

క. ఆచారంబున జాతియు
నాచేష్టల శీలమును విహారాదిలస
త్కాశ్చర్యంబుల జన్మము
ధీచతురతఁ దెలియ నగును ధీవరులు తగన్. 98

చ. జనని యెఱుంగు నాత్మజుని
జన్మముచందము నట్లుగాన నా
జననివి దుష్టచారిణివి
సత్యము దెల్పుము నాదుజన్మ మే
యనువున నయ్యె మిథ్యఁ దగ
నాడితి వేనియు నంతకాలయం
బున వసియించి యాతనలఁ
బొందెదుసూ యిదె చాటిచెప్పెదన్. 99

క. అని తను నిర్భంధించిన
తనయునిఁ గని జనని గొంతదడఫ్పునకుఁ దిపా
వనతాననయై గర్దభి
యనినతెఱఁగు నిక్క మనుచు వల్లనఁ బల్కెన్. 100

క. ఆపలుకులు విని యంత
స్తాపము గదురంగ నమ్మతంగుఁడు ధైర్యం
బేపఱ బార్హ్మణ్యమునకు
నై పూనెం దపమునలుప నటవి దిటముగన్. 101

మ. చలికాలంబున నీరమధ్యమున వ
ర్షావేళ జ్వాలసము
జ్వలితోష్ణాగమవేళ నగ్నిసదనమన్
జా నొందఁగా నిల్చి ని

శ్చలనిష్ఠం దప మాచరింప దివిష
త్సంఘంబుతో నిందు్రఁ డి
మ్మ్రొల నేతెంచి పరీసన్నఁడై పలికె స
మ్మోదంబు సంధిల్లఁగన్. 102

క. ఘోరతపం బొనరించితి
వౌరా యిఁకఁ జాలు వత్స యతులితగతి బ్రం
దారకలోకానందం
బారూఢిగ ననుభవింప నరుదెమ్ము తగన్. 103

తే. అనిన నాతండు పల్కె నోయమరవర్య
నాతపంబున కీవు సంప్రీతి నొందె
దేని బ్రాహ్మణ్య మొసఁగుము తి్రదివసౌఖ్య
మేఁటి కేనొల్ల ననుడు దేవేశ్వరుండు. 104

క. త్రిదశులకైన దుర్లభ
మది యెవ్విధి నొసఁగఁబొసఁగు నని పనివినియెం
బదపడి యతండు నలువన్
మది నిల్పి తపం బొనర్చె మహితసమాధిన్. 105

క. ఒకమాస ముపవసించియు
నొకమాసము నీరుగ్రోలి యొకమాసమునం
దొకయాకుఁ దినియు నీగతి
నకుటిలమతిఁ దపముచేసె నమరు లరు దనన్. 106

చ. అపుడు వసిసన్నుఁడై జలరు
హోసనుఁ డెంతయు ఘోరమైన నీ
తప మిఁకఁ జాలు నామది ము
దం బొదవెన్ భవదిష్టభోగములో
గృప సెలఁగన్ సమగ్రిముగ
నిచ్చెద వేఁడు మనంగ నంత న
త్తపసి ధరామరత్వ ముచి
తంబుగ నిమ్మని మ్రొక్కె మ్రొక్కి నన్.

సీ. అప్సరోవనితలు నతులభూషణములు
మానాధికవ్యోమయానములును
సర్వభోగమ్ములు సర్వజ్ఞతయు వార్ధి
పర్యంతరాజ్యాధిపత్య మైన
నిచ్చెద బ్రాహ్మణ్య మీఁజాల నతిదుర్ల
భము దేవదానవపరితతి కైన
సర్వజన్మములకుఁ జరమంబు బ్రాహ్మణ
జన్మంబు దేవతాశ్రియుఁ డతండు

తే. వేదశాస్త్రాదివిద్యల వెలయునతఁడు
స్నానదానాదికక్రియల్ సలుపు నతఁడు
తత్ప్రభావంబు వర్ణింపఁ దరమె యంచుఁ
గమలసంభవుఁ డాత్మలోకమున కరిగె. 108

వ. వెండియు నమ్మతంగుం డుడుగక యొక్క-సంవత్సరం బుపవసించి యొక్క-దినంబున నాహారంబు గొనుచుఁ దిగ్విషవణస్నానంబు గావించుచు మానవగితంబు పూని విష్ణుపూజాపరాయణుం డయి యనేకసహస్రివర్షంబు లద్దేవునింగూర్చి పరమదుష్కరం బగుతపం బాచరించు చుండె నిట్లుండఁ బెద్దకాలం బరిగినయనంతరంబ. 109

సీ. మేలిమబ్బులచాలు నేలఁజాలినడాలు
గలిగిననెమ్మేనిచెలువ మమర
సందుఁ జాయక పొందు నిందుకందువఁ జెందు
మెఱ పన సిరు లిచ్చు తెఱవ దనర
మట్టుగా నట గట్టుచట్టుపల్ దెఁగఁగొట్టు
సామివి ల్లనఁ గేల శార్ఙ్గ మమర
దాన మానసనిసోనవానమానమున
ననూనకృపారస ముల్లసిల్ల

ఆ. నెమ్మి గిమ్మి చెలఁగు నెమ్మిదాఁ టన జడ
దారిగములు గేరి దారి నడవ
వచ్చెఁ బ్రివృడబ్దవైభవంబున శుభ
లక్షణుండు నీరజేక్షణుండు. 110

తే. ఇట్లు పరోక్షమై విష్ణుఁ డిష్ట మడుగు
మిచ్చెద ననంగ బ్రిహ్మణ్య మిమ్ము నాకు

నిచ్చెదేనియు నాకోర్కి- యిదియె యనిన
వానితో నిట్టు లనియె శీర్వల్లభుండు. 111

సీ. జన్మపరంపరాసంప్రాప్త మగుచుండు
బ్రాహ్మణ్య మది దుర్లభంబుసువ్వె
యగ్నియు విప్రుండు నమరగణంబుల
యాస్యంబు లగుటచే ననఘవృత్తి
నతనిఁ బూజించిన నఖలసుపర్వులు
దృప్తిఁ జెందుటకు సందియము లేదు
హరుఁడు నేను నజుండు నంబికాంబాసర
స్వతులు బ్రాహ్మణపూజ సల్పికాదె

తే. యింతమహిమంబు నొందితి మేమి చెప్ప
నతఁడు వెలిగాఁ జలింపక యణఁగు జగము
నిట్టిబ్రాహ్మణ్య మొసఁగ నే నితరవరము
లడుగు మిచ్చెద వలసిన ననుచుఁ బలికి. 112

క. హరి యరిగె నంత వెండియు
హరుఁగూర్చి తపం బొనర్చె నతఁ డొకసంవ
త్సర మనిలాశియు నొకవ
త్సరము జలాశియును నై యుదంచితనిష్ఠన్. 113

క. తులసీదళముల బిల్వీ
దళముల సుమములఁ దిలాక్షతములన్ ధూపా

దుల నై వేద్యముల న్ని
చ్చలు శివుఁ బూజించె నతఁ డచంచలభక్తిన్. 114

కా. ఈలీలన్ బహుకాబ్దముల్ దప మతం
డేపారఁ గావింప న
న్నీలగ్రీవుఁ డుమాసహాయుఁ డయి ని
ర్మిబ్రిఘ్రిభావోన్నతిన్
శ్రీలక్ష్మీశవిధాతృముఖ్యదివిజ
శ్రేణుల్ దనుం గొల్చి రా
నాలో వచ్చి ప్రసన్నుఁడై పలికె ను
ద్యత్ప్రీతి సంధిల్లఁగన్. 115

తే. అలసితివి వత్స ! దుష్కరం బయినతపము
సలిపి నామది కెక్కి నీయలఘునిష్ఠ
వాంఛితం బెద్ది యొసఁగెద వరము గోరు
మనుడు విస్మితుఁడై నతు లాచరించి. 116

తే. దేవదేవ ! మహాదేవ ! దివిజవంద్య
చంద్రశేఖర ! కోర్కు లొసంగుదేని
యభిలషించితి విపత్వ మది యొసఁగు
మనిన నద్దేవుఁ డిట్లని యానతిచ్చె. 117

ఆ. సకలయోనులందు జనియించి నియతుఁడై
నట్టివానికర్మ మ్మురసి యరసి

యటఁ గ్రమక్రమమున నతనికి విప్రత్వ
మిత్తు మక్కీమమున నియ్య మదియు. 118

చ. ఎనుఁబదిలక్షలై పరగి
యేచినజీవులయందుఁ బుట్టి తా
ననుపమపుణ్యముల్ సలిపి
యంతఁ గ్రిమంబున బ్రాహ్మణత్వమున్
గను నరుఁ డందు శుద్ధుఁడయి
కర్మము లొప్పుగ నాచరించెనే
జననము నొందఁ డెంతయు న
జస్రము మోక్షముఁ బొందుఁ బొందుగ.

సీ. అతిదుర్లభం బైనక్షితిసురత్వము గాంచి
దుర్మార్గవృత్తికిఁ దొలఁగవలయు
వేదశాస్త్రాదిసద్విద్యాప్రవీణుఁడై
నిత్యకర్మ మెసర్చి నెగడవలయు
వ్యర్థకర్మంబులవలసఁ గాలక్షేప
మెసరింపక సువృత్తి నొనరవలయు
ధర్మ మించుకయైనఁ దప్పక నైమిత్తి
కాదిసత్క్రియలచే నలరవలయు

తే. నిట్లు వర్తించుహానికి నేమి చెప్ప
మోక్ష మఱచేతిదై యుండు ముఖ్యలీల

నవ్విధానంబు సలుపనియాత్మవంచ
కుండు నిరయాధివాసియై కుందు నిజము. 120

తే. అతిథిపూజాపరాయణుం డగుచు న్యాయ
ధన ముపార్జించి సత్యంబు దప్పఁడొక్క-
కతులితజ్ఞానవంతుఁడై యలరుచున్న
యట్టిగృహియైన ముక్తికి నరుగుఁగాదె. 121

ఉ. కావున విప్రకామినికిఁ
గల్గినమాత్రనె నీకు నబ్బునే
పావనమైన భూసురత
బాలిశ ! యీమెయితోడ? బాలకుం
డావిలబుద్ధిఁ జందురుని
యందు వసించుసుధారసం బొగిఁ
ద్రావఁగఁ గోరున ట్లనుచి
తంబుగఁ గోరితి విట్టు లజ్ఞతఁ. 122

చ. ఇతరవరంబు లీ వడుగు
మిచ్చెద నావుడు వాంఛితంబుపై
నతఁడు నిరాశఁ జెంది ఫణి
హార ! క్రమంబున నట్ల యిమ్ము వి
ప్రిత ధరణీసురోత్తములఁ
బాయక సేవ యొనర్చునట్టి న

ద్దతిఁ గలిగింపు మిప్పు డది
కారణమై తగు నిష్టసిద్ధికిఁ. 123

తోటకవృత్తము. అని కోరఁగ నాతని నాదరతఁ
గని యట్ల యెసంగి జగంబులు దఁ
వినుతింప హరుం డజవిష్ణులు దో
జనుదేరఁగ నేఁగె ససంభ్రమతఁ. 124

చ. అని కథఁ జెప్పి యానృపతి
యాత్మపురోహితుఁ గాంచి పలెఁ ని
ట్లనితరదుర్లభం బగుధ
రామరజన్మము నీకుఁ గల్గె నిం
దనుచితవృత్తి సల్పిన మ
హానిలసంవృతదీప మెవ్విధం
బునఁ జనుఁ దేఱలే కటుల
పోయెద వీ వనుమాన మేఁటికిఁ. 125

చ. మును ముని వయ్యు శూద్రకుల
ముఖ్యునిసఖ్య మొనర్చి నీతపో
ధన మఱు విప్రజన్మమున
ధారుణిఁ బుట్టితి వట్లుగాన యి
త్తనువున మోక్ష మబ్బ దుచి
తంబుగఁ దొంటిమునిత్వలబ్ధికై

యను వగుకర్మముల్ సలుపు
మా యపవర్గము గాంతు వజ్జనిఁ. 126

ఆ. అనుడు నతఁడు వెక్కఁ నవనీప ! మునిజన్మ
మధికపుణ్యలభ్య మశఁగ వింటి
మదియు విత్తసాధ్య మర్థహీనుండ నే
నెట్లు సంభవించు నిత్తెఱంగు. 127

క. అన విని జనపతి యపు డా
యనపైఁ గారుణ్య మొలయ హరులుం గరులుం
ధనధాన్యనూత్నరత్నా
ద్యనుపమసంపదల నొసఁగె నధికప్రీతిఁ. 128

తే. అతఁడు జన్నంబు లొనరించి యంతఘోర
తపము గావించి యట మునిత్వంబుఁ బడసి
యనఘతరుఁ డయ్యెఁ దపముచే నందరాని
వస్తు వెయ్యది యిద్ధరావలయమునను. 129

వ. అని చెప్పిన వసిష్ఠుం డిట్లనియెఁ. 130

క. ఈరధారఁ బోలు విప్రత
గరిమం గర్మ మనుసానఁ గడుఁ వాఁడి యగుఁ
ధర నట్లు గాక మలినతఁ
బొరయుఁ బనికిమాలి మొక్కఁబోక్క *ధుతంబై. 131

---

* దితంబై, దురితంబై, దిరంబై—అని వ్రాతప్రతులు.

వ. వెండియు దేవవిప్రుండును మునివిప్రుండును ద్విజవిప్రుండును రాజవిప్రుండును వైశ్యవిప్రుండును శూద్రవిప్రుండును మాన్యాలవిప్రుండును బహువిప్రుండును మ్లేచ్ఛవిప్రుండును జండాలవిప్రుండును నన బదితెఱంగులవిప్రులు గలరు తల్లక్షణంబు లెట్టి వనిన. 132

సీ. వేదశాస్త్రజ్ఞుఁడై విజ్ఞానవంతుఁడై
పొదలు నెప్పుడు వేదభూసురుండు
వనవాస మొనరించి వన్యాశనుం డయి
పుణ్యాత్ముఁ డగు మునిభూసురుండు
ఇరుప్రొద్దు వేల్చి తా నేకభుక్తము చేసి
పొలుపొందు నాద్విజభూసురుండు
శస్త్రాస్త్రములు పట్టి సంగ్రామనిరతుఁడై
భువిఁ గ్రూరుఁ డగు రాజభూసురుండు

తే. కృషియు వాణిజ్యమును జేసి కృపణవృత్తిఁ
బొంది పశుపాలుఁ డగు వైశ్యభూసురుండు
తైలమధుదధిలాక్షాఘృతమ్ము లమ్మి
బుధవినిందితుఁ డగు శూద్రభూసురుండు. 133

సీ. ఆత్మార్థమునహఁ బరార్థంబు వోఁజేయు
బుద్ధివాఁడు బిడాలభూసురుండు
తగ నగమ్యాగామి యగుచు భక్ష్యాభక్ష్య
భుక్తిఁ జెన్నగు పశుభూసురుండు

ఆరామగృహతటాకాదులు నిశ్శంకఁ
బోకార్చుఁ దెగి మ్లేచ్ఛభూసురుండు
సురగురుద్విజధనహరణుఁ డై నిర్దయా
చారుఁడౌఁ జండాలభూసురుండు

తే. సారిది నీరీతి మెలఁగు భూసురులలోన
మ్లేచ్ఛచండాలభూసురుల్ మిగులఁ గీడు
యవననేవాదివేషభాషాభినిరతుఁ
డైనవిప్రుఁ డధోగతియందు డిందు. 134

తే. యవనసంసర్గ మొనరించు నట్టివాని
తపముఁ గీర్తియుఁ గర్మము ధర్మ ముడఁగు
యవనునకు మించు నీచుఁ డెందైనఁ గలఁడె
వేదబాహ్యుఁ డతండు పృథ్వీతలమున. 135

సీ. ఋతుకాలమున నిజసతిఁ బొంది సత్కర్మ
పరత వర్తిలుగృహి బ్రహ్మచారి
పరుల నెంచక మనఃకరచరణంబుల
నియమించువాఁ డొందు నిత్యసుఖము
లాపదఁ బాపి బ్రాహ్మణుల సంరక్షించు
నాతఁడు బ్రహ్మణ్యుఁ డనఁగఁ జెల్లు
సద్విప్రతతిపూజ సల్పువాఁ డైహిక
భోగముల్ గని నాకమున వసించు

తే. విప్రపూజావిహీనుఁడై వెలయునతని
జన్మ మదియు నజాగళస్తనమువోలెఁ
గడు నిరర్థక మగు నాత్మకర్మనిరతు
లయినవిప్రులకడ నుందు రమరవరులు. 136

సీ. విప్రవర్యులసభ విష్ణురూపము దానిఁ
బూని మ్రొక్కుట దేవపూజనంబు
తత్పూజ నాపద దలఁగుఁ బద్మాప్తుని
కరములచే సంధికారమట్ల
ప్రత్యక్షదేవతల్ బ్రాహ్మణుల్ వారి న
ర్చింపంగ మలినంబు చేర వెఱచుఁ
గామధేనువుఁ బోలి గలిగించుఁ గోర్కి షా
పంబు లడంచుఁ దత్పాదభక్తి

తే. యబ్జనాభునిరూపంబు లమ్మహాత్ము
లతని జపియించుచుండుదు రనఘవృత్తిఁ
దత్సహాభాషణంబు తద్దర్శనంబు
గలుగువా రచ్యుతపదంబు గాంతు రెందు. 137

చ. ఎలమిఁ బతివ్రతామణుల
హేమవృషంబుల గోవు ధార్మికుఁ
జ్వలనుని శ్రోత్రియోత్తము న
జ్రము ప్రొద్దునఁ గాంచ మే లగుఁ

మలిను నసంగు దుర్భగుని,
మత్తుని ముక్కుఁడిఁ బాపకర్మునిఁ
గలయఁ బ్రిభాతకాలమునఁ
గాంచిన నాపదఁ బొందు ముందరన్. 138

క. సితచేలమాలికాలం
కృతు భుజియించినమహోత్సుఁ గృతకృత్యుని నం
చితమతి నెదుటం గన నీ
ప్సిత మబ్బుఁ బ్రభూతవేళ సిద్ధం బగుయన్. 139

సీ. బ్రాహ్మణవచనంబు రాముబాణముగతిఁ
దతి శుభాశుభములు దప్ప కొసఁగు
ధర నసద్వృత్తి యై తనరువిప్రుని నైన
నిందసేయక భక్తి నెఱపవలయుఁ
దనపాపసంఘంబు దలఁగింపఁగోరిన
వానిదోషము లెన్న వలవ దెపుడు
తద్గుణావళు లెన్నఁ దగు మనుజుండు శ్రే
యఃపరంపర వాంఛ యయ్యె నేని

ఆ. యఖిలయుగములందు నధమవిధిజ్ఞు లై
నట్టి ద్విజులనింద యనుచితంబు
పూజ సేయఁదగుఁ బ్రబుద్ధమనస్కుఁడై
యుండుఁ బారశవ్య మధిక మెలిసి. 140

వ. అని తెల్పి వసిష్ఠుండీయర్థంబునకు నుపాఖ్యానం బొక్కటి గలదు వాని వచియించెద నని యిట్లనియెఁ దొల్లి సప్త కల్పానుజీవి యగు మార్కండేయుం డొక్కనాఁడు చతురాననుం దర్శించుతలంపున నరిగి స్వర్గాదిలోకంబు లతిక్రమించి సకలలోకంబులకు నుపరిభాగంబున మేరు శిఖరంబున ద్వాదశలక్షయోజనవిస్తృతం బై యొప్పు సత్యలోకంబుఁ గాంచి యందు. 141

చ. మణిమయభర్మహర్మ్యములు
మంజులహీరకవాటజాలముల్
క్వణితవిపంచికామధుర
గానవిలోలనిలాసిసీగృహం
గణములు రత్నవేదికలు
గాంచనరాజతచిత్రకుడ్యముల్
గణనకు నెక్కుడై పరగఁ
గన్గొని యమ్మని విస్మితాత్మఁడై. 142

సీ. ఒకరుండు మెలఁగిన ముకురకుడ్యంబుల
కతనఁ బెక్కండ్రుగాఁ గానఁబచ్చు
నొకపాదపంబున నకాలభూరుహముల
కనుమగుచ్ఛంబులు గోయవచ్చు
నొకరుండు పల్కిన శుకపికనికరంబు
జలసి తేనియగుల్కఁ బల్కఁ వచ్చు

నొకకొలంకుజలంబు లొగి నైక్షవక్షీర
లాంగలిజలరుచుల్ చెంగలించు

తే. నొక్కమందిర మఖిలరత్నోరుదీప్తి
యగుట సితపీతనీలరక్తాదివర్ణ
దీధితులు గానఁగావచ్చు దివ్యమహిమ
నేలమిఁ దల్లోకసౌభాగ్య మెంచఁదరమె. 143

సీ. పద్మరాగాంచితసద్మంబు లొకచోటఁ
దగసాంధ్యరాగంబు దాపుకొల్పు
నీలమణీమయనిరుపమనిలయంబు
లొకదారిఁ జీకట్ల నొదవఁజేయు
ముక్తావితానసంయుక్తమందిరము లొం
డొకయోరఁ దారకాయోగ మెనయు
వజ్రనిర్మితగృహావర్గంబు లొకయోరఁ
బ్రభ సాంద్రచంద్రాతపంబు గాయు

తే. సాంధ్యరాగంబు దమము నక్షత్రసమితి
చంద్రికయుఁ గాన మని పౌరజనత గోర
విధియె నిర్మించెఁగాఁబోలు వీని నిట్లు
లనఁగఁ జెలువొందు రత్నగేహంబు లచట. 144

తే. అప్సరము కాంచనాంచిత మగుచు నుండు
కతమున నజుండు కాంచనగర్భుఁ డయ్యె

నమితరత్నమయం బగు నది శిరమునఁ
బూనుకొని మేరుగిరిరత్నసానువయ్యె. 145

క. కాంచనమణిసోపానా
భ్యంచితసౌవర్ణవాలుకాఢ్యములై ని
శ్చంచలమధుమధురాంబు
ప్రాంచత్పద్మాకరము లపారము లచటన్. 146

క. అందములై కదళీమా
కందదాక్షాకపిత్థఖర్జూరము లిం
పొందఁగ ఫలబృందముచే
నందుకొనం దనరి తద్గృహారామములన్. 147

మాలిని. అసమకుసుమశోభాహాస మొప్పన్ వనంబుల్
కిసలయకరసంజ్ఞం గ్రేఁటుపాంథాళి జీఱ్ఱన్
భసలసరసకీరస్ఫారసారారవోక్తిం
బ్రసవఫలశలాటూపాయనం బిచ్చు వేడ్కన్. 148

చ. నలువున నల్లిబిల్లిగ ఫ
ణాధరవల్లులు చుట్ట నిట్టలై
పొలిచి తదంతికోపవన
పూగమహీరుహషండముల్ కరం
బలరు నిరంతరంబును బి
యాపరిరంభణసంభ్రమంబుచే

మొలచినకూర్మి నాకసము
ముట్టిన కాముకసంఘమో యనన్. 149

ఉ. నారికెడంబు లెక్కి యరు
ణద్యుతిఁ జెన్నగు బొండముల్ శుకీ
వారము త్రోటిఁ జీరి యని
వారణతద్ఫలత్వ మెంచి య
చ్చేరువఁ గేరి చేరి నగు
చెల్వలమోవుల దొండపండ్లచె
ల్వారని చేరఁగాఁ జకితు
లై చనుదెంతురు వార లిండ్లకున్. 150

మహాస్రగ్ధర.
చెలువల్ సర్వర్తుపుష్పాంచితభవనవనిం
జేరి క్రీడించుచేటుల్
దలమై నై జాంగకామోదముపసిబడి మో
డంబునం జేరి కా న
వ్వెలఁదుల్ తద్భీతి నేఁగన్ విడి తుఱుముములు వె
న్వెంటఁ జొత్తెంచు భృంగా
వళియో నాఁ జెల్వు మీఱు వసుధఁ శవులస
ద్వర్ణనావాప్తి నింపై. 151

ఉ. చందురుకాంతియుఁ సలిల
మంటువికాసము గుందసంబులో

నందినతేటయుఁ విరుల
నాఁగినతావియుఁ గూర్చి పద్మజుం
డందు సుధారసంబు గల
యన్నిలికించి యొనర్చె నేమొ కా
కందలిసుందరీమణుల
యందముచందము లింతయొప్పనే. 152

సీ. అంధకారమునకు నంబుజాహితునకుఁ
బగ లొనర్చినయట్టి పరుసఁదనము
చంచరీకములకుఁ జాంపేయకళికకు
నొంటిమి చేసిన గొంటుతనము
కీరంబులకుఁ జెలువారు బింబములకు
వైరంబు గావించు వెట్టితనము
కరికుంభములకుఁ గేసరిశాబకములకుఁ
గైలాట మొనరించు నాలితనముఁ

తే. బాపుకొనఁ బోలు నచ్చటిపద్మముఖుల
నెఱులు మోములు చూపులు నిడుదనాస
లలరుపలుకులు మోవులు గులుకుగుబ్బ
లలఁతికొనులు గావించి యబ్జభవుఁడు. 153

తే. నిఖిలవిద్యాపరీణులై నిత్యతృప్తి
లగుచు బలరూపగుణయుక్తి నతిశయిల్లి

పద్మజునితోడ ముక్తికిఁ బాలుపడిన
పురుషులు ఋషుల తెఱఁగునఁ బొలుతు రచట. 154

క. అనియతులు మణిఖచితవి
తానాంచితపటకుటీవితానములఁ బయఃఫేననిభశయనములఁ దమ
మేనుల సుఖ మెలయ విశ్రమింపుదురు దగన్. 155

వ. ఇ ట్లంగున నిరుపమానసంపదలసొంపునఁ బొంపిరి
వోవుచు నితరజనదురవాపంబై పునరావృత్తిరహితం
బైన సత్యలోకంబుఁ బొచ్చి యందు జ్యోతిర్మయం
బైన ప్రభాస్థలంబున మరుద్వసుగణంబులును వాలఖిల్య
భృగుసనకాదితపోధనులును దిక్పాలకులును సురాసురు
లును శుక్రబృహస్పతులును రంభాద్యప్సరోనివహంబును
సేవింప నిలింపగంగాదినదులును గులశైలంబులును
వేదశాస్త్రస్మృతీతిహాసపురాణనాటకాలంకారంబులును
జతుర్దశవిద్యలును ద్వాత్రింశదాగమంబులును మూర్త
మంతంబులై కొలువ సరస్వతీసమేతుండై సింహాస
నాసీనుండై మునీంద్రులకు బ్రహ్మజ్ఞానం బుపదేశించు
చునున్న యరవిందభవునిం గని నమస్కరించిన నాదరించి
భ్రూసంజ్ఞం గూర్చుండ నియమించి కుశలప్రశ్నంబుచేసి
యాగమనప్రయోజనం బెఱింగింపు మనిన నమ్మార్కం
డేయు డిట్లనియె. 156

తే. అంబురుహజన్మ ! సప్తకల్పాంత మగుచు
నాకు నాయుష్య మమరె నిరాకులగతి
సంతరంగమునం దసహ్యాత జనించె
నదియుఁ గడుఁ డడ వగుకాల మగుటఁజేసి. 157

వ. ఇది మదాగమనకార్యం బనిన సతనియాశయం బరసి
పితామహుం డిట్లనియె. 158

క. కీకటదేశమునకు న
వ్యాకులగతి నరిగి తీర్థయాత్రినెపముచే
నాకడ విప్రులఁ గనిర
మ్మా కోరిక సఫల మగు మునీంద్రివిరా ! 159

తే. రహిఁ గళింగాంగవంగసౌరాష్ట్రిమగధ
దేశముల కగ్రిజన్ముఁడు తీర్థయాత్రి
వెలిగ నరుగంగఁ జన దట్లు వెడలెనేని
మగుడ సంస్కారమున కర్హుఁ డగు నిజంబు. 160

తే. సైంపున యుగంధరంబునఁ బెరుఁగు దాగ్రివి
యచ్యుతస్థలి నొక్కనాఁ డధివసించి
భూత లయమున నట్ల యంబువులఁ గ్రుంకి
మగుడ సంస్కారమున కర్హుఁ డగు ద్విజుండు. 161

క. అని పనుప నజునియనుమతిఁ
జని కీకటవసతిఁ జొచ్చి సంయమి యచటన్

గనుఁగొనియెఁ దురాచారం
బున మ్లేచ్ఛప్రాయులైన భూసురవితతిఁ. 162

మత్త. దానధర్మవివర్జితుల్ పరదారజారులు గూర్మిరులున్
స్నానహోమజపాదిహీనులు చండవికర్మణకర్ములౌ
మానమత్సరశాలు లప్రతిమానశౌర్యధురంధరుల్
భూని యందు వసించి మించిన భూసురాధము లందఱున్. 163

పంచ. విరుద్ధవేషభాషణుల్ సువిపర్చితాన్యవర్జితుల్
పరార్థవంచకుల్ పృథ్వీందబర్బరోపజీవకుల్
దురంతనిర్దయుల్ తృషావిదూరు లార్యబాధకుల్
నిరంతరాపషితుర్లందు నిల్చుధారుణీసుతుల్. 164

ఉ. కొందఱు పుణ్యవిక్రియలు
గొంద అనారతభారవాహకుల్
గొందఱు పుచ్చకచ్చులును
గొంద అధర్మ్యులు గొంద అర్థులున్
గొందఱు నీచసేవకులు
కొందఱు శుద్ధివిహీనకాయు లా
యందఱు వారలం గనఁగ
నంట సనర్హ్యు శిష్టకోటికిన్. 165

వ. ఇవ్విధంబున. 166

ము. త్రుణమైనఁ నియమస్థితిం బరగఁ కీ
ర్ణాచ్ఛవృత్తి మతిల్లు వి

ఋణులం గాంచి తదీయదుశ్చరితముల్
గీర్తించుటల్ మాని యం
దణుమాత్రంబు గుణంబు గన్గొనిన ను
ద్యత్ప్రీతిఁ గొండంతగా
గణుతించుం బ్రణుతించుఁ జిత్తమున మా
ర్కండేయుఁ డెంతేనియున్. 167

అ. ఇత్తెఱంగుద్విజుల నీక్షించి వెండియు
నమ్మహాత్ముఁ డరిగి యవలఁ గొంద
అవనిసురులఁ గాంచె హాలికవృత్తుల
దుష్టతముల వేత్రతోత్కికతుల. 168

ఉ. అమవస నొక్కభూసురకు
లాధముఁ డొక్కఁ డేఁ దున్న న
క్కమలహితాభుఁ డత్తెఱఁగు
గన్గొని చిహ్నముఁ జూచి వానిభా
మ్యమరునిఁ గాఁ దలంచి యక
టా పితృవాసరయోగ్యకర్మముల్
గ్రమముఁ మాని వీఁడు హాల
కర్మము నెల్లఁగఁ బొంచ్చేఁ బ్రచ్చఱనేఁ. 169

వ. ఇటమీఁద నెత్తెఱంగువృత్తాం బ్రవర్తిల్లం గలండో
నిరీక్షించెదంగాక యని తలంచి యటమున్నె యమసోన్నఁ
వాది నిత్యకృత్యంబుల నాచరించినవాఁడు గావున

గేదారసేతుస్థలంబునఁ గూర్చుండి యుండె నయ్యవస
రంబున. 170

తే. ఓరగోఁచియు వలకేల నొక్కకోల
యెడమహస్తంబుసందిట నిడిన జన్ని
దంబు వీడినసిగ పదతూణీములును
దనకు నందముగా ద్విజాధముఁడు దనరి. 171

క. బల మతినబలీవర్దం
బులఁ గాఁడిం గట్టి హలము పూంచియు వానిం
బలుమఱు దుర్భాషణములు
వలుకుచుఁ బ్రహరించుచుం గృపావిరహితుఁడై. 172

తే. లాంగలం బీడ్వలేక కలంగఁబడిన
యుక్షములఁ దిట్టి కొట్టి నిట్టూర్పు లెసఁగ
నాఁకట నలంగి దప్పిచే నలసి సొలసి
వేసరఁగ నంత నపరాహ్ణవేళ యగుడు. 173

సీ. మలినాంగమునకు నెచ్చెలివోలెఁగడుమాసి
పరుసనై తగు జీర్ణపటము గట్టి
యిలుపిచ్చుకలగూళ్ళ నెక్కసక్కియమాడు
కురులు చెంపల వ్రేలుకొప్పు చుఱిమి
మరకతచ్ఛవిఁ బ్రాఁచి మలయు దంతముల మే
లంబుగాఁ జేలాంచలంబు గఱచి

వదరులగతిఁ గూలి వాలినపాలిండ్లఁ
నడుముగాఁ బయ్యెద నాఁటుకొల్పి

తే. యవని నిది విప్రకామిని యగునొ కాదొ
యనిన విచికిత్స మాపఱు కావహిల్లఁ
బక్వశాకాన్న పరిపూర్ణపాత్రిహస్త
యగుచు నరుదెంచె నచటికి నతనిగృహిణి. 174

శా. దారం గాంచి యతండు లాంగలము దా
దాదవ్వుల న్విప్పి కే
దారాంతంబునఁ గూరుచుండి చరణ
క్షాళనంబు లంఘ్రిద్వయిఁ
జాఱంజేయుక కాంస్యపాత్రిమున న
చ్చంబైనయన్నంబు చె
ల్వారం జూచి కరంబునం గబళ మ
ర్థాసక్తిచే నంటుచున్. 175

తే. కాంతఁ బలెఁ్క నతం డనుకంప వెలయ
నంబ భుజియించినదొ లేదొ యంబుజాక్షి
తథ్యముగ దెల్పు మీవు మిథ్యాప్రగల్భ
వేని తెగఁజూతు ననవుడు నింతి యపుడు. 176

ఉ. జాలము గాదు వల్లభ ని
జాలకుఁ జెప్పెదఁ జిత్తగింపుమా

హాలికవృత్తి నానల మ
హానిలబాధలఁ జిక్కనీకు తు
చ్ఛోళ యతిక్రమించె నని
వేగమె వచ్చితి నింకఁ బోయి నే
హాళిగ నామోఁ జీఱి సర
సాన్నముఁ బెట్టెద నారగింపుమా. 177

మ. అనిన రోషకషాయితాక్షుఁ డయి య
య్యన్నంబు మోఁజల్లి పె
ల్చిన రామస్మరణంబు చేసి మునికో
లఁ ఓలఁగాఁ బొచ్చెఁ ద
త్తనువెల్లన్ రుధిరంబు గ్రిమ్మ నతఁ డం
తం గాంత నోజంత ! నా
జనయిత్రిఁ భుజియింపఁ బెట్టక భుజిం
చంగాదు నా కిమ్ములఁ. 178

తే. మున్నె కన్నులఁ గానము మూఁడుఘాళ్ల
ముసలి యింతను ఱుత్త నెంత కసరె నొక్కొ
తల్లి హర ! హర ! యెంతపాతకము గటిరె
ననుచుఁ గన్నీరు వించి యయ్యతివఁ జూచి. 179

తే. వేగ నీ వేఁగి యన్నంబు వెట్టి రమ్ము
పొమ్మనుము నది యేఁగి సంపూర్ణభ క్తి

నత్త నాహారకలనచే నలరఁజేసి
మరలి విభునకుఁ దెల్పె సమగ్రగరిమ. 180
తే. తల్లి భుజియించె ననుటకు నుల్లసిల్లి
యంత నాతఁడు పక్వాన్న మారగించె
నిత్తెఱంగులు కని విని యిచ్చ మెచ్చి
యామృకుండుతనూజు డత్యాదరమున. 181
క. ఇది యుత్తమధర్మం బీ
సదయునకు నమస్కరింపఁ జను నా కనుచుఁ
మదిఁ దలఁచి లేచి యతనికిఁ
బ్రదక్షిణము సల్పి భక్తిఁ బ్రణుతి యొనర్చెన్. 182
వ. అట్ల కాదె. 183
క. ఆచారహీనుఁడై తగు
నీచాత్మునియందు గుణము నిల్పు న్సుజనుం
డాచరితవ్రతుఁ డైన స
దాచారికి ఖలుఁడు దోష మాపాదించున్. 184
క. కీకటదేశవిహారం
బీకరణిం జేసి యమ్మునీంద్రుఁడు తద్వా
ర్తాకథనార్థము గ్రిమ్మఱ
నాకమలజసభకు నరిగె నతిహర్షమునన్. 185
చ. అజుఁడును నమ్మునీంద్రు నన
లాధికతేజునిఁ గాంచి పల్కె నో

ద్విజవర ! కీకటాఖ్య మగు
దేశముఁ జూచితె యందు నున్నయా
ద్విజులతపంబు శీలమును
ధీచతురత్వము నెవ్విధం బగున్
నిజముగఁ దెల్పుమా యన ము
నిపవరుండు విరించి కిట్లనున్. 186

ఉ. అందఱు నిత్యసత్యరతు
లందఱు సద్గుణశీలశౌలు ల
య్యందఱు సద్విచారణు
లందఱు వేదవిధిజ్ఞు లైనవా
రందు వసించువిప్రులు మ
హర్షిసమానులు వారిఁ జూచి నే
నంద మెలర్ప మ్రొక్కి కొని
యాడితి నిర్మలకర్మధర్ములన్. 187

ఆ. అనఘు లయిన యమ్మహాత్ములఁ గనుగొంచు
నందుఁ గొన్నిదినము లధివసించి
పచ్చినాఁడఁ జేయవలసినపని యింక
నెద్ది తెలియఁ బల్కు మిద్ధచరిత. 188

వ. అనిన నతం డిట్లనియె. 189

క. నిందార్హు లయినవిప్రుల
నిందించెద వనుచు నెఱిఁగి నిన్నుఁ బనిచినన్

నిందింపక భాగడితి వీ
వందుకతన ద్విగుణ మయ్యె నాయువు నీకున్. 190

వ. అనిన మార్కండేయుం డద్దేశంబునకుఁ గీకటత్వం బెట్లు సిద్ధించె నందు ద్విజన్మలకు నివాసంబు సేయరాకుండ దూష్యం బేల యయ్యె నెఱింగింపు మనిన నచ్చతురా ననుం డిట్లనియె. 191

తే. అలవసిష్ఠుని కినుమన్మఁ డనఁగ శక్తి
మనుమఁ డనఁగఁ బరాశరతనయుఁ డనఁగ
శుకునితండ్రి యనంగఁ బ్రస్తుతికి నెక్కి
తనరు వ్యాసుండు శ్రీశావతార మగుచు. 192

క. ఆవేదవ్యాసులలో
పావేశత నింద్య మయ్యె నద్దేశము నీ
కావిధ మెఱిఁగించెద న
స్నానమతి మున్ను కాశీ బ్రతివసియించుఁ. 193

వ. అక్కాశీప్రభావం బెట్టి దనిన. 194

క. అవిముక్తమహాక్షేత్రము
శివునకుఁ బరమాస్పదంబు చిరతరమహిమన్
దివిషన్మోహనకర మది
యవివాదము ముక్తి లగుదు రందఱు నచటన్. 195

సీ. శుండాలమైనను శ్వపచకిటం బైన
శశక మైనను సీచమశక మైన

భూమీసురుండైనఁ బుల్కసాధమ్ముఁ డైనఁ
బృథివీశ్వరుం డైన భృత్యుఁ డైన
సపర్శిసిద్ధుం డైన నుపర్శిసిద్ధుం డైన
యతియైన నిష్కర్తృకాత్ముఁ డైన
షండూకపతి యైన మత్స్యసంతతి యైన
బుక్కుంబు లయినను బట్టులైనఁ

తే. గాశిలోఁ బెద్దనిద్దురఁ గన్నమొగిచి
శివునిసాహాయ్యము వహించి చెప్పకొందు
రందఱుఁ బరస్పరంబు నిజాదిజన్మ
వర్తనంబులు మున్నిట్టి వార మనుచు. 196

తే. అద్భుతముగాఁ దె కాశి నున్నట్టిజనులు
వంతఁ జెందరు మృతికి నావంతయైన
మది ముదంబున నతిథికి నెదురుచూచు
కరణి మృత్యువురాకకుఁ గాచియుండు. 197

చ. అగవిశిఖాసదివ్యవపు
ర్ధనివాసిన్ని గారి కాశిలో
నగణితసత్కృప న్నిజకు
చాంచలలోలపటాంచలంబుచే
మృగమదగంధబంధురస
న్నీరహతిక్ మృతిష్ణుర్మ మార్చు విం

తగఁ బ్రణవోపదేశసము
దంచితవేళల జంతుకోటికిన్. 198

క. వారణసిమహిమయో శా
గీరథిమహిమంబొ కాని గెడసి నర్థం డం
దారూఢి మరల యోషి
త్పూరుషమయమైనరూపమున నుదయించున్. 199

ఉ. ఆమరగంగ కిమ్మగ హృ
దంబుజకర్ణిక నాఁ బొసంగి గా
రీముఖతీర్థతామరస
రేఖక్షుఁ గర్ణిక నాఁ బొనంగి తా
నీమహి మోక్షలక్ష్మి చెవి
కింపగు కర్ణిక నాఁ బొసంగు నా
శ్రీమణికర్ణిక మునుఁగఁ
జేరు నిరంతరసౌఖ్యసంపదల్. 200

తే. ఊర్ధ్వగతి నిచ్చుఁ గ్రిందుగా నోపి మునుఁగ
నట్లలు పూసిన నైర్మల్య మాపహించు
నంబునుల సంసరణభూరుహాంబు ద్రొలఁచు
నట్టిమణికర్ణికకు నతు లాచరింతు. 201

క. కాశీక్షేత్రమ్ము పంచ
క్రోశం బగు నందు దివిజకోట్లులు నిధనం

భాశింప నితరమానవు
లాశాపరవశత నొందు టది యద్భుతమే. 202

ఉత్సా. వారణాసియందు మేను వైవవలయు వైవఁ ద
త్కారణమున మగుడ మేను గాంచ రట్లు గాంచినం
దారు నొసలఁ గన్ను విషము దాల్చుగళము మూఁపిపై
వారిజారికళయుఁ గల్గి వఱలియుందు రందఱుఁ. 203

క. వారాణసీనివాసుల
భేరం బద్భుతము గాఁదె పృథుమహిమ నొకం
డారయఁ బంచత్వము గని
మీఱుచు నెనిమిది తెఱంగు మిగులుం దిరమై. 204

చ. దళముగ రామనామసుధఁ
ద్రావుచుఁ ద్రావుచుఁ దారకాఖ్యచేఁ
జెలఁగినబ్రహ్మముఁ దలఁపుఁ
జేర్చుచుఁ జేర్చుచు జంతుకోటికిం
బ్రళయమువేళఁ గర్ణములఁ
బల్కుచుఁ బల్కుచుఁ గాశిలోపలన్
వలనుగ నొక్కతాపసుఁ డ
వారణఁ ద్రిమ్మరు వీథివీథులన్. 205

ఉత్సా. భైరవుఁడు త్రిశూలధారఁ బట్టి కుట్టి గడియలో
నూఱుకోట్లకల్పములకు నోరఁ గొఱకరానిదు

ర్వారకర్మముల్ హరించివైవ నంత శివుఁడు చె
ల్వారుమంత్రి మొసఁగు ముక్తి లగుదు రందు జంతుప్రల్.

క. వివిధాజాండపరిక్రమ
జవమతి పరిశయమునఁ గూలుసమయమునం ద
య్యవిముక్తమహాక్షేత్రము
శివుఁడు త్రిశూలాగ్రిధారఁ జేరించి మనుచున్. 207

క. కదిసి మణికర్ణికాంత
స్పదమలసలిలముల మునుఁగఁ జను సురగణముల్
పదునాల్గులోకములుఁ గా
మదమగు తీర్థావళియును మధ్యాహ్నమునన్. 208

ఉ. తత్తఱ మింతలేక పరిమ
దంబున డంబగువారణాసిలో
నుత్తరవాహినిన్ మునుఁగ
నుద్యతుఁడై తగువానిమేనిలో
సత్తినపాపసంఘము ర
యంబున రూపఱి నిర్గమించి య
య్యుత్తలపాటుచే నెగయు
నొయ్య నిరాశ్రయవృత్తిఁ గూయుచున్.

తే. పాపకర్ములకున్ దురావాప మైన
యమ్మహాక్షేత్రమునకు సాయాహ్న వేళ

హరుని విశ్వేశు వీక్షింప నరుగుదెంతు
రమరగంధర్వసాధ్యసయక్షవరులు. 210

వ. మఱియును. 211

క. నరులుం గిన్నరులుం గిం
పురుషులు ఋషులుఁ సమస్తభోగులు యోగుల్
దరులుం దిగ్వరులుఁ ఖర
కరహిమకరసారతారకానికరములుఁ. 212

మ. పితృసంఘంబును సిద్ధసాధ్య లమరీ
బృందంబు తీర్థాదిదే
వతలు ద్దివ్యమునీంద్రులుఁ యతివరుల్
వైకుంఠసంవాసులుం
బ్రతిభన్ వత్తురు వేయు నేల నిఖిల
బ్రహ్మాండభాండోదర
స్థితదేవౌఘము కాశికానగరికిన్
జేరుఁ దినాంతంబునఁ. 213

వ. ఇట్లు పరమేశ్వరనివాసంబు చేరనరిగి యందు సావిదిల్లు
లగు నందీశ్వరభృంగీశ్వరాదులు వేత్రిపరిహారంబుల
నలంకరింపం ద్వారదేశంబున నివారితులై యమ్మంది
రాంగణంబున నిలిచి యవసరంబు ప్రతీక్షించుచు. 214

మహాస్ర. కటకంపుం జూడ నేనుం గమలనయనుఁడుఁ
గొంకుతో నేగ మాయి

ద్దఱ వెంటం బొ॰ఱిమై కొందఱు చొర నితరుల్
తండుభృంగీశు ల ల్లే
మఱి యుండం జొచ్చి యొక్కు-మ్మడిఁ జన జనన
మ్మర్దభీతిఁ మఱిం గొం
దఱు దూరం బేఁగి గంగాధర ! హర ! యనుచుం
దారు నాట్యంబు సల్పన్. 215

శా. కొందఱు వీరశాంభవులఁ
గోయనిఁ కంచుకు లేఁగి తోడితేఁ
గొందఱు వారివెంబడి న
కుంఠితమైతి॰ిఁ బూసంగి పోవఁగాఁ
గొందఱు ద్వారపాలు రను
కూలతచేఁ జననీయ నేఁగి యి
ట్లందఱుఁ గాంతు రయ్యభవు
నవ్యయు నిర్మలు నిర్వికారునిన్. 216

వ. వెండియు. 217

సరసిజమణిగణనికరనవాక్షరవృత్తగర్భితకందద్వయము.

క. చారూదారుఁ ధీరవి
చారుఁ సరసిజభవముఖసకలసురనుతుఁ
గౌరీకాంతుం బొరద
గొరుం గరిదనుజదమను ఘనవృషగమనున్ 218

గారుణ్యాత్ము వీరవి
కారుఁ ఖరకిరణతుహినకరశిఖినయనున్
హారిన్ ఫ్వేళాహారిఁ బు
రారిఁ హరు సుమశరమదహరు హరిణకరున్. 219

తే. హారకుండలమకుటకేయూరకంక
ణాంగుళీయకమేఖలాద్యఖిలభూష
ణాభిశోభితుఁడై దుకూలాంబరంబు
దాల్చి మోహనమూర్తియై తనరువాని. 220

వ. కాంచి తదీయవామభాగంబున. 221

మ. ఘననీలాలకఁ బూర్ణచంద్రవదనం
గిగ్గాంతవిశాంతలో
చన మాద్యత్కలసాంసయాన బిసహా
స్తం జకోరావాకస్తనిం
దనుమధ్యం గిసలారుణద్యుతిపద
ద్వంద్వం బ్రివాళోష్ఠిఁ గాం
చనవిద్యుల్లలితాంగి లోకజననిన్
శర్వాణి వీక్షించుచున్. 222

తే. అట్టియాదిమదంపతు లగునుమామ
హేశ్వరులఁ గాంచి యానంద మెనకమెనఁగ
జయజయేతిపరివాదులై సకలసురలు
నతులు నుతు లొనరింపుచు రతులభక్తి. 223

చ. హరుఁడు పరిదోషవేళఁ జెలు
వారఁగఁ దాండవమాచరించు నో
సురగణములో తదీయనవ
సుందరవేషము గాంచి మోహసం
భరితమనస్కులై యచటఁ
బాయఁగఁజాలక కొల్చియుండు ర
వ్వీరుస నిజాధికారముల
వాంఛలు మాని యనూనహర్షత. 224

క. సరసిజనయనుఁడు నేనుం
బురహరు శృంగారవేషముం గని మోహా
తురతం బొక్కఁగ నిక నా
హరిహయముఖసురలు భ్రాంతు లగు టబ్బురమే. 225

సీ. ఇట్లు మోహితులైన యిందాదిదులమనంబు
గాంచి యిట్లైన లోకములు డిందు
నని చిత్రికాయాజినాంబరావృతము భ
స్మాంగరాగంబు ఖట్వాంగహస్త
మహిపభూషితము జటాకలితంబును
నగువిరుద్ధపువేష మలవరించు
హరుఁ గాంచి సురలు లాస్యావసరంబున
నేరూపము వహించి తీవ్ర మరల

తే. నట్టిరూపము చూపుమో యభవ యనుడు
నిత్యమును నిర్వికల్పంబు నిష్కలంక
మద్వయంబు చిదానంద మగు మదీయ
మైనరూపంబు వీక్షింప నగునె మీకు. 226

ఆ. అట్టిశుద్ధవిగ్రహము గౌరి వీక్షింప
నర్ధమయ్యె నంతరవిశమున
నెలయు మీకుఁ గాంచ నెట్లగు నిప్పుడు
గనినయదియె చాలుఁ గలుష మణఁప. 227

క. తరియించినారు మీ రిఁక
నరుగుఁడు మీలోకములకు ననుఁ నప్పరమే
శ్వరునానతి దలమోచుక
యరుగుదురు నిజాలయముల కమరులు మునులున్. 228

క. కావునఁ బ్రీదోషములఁ గా
శీవిభు విశ్వేశుఁ గాంచి శివతాదాత్మ్యం
బావలనఁ జెందుదురు నరు
లావిధి బహుసుకృతకరుల కయినం గలదే. 229

ఆ. సారహీనమయిన సంసారమున సార
మమరు నెపుడు నాలుగంశములను
గంగ నాడుటయును గాశి కేగుట యందు
నిలుచుటయును హరునిఁ గొలుచుటయును. 230

క. పంచమహాపాతకముల
వంచించుం గాశిఁ జేరువాఁ డచ్చోటం
బంచత్వము ప్రాపించిన
పంచజనోత్తమునితపముఫల మల్పంబే. 231

తే. శివునియానతి లేక భైరవుఁడు చొరఁగ
నియ్యఁ డక్కాశిలోనికిఁ నిందుగినయిన
ననినచోఁ గర్మసంభరితాంగు లయిన
నరులకుఁ దదాజ్ఞ లే కెట్లు చొరగఁదరము. 232

ఉ. ఇష్టము పూర్తముఁ ర్జితము
లిద్ధతపంబును దీర్థయాత్రి లు
త్కృష్టపరోపకారములు
నిమ్మగఁ జేసినవాఁ డగు న్నిజా
దృష్టతఁ గాశి కేఁగి నిట
లేక్షణు నీశ్వరు విశ్వనాథు భ
క్తేష్టదుఁ జంద్రశేఖరు మ
హేశ్వరుఁ జూచినవాఁడు పోడిమిఁ. 233

తే. నీలకంఠు విరూపాక్షు శూలహస్తు
భుక్తిముక్తిఫలప్రదు భువనవంద్యుఁ
గాశికాధీశు విశ్వేశుఁ గాంచు నాతఁ
డెవ్వఁ డయినను ముక్తుఁ డౌ నిది నిజంబు. 234

క. భక్తిం గాశికిఁ జన ను
ద్యుక్తుం డగుఖానిపితృసముత్కర మత్యా
సక్తిం బాడుచు నాడుచు
నక్తం దివమును ముదంబునం బొదలు మదిన్. 235

సీ. అప్రయాసంబున నపవర్గ మాశించు
నరుఁడు కాశి వసింప నరుగవలయు
సంసారభారదుస్సంగతిఁ జనలేక
జవమఱినట్టియశక్తుఁ డైన
నిత్యంబు తద్ధ్యాననియతిచే వారణా
సీనివాసఫలంబుఁ జెందుఁ బిదపఁ
గాశి కాశి యటంచుఁ గాశి నెప్పుడు జపి
యించుసతండు భజించు ముక్తి

తే. కాశి కరుగుదు నచ్చటఁ గదిసియుందు
ననుచు నశ్రాంతమును బల్కునట్టివాఁడు
చెలఁగి కాశిని వసియించుఫలముఁ గాంచు
నింట వసియించియేనియు నిద్ధచరిత. 236

వ. అని చెప్పిన మార్కండేయుం డిట్లనియె. 237

శా. ఆలాస్యావసరంబునన్ భవునిభ
వ్యాకార మింద్రాదిది
క్పాలశ్రేణికి మోహసంజనకమై
పాటిల్లె నా వింటిఁ గ

ర్ణాలంకారము గాఁగ నింక గిరిక
న్యాయోపసౌందర్యల
క్ష్మీలీల ల్వీన వేడుకయ్యె నవి నె
మ్మిం దెల్పవే వాక్పతీ ! 238

వ. అనినం బరమేష్ఠి యతని కిట్లనియె. 239

శా. ధీరుండై విషయాతిదూరుఁ డయి దీ
ప్తిప్రాభవుండై చిదా
కారుండై తగుమార్గవే రిమదిఁ జొ
క్కంజేయు నగ్గౌరి యా
కారశ్రీవిభవాభిరామత* లశ
క్యం బెన్న నిస్తుల్యమై
మీఱుం దద్గరిమంబు లోకములఁ బే
ర్మిన్ సంయమిగ్రామణీ. 240

చ. నలుమొగముల్ పటూక్తులు ఘ
నంబుగఁ గల్గినవాఁడ నిట్టినా
కలవియె శైలజాతరుచి
రాకృతి నెంచఁగ నర్థవాదతం
బలుక మృషార్థసంగతిగఁ
బల్కఁ దదీయసురూపలక్ష్మిలోఁ
దిలపరిమాణమైన గణు
తించి నుతింపఁగ నోప రెవ్వరున్. 241

* రామము—ఆశా. ఫ.

ఉ. ఆనగకన్యకాపరిణ
యంబున నేను పురోహితత్వముం
బూనితి నిర్జితేంద్రియత
బుద్ధిబలంబున వృద్ధ నౌట నీ
శానవివాహయాజకత
నల్పఁగ నాసముఁడైన యొక్కఁ ప్ర
జ్ఞానిధి లేమిఁ జేసియు భృ
శం బగువేడుక చెంగలింపఁగన్. 242

సీ. శకాదిసుర లుపచారము ల్గావింప
మునులు దత్తత్కర్మములఁ జెలంగ
వందిమాగధులు గైవారంబు సేయంగ
సనకాదిమానులు జయజయ యన
తుంబురునారదాదులు గాన మొనరింప
నప్సరోవితతినాట్యంబు నల్ప
మాజీ రక్కసులు సంభారముల్ మోవంగ
జీవాదివిభ్రు లాశీర్వదింపఁ

అ. జెలఁగి విశ్వకర్మ శిల్పికర్మము సేయఁ
బ్రీమథగణము లన్నిపనులు నరయఁ
జిత్రమహిమ నమరె శివుపాణిపీడనం
బధికవైభవాఢ్య మిగుచుఁ దొల్లి. 243

తే. చెయ్యి లొనరించు నెన్నఁడు శివునియాజ్ఞ
ననిన-చో సురవరులు విద్యాధరులును
యక్షకిన్నరగంధర్వరాక్షసులును
సిద్ధసాధ్యులుఁ జేయుట చెప్ప నేల. 244

తే. పొగిడిమీఱు రత్నాకరరత్నసాను
రత్నగర్భాధరంబులు రత్నములును
గాంచనము దెచ్చి రాసులు గాఁగ నింప
దశదిశల భాగభగ్యంబు దారుకొనియె. 245

తే. పుడుకుఁదొడుకును గల్పకంబును బ్రీశస్త
వస్తువులు గొల కెక్కఁ-డై వఱల నించె
లలితమౌక్తికతోరణాలంకృతంబు
లై నమణిగణమయకాయమానములును. 246

క. మణికుడ్యంబులు ముక్తా
మణిరచితతిరస్కరిణులు మణివేదికలున్
మణిదీపంబులుఁ గలగృహ
మణు లచ్చటఁ జూపఱున్ భ్రమం గొల్పుఁ దగన్. 247

సీ. ఘనసారకాశ్మీరకస్తూరికాగరు
లేపనంఁ జూచిన నిచ్చువారు
జాంబూనదాంబరతాంబూలజాలంబు
లెచ్చటఁ జూచిన నిచ్చువారు

సుమహితమాణిక్యసుమదామసందోహ
మేజాడఁ జూచిన నిచ్చువారు
భక్ష్యభోజ్యాదిసంభరితదరవ్యోహార
మేదారిఁ జూచిన నిచ్చువారు

తే. నైరి వినయంబు భక్తియు నతిశయిల్లఁ
జందర్పిపదనలుఁ బూరుషచంద్రములును
దద్వివాహమహామహోత్సవదిదృక్ష
నరుగుదెంచినవారల కందఱకును. 248

మ. ఘృతదధ్యాసవసూపగౌడజలగో
క్షీరప్రవాహంబులుం
దతశాల్యోదనశాకజాలగిరులుం
దద్దైన్యభవాలోకనా
గతనారీనరతాద్భుతావహములై
కానంగ నయ్యెన్ వ్యథే
ప్సితలీలన్ భుజియించినం దఱుఁగ క
చ్ఛిదర్పిపరిభావంబునన్. 249

చ. అణుపరిమాణమధ్య లుప
యామవితర్దికచుట్టు నుల్లస
న్మణిమయపూర్ణకుంభములు
మంజులలాజసుమాక్షతాచ్ఛద

ర్పణగణరత్నదీపములు
పాలికలుఁ నెలకొల్పి రంతఁ గం
కణరవ ముప్పతిల్లఁ గనుఁ
గల్వలకాంతులు చొకళింపఁగఁ. 250

చ. గురుతరకేశపాశకుచ
కుంభనితంబభరంబునంబలెఁ
గగ మరుఁడైన మందగమ
నంబులు చూపఱు కీంపు నింప నం
బురుహదళాయతేక్షణలు
పొందుగ ధౌతదుకూలజాలకా
స్తరితసువర్ణపీఠములు
దార్చిరి పైండ్లియరంగుమీఁదటఁ. 251

క. వాణియు నిందాణియు హరి
రాణియు మేనక వసిష్ఠురాణియునుం గీ
ర్వాణుల పికవాణులు శ
ర్వాణిం గై సేసి రమృతవాణిశ్రేణిఁ. 252

క. సురతరులు విరులు గురియఁగ
సురదుందుభినినదగరిమ శోభిలఁగ వధూ
వరు లిరువురుఁ దెరమఱువుల
నురుతరశుభవేడిమీఁద నుండిరి వేడ్కన్. 253

మ. వెస ననోన్యముఖావలోకముల ను
ల్లాసంబులూరుచుం జిత్తసా
రసముల్ వేడుక లెచ్చరింప సుముహూ
ర్తం బెంతయుం జెంతగాఁ
బసమీఱం దెరదీయ నొండొరులు చె
ప్పం జిట్టలౌ కోరికల్
గొసరం జూచుచు దంపతు ల్బెరసి ర
క్కొండంతసంతోషముల్. 254

క. మంగళకర మిది యనుచున్
మంగళసూత్రంబు సర్వమంగళమెడ సా
రంగాంకధరుఁడు గట్టెఁ గు
రంగాక్షులు మంగళంబు రంగుగఁ బాడన్. 255

ఉ. అనగకన్య ధన్య తన
యంజలి రంజిలు కొత్తముత్తెముల్
మానుగఁ గెంపులంచు ననుఁ
మానమునం దలఁబోలు నించి యా
శానునిమేను చోఁకి తెలి
చాయఁ జెలంగిన వానిఁ గాంచి లో
నానఁగరానినాన నగి
యోడల పెండియు వించెఁ బొంకుచున్.

చ. స్మరహరపాణిముక్త నవ
శ్రీ కీకమా కీకజాల మింతిక్
శిరమున నేత్రికంఠకుచ
సీమల నారున జాటిజాటి య
గ్గురుఘనమీనకంబుగజ
కుంభభుజంగమలీలఁ జెందె ని
ట్లరుదె సువృత్తశాలి యధి
కాశ్రయతఁ ధర నుల్లసిల్లుటల్. 257

ఆ. ఆయహీనభూషణాఢ్య లగ్గోరాంగు
లాసితాబ్జనేతు లాశివాఖ్యు
లిత్తెఱంగువిధులఁ గృతకృత్యులై వల
గొనిరి పవనసఖునకును ముదమున. 258

వ. అంత. 259

చ. మణిమయనూపురాంచితము
మంజులయావరసార్ధ్రిము స్మరు
ద్గణవినుతంబు నై పరగు
గౌరీసుతౌరుణపాదకంజ మా
త్రిణయనుఁ డాత్మహస్తమునఁ
జేలఁగఁ బట్టిన విప్రలంభభ్రో
రణికిఁ గలంబువోలెఁ దగి
రంజిలె సాప్తపదక్రమాగతిఁ. 260

ఉ. అప్పుడు చూచినాఁడ జగ
దంబఘనం బగురూపవైభవం
బిప్పుడు తత్ప్రతీక మొక
టేనియు నెంచఁ దరంబుగాదు నా
యొప్పగునల్మగంబులకు
నూహకు నా మఱి యేరికైన నా
యొప్పలతప్పచక్కఁదన
మోపి వచింపఁ దలంప శక్యమే. 261

వ. అయినను. 262

మ. అనఘుం బైనతదీయవర్ణనము మ
ర్త్యశ్రేణికి ధ్వాత్రివా
గ్జనిసాఫల్య మొనర్చుఁ గావున యథా
శక్తిన్ రచింపందగున్
వినతానందనుఁ డైన నొక్కపరి ను
ద్యోగంబునఁ మింటఁ బో
వునె దా నట్ల కృమికృమిపతిభచే
నొప్పారు వర్ణింపఁగన్. 263

శా. ఆలోకేశ్వరి నాజగజ్జనని ని
త్యంబు నిశ్శుద్ధాత్ముఁడై
యాలోకం బొనరించు నెమ్మది నెవం
డాతండె కైవల్యల

శ్రీమంతుఁ డత్యంతపు
ణ్యాలీఢుం డఖలార్థవేది వ్రతచ
ర్యానిష్ఠుఁడు నోగియుఁ. 264

తే. పార్వతీపరమేశ్వరప్రౌఢితోడ
ననఘ బ్రహ్మంబు రూపద్వయంబు దాల్చె
సర్వమంగళయును బురశాసనుండు
జగములకుఁ దల్లిదండ్రులు సంయమీంద్ర. 265

ఆ. సిరియు హరియు శివయు శివుఁడు నీనల్వుర
యందు భేద మించుకైనఁ గలుగ
దాగిరీంద్రతనయ యానందరూపిణి
సకలలోకములకు జననిసుమ్ము. 266

క. ఆదేవిసుప్రసాదం
బాదరమున నిశ్చయింతు రజహరిహరశ
క్తిదు లీక మానవులు త
త్పాదాబ్జము గొల్చునట్టిపని యద్భుతమే. 267

తే. ఆచిదానందరూపిణి యగజ తనక
టాక్ష మెవ్వనిపై నుంచు నతఁడె బ్రహ్మ
యాతఁడె శివుండు విష్ణుండు నతఁడె కాఁడె
వాని కఖలార్థసిద్ధులు తోన గలుగు. 268

తే. అన్నపూర్ణ భవానియు నఖిలలోక
భర్త విశ్వేశ్వరుండును భిక్షుండు
బిందుమాధవదేవుండుఁ బ్రియముతోడ
మనుపుదురుగాత శుభ మిచ్చి మనల నెపుడు. 269

కాశికి నేఁగి యందు మణి
కర్ణిక మజ్జన మాచరించి వి
శ్వేశు నుమాసహాయుఁ బర
మేశ్వరు నిమ్మగఁ బూజచేసి మో
క్షాశతఁ బ్రస్తుతించిన మ
హాత్ముఁడు ముక్తిరమామనోహరుం
డై శివలోకవాసమున
నవ్యయసౌఖ్యముఁ గాంచు నిచ్చలున్. 270

అని తెల్పిన విని మృకండనందనుండు శివపూజాప్రభా
వంబు వినవలతు తచ్ఛ్రవణం బఖిలదురితహారం బవి
విందు నెఱింగింపవే యని యడిగిడిం బితామహుం
డిట్లనియె. 271

తే. అఖిలలోకైకనాయకుం డయినత్రిపుర
హరున కంజలి ఘటియించి యమ్మహేశు
పూజ యొనరించుమహిమ మింపుగ నచింతు
మానిపుంగవ వినుమవధానమునను. 272

సీ. అవిముక్తమున భూసురాభాసుఁ డొక్కరుం
డతిదుర్వినీతుఁ డై యధివసించు
సకలపాపములకు జన్మభూమి యనంగ
నాతఁడు పశుకర్ముఁ డై మెలఁగుచు
నొకవారినారితో నొసగూడి కవగూడి
వలచి తత్పాదసంవాహనాది
నీచకృత్యంబులు నిత్యంబు సల్పుచు
నుండు నిట్లుండి తా నొక్కనాఁడు

తే. దాని కలరులు దెచ్చునత్యంత మదిని
బూని యారామసీమకుఁ బోయి యొక్క-
చంపకాశోకహం బెక్కి సొంపుమీఱు
కుసుమవిసరంబు బిసబిసఁ గోయుచుండె. 273

వ. అప్పు డప్పడంతిం దలంపునంజేర్చి యిట్లని తలంచె. 274

క. ఇవి పాలిండ్లను జేర్పుదు
నివి సరములు గూర్చి కబరి నిరవుగ నిడుదుఁ
శ్రీవణావతంసములుగా
సవరించెద నివియు వికచసారసముఖికిఁ. 275

చ. అనుపమసారభాంచితము
లై కనకప్రభ నొప్పు నివ్విరుల్
గనుఁగొని కామినీమణి ని
ష్కామనిరర్గళహర్షసంపదం

దనరఁదె దాని నెమ్మది ము
దం బొదవించుట గల్గెనేని నా
జననము సార్థకం బగు ని
జంబు కృతార్థుఁడ నేన యిమ్మహిఁ. 276

తే. ఈసువర్ణపీసూనంబు లాసువర్ణ
గాత్రిసన్నిధి నిడి మొక్కి గారవించి
చరణయుగళము గడిగి పీసన్నఁ జేసి
కదిసి యంత నలంకృతఁగా నొనర్తు. 277

క. ఈచంపకసుమమాలిక
లాచంపకగంధికుచయుగాగ్రము సోఁకఁ
జై చి తదీయాధరసుధ
వాచవిగొని కోఁగిలింతు వదలనిపేమన్. 278

తే. చెలఁగి ము న్నివి దముఁ జెంతఁ జేరనీని
పగ మనంబున నిడి యళిపఙ్క్తి పిండు,
గూడి చిక్కించుకొనునట్టి కొమరు నొందుఁ
గలికిపేనలి నీచంపకములు దుఱుము. 279

వ. అని. 280

క. ఉనిదకు నన లోనఁగు మహో
త్పన మొన్నుచు ని ట్లతండు సారెకుఁ బల్కెన్
శివమాయామోహితులై
యవమతిఁ గామాంధు లెట్టు లని ఫల్క రిలఁ. 281

ఉ. అంత నతండు పుష్పనిచ
యాపచయాంతమునం గరాహతిన్
వృంతము వీడి జాఱి పృథి
విం బడుకార్నిన నాంచి యందు న
త్యంతనిరాశుఁడై యది శి
వార్పణ మస్తని పల్కి యోగి తా
నెంతయు వేడ్క నిచ్చో దర
లేక్షణకు న్సుమనఃపరంపరల్. 282

క. ఇవ్విధమున దుర్వర్త న
జవ్వనమునఁ దిరిగి యంత శతవృద్ధుండై
గొవ్వరి గతభోగుండై
యవ్విపుఁడు మరణకాంక్షి యై యుండంగన్. 283

ఆ. అపుడు క్షేత్రపాలుఁ డఖలధర్మాధర్మ
నయవిదుం డజాండనాయకుండు
వారణాసికా నివాసి పాతకిజన
భైరవుండు కాలభైరవుండు. 284

వ. వెండియు నతండు భావాతీతనిజప్రభావనిర్జితోద్యన్మా
ర్తాండతేజోమండలుండై నీలలాంఛనయుతంబును సాంద్ర
చంద్రికాకలితంబును నగు పూర్ణమాశశాంకబింబం
బుం బు నెనయుచు మకుటతటఘటించితానీలాలకజాల
పరివృతుండై మందహాసభానురంజిత సుందరవదనార

విందంబును సౌవర్ణకర్ణకుండలమండితనూత్నరత్నాపిచ్ఛ
స్నచ్ఛవిచ్ఛన్నంబై ముక్తికామిని యోజఁ గైసేయు
తతి దర్శించునాదర్శయుగళంబుగతి నొప్పారు విప్పారు
గండమండలంబులును నాత్మీయారుణారుణరుచిర రుచి
నిచయంబున నచ్ఛాచ్ఛామలకీఫలస్థూలతరముక్తాహారం
బులం దోరంబుగాఁ గంజరాగంబు లనుశంక యంకు
రింపఁజేయువక్షస్సలంబును శోణమాణిక్యాంగుళీయాం
గదకంకణాద్యలంకారవారంబులకు నిజావయవకాంతి
నామేడితదీధితి నెలకొల్పి సంధ్యారాగం బెప్పుడు
గుప్పించు నిరర్గళబాహార్గళంబులును ముగ్ధవలగ్నస్నిగ్ధ
కాంచీవలయసలయరణన్మణికింకిణీగణపరిభాశోభితం బై
పరిపలయితఫణిఫణారత్నశోభావిభవస్థగితంబైన మందర
ధరాధరనితంబస్థలంబు చెలువంబు ననుకరించు కటీరం
బును మంజులతరమంజీరరంజితం బయి భక్తజనశరణం
బైన చరణయుగళంబును విలసిల్ల జపాపరిసూనవర్ణం
డును దాండవానందసంపూర్ణుండును దిగంబరుండును
గపాలశూలధరుండును గరుణాకరుండును నై హరిహరు
లకుఁ దుల్యపీయుండై యుండి శివాత్మకుండై కాశీ
పురనివాసులయినసర్వప్రాణులం బాలించుచు నిగ్ర
హానుగ్రహదక్షుండై యచ్చట దుర్వృత్తిం బ్రివర్తించి
రేని యక్షగంధర్వసిద్ధసాధ్యదేవదానవమానవుల నైనఁ

బంచక్రోశబహిర్దేశంబునం బడవైచుచుఁ దేజర్లు
గావున నద్దురాచారుం డగు విపు్ర నందుండనీయక
యుచ్చాటనం బొనరించె వాఁడును మందదృష్టియై
యష్టి యవలంబించి యల్లనల్లన నడచుచు భిక్షాశనుం
డై సర్వామయసంపూర్ణం బైనకాయంబు నిర్వహింపఁ
జాలక పంచత్వంబునొందె ననిచెప్పి బ్రహ్మ యిట్లనియె.285

ఆ. కుపథవర్తులకును గుజనాప్తులకుఁ గృత
కల్మషులకుఁ గాశికాపురమున
నెట్లు గలుగు మరణ మిరవొంద నవ్విధి
పుణ్యవర్తనులకుఁ బొసఁగుఁగాక. 286

ప. ఆసమయంబున. 287

సీ. యమరాజకింకరు లసితాద్రిసన్నిభ
గాత్రులును రక్తనేత్రులును
భల్లముద్గరశూలపరశుపాశాంచిత
హస్తంబులును ఘోరమస్తములును
వజ్రదంష్ట్రారుచివ్యక్తకజ్జలమసీ
వర్ణంబులును దోర్ణికర్ణములును
బంచాస్యశార్దూలభల్లూకనిభవక్త్ర
తుండంబులును గర్గటండములును

తే. దనరఁ గరిహరిముఖ్యవాహనము లెక్కి
వానిఁ గొనిపోవ సచటికి వచ్చి రపుడు

పగ్గములఁ గట్టి కొట్టి యింపములఁ జీర
వలయు నని పల్కుచును గోర్కిధవంతు లగుచు. 288

క. లెక్కకు నెక్కుడు దురితము
లిక్కుజనుఁ డొనర్చె వీని నినజునిపురిలో
నుక్కటి వెతపటుపం దగు
నిక్కం బిరువదియునాల్గు నిరయములందున్. 289

క. అని పలుకుశమనదూతలఁ
గనుఁగొని భీతిల్లి యతఁడు కాశీపురిఁ జే
సినతనకలుషతఁ దలఁచెఁ
ఘనతరదైన్యమున శుష్కకంఠుం డగుచున్. 290

తే. స్థూల మయినను మఱి యతిసూక్ష్మ మయినఁ
దొలుతఁ దా నొనరించిన దుష్కృతంబు
గాంచుఁ బ్రత్యక్షసిద్ధముగా నరుండు
యాతనలఁ గుందువేళ నిజాత్మయందు. 291

ఉ. ఆతటి నీలకంఠు లలి
కాంచితనేత్రులు శుద్ధవిగ్రహుల్
భూతివిభూషణుల్ సుగుణ
పూర్ణులు ధర్మహితు ల్మహాబలుల్
ఖ్యాతచరిత్రు లార్య్య లమృ
తాప్లుతకాయులు శంభుకింకరుల్

చేతుల శూలము ల్మెఱయఁ
జేరఁగ వచ్చిరి వాని సయ్యెడ. 292

శా. వారిం గన్గొని భీతి వోవవిడిచె
న్వాఁ డంతటి న్వానికై
పోరం బొచ్చిరి కాలకింకరులతో
భూరిత్రిశూలంబులన్
ఘోరాసివ్రిజచక్రతోమరగదా
కుంతంబులఁ ద్రేసి య
గ్గారీశానుచరుల్ ధరిత్రిరజ మా
కాశంబునం బర్వఁగన్. 293

క. యమదూతలు ప్రమథులచే
సమితాయుధహతుల నొచ్చి యఖిలాంగములుం
దుమురై రక్తము గారఁగ
సమరమునకు నిముఖు లగుచుఁ జని చని మరలన్. 294

శా. వారిఁ శంకరకింకరావళిగ భా
వప్రౌఢి నూహించుచున్
వీరల్ శౌర్యసమగ్రి లార్యులు జగ
ద్విఖ్యాతచారిత్రి లీ
సారాచారులతోడఁ బోరఁదగునే
సామాన్యులే యంచు స

తాఁకారం బొప్పఁగ మొక్కి యిట్లనిరి భీ
తస్వాంతులై శాంతులై. 295

చ. ఇతనికిఁ ధర్మకర్మ మొక
యించుక యైనను లేదు పాపసం
హతి యైనరింపఁ జొచ్చె జని
యాదిగ దుష్టతరుండు మీదుసం
గతి వసియింప నర్హుఁడె స
కల్మషసన్నిధి నుండువాఁడు దు
ష్కృతుఁ డగు వీనిచెంత వసి
యింపఁగ మీకును గూడ దారయన్. 296

ఉ. క్రూరునిఁ గాంచ సంటఁ గెడఁ
గూడఁగఁ గూడునె యట్లు గాన మీ
రూరక వీని డించి చనుఁ
డున్నతసౌఖ్యము లాసచేసినన్
మీరలు సూక్ష్మదర్శను ల
మేయగుణాఢ్యులు శంభుదాసు లి
వ్వీటిఁడి సేయుపుణ్య మర
వీసము గల్గిన నానతీఁదగున్. 297

మ. అనినన్ వారలు పల్కి రీద్విజుఁడు పు
ణ్యాచారవంతుండు తా

ననఘుండై శివపూజ సల్పె నిమిషం
బైనన్ శివుం బూజచే
సినధన్యం డఘసంఘముల్ వొఱిగి యా
శ్రీకంఠసాయుజ్యముం
జన వొప్పం గనుఁ దత్ఫలంబు దెలుపన్
శక్యంబె యానల్వకున్. 298

తే. కోటిజన్మార్జితము లైన ఘోరపాత
కములఁ బోకార్ప నివి యొకొక్కటియె చాలు
నిమిష మైనను మఱి యర్ధనిమిష మైన
స్మరహరునిపూజనధ్యాననంస్తవములు. 299

ఆ. భక్తి నైన మిగులఁ బరిహాసమున నైన
మాయ నైనఁ జౌర్య మహిమ నైనఁ
బత్రపుష్పచుళుకపరిమితజలములు
శివున కొసఁగి ముక్తిఁ జెందు నరుఁడు. 300

క. శివపూజకు నభిముఖు మగు
నవసరమునఁ దొలఁగు విపద్విహత్యాయుతముల్
వివిధాగమ్యాగమసం
భవ మగు వృజినవ్రజంబు మానవతతికిన్. 301

క. ఈపుణ్యుఁడు కాశి న్వే
ళ్యాపరతంత్రుఁ డయి పూని చంపకతరుసూ

నాపభయం బొనరించుచు
నాపు విల్లఁ బడఁగ నది శివార్పణ మనియెఁ. 302

ఆ. కొమ్మనుఁడి దిగువకును జాఱునంతలో
సుమహితముగ నట్టిసుమముచేతఁ
దరుణచంద్రధరుఁడు హరుఁ డర్చితుం డయ్యె
నితనిదురిత మందుకతన డిండె. 303

మ. ప్రకటాంచత్సితభూతి ఫాలమున నో
ప్పం దాల్చి రుద్రాక్షమా
లిక గంఠంబునఁ బూను ధన్యతరు హో
ల్గిన్ శంభులింగంబుఁ బె
యక పూజించి నుతించుపుణ్యతముఁ ద
ద్ధ్యానైకపారీణు మా
రకలంకస్థితిఁ జేర కేఁగుడు మహో
శాజ్ఞావిధిపాల్కులై. 304

తే. భువిఁ బరబ్రహ్మ మొకటియు భూతి యొకటి
ఘోరసంసారతారణకారణములు
కదిసి యీరెంటిలోన నొక్కటి భజింప
వలయు నపవర్గకాంక్షచే వటులువారు. 305

మ. అతులైశ్వర్యసమగ్రరాజ్య మిడు మో
క్షావాప్తి గావించు దు

మృతభూతౌఘపిశాచరాక్షసగణ
ప్రేతాదులం దోలు మా
ర్జితసౌఖ్యప్రదమై యరిష్ట మణఁచుం
జేకూర్చుఁ దేజంబు సం
తతముం గావున భూతి దాల్పవలయున్
ద్రాఘిష్ఠనిష్ఠ న్నరుల్. 306

తే. ఊర్ధ్వరేఖ ఋగ్వేదమై యొప్పుమీఱు
మధ్యరేఖ యజుర్వేదమహిమ నమరుఁ
దతి నధోరేఖ సామవేద మయి తనరుఁ
గాన ధరియింపవలయు రేఖాత్రయంబు. 307

క. గురుపత్నిఁ గలసి విప్రుం
బొరిగొని సురఁ దార్చివి కనకము హరించియుఁ దా
నరుదుగ భసిత మలందుచుఁ
బొరి రుద్రాక్ష్యాయి దైనఁ బూతాత్మఁ డగున్. 308

క. రుద్రాక్షమాలి యగు ని
ర్మిద్రప్రతిభాతియోగ్యు నెఱిఁగి గమఁగొని యు
ద్రుద్రీమతి నెఱఁగి యతఁగుఁడు
భద్రం బగు మీకు శమనభటవరులారా! 309

క. రుద్రాక్షసహస్రముచే
ముద్రితుఁ డయి భూతిఁ దాల్చి మోదంబున శ్రీ

రుదుగి భజియించుసుగుణస
ముదుగిసకుం గేలుమొగిచి మొగిక్కుఁడు మ్రొరల్. 310

ఉత్సా. అనుచుఁ దెలిపి శమనభటుల ననిచి యమ్మహామహుల్
కనదనేకనూత్నరత్నకల్పితాభ్రయాన మా
యసఘు నెక్కఁజేసి లాసికాప్సరోవిలాసినుల్
మొనసి కొలువ శంభులోకమునకు నరిగి రింపుగన్. 311

సీ. అదియు ననేకసహస్రసహస్రగ
భస్తిపరిశస్తభాభాసురంబు
మాణిక్యమందిరమహనీయబహుయోజ
నానాహపరిణాహమానితంబు
ఫలభరవినమితపనసరంభాదుగిఖ
గూరపరిముఖవనశోభితంబు
చకరివాళాచలసన్నిభాభగింకష
పాగికటమణివజపరివృతంబు

తే. నగుచు శశధరమకుటనీలగళనిటల
నయనసితతనుముఖ్యచిహ్నములతోడ
శివునిసారూప్యముక్తితోఁ జెలఁగునట్టి
ప్రమథులకు నాటపట్టయి పరగుచుండు. 312

అచ్చతెనుఁగుసీ. జిగివెల్లి జెలయించు మగరాలతలుపులు
పాపమేపరిపచ్చపలకగడప

లింపులు నింపు బల్ గెంపులగోడలు
బంగారుమెఱుఁగుటరంగుగములు
డంబుమీఱిన పవడంపుఁగంబములును
వేలుపురాజాలదూలములును
గ్రొత్తముత్తెపుగుత్తు లత్తుదోరణములు
తలఁపుజామానికమ్ములగవనులు

తే. మిసిమికొమ్మించులను మించు వసిఁడియిసుము
కలువనెచ్చెలితాతిజాకట్టనములు
గలుగు నందలియిండ్ల సింగార మెన్నఁ
గలరె చిలువలదొర యైన నలువ యైన. 313

సీ. కందుకుందును లేని యిందుబింబంబులో
నెమ్మి నిక్కొమ్మలనెమ్మొగములు
వలలఁ జిక్కక పూతివలువనిమీనులో
గరిమ నీయన్నులకన్నుఁగవలు
మెత్తనై తేనియ లత్తినకెంపులో
తతి నీసుదతుల రదచ్ఛదములు
రెక్క లెత్తక యొకరేయును బాయని
జక్కవకవలో యీసతులచనులు

తే. మెఱుచి పఱవని యొఱపుల మెఱపులొక్కొ-
యీనెలంతలమేనులఁ బూనురంగు

లనఁగ నగకన్యకాస్వభూపానురూప
సుందరీబృంద మెలమి నింపొందు నంత. 314

ఉత్సా. కల్పతరువు లిరువు మీఱు గంధసారకుంకుమా
నల్పదివ్యనవ్యభూషణాంబరంబులు న్నుధా
కల్పభక్ష్యభోజ్యముఖ్యకమ్రవస్తుతతియు సం
కల్పమునకు మిగులు నిండ్లఁ గలయ నించు నచ్చటన్. 315

సీ. హారిహారిద్మణితోరణగణము లా
ఖండలకోదండఖండములుగ
రామాలలామాభిరామాంగకాంతు లు
ద్దామసౌదామనీడామములుగ
పణవవీణావేణుపటహభేరీసన్న
దంగరంగధ్వనుల్ స్తనితములుగ
గంధర్వసదనూనగానస్రవద్రత్న
బృందాంబువులు వృష్టిబిందువులుగ

తే. సౌధవీథి ఘనాఘనసమితిఁ బోలి
వజ్రిముఖ్యామరమయూరవారములకు
వామదేవాదిచాతకవాంఛితములకు
ముద మొదవఁ జేయు నింపులు గదుర నచట. 316

సీ. అచటివీథులనిడు పస్తోదయాస్తోక
కుంధరదూరంబులకొలఁదు లరయ

నచటిరత్నాంచిత హైమవిమానములఁ
సురగిరిరోహణగిరుల సవ్వడిని
నచటినిష్కుటకుసుమామోద మామర
భూరుహసుమములఁ బ్రోదిసేయు
నచటిపూరుషులు దివ్యజ్ఞానసంపత్తి
సనకాదిమునులకుఁ జాటుచుండు

ఆ. రచటిపుష్పఁబోండ్ల హావభావములకు
మునిసమూహ మైన మోహము లెత్తు
నచటు సుకృతరహితు లగువారలకు దుర
ఘాప మగు దలంపువలన నైన. 317

దోదక. ఈసరణిం గడు నింపగు నక్కొ-
లాసమున న్నువిలాసతరంబై
భాసురరత్నవిభాకలితంబై
వాసుకిభూషనివాసము వొల్చున్. 318

వ. అదియును నరుణమణికిరణజ్యోతిరింగణాయమానఖర
కిరణబింబంబును బరస్పరప్రతిఫలితలలితతోరణహేమా
వ్యత్యస్తప్రశస్తతరారుణమణిహారితవణి ష్ణుణిసంతానం
బును ననేకరత్నస్తంభసంభృతంబును రత్నవితర్దికాసమ
న్వితంబును చంద్రికాసేంద్రప్రభానిభరత్నదీపదీపితవిశాల
సభాశాలావిశాజితంబును రత్నకల్పితాసల్పతల్పాద్యుప

కరణసంయుతంబును నిజాకారానుకారిముక్తాసముల్లస
దుల్లాభ సుహ్యుల్లాభ విభవ ముదిత తారకావారంబును
మందిరైందవ ముకుర పాకికారాయమాన హీరకవాట
హాటకద్వారబంధురంబును మందరధరాధరసమున్నత
సుందరమందిరసహస్రాభిశోభితంబును శివసంచారయో
గ్యభాగ్యరత్నరచితకుట్టిమస్థలంబును గిసలకుసుమఫల
భరితసురతరుపంచకాంచితంబును భ్రమథగణరక్షితంబు
నై యవాఙ్మానసగోచరవైభవంబున నుల్లసిల్లు నందు
సుషమాసదనంబు లగువదనంబులచెలువంబుల రిక్క
రాయని వెలవెల్లంజేసినకతంబున నతనిఢాకకుం దాళక
యోడివచ్చి నిలువ నెల వెఱుంగక తిరుగుచుఁ బగతు
పగతురగుటంజేసి బంధుభావంబున వాని నాశ్రయించి
వెనుచొచ్చినధ్వాంతపంతతులకుం దగి యందుఁ జెలివిన
చంపకదామంబులు మెఱపులయెఱపు నెఱవం బఱపగు
ధారాధరంబులయందంబుల నొప్పు కప్పంగొప్పలును
ద్రిజగద్విజయసిద్ధిఁ బ్రసిద్ధిఁ జెందిన యనమబాణబాణం
బులయవతారంబులై స్రాగ్వాసనావశంబున యువజన
మర్మనిర్మథనంబులై కర్ణాభ్యర్ణంబునకుం జాఁగి వలపుల
తేని చివురుటరిగలపొలుపుఁ దెలుపు రత్నతాటంకంబు
లంచులుమించకయుండ నానయిడి యాఁగిన నచ్చట
నిల్చినతెఱఁగున రంగమరు కనుంగవలును హీరద్యుతి

పూరంబులం దోరంబు లయిన రదంబులును గుందం
బుల కందంబులుగా నిలిచిన చివురుసవురు నెఱపు
కెమ్మోవులఁ గఱవం బఱతెంచుపికనికరంబు చెంతఁ
గపోలతలంబుల నున్న మృగమదకుంకుమపత్త్రంబులం
బొంకంబు లయిన మదనుఁకెక్కి_యంబు లగు మకరం
బులం గాంచి ముట్టనోడి చుట్టంబులై కంఠలక్ష్మికి నిజ
స్వానంబులం గానుకఁజొసంగె ననందగి శ్రోతృజనంబు
లఁ గర్ణికారవంబులగతి నలరంజేయు కొలుకుఁజెలుఁగు
లును బయోధరధరాధరభరంబున ఖిన్నంబులై వడవడ
వడంకు బడుగునడుముల విన్నఁదనంబు గాంచి ధూద
రించి పార్శ్వై నిలిచిన మేఖలాదామంబుల కీర్తిస్ఫూర్తి
పరిదానంబు లనఁ గట్టినవిశదాంశుకంబులు బాలాతప
మిళచ్ఛరచ్ఛరదశకలంబులరూపంబున నేపుచూప నరుణ
కాంతులు వెలికింజిమ్మి నితంబబింబంబులును బ్రణయ
కలహాంబునం బొగులు మగువలకు నొంటమిమాన్చి
నీటుఁదనంబు నెలకొలుపుపరిచయంబునఁ బ్రసవశరవిరిం
చుండు రంభాస్తంభంబు లూరుదంభంబున నిల్పి తద్వై
రంబునం బరగు వారణయానంబు లుండు నొనగూర్చె
ననం దనరు మందగమనంబులకుం గారణంబులై కంద
ర్పునియఘటనఘటనాపాటవంబును గొనియాడు వంది
బృందంబుచందంబు నొంది మొరయు నందియలసందడి

నందంబు లయిన చరణారవిందంబులుం గలిగి మవ్వం
బగు జవ్వనంబునం గ్రొవ్వి కంజకింజల్క-సువర్ణవర్ణరంజి
తంబు లైన మంజుపరాగంబులుం దశయోజనపర్యంతంబు
కైరవసారసాదిసారభంబులు వెదచల్ల నృత్తగీతవాద్య
హృద్యానవద్యవిద్యాప్రవీణలై వీణెలు వాయించు
శివకన్యాగౌరికన్యాకోట్లు బలసికొలువఁ దన్మధ్యంబున
హరస్మితకౌముదీముదితంబై చంద్రబింబంబునుం బోలు
మొగంబును బాహుమృణాలసంజాతంబు లగు కంజాతం
బులంబోలు కరతలంబులును శ్రోత్రపుటకూపపతనో
న్ముఖంబు లైన మీనంబులం బోలు నాయతనేత్రంబు
లును ఫాలబాలచంద్రికుండ్రలై కామావదోహాలంబున
వ్యూహంబయిన సంతమసనంతతిం బోలు నీలకుంచిత
కుంతలవ్రాతంబులును విశదదశనహీరసంగతం బయిన
యరుణమణింబోలు నధరంబుమ ముక్తాకంచుకజాల
కీలితం బైన చక్రవాకమిథునంబులంబోలు కుచయుగం
బును లోకత్రయాతిశయసౌందర్యధుర్యతకు నభిజ్ఞాన
సంజ్ఞ యనం దగు వళిత్రయంబును దాక్షిణ్యప్రవాహ
తటస్థితం బగు సైకతంబుంబోలు కటిస్థలంబును నూరు
కాండప్రకాండశుండాదండవిలసితం బైన వేడండయానం
బుంబోలు నడపులును నరుణపదసుధ్యాకాగయోగం
బునం జాటులవర్ణంబు లయిన తారకంబులంబోలు వళిం

బులును దనకు నందంబు లై తనర మంజీరకాంచీవలయ
హారకేయూరమకుటతాటంకకంకణాంగుళీయకాదిసర్వా
భరణభూషితయును ముక్తాధవళాంబరాలంకృతయు నుద్య
త్పూర్ణాకరనిభాకృతియును నై శ్యామాంకస్థిత యగు
సర్వమంగళతో సరససల్లాపంబు లొడుచు మునిదేవతా
సంస్తూయమానుండును బ్రమథగణసంసేవ్యమానుండును
రత్నసింహాసనాసీనుండును నైన పరమేశ్వరుండు సకల
లోకపాలనం బొనరించుచునుండ నవ్విప్రుం డచ్చటికిం
జని యమ్మహాదేవునకు నమస్కరించి తత్సమీపంబున
వసియించె మునీంద్రోత్తమా! యిట్టిదిసుమీ శివపూజా
విధానంబునకు ఫలం బని చెప్పి శతానందుం డిట్లనియె. 319

క. శివపూజ సేయుభాగ్యము
భవకోటులనయిన దుర్లభము మనుజులకున్
భువి నిది ప్రదోషముల సం
భవ మగు టత్యంతదుర్లభముసు మ్మనఘా. 320

క. స్మరహరచరణాబ్జస్తుతి
పరులకుఁ దద్ధ్యానయోగపరిచయులకు శ్రీ
కరభూతిభూషితులకుం
గరతలమున నమరినదియకా మోక్ష మిలన్. 321

క. శివ శివ శివ యని యైనను
భవ భవ భవ యనినయెడ నై నఁ బలుమాఱు గొనిన

ధవ హర హర యని యెనఁ
శివుని సభియింపఁగదవె చిత్తమ యెపుడున్. 322

తే. హీనకులజన్ముఁడై పరహింససేయు
శబరుఁ డైనను వేఁటాడుసమయమునను
బ్రిహర మాహర హర యని పల్కెనేని
కలుషములఁ దోలి పుణ్యలోకములు గాంచు. 323

ఆ. అని యజుండు చెప్పె నని వసిష్ఠుఁడు చోర
పుంగవునకుఁ దెల్పు పుణ్యగాథ
లాలకించి మాను లవ్వలికథ యెట్లు
లయ్యెఁ దెలుపు మనుచు నడుగుటయును. 324

ఉ. వారిచరాంకదుర్మదని
వారణ వారణదైత్యకృత్యదు
స్తారభయార్తలోకచయ
తారక తారకమేదినీధరో
దారనివాస వాసవము
ఖామరమాళిలతాంతమాలికా
వారిరసాభిషిక్తపద
వారిజ వారిజగర్భసన్నుతా. 325

క. కందర్పదర్పమర్దన
మందరశుభధరధరకాండ మఘవముఖమరు

ద్వందితపదసీరేరుహా
బృందారకవైరివీరబృందవిదారా. 326
మాలినీ. వాసుకీకంకణ వహ్నిశశాంకది
వాకరనేత్ర శివప్రద కై
లాసనివాస వలక్షశరీర సు
లక్షణచంద్రికధామకూటా
కాసరవాహనగర్వనిషూదన
గాంగరుధరాంచితగౌరజటా
భాసుర సంతతభక్తవశంకర
భాస్కరకోటివిభాకలితా. 327

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యీఁదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతైన
స్కందపురాణంబున ధర్మఖండం
బను పరిబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.



*

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము



చతుర్థాశ్వాసము



శ్రీరమ్యదారువనమునిదారమనశ్చార్యధుర్య వైనరదిససర
ధ్యారంభరచితతాండవశీరాంఖోనిధినిషంగ శ్రీగిరిలింగా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనపరిఖ్యాతుండగు సూతుండు శౌనకాదిమునిముఖ్యుల కిట్లని చెప్పెనట్లంభోజసంభవుండు మార్కండేయున కిట్లనియె. 2

మ. అలవారాణసిలోఁ బరాశరసుతుం డామున్ను భిక్షార్థి యై
కలయం గుమ్మతి విపణివాటికల భిక్షాలబ్ధి లేకున్నఁ నాఁ
కలిచేఁ జిక్కియు నెండఁ బొక్కియును డ
త్కాశీపురావాసులం

జలమొప్పఁ శపియింపఁగాఁ దలఁచి రో
షపరిస్ఫురణుఁడై. 3

గీ. అపుడు విశ్వేశ్వరునిమందిరాజిరధర
నిలిచి కోపంబు తాపంబు నివ్వటిల్ల
గటము లదరంగ మేనఁజెమ్మటలు పడియఁ
బలికె నిట్లని శోత్ప్రాసఫణితి చెలఁగ. 4

గీ. సత్య మగు నిది వెండియు సత్య మరయ
సత్యముగ వచియింతు భుజంబు లెత్తి
వేదశాస్త్రంబులను మించ విద్య లేదు
కేశవుని మించ లేఁడు దేవేశుఁ డొకఁడు. 5

సీ. అని చేతు లెత్తి రోషావేశమునఁ బల్కు-
సత్యవతీతనూజాతుఁ గాంచి
పురశాసనునిపార్శ్వచరవరు లైన భృం
గీశ్వరుండును నందికేశ్వరుండు
నాయనభుజయుగ్మ మట్ల నిల్పుటయు ము
దాసురగంధర్వయక్షపతులు
మునిజనంబులు చతుర్ముఖుని కీమృత్యాంత
మంతయు వివరించి యతఁడుఁ దారు

తే. రభసగతిఁ గాశికానగరమున కరిగి
విశ్వవిఖ్యాతు విష్ణ్వాంగవినతిఁ జేసి

సంస్తుతించిరి తద్భుజాస్తంభశాంతిఁ
గోరి గంభీరవాచానిగుంభనముల. 6

సీ. ఖరకరనీహారకరధనంజయనేత్ర
తారశరచ్ఛంద్రిగారగాత్ర
త్రిజగజ్జనాత్యయస్థితిజనికారణ
యహినాయకాంగదహరిచరణ
శయశతదళతలసలలితసారంగ
సరసిజహితనిశాకరరథాంగ
చిత్రికాయాజినాంచితసత్కటీదేశ
ధననాథసఖ పురదైత్యనాశ

తే. శిఖరికన్యాకళత్ర రాజితచరిత్ర
నీలకంధర నిర్ఝరిణీధర హర
కాశికాధీశ యీశ యాకాశకేశ
నిర్జితానంగ జయ ధరణీశతాంగ. 7

చ. అని కొనియాడి దేవగణ
మాహారునాసతి మానియెద్దకుం
జని శివనింద సేయుదురె
సంయమి కాశి వసించి యిట్టు లీ
ఘనతరనిందకున్ ఫలముఁ
గాంచితే వింక నిజంబు పల్కుమా

నినుఁ బరమేశ్వరుండు గరు
ణించు నటంచు హితోక్తిఁ బల్కినన్. 8

వ. అప్పుడు సత్యవతీనందనుండు. 9

గీ. సత్య మగు నిది వెండియు సత్య మరయ
సత్యముగ వచియింతు భుజంబు లెత్తి
వేదశాస్త్రంబులను మించ విద్య లేదు
శంకరుని మించఁ బరతత్త్వ మింక లేదు. 10

మ. అని పల్కన్ సురదుందుభుల్ మొరయ రం
భాద్యప్సరోలాస్యముల్
గాననయ్యెం ననవాన పెల్లు గురియం
గంధర్వగానంబు పె
ల్చిన వీతేర మునీంద్రచందుని భుజా
స్తంభంబు శాంతించె నం
త నిజస్థానము లొయ్యఁ జేరిరి నితాం
తప్రీతులై నిర్జరుల్. 11

వ. వెండియుఁ గృష్ణద్వైపాయనుండు వారాణసీపురంబున
భిక్ష గానక తృట్పిపాసాపరవశుండై శపియించుతలంపున. 12

చ. ఇది మొద లెవ్వఁడేని నరుఁ
డీయవిముక్తధరిత్రి నీల్గినం
దుదఁ గను గర్దభత్వ మతి
దూరతరుం డగు మోక్షలక్ష్మి కీ

యదనున నేను సత్యముగ
నాడితి నంచు జలంబు దోయిటం
గదియఁగఁ బట్టి చల్లెఁ గడఁ
కం గనుఁదమ్ములఁ గెంపు మీరఁగన్. 13

శా. ఆశాపాంబు లిలాస్థలిం బడఁగ నీ
కంతం గపాలంబుచేఁ
గాశీపాలకుఁ డైన భైరవుఁడు చి
క్కంబట్టి వేవేగ య
క్కాశీదేశము కీకటాఖ్య నెనయం
గాసిం బడంజేయు పా
రాశర్యార్యకృతాపరాధ మనలా
రం దెల్పె విశ్వేశుతోన్. 14

మ. శితికంఠుం డపు డజ్జలంబు పరణా
సీదేశదూరక్షితిన్
ధృతిమైఁ జల్లు మనంగ నట్ల యతఁ డొం
తే వేగ మేపారఁగా
నతివేలోద్ధతిఁ జల్లె నాఁడుతుదగా
నద్దేశరాజ్యంబు దూ
షితమం బై తగెఁ గీకటాహ్వాయతఁ దిం
శద్యోజనాయాతమై. 15

క. అందు మృతులై నవారల
కందఱకును గర్దభత్వ మగు సత్యవతీ
నందనుశాపోదక మా
చందమునఁ బైరవుండు చల్లుటకతనన్. 16

ఉత్సా. కాశి నుండవలవ దమఘుఁ గాసిఁ బెట్టి భైరవుం
డాశివాజ్ఞఁ బూని వెడల నడిచె నపుడు వ్యాసమౌ
నీశు నత్తెఱంగు వినయ మెనయఁ దెల్పికొనిన వా
కాశకేశుఁ డిట్టు లనియెఁ గనలు గదుర నతనికిఁ. 17

ఆ. క్రోధ మంగకలితమై ధర్మము హరించు
రవి నిదాఘువేళ రసముఁబోలి
క్రోధవహ్ని యన్నిగుణములఁ బోకార్చుఁ
గ్రోధవంతుఁ డఖిలబాధకుండు. 18

క. క్రోధి యెయిరుం దను నెఱుఁగఁడు
క్రోధము బలవద్విరోధి క్రోధి యకార్యా
రాధనపరుఁ డగుఁ గావునఁ
గ్రోధము విడువఁదగు శుభము గోరు జనంబుల్. 19

చ. అరుగుము సంయమీశ్వర ని
జాశ్రితపాతకజాతమేదినీ
ధరశతకోటికిఁ జనవి
తేఁ నమనోరథదాననిర్జితా

మరుతరువాటికి న్వీబుధ
మానితపుష్క-లతీర్థకోటికిన్
నిరతసమస్తసద్గుణమ
ణీగణపేటికి దక్షవాటికిన్. 20

సీ. అఖలముఖ్యస్థాన మై వింధ్యదక్షిణ
ధాత్రి గోదావరీతటమునందుఁ
బాదగయాక్షేత్రిపరిసరంబున నొప్పు
నదియు రెండవకాశి యనఁగఁ బరగుఁ
బాగ్జిజకోటికి మఖప్రముఖకర్మములు ని
రంతరాయకీర్తి నమరు నందు
నధివసియింతు నే నచట నిత్యము శైల
కన్యతోఁ బ్రీమథసంఘములు గొల్వ

తే. సిద్ధచారణగంధర్వసేవితంబు
సన్మునీశ్వరదేవతాసంకులంబు
సగుచుఁ దనుఁ గాంచ దురితసంహతులఁ దొలఁచు
ధరణిచరణతులాకోటిదక్షవాటి. 21

ఉ. శ్రీ విలసిల్లు నన్నగరి
చేరువఫారుణి గంగ లేదునుం
బ్రో వయి యొక్క-పుణ్యనది
భూనుతలీలఁ దనర్చు సప్త గో

దావరి నాఁగ నందు నుచి
తస్థితిఁ దాన మొనర్చి సప్త గో
దావరుల న్మునుంగు సుకృ
తంబు గను న్మనుజుండు సంయమీ. 22

శ్లో. సప్త గోదావరీస్నానం । భీమనాథస్య దర్శనం
ఏకరాత్రినివాస శ్చ । నాల్పస్య తపసఃఫలం ॥
సప్త గోదావరీస్నానం । మణికర్ణికయా సమం
దర్శనం భీమనాథస్య । కాశీవి శ్వేశదర్శనం॥

ఆ. ఈరసమునైన నిల మాయచేనైన
వారనారిఁ గలయువాంఛనైన
దక్షవాటిలోనఁ దగ నొక్క రేయి వ
సించెనేని ముక్తిఁ జెందు నడుఁడు. 23

క. చులుకజల మయిన బదరీ
ఫలమాత్రం బైన బిల్వపత్రం బయినం
జెలు వమర దక్షవాటీ
స్థలి నొసఁగిన మోక్షలక్ష్మి దక్కు నతనికిన్. 24

ఉ. అవ్యయసౌఖ్యసిద్ధి యగు
నచ్చట నిల్చినఁ గాశికావియో
గవ్యథ యించుకేనియును
గల్గదు నీ కతులప్రభావసం

భావ్యమనీష నేఁగు మని
పల్కిన నయ్యువిముక్తదేశవా
స్తవ్యనియూనతిం జనియె
సాత్యవతేయుఁడు దక్షవాటికిన్. 25

ఆ. అమ్మహానుభావుఁ డపు డత్తెఱంగునఁ
గతిపయపర్యాణగతుల నరిగి
కనియె నంతఁ బీఠికాపురపరిసర
క్షమఁ దనర్చుఁ బొదగయఁ బ్రియమున. 26

ఉ. శ్రీపరిపూర్ణవైభవవి
శేషవినిర్మితగోపురంబు శ్రో
ణీపదనీరజాతరమ
ణీయరణన్మణినూపురంబు చం
ద్రోపలజాలనీలమణి
యోజితరాజితధర్మనిర్మితో
ద్దీపితగోపురంబు నయి
తేజునఁ బీఠపురంబు డం బగున్. 27

సీ. చరధరాధరసముత్కరలీల నొప్పు న
భంగురతుంగమతంగజములు
నలగంధవాహవాహవ్యూహగతి మించు
హయనదూంచితసితహయచయంబు

మఘవసన్మానవిమానసన్మానతఁ
గర మరు దగు శతాంగములగములు
నరివనపవనసఖాకృతి ధృతిఁ దగు
సమరమదోత్కటుల్ చటులభటులు

ఆ. గణన మిగుల నమలగుణమణిగణముల
గరిమకతనఁ గాంచికాపురంబు
చెలియ లనఁగఁ దనరుఁ గలుములజవరాలి
కాపురంబు వీరికాపురంబు. 28

సీ. సత్యభామానురంజనపూరుషోత్తమ
కమనీయ మగు ద్వారకాపురంబొ
శత్రుఘ్ను రామలక్ష్మణముఖ్యనృపలోక
దీపితం బగు నయోధ్యాపురంబొ
విబుధశతక్రతువిభవసమృద్ధిచేఁ
జూపట్టు నమరావతీపురంబొ
హయముఖసేనాసమాక్రాంతలీలలఁ
గాంతమై తగు నలకాపురంబొ

తే. ధర జగత్ప్రాణవిఖ్యాతిఁ దనర నొనరి
తేటఁ జెన్నగు గంధవతీపురంబొ
యీపురం బని భువనంబు లెన్న నెగడి
చూపటకు నింపొసఁగుఁ బీరికాపురంబు. 29

ఉ. అందలిసుందరీమణుల
యచ్చతనుద్యుతిఁ గాంచి మించు ల
య్యిందము నొందలే కతిశ
యంబున సిబ్బితి నేఁగుటంజుమీ
యందె చ్యుతప్రభాఖ్య యొఱ
పై సఘనాశ్రియ మబ్బెనేనియుం
బొందునె చంచలాత్ములకుఁ
బూర్ణచిరప్రభ ధారుణీస్థలిన్. 30

చ. జలరుహగంధు లందు మణి
సౌధము లెక్కి నఖాంకురంబులం
దిలకము దీర్చి కేవల వి
దిర్చినకస్తురి చెంత నేఁగు వె
న్నెలదొరమేన నంటుకొను
సీలిమఁ గాంచి కళంకి యందు ర
య్యలఘుగుణోత్తరుం గువల
యాప్తున కెందుఁ గళంక మబ్బునే. 31

ఉ. అచ్చము గాఁగఁ జేతనప
టాంచలచంచలపాణిసంజ్ఞలం
గ్రిచ్చఱ హీరసారమణి
కాంతిలసద్దరహాస మొప్ప వై

యచ్చరపట్టనప్రికట
హార్మ్యములం గలహింపఁ జీఱు నా
నచ్చటిచందిశాలికల
హార్మ్యసమున్నతి యెప్పు నెప్పుడుఁ. 32

ఉ. అమ్మహి నింపు నింపుచు ధ
రాధిపవైభవగౌరవంబుచేఁ
గొమ్మలమీఁద వేలుపుల
కొమ్మలు ఖేయమునందుఁ దేలి నా
గమ్ములకొమ్మలుం గొలువు
గాఁ గొలువుండు పసిండికోట నె
య్య మ్మిగురొత్త విష్ణుపద
మంటినఁ గల్గవె భూరిసౌఖ్యముల్. 33

చ. జగములు నిల్పఁగాఁ దలఁచి
చక్రిధరుండు త్రివిక్రమాకృతిన్
జగము నుతింపఁగాఁ బెరుఁగు
చందము నొందుచు నచ్యుతప్రిభఁ
గగనతలంబు ముట్టుఁ గడఁ
కన్ వరణంబు పురంబుచెంగటం
దగియె నగడ్త యాయనఘ
దద్వ్యయ్ర్థ బుట్టిన గంగపోలికఁ. 34

చ. హరికరివారశూరసుభ
టార్భటి సంగరకాంక్ష పూని దు
స్తరగతి వచ్చు వైరుల క
సాధ్యగతిం *దదభేద్యవృత్తియై
యరు దగువీఁకకు స్వారణ
మంఘ్రితలంబున హీరనూపురం
బురుబిరుదంబుగాఁ దొడిగె
నో యన నొప్పగు ఖేయ మవ్వరిఁ. 35

చ. కనఁదగి యందుఁ గల్పతరు
కల్పతరువ్రీకరాన్వితంబులై
ననిచిననందనంబునకు
నందనరాజి యనంగ లోకపా
వనము లగు స్వనంబు లభి
వాంఛితసత్ఫలదానవైఖరిఁ
ఘనత శుకాదిసద్విజశి
ఖామణుల న్నిరతంబుఁ బ్రోచుచున్. 36

మ. పురసౌభాగ్యదిదృక్షచేబలెఁ బరి
స్ఫూర్తిం బటీరక్షమా
ధరము స్వేఁడిగి యంతరాంతరనరి
త్పద్మాకరాళీసము

* దతిభేద్య—పాఠాం.

త్తరణప్రక్రియ డస్సి యల్లఁ జని కం
దర్పావహవ్యస్తత
త్పురనారీశ్రమ మార్చుచుఁ మెలఁగు సం
దు న్వాతపోతోత్తములు. 37

చ. అతివ ! సుమమ్ము లమ్మెదవె
యమ్మెదనే మరుభేరసూటి నీ
గతిఁ గను మోపిన న్వలపు
గల్గినకొన్నన లిమ్ము కొమ్మ యం
ట్లిత వగునేని మాఘటికి
నిచ్చెద సొమ్మిపు డిమ్మటంచుఁ దా
రతులమృదూక్తుల వీటుల
నాడుదు రప్సరిపుష్పలావికల్. 38

మ. క్రమ మొప్పం జతురాననత్వమును వా
క్కాంతత్వముం దుల్యమై
యమరు న్బ్రహ్మకు నందు విప్రులకు న
వ్యప్రౌఢిచే నైన దా
రమితానందసమగ్రపూతమతు ల
య్యార్యుల్ శతానందుఁ డ
క్కమలప్రోద్భవుఁ డంచు నెన్నుదురు వే
డ్కం దారతమ్యంబులన్. 39

మ. నిరతావకృపరాకృమప్రకటనో
న్నిద్రిపరిభావోదయుల్
పురిరాజన్యులు సద్వశానుగతిచేఁ
బొలొప్పింది సామోచ్చవ
స్థిరవిఖ్యాతియు దానవైభవము ను
ద్దీపింప నిశ్శేషభూ
భరణప్రక్రియఁ దేజరిల్లుదురు చె
ప్పఁ సార్వభౌమాంకులై. 40

చ. అసవనవాంకశేవధిస
మగ్రిత నెచ్చెలి యైన కృత్తివా
సుని ధనిఁ జేయలేఁ డనుచుఁ
జూచి హసించు ధనాధినాథునిన్
సుసవనవాంకశేవధులఁ
జొప్పడి మిత్రుల కంశుకానులే
పనధనసంపదల్ నినిచి
పట్టనహట్టకిరాటసంతతుల్. 41

చ. సిరి నుఱవైన హాలికులు
చేసినధాన్యపురాసు లందు భూ
ధరసముదగ్రత న్నభముఁ
దాఁక సభోమణితేరిగుజ్జముల్

ఖురముల డిగ్గి యందులఁ ద
గులొక్కిన నెత్తుచుఁ బోవుటఁజుమీ
యురుదుగ నుత్తరాయణము
నందుఁ దిరంబుగఁ బ్రొద్దు నిల్చుటల్. 42

చ. పలుకు వినంగ నాసగొని
పాంథులు మార్గము వేఁడ వారికిం
దెలుపు మృదూక్తికీరముల
తేఁకువ సిగ్గున ముంపఁ బయ్యెదల్
తొలఁగి చనుంగవల్ వెలికి
దోఁపఁగ మవ్వపుఁగొమ్మెదల్ విడం
బులుఁగుల రొప్పుచుండుదురు
పొందుగ నందులశాలిపాలికల్. 43

మ. యతినైన న్విటుఁ జేయ నేరుతురు న
ర్మాలాపవాగ్వైఖరిన్
యతినైనం దలవంపఁ జేయుదురు స
ద్రిమ్యాకృతిఁ భారతీ
పతినైనం దతగీతలాస్యకలనా
ప్రాగల్భ్యసంపత్తి న
ద్భుతపాథోధి మునుంగఁజేయఁగల రం
దు న్వారకన్యామణుల్. 44

వ. ఇట్లు సమస్తవస్తువిభవశోభితం బగు పీఠికాపురసమీపం
బునం గరం బలరు పాదగయాక్షేత్రంబున నప్పారాశర్యుం
డుచితవిధులు దీర్చి యుండునంత. 45

ఆ. ఆమునీంద్రునిఁ జూడ కశ్యపపుల
స్త్యాగస్త్యమైత్రేయమ
శ్వామిత్రక్రతుతుల్యమంకణభర
ద్వాజాత్రిభృగ్వంగిరో
రామాతేయవసిష్ఠకణ్వబకదా
ర్వాసోజరద్గౌతమ
శ్రీమద్గౌతమరోమశాదిమును ల
క్ష్మిన్వచ్చి రచ్చోటికిన్. 46

క. వచ్చి మనంబునఁ గదిరిన
యచ్చెరువున నతనిఁ గని తదాగమనవిధం
బచ్చుపడ నడిగి తమలో
నుచ్చావచవచనరచన లొనరఁగ నంతన్. 47

చ. అరిగిరి యమ్మహాత్ము లపు
డమ్మునిఁ దోడ్కొ-ని శక్రిదత్తభా
సురవిభవాప్సరోగణవి
శుద్ధతరాన్వయజాతనూతన
స్ఫురదురురూపయూవనను
శోభితవారవధూటికిం జిర

స్థిరసముపాశ్రీయాభిమత
దిక్ప్రయాటికి దక్కవాటికిఁ. 48

ఉ. ఆవిధి నేఁగి యందు నిజ
లాభనివారణకారణంబు లై
పావనజీవనోదయద
భంగతరంగఘటాఘుమంఘుమా
రావవ వోవిలాసముల
రమ్మని పిల్వఁగఁ జేరి నప్తగో
దావరిఁ గ్రుంకి చల్వి రుచి
తక్రియ లమ్మునిరాజు లందఱుఁ. 49

లయగ్రా. ఈనది శివాగమపథానుచరణప్రవణ
మౌనివరసీతలసమానసితతోయం
బీనది మనోజ్ఞపవమానసుఖితోభయత
టానుగతనిర్జరవిమానరమణీయం
బీనది కుశేశయరసానుభవలోలదళి
గానకుతుకపరిణతిమానితగుణశ్లోకం
బీనది నిసర్గజకృపానిధిగదా శుభవి
తాన మొసఁగుం గడఁగి తాన మొసరింపఁ.

మ. అని ద్వైపాయనముఖ్యమౌనినికరం
బానప్తగోదావరిం

జనవొప్ప నిన్నుతించి దేవమకుటా
భత్పద్మరాగాదిర
త్నినికాయద్యుతిశోభమానచరణ
ద్వంద్వార్పితాహీనసనూ
తనమంజీరుని భీమనాయకుని నం
త ర్గాంచి మోదంబునన్. 51

హాయగతిరగడ.

జయ జయ సర్వసుపర్వకిరీటల
సన్మణిఘృణిరాజితపదపల్లవ
జయ జయ వక్షస్సగితశిఖరిజా
స్తనఘనమకరీదళసంపల్లవ
జగదభిరక్షణదక్షిణతాళి
జ్ఞాపకగళసంభృతహాలాహల
యగణితనిజగుణగణపరిగణనా
యత్తశ్రుతిసన్నుతికోలాహల
శతదళబాంధవ జీవంజీవక
సత్సఖవైశ్వానరవరలోచన
హితనిజచరణాంబుజయుగసేవా
హేవాకాశ్రితబంధవిమోచన
శరధిసుతాకుచకలికుచమృగమద
స్థాసకరచనాకర్మఠసాయక

నిరుపమితాత్మధ్యానశక్తిద్ధా
నిధ్యానపరాభీష్టవిధాయక
దారువనాంతస్థిస్థితవాచంయమి
దారస్మారమనోధనతస్కర
సారాచారవిశారదనారద
సంయమిమానససారసభాస్కర
యనిలానలవసుధాంబరశంబర
హరిశశియజమానాత్మశవిగ్రహ
సనకసనందననందనకరణ
స్వాంతనిరంతరజాగ్రిదనుగ్రిహ
*దాససముత్కరతారక తారక
ధరణీధరసంకేతనికేతన
*దాస†గణాధిపతావాహనతా
దావారికతాకేతనకేతన
వారిజసంభవముఖసురదరకర
వారణదానవమానివారణ
ధారావాహికభువనావనసం
ధాసంజననవిదారణకారణ
రంగదభంగురమధురమధురసా
రసభాసుర్హృదయంగమభాషణ

* దాన † గుణాధిక దావానావాదావాలికదా కేతనకేతన—వ్రా. ప్ర.

యంగజసితభసితాలంకృతవిశ
దాంగవిభాసిభుజంగవిభూషణ
యినశశిచకాంచితరథసమలం
కృతకృతకేతరవచనతురంగమ
యనయపుతాసురజీవానిలపా
నామితపీవరబాహుభుజంగమ
సప్తవ్యసనాభ్యసనవినిందిత
సంవిజ్జనతాఘనతామర్దన
సప్తమునీశ్వరనీతసోత
స్సలిలసలీలానందితకుర్దన
దక్షంమన్యపేక్షాదీక్షిత
దక్షవిధాతృవితానవిభంజన
యక్షవిజయనియమాక్షయయోగా
ధ్యక్షాభిమతవ్యంజనరంజన
పతితదినరజనీముఖనిర్వర్తిత
పటుతరనర్తనముఖరితదిఙ్ముఖ
పతితేరమ్మదవారకతారక
పర్దకీటితనవకువలయసఖ
జయ జయ మృత్యుంజయ భీమేశ్వర
శాశ్వతభక్తశివంకర శంకర

దయయాస్మానవ దక్షిణకాశీ
ధవ శివ భవ భవభావభయంకర. 52

మ. జనిసంరక్షణ*కారణక్షమమిథ
స్సంగ్రామరంగాజిరా
వనిసంలక్షితధూమధామమహిమా
వర్ణ్యోరులింగాఖ్యసం
హననాదృష్టశిరోంఘ్రిహంసకిటిమా
పాబ్జాసనశ్రీశన
ద్వినుతప్రిభవభావ మమ్మ్మ గరుణన్
వీక్షింపు భీమేశ్వరా. 53

చ. అని కొనియాడి వేడుకల
నందలితీర్థము లెల్ల నాడి పా
వనమతు లైన యబ్భువన
వంద్యులు సప్తమునీశ్వరాపగా
కనకసహస్రిపత్త్రిమృదు
గంధధురంధరగంధవాహముల్
మనముల కిం పొనర్ప గరి
మ న్వసియించి కథాప్రసంగతిన్. 54

వ. ఇట్లనిరి. 55

---

* కారణాక్షము—పాఠాం.

తే. ఇన్మహాక్షేత్రి మవిముక్త మిద్ధమహిమ
నిఖలతీర్థాస్పదం బయి నివ్వటిల్లు
నహహా యిచ్చటిస్నానదానాదికము ల
నంతఫలదము లగుఁగదా సంతతంబు. 53

మ. అవిముక్తం బిది యిందు నిల్చుమనుజుం
డానందకందాత్ముఁ డై
శివసారూప్యముఁ గాంచు సంతతము రా
జీవాసనాదుల్ మదిన్
శివు భీమేశ్వరు నర్ధచంద్రమకుటున్
శ్రీకంఠు విశ్వేశ్వరున్
భవబంధచ్ఛిదు ముక్తికాంతు లగుచున్
భావింతు రెంతేనియున్. 57

తే. శక్రిముఖలోకపాలకసముదయంబు
యక్షగంధర్వపన్నగరాక్షసులును
నారదాదిమునుల్ భీమనాథు నభవుఁ
గాంచి భజియింపుదురు ముక్తికాంక్షఁ బూని. 58

మ. మును మాతంగపతంగపుంగవతతుల్
మోదంబుచే నిచ్చటన్
ధ్వనుపు ల్వే దిగనాడి దీప్తతరగా
త్రిస్ఫూర్తిఁ బెంపొంది సాం

పునఁ గైలాసనివాసతం జెలఁగె నాఁ
బొల్పొందుమర్త్యులికిన్
జనునే యిందుల నస్తినాస్తి విచికి
త్సాదృష్టి మోక్షాప్తికిన్? 59

ఉ. ఇచ్చట నీల్గి మానవు ల
హీనవిమానము లెక్కి యేఁగి తా
రచ్చుగ దివ్యగంధకుసు
మాభరణాంశుకభూషితాంగు లై
యచ్చరలు న్వియచ్చరులు
నచ్చెరువారఁగఁ జేరి కొల్వఁగా
నిచ్చలు శంభులోకమహా
నీయసుఖస్థితిఁ గాంతు రెంతయున్. 60

క. అని యాక్షేత్రిమహత్త్వము
ననువుగ వర్ణించుకొనుచు ననిశంబును శం
భుని భీమేశ్వరుఁ గొల్చుచు
మునివర్యులు నిల్చి రందు మోక్షాపేక్షన్. 61

క. అని యజుఁడు దెల్పు నిక్కథ
విని మార్కండేయమునియు వినయం బెనయం
గొనియాడుచు నానందాం
బునిధిం దేలుచును మగిడిపోయె నిజేచ్ఛన్. 62

క. ఈకథ వినినం జదివిన
పాపికటముగ శుభము లొదవుఁ బాపము లణఁగున్
శ్రీకంఠునిసత్కృపచే
నాకల్పము సౌఖ్యసిద్ధి యగు మనుజులకున్. 63

తే. ఇమ్మహాకథ యెవ్వనియింట నుండు
సకలకల్యాణముల కది జన్మభూమి
యచటఁ చిత్పదేవతాగణం బధివసించు
నతులపుణ్యాత్మకుఁడు తద్గృహాధినేత. 64

వ. అని చెప్పి వసిష్ఠుండు చూరున కిట్లనియె. 65

తే. గతజననకృతసుకృతసంగతికతమునఁ
గనినయుత్తమబ్రాహ్మణ్యగౌరవంబు
వమ్ముగాఁ జేయుదునె ప్రాభవమ్ము దఱుగఁ
దివిరి భవదుపదేశాపదేశమునను. 66

వ. అనినఁ జూరుం డిట్లనియె. 67

తే. బ్రదుకఁ దలఁచితి రేని సమ్మదముతోఁ మ
నూపజీవ్యంబు సేయుఁ డట్లూపరేని
నేఁడు మత్కరకరవాలనిశితధార
మీపలలభక్షణమున సంప్రీతి నొందు. 68

ఆ. సామదానభేదసన్నుతినతులచేఁ
గతిపయమతులు మృదుతఁ గాంచఁగలరె

తలలు నటికినై తుఁ దలఁకక మీ కెందుఁ
బోవఁదరము మందబుద్ధులార. 69

ఉ. ఎవ్వఁడు నిర్దయాత్ముఁ డగు
నెవ్వఁ డకార్యము కార్యముం గనం
డెవ్వఁడు క్రోధవంతుఁ డగు
నెప్పుడు; నాపదముట్టినట్టిచో
నెవ్వఁ డుపాయశూన్యమతి
నిద్ధమదోద్ధతి నుండు నట్టివాఁ
డెవ్విధి సౌఖ్యసిద్ధిఁ గను
నెట్లు సమంజసవృత్తియై చనున్. 70

చ. తనకును దాన మిత్రుఁ డగు
దాన యమిత్రుఁ డగుం దలంపఁగా
దనుఁ దరియింపఁజేయ నగుఁ
దాన విచక్షణుఁ డేయుపాయవ
ర్తనమున నైనఁ గావునఁ ది
రంబుగ నా కుపదేశ మిచ్చి మీ
రెనయఁగ నివ్విపత్తిఁ దరి
యింపుఁడు భూసురులార పెంపునన్. 71

క. అని చోరుఁ డిట్లు వలికిన
విని వృద్ధతరుండు సర్వవిద్యానిధి యీ

యన మసల మనుపఁగలఁ డని
మును లతిభీతి న్వసిష్ఠమునివెనుకఁ జొరఁ. 72

వ. అప్పుడు మునిశ్రేష్ఠుం డగువసిష్ఠుం డొక్కనూఁక్మబుద్ధి
యవలంబించి వెండియుఁ జోరున కిట్లనియె. 73

క. చేసెద నుపదేశము నీ
కాసద్గతి జాఱవిడిచి యట వెండియు నీ
వాసురగతిఁ జోరత్వము
చేసిన నయ్యఘము నన్నుఁ జెందుం బిదపఁ. 74

క. స్త్రీతిజనకృతదురితము భూ
పతిఁ జెందున్ నృపతిచేయుపాతకము పురో
హితుఁ జెందుఁ గతికలుషము
పతిఁ జెందుం జెందు శిష్యపాపము గురునిఁ. 75

క. పర మిచ్ఛయించుమనుజుఁడు
పొరి సత్యవ్రతముఁ బూని భూతదయాఢ్యా
సురశాంతిదాంతియుతుఁ డై
పరహింస యొనర్ప మాని ప్రౌఢి మనఁదగుఁ. 76

క. క్రూరత్వము దుర్వృత్తియు
నారయఁ బరహింస కోప మత్యాశయ దు
ర్వారపిశునత్వదుష్టా
చారంబులు విడువవలయు జూపఱులు ధరఁ. 77

తే. దమము శమమును భూతహితంబు గల్గు
నట్టివారలు మంత్రిసేవాధికారు
లీవు తస్కరుఁడవు దయాహీనమతివి
వంచకతఁ బెట్టి మంత్రి మ్రోవలయు నీకు. 78

ఉ. నా విని వాఁడు పల్కె ముని
నాయక చోరుఁడ నంచు న న్నరీ
భావ మొనర్చి యిక్కరణిఁ
బల్కఁగ నేఁటికిఁ జిత్తగింపు నా
భావ మచంచలత్వమునఁ
బాటిలె భక్తియు నుద్భవించె నీ
సేవ యొనర్చువాఁడ ననుఁ
శిష్యునిఁగాఁగఁ బరిగ్రహింపవే. 79

క. చోరులకుం జారులకుం
గూరిములకు శత్రులకును గురుతరమహిమన్
వైరాగ్య మబ్బెనేనియు
వారలకు స్మరల విషయవాంఛ యొదవునే. 80

క. వైరాగ్యం బుదయింపని
వారలు కైవల్యధర్మవర్తను లైనన్
నూఱ్రేడుల కేనియు ననిఁ
వారణఁ దత్కార్యసిద్ధి వఱలంగలదే. 81

ఉ. తద్దయు వీతరాగుఁ డగు
ధార్మికశిష్యుఁడు ధేశికేంద్రుఁ డు
ద్యద్దయ నిచ్చమంత్రమున
కర్హుఁ డగుం ధలపోయ నంత న
య్యిద్దఱయోగ్యతాఫలన
మృద్ధికతంబున నమ్మనూత్తమం
బుద్దవిడి న్మనోరథము
లూర్జితలీల ఘటించుఁ బ్రోథిమై. 82

క. తలఁపులఁ గోరిక లూరం
బలుకుల వైరాగ్య మెలయుఁ బలుకుచుఁ బరులం
బలుమఱు బోధింపుము రె
వ్వలనఁ దుర్మార్గవృత్తి వంచకులు ధరఁ. 83

క. లో విషయలంపటత వా
చావిధి నిస్పృహత బెరయ సారెకు మాయా
పావీణ్యుఁ డగుచు నొరుల ధ
నావళి నొడిచికొను నధమమహర్తకుఁడెందున్. 84

తే. వేదశాస్త్రపురాణార్థవిదుఁడు గాక
యనయవర్తన క్షుద్రవిద్యాబలమున
మెలఁగు దాంభికువేషభాషలకుఁ జొక్కి
పూజ నొనరించు ననయంబు భువి జనంబు. 85

క. కావున మంత్రి మొనఁగి ననుఁ
గావు మహీదేవ దుఃఖకరధికిఁ దరివై
నీ వృత్తిఁ గరుణామతి
నా విని యమ్మానిఁ జోరునకు నిట్లనియెన్. 86

సీ. మంత్రిజాపకు లైనమహితాత్మ లనిశంబు
వలనొప్ప నియమంబు వలయుఁ జేయ
ధర నుపాసకుల కందఱకును నియమంబు
వెలిగ శ్రేయఃప్రాప్తి వెలయఁగలదె
నిజవర్ణసముచితనియమంబు సలుపక
యన్యకర్మావాప్తి నలరునట్టి
యవనీసురక్షత్రియవైశ్యవర్యులకుఁ ద
త్ఫలసిద్ధి యెనర డేపట్ల నయిన

తే. నిత్యకర్మఫలంబున నిఖలకర్మ
సిద్ధి యగు సర్వసంపత్సమృద్ధి యొదవు
నట్లు గావున సత్కర్మ మాచరింప
వలయు వాంఛితసిద్ధి గావలయునేని. 87

తే. ఆయురారోగ్యకీర్తుల నతిశయిల్లు
జగతి నాచారవంతుఁడే సాచారదూరుఁ
డఖిలజననిందితుం డగు సాయు వేణఁగి
నిరయసంవాసి యగు నిది నిక్కువంబు. 88

ఆ. గురునియాజ్ఞ దాఁటుకుమతికి నిష్కృతి
లేదు గాని యోమల్లిమ్లుచాఢ్య
యెట్టిదురితచరితుఁ డేని సదాచార
గరిమకతనఁ దొలఁచుఁ గలుషసమితి. 89

క. నీచాత్మకుఁ డేనియును స
మ్మీచీనశ్రద్ధ గలిగి మెలఁగుచు ననసూ
యాచాతురి నెలకొనఁగ స
దాచారము సల్పి మను శతాబ్దము లుర్విన్. 90

వ. అనినఁ జోరుం డిట్లనియె. 91

ఆ. నీయధీను లగుచు నీదిక్కుఁ జూచుచు
నున్న యిమ్మునీంద్రు లోపి మంత్రి
మొసఁగలేరు నీవహో మహాబుద్ధివి
ననుఁ గటాక్షదృష్టిఁ గనఁగరాదె. 92

సీ. విద్యాపరీణులై వెలయు విప్రులకైన
నాపదతతిని మర్యాద గలదె
ధనతపోవ్యయమునఁ దారు పాణిము నిల్పి
వెనుక ధర్మ మొనర్చు టనువుగాదె
నిత్యసత్యవ్రతనిష్ఠ యైనను మాని
పాణిఁబు రక్షించు టర్హసరణి
యటుగాక దుర్మరణావస్థ ఘటియిల్ల
నిరయసంవాస్తంబు నివ్వటిల్లు

తే. నాపదలఁ బండితుఁడు భీతి యపనయించి
విధినిషేధాదితర్కములన్ విడుపవలయుఁ
గాన నీకాన నాపద గదిరె మీకు
నెట్లయినఁ గడచునుఁడు ముసీందుర్లార. 93

క. సారేఁ దనయూరఁ బూర్ణ
చారము పొరుగూర నందు సగముం బురిలో
నారయ నందు సగంబును
దారిఁ శూద్రిగతి నడవఁ దగు ధీరాత్మల్. 94

తే. పాణినసంశయవేళల బ్రాహ్మణుండు
మీఱి దుర్వృత్తిచే దురాచారసరణి
నింద్యకర్మంబు చేసియు నిందఁ బొందఁ
డంత నిష్కృతిఁ బూతాత్మఁ డగుఁ దఁ పప. 95

క. ఈయడవి న్మముఁ గావఁగ
నాయతదోస్సత్వశాలి యగునరుఁ డొకరుం
డీయెడఁ గల్గునె యిదె మీ
యాయువు నాచేతఁ జిక్కఁ నని కోపమునన్. 96

ఆ. దండ మెత్తి వ్రేయఁ దమకించుటయు మున్ను
శత్రుమిత్రతతికి సములు గాన
నవ్వుకొనుచు నప్ప డవ్వసిష్ఠునిఁ గని
పలికి రుచితఫణితి వెలయ నిట్లు. 97

క. పులితెఱఁగునఁ గనలెడు నీ
ఖలుబారికిఁ దొలఁగి మనము గడచుటుపాయం
బిల నెద్దియెదియొ యది కొ
శలమున నొనరింపు మిపుడు సంయమివర్యా. 98

వ. అనిన విని వసిష్ఠముని తనమనంబున. 99

తే. చోరశార్దూలసంకులఘోరవనుల
నార్తి వేళల రఘురాము నాత్మఁ దలఁప
వలయుఁ బో డాన నాపదల్ దలఁగిపోవు
గమలబంధునిరాకఁ జీకటులువోలె. 100

క. హరి నాత్మన్ భజియించిన
కరి బంధవిముక్తిఁ గని సుఖస్థితి నొందెన్
నరులు హరిఁ దలఁచి యాపద
తరియించుట యద్భుతంబె ధర నూహింపన్. 101

క్రౌంచపద. వారిదగాత్రు న్వారిజనేత్రున్
వనజజముఖసురవరనుతిపాత్రున్
దారితవైరిన్ సైరవిహారిన్
దశేముఖముఖఖలదనుజవిదారిన్
సారసధామున్ శ్రీరఘురాము
సరసిజహితకులజలనిధిసోమున్
సారె నుతింపం గ్రూరులకేనిన్
మధికసుఖప్రతి నతతము నబ్బున్. 102

పండకము. శ్రీరామపాదారవిందద్వయీధ్యాన నిధ్యానసం
ధానసంధావిధాదక్షి ణాక్షీణసాధ్వీమనిష్ఠాగరిష్ఠాత్మ్మ డై
యవ్వసిష్ఠుండు మందారకల్పాస్మరుహారామసీమప్రదేశం
బునఁ నూత్నరత్నావళీ * కల్పితైడూకముక్తావితాన
ప్రతానన్నుచరత్తోరణోదార కృష్ణాగరూద్యద్ధనంశుద్ధధూ
పాదినంవాసనాయోగసాభోగసన్మంటపాంతస్సలిం జోక
యై కైకయీపుత్ర శత్రుఘ్ను లత్యంత సాంతత్య
సౌభాగ్య సౌభాగ్యతా సౌహార్ద్ది మొప్పార చామీకర
చ్ఛత్రముం జామరంబుం గరంబింపుమైఁ దాల్చి కొల్వఁ
దళత్కీర్తివృతమ్మండు నుగ్రీవుఁడున్ సాగ్రిహవ్యగ్రనై జా
గ్రిజోదగ్రతానిగ్రిహస్ఫూర్తియుం బాల్యతత్పూజ్య
సామ్రాజ్యదానోల్లసత్కీర్తియుం గీర్తనల్ చేసి సేవింపఁ
బాషాణవేషవ్యథాఖిన్న మూనీంద్రసస్త్రీపనాశాపసంతాప
నిర్వాపణప్రౌఢసుశ్రీపదాంభోజ మంభోజసంభూతజంభారి
ముఖ్యామరశ్రేణి లాతీయకోటీరకోటీతటిశ్రోణిమాణి
క్యరేఖామయూఖాళిచే హాళిమిఱు న్నివాళింప సింహాస
నాసీనుఁ డై యున్న రాముఁ హరిద్రిత్న దూర్వాంబు
దేందీవరశ్యాము మందారదామాభిరాముఁ మహీభృ

---

* కల్పితైడూర్య. పాఠాం. ♦ వాళసంతాశ—వాళి ప్ర

ల్లలాముఁ ధనుర్బాణతూణీగదాశంఖచక్రాది నిర్వక్రి
దివ్యాయుధశ్రీకరు న్నాకవిద్వేషిహృద్భీకరుఁ హీర
మంజీర కేయూర కోటీర హారాది భూషావిశేషాన్వితున్
జ్ఞానముద్రాయుతు న్వారికాశ్మీరనీహారపాథోమిళచ్ఛారు
పాటీరచర్చాంచితాంగున్ రణాభంగు సామితిశ్రేవ్యున్
జగద్భావ్యు సామీరిహస్తద్వయన్యస్తపాదున్ నదా
మోచు ..స్రేజపత్రోల్లసల్లోచనున్ బంధనిర్మోచనుం
గోసలేంద్రాత్మజాగర్భశుక్తి పరిభూతోరుముక్తామణిఁ
భక్తచింతామణిం బీతకాశేయవాసున్మహోద్యద్విలా
సుం జిదానందకందుం బ్రిభున్సర్వగుం గేవలుం జిన్మ
యుం జిత్స్వరూపి న్నిజస్వాంతవీథి న్విలోకించి కించిద్ధ్వని
న్సారకారుణ్యవిస్తారధారా సుధాపూర సంపూరితాపార
సత్సింధవే పారికాంక్షీశవిస్ఫారహృత్సారసోదారమోద
పరిదోద్యజ్జగద్బంధవే విశ్వసంహారనిర్మాణరక్షాకళా
హేతవే ధర్మకర్మావళీసేతవే వైరిజైత్రాయ వారాశి
కాంచీతనూజాకళత్రాయ నిత్యాయ సత్యాయ నిశ్శ్రే
యసానందసందోహసంధాయినే స్వాశ్రితవ్రాతహృత్తామి
తార్థాళిసంస్థాయినే ఘోరపాపచ్ఛిదాదక్షకల్యాణనామ్నే
సహస్రాంశుసాహస్రిమాంగళ్యధామ్నే రమాకామినీ
కామితాకారిణే దండకారణ్యసంచారిణే తే నమస్తే
నమస్తే నమో యంచుఁ గీర్తించుచు దన్మయత్వంబునం

జొక్కి రోమాంచసంఛన్నగాత్రుండు నానందబాష్పాం
బుసంసిక్తనేత్రుండు నై యంత నారాఘువానుగ్రహా
పేక్షిమం జూరవర్యోపదేశాదికర్ణేజపంబై మరాయంచు
వీతెంచుశబ్దంబు తూర్ణంబ కర్ణద్వయీగోచరం బైన
సమ్మోదవారాన్నిధిం దేలి యోలాడి యమ్మౌని ధ్యా
నోపరామస్థితిక్ బాహ్యలోకంబు వీక్షించి తానత్తఱిన్.104

తే. మునులఁ గని యిట్లు లనియె నోయనఘులార
రాఘవానుగ్రహమున మరా యటంచు
మంత్ర మొక్కటి వినవయ్యె మనకు నింక
నెద్ది కర్తవ్య మగుపని యెఱుఁగఁ జెపుఁడ. 105

న. అనిన వార లిట్లనిరి. 106

మత్త. నీ వెఱుంగనియర్థ మెయ్యది నిర్మలాత్మక యాత్మసం
జీవనార్థ మకృత్య మైనను జేయఁగా నగు నిట్టిసం
భావితాత్మనియందుఁ జెందదు ప్రత్యవాయము మానవుం
డేవిధంబుననేనియుం దఱియింపఁగాఁ దగు నాపదల్. 107

వ. కావ్రున మనకు నియ్యాపద దలంగునట్లుగా రామానుగ్ర
హంబున నీచే శ్రుతంబైన మరా యను నష్టరద్వయంబు
వీనికి నుపదేశంపుము దానం బాపంబు లేదు వీఁడును
ముక్తుం డగు నని పల్కిన సమ్మతించి వసిష్ఠమునీం
ద్రుండు ఛోరునిం గరుణించి.

ఆ. చోర చోర రార సుగుణోత్తరుండవు
మంత్రి మొసఁగువాఁడ మసల కెపుడు
జపము చేసిదేని యపవర్గ మొదవు నీ
కనిన వాఁడు ప్రముదితాత్ముఁ డగుచు. 109

వ. సమస్కరించి యిట్లనియె. 110

తే. మౌనిపుంగవ మీకృపామహిమకతన
ననుఁ గృతార్థుఁ గావించితి రనఘ యిట్లు
హీనజాతుల నైన నహీనమతులు
కరుణ మనుపుదు రెపుడు నాగ్రహము లేక. 111

క. హిమకరుఁడు నహిమకరుఁడుం
దమకిరణప్రసరణమునఁ దమ మడఁపుదు రా
క్రమమున సజ్జనబృందము
విమలత లోకత్రయము పవిత్ర మొనర్చున్. 112

సీ. ఋషివరేణ్యులు మీర లే బుధిందకులుండ
నిట్లు న న్నేలితి రేమి చెప్ప
జని సఫలం బయ్యె సకలకల్మషములు
దలఁగె భవాంబుధి దాఁటఁ గంటి
నాకల్పమును యశం బలమి జగత్త్రయి
వఱలెద మీదయావై భవమున
కెయ్యది వలయు మీ కే నది యిచ్చెద
సాధించి నాకు నసాధ్య మెద్ది

తే. నాదుతనువును ధనువుఁ బ్రాణంబు నీయ
ధీనములు నీపదాంబుజధ్యానకలన
నెలకొనియెఁ జిత్తవృత్తి వినిర్మలత్వ
గరిమఁ గాంచితిఁ దిర మెప్ప గురులలామ. 113

సీ. గురుదర్శనంబును గురునమస్కృతియును
దురితసంఘంబులఁ దొలఁగఁజేయు
గురువాక్యకరణంబు గురుభక్తియుక్తియు
నల్పతపఃఫలం బనఁగరాదు
గురుపాదతరణిచేఁ దరియింపుదురు తత్త్వ
సంవిదుల్ సంసారసాగరంబు
గురుపదధ్యానంబు గురుపూజనమును సం
పద లొనర్చుచును నాపద లడంచు

తే. గురుఁడె బ్రహ్మంబు విత్తంబు గురుఁడె తత్త్వ
మతని మించిన పరతత్త్వ మవలఁ గలదె
యట్లు గావున గురుపూజ యాచరింప
నర్హ మగు నందు రేయుపాయమునకైన. 114

క. గురువర నీసత్కరుణా
గరిమ భవసాగరంబు గడచెద మును సా
గరతరణం బొనరించిన
హరిసేవకుఁ డైనహానుమ యను కపిరీతిఁ. 115

వ. అనిన విని వసిష్ఠుండు తనమనంబున నిట్లని వితర్కించె. 116

చ. ధనహరణార్థబుద్ధి యగు
తస్కరుఁ డీగతిఁ బల్కువాఁడె సాఁ
పున మునిరీతి వీనిమదిఁ
బూని విరక్తిఁ జనింపఁబోలు నె
మ్మనమున నున్నచందములు
మాటలచే నెఱుఁగంగఁ బాడి యీ
ఘనుఁ డుపదేశపాత్రిఁ డగుఁ
గామితసిద్ధియు నబ్బు వీనికిన్. 117

క. పాపాత్ములకుం బశ్చా
త్తాపం బుదయించెనేని తత్పాపంబుల్
రూపఱుఁ జిత్తము విమలతఁ
బ్రాపించు ననారతంబు భద్రిము లొదవన్. 118

వ. అని వెండియు. 119

తే. ఇదియు మాయావిరక్తియె యెఱుఁగరాదు
ప్రాణిహింసకులకు దుస్స్వభావులకును
వంచకులకును దుశ్చార్లవర్తులకును
గార్యసంసిద్ధిచే మాయ గలుగు నండ్రి. 120

క. ధర దుష్టజనులశిష్టత
యెఱులకు నొప్పమియ సేయ నొనరుం బులి దా
నిరవొంద నుపవసించుట
స్థిరతరపశుహింసనంబు సేయన కాదే. 121

వ. అయినను వీనికి నుపదేశంబు సేయుదు నని తలంచుసమ
యంబున. 122

చ. అలరుచు నీరఁ గుంకి శుచి
యై జలపాత్రము కేలఁబట్టి వ
ల్క-లములు గట్టి తస్క-రుఁ డ
ఖండవిరక్తి దలిర్పఁగా నచం
చలమతిమంతుఁడై పరగి
సద్గురుచందుని కయ్యెడ సమి
త్సలకుశముఖ్యనస్తువు లు
పాయన మిచ్చె సభక్తికంబుగఁ. 123

వ. అప్పు డవ్వసిష్ఠమునీంద్రుండు మున్నాకర్ణితంబైన
యష్టరహస్యంబు విధ్యుక్తంబుగా నచ్చోరున కుపదే
శించుటయు నతండును మహానందంబున నర్తనంబు
సల్పుచు నల్క-లంబులును సువర్ణకలశంబులును పూర్ణ
కాహళంబులును స్ఫూర్మదుద్రాక్షమాలికలును బట్టు
వస్త్రంబులును ముక్తాపవాళసమ్మిశ్రితాక్షమాలికలు
నారకూటతామ్రలోహమయాదిపాత్రంబులునువ్యాఘ్ర
జినకృష్ణాజినంబులును స్వర్ణయజ్ఞోపవీతంబులును మణి
భూషణంబులును నమూల్యనవరత్నంబులును దప్తకాం
చనచీనాంబరంబులును శతసహస్రకోటిసంఖ్యాకంబులు
గాఁ దెచ్చి గురుదక్షిణ లిచ్చి కృతకృత్యుం డయ్యె

సతని మనోనైర్మల్యంబును వైరాగ్యంబును వివేకం
బును నౌదార్యంబును దాక్షిణ్యంబును సర్వసంపత్సం
గ్రహణంబును జూచి విస్మితులై యమ్మహర్షులు హర్షం
బునం దమలో నిట్లనిరి. 124

క. ధనయౌవనగర్వితు లగు
మనుజులచే ధనము లేశమాత్రం బయినన్
గొన నర్హము గా దార్జవ
మును శ్రద్ధయు శమము వలయు భువి దాతలకున్. 125

ఆ. శ్రద్ధవలనఁ జెందుఁ జతురాననావాస
మార్జవమున నొందు హరిపదంబు
శమముకతనఁ జేరు శంకరస్థానంబు
దాత యీగుణములఁ దనరునేని. 126

ఉ. అన్న మొసంగఁ బాడి యగు
నాఁకట నేఁకటఁ జెందువానికిం
జెన్నుగ శీతభీతునకుఁ
జేల మొసంగఁగాఁగ జలంబు ల
త్యున్నతభక్తి బోయఁదగు
నోర్చి పిపాసఁ గలంగువానికిన్
వన్నియు నాతపత్రము పరి
వాసికి నియ్య నగున్ సుధీజనుల్. 127

వ. మఱియు నాపదం బాపించినయతం డైవ్వం డైనను

దాతలకు నుత్తమపాత్రం బగు నదియుఁగాక. 128

చ. వినయము భావశుద్ధియు వి
వేకము క్షాంతియు శ్రద్ధ యార్జవం
బును ధృతి వీతరాగతయుఁ
బొందుగ మానసతీర్థముల్ జగం
బున మఱి జాహ్నవీపయోముఖ
పుణ్యసరిత్తులు బాహ్యతీర్థముల్
ఘనమతి వీనఁ గుంకిన న
ల్కల్మషతాప్తి పొసంగు నిచ్చలున్. 129

తే. అట్లు గావున వీఁడు శ్రీద్ధాదిగుణస
మగ్రుఁ డితఁ డిచ్చునది గొన నగు నటంచుఁ
దలఁచి యూసంయమిప్రభుల్ తద్ధనంబు
పెట్టియలఁ బెట్టి కట్టి సంప్రీతి నిలఁగ. 130

క. ఆబ్రేడడుగులు చని చని
చోరునిదెస తిరిగి తిరిగి చూచిరి భీతిన్
వైరాగ్యయుతుల కేనియు
ధారుణి ధనసంగ్రహంబు దరకర మగుటన్. 131

క. చతురుల వృద్ధుల బాలుర
సతులన్ క్షితిపతుల యతుల షండుల ధనసం
తతి మోహపఱచుఁ దతి స
న్మతియుతుఁ డగు దాతయైన మనుజునిదక్కన్. 132

సీ. ధనమును సుర పరతరుణియు జూదంబు
గలినివాసస్థానములు దలంప
మదభయక్రోధదుర్మానలోభాతిమ
త్సరములు ధనమున సంభవించు
ధనసంగ్రహమునకై దదర్జనక్షణవ్యయా
ద్యవసరంబుల దుఃఖ మావహిల్లు
సకలసౌఖ్యంబులు సమకూర్చి పదపడి
ధనము దుర్గతిఁ జేర్చుఁ దరతరంబు

తే. ధనము తృణకణముగఁ జూచు ధన్యమతికి
జగము తృణ మగు మఱి ధనసంగ్రహంబు
సలుపువాఁ డందఱకు నేప సలుపవలయు
జగతిఁ గావున దుఃఖభాజనము ధనము. 133

వ. సమార్జితంబైన ధనంబు పరలోకహితార్థంబుగా సత్పా
త్రవినియోగంబు సేయవలయు దానికిఁ నెక్కుడగుధర్మం
బెయ్యదియు లే దది యట్లుండె నట్లు భయార్తు లగుచు
నమ్మునీంద్రు లల్లనల్ల నడచి యక్కాననంబు గడచి
రామధ్యానంబు సలుపుచు నచ్చోరునిమహత్త్వంబునకు
వెఱఁగందుచు మువ్వుర్మహాప్రశంసాపరులగుచుఁ జని
చని గంగాస్నానం బొనరించి పవిత్రితగాత్రులై హిమ
శైలంబున కరిగి రని చెప్పి సూతుం డిట్లనియె. 134

క. పరలోకబంధు లగుమును
లరిగిన నస్వస్థచిత్తుఁ డయ్యెం జోరుం
డురుబంధువియోగాదుల
నరుదుగ సంతప్తచిత్తుఁ డగునరుమాడ్కిన్. 135

చ. మునిజనమైత్రిఁ జోరుఁడు స
మున్నతసన్నుతమార్దవస్థితిఁ
మనఁగ ధరామరాదులకు
మార్దవ మబ్బఁ దె యట్లుగాన స
జ్జనములమైత్రి సంసరణ
సాగరతారణకారణంబు స్రా
గ్జనికృతధర్మకర్మగుణ
సంజనితం బదియుఁ వసుంధరఁ. 136

మ. మును సత్సంగతిఁ బాపముల్ దొలఁగుఁ ద
న్మూలంబునఁ రామభ
ద్రునిపాదాంబుజభక్తి గల్గు మతి యం
దున్బట్టు విజ్ఞాన మా
ఘనవిజ్ఞానము కర్మబంధముల వే
గ నీమ్మటుఁ దత్కారణం
బునఁ గైవల్యముఁ జెందు మానవుఁడు సం
పూర్ణప్రభావోన్నతిన్. 137

ఉ. కూరిరుఁడు మిత్రవంచకుఁడు
కుత్సితుఁడుం బిశునుండునుం బర
ద్వారియు మ్లేచ్ఛపట్టనని
వాసియు విప్రజనాధికారి యా
చారవిదూరుఁడుఁ వ్యసన
సక్తుఁడు సన్యధనాపహర్తయుఁ
వీరలు సాధుసంగతిఁ బ
విత్రగుణాఢ్యతఁ బొల్తు రెంతయుఁ. 238

ఆ. ధర్మకర్మపరులు నిర్మత్సరులు సదా
చారవంతు లలఘుసత్యరతులు
బ్రహ్మసమ్మితులు పురాణార్థవిదులు స
త్పురుషు లనఁగ జగతిఁ బరగువారు. 139

సీ. రహి నుషస్సాన్నపురాణశ్రవణములఁ
జిత్తంబు నైర్మల్యసిద్ధిఁ గాంచు
సకలశ్రుతిస్మృతిసముదితధర్మముల్
గరిమ మొప్పఁగాఁ బురాణములు నొడువు
నాపురాణవిహీను లజ్ఞహీనులగతిఁ
గామితార్థంబులు గాంచలేరు
నవిఁ బురాణాకర్ణనమున మ్మానవులకు
బ్రహ్మహత్యాదిపాపములఁ దొలఁచుఁ

తే. దారతమ్యంబు దెలియ వీధాత నిఖల
తీర్థజలఫలసంగతి నర్థిఁ దూన్చి
సమధికముగఁ బురాణ సంశ్రవణఫలము
భారమై తోఁచె నీక వేత్రె పలుక నేల. 140

తే. ఎవ్వఁడు పురాణసుశ్రవణేచ్ఛవలన
నేమఱక మేలుకొనియుండు నిర్ధబుద్ధి
నతనివిజ్ఞానసఫలనాశ మగునె తలఁప
దురితతస్కరవీరులు దోలఁగి పఱవ. 141

క. ఎచ్చట నచ్యుతకథ దగు
నచ్చట గౌతమియు గంగ యమున మొదలుగా
నుచ్చావచతీర్థంబులు
నిచ్చలు వసియించు ధర్మనిర్మలగరిమ. 142

తే. శ్రవణయుగమున హరికథాశ్రవణనియతి
రామనామంబు మది నభిరామసరణి
రసన మాధవపాదసారసవిభాసి
జీవనము గల్గు వానిది జీవనంబు. 143

క. పాపారణ్యకుఠారం
బై పరగు పురాణసంహితార్థావళి ను
ద్దీపింపఁ జేయుదురు బుధు
లాపుణ్యులసేవఁ జేయ నగు భువి జనములో. 144

భా. చోరుం డీగతి మంత్రిలబ్ధిఁ గని సం
శుద్ధాత్ముఁడై యత్తపో
వైరాగ్యంబున సర్వవస్తువితతుల్
వర్జించి నిస్సంగుఁడై
పారిభద్రాశుభకర్మసంహతులఁ బా
యఁ స్మేటి నిర్దంభతం
బారికంభించెఁ దపంబుసల్ప సుజన
వ్రాతంబు లోహో యనక. 145

వ. బాహ్యాముహూర్తంబున లేచి మహానదీస్నానంబు
గావించి శుచియై వల్కలాజినషట్కధానుండును రుద్రాక్ష
మాలికాధరుండును గుశపాణియు నై గురూపదేశక్రమంబు
ఁ జతురస్రసమస్థలంబును క్రిమికీటమశకాదివర్జితంబును
నిష్పంకంబును నిర్బాధంబును నగువృక్షమూలంబుఁ జేరి
వేణు పల్లవ భూమి దారు తృణ పర్ణాసనంబులు జపవేళ
నర్హంబు లగుట విసర్జించి వ్యాఘ్రాజినంబున మోక్ష
సిద్ధియుఁ గంబళంబున శోకనాశనంబును గుశాసనంబున
యశోవృద్ధియు వస్త్రాసనంబున నారోగ్యంబును కృష్ణాజి
నంబున జ్ఞానసిద్ధియు నగుటఁ గృష్ణాజినాసనంబున నాసీనుం
డై గురుధ్యానంబును బ్రాణాయామంబును గావించి
శ్రీకాముండు పద్మబీజంబులఁ బుత్రకాముండు పుత్ర
జీవబీజంబుల మోక్షకాముండు రుద్రాక్షంబుల నక్ష

మాలికలు సేయవలయుట రుద్రాక్షమాలికాధరుండై
గురూక్తమంత్రంబు ధారావాహికంబుగా జపియింప
నదియె నిశ్శేషాఘహరం బగు రామనామంబై విలసిల్లె
నివ్విధంబున ననుదినంబును దివ్యవణస్థాయియు యుత
వాక్కాయమానసుండును సర్వభూతదయాయుక్తుండు
నధశ్శాయియు జితేంద్రియుండును నగుచు ఫలమూల
జలపర్ణానిలశాకభక్షణంబు లొనరింపుచు నియతాహా
రుండై యింద్రియంబుల మరల్చి మనంబు నాఁగి ఖేదంబు
ను భ్రమయును బరాఙ్ముఖతఁ జెంద మనోవాక్కర్మంబు
లేకపత్రికారంబునం జెన్నొంద బాహ్యంబు మఱచి పవనం
బు బంధించి తపంబు సలుపుచుఁడై నయ్యవసరంబున. 146

ఆ. భ్రాతృపుత్త్రమిత్రభాంధవదారాదు
లితఁడు రాక మసలె నేమి యొక్కొ
యనుచు సందియమున నందఱుఁ జింతచేఁ
గలఁగి పలుదెఱఁగులఁ బలికి రిట్లు. 147

సీ. తస్కరగ్రామణి ధన ముపార్జింపంగ
నహరహంబును బూని యరుగుచుండు
కాసు వీసం బైన గలుగ దయ్యెనొ నేఁడు
కాకున్న నితఁ డేల రాక తక్క
యతులకు వైరాగ్యయుతులకు ధనకాంక్ష
మలయు వనంగఁ జోరులకు లేదె

యర్థంబునకు యత్న మాచరించునతండు
ప్రాణంబు లైనను బరిహరించు

తే. జగము భ్రమయింపఁ దలఁచి యజ్జలజభవుఁడు
కామినీమణులను గనకము సృజించె
వీని రెంటికైఁ గోర్కులు మాను నన్న
రుండు రెండవపరమేశ్వరుండు గాఁడె. 248

చ. కనకము చౌర్యకార్యమునఁ
గాని ప్రాసంగదు చోరభర్త కి
కయ్యనుపమవిత్తలాభము మ
హోత్ములనొంచక కాని చెంద ద
య్యనఘుల నొంచినన్ సిరియు
నాయువుఁ గీర్తియుఁ బోవుఁ గావునఁ
ధనఘనకాంక్షఁ గీడగు జ
నంబుల కిద్ధర నెల్లభంగులఁ. 149

క. అన్యాయార్జితవిత్తము
మాన్యుల నేనియును నిరయమగ్నులఁ జేయున్
సన్యాయార్జితవిత్తము
ధన్యులఁ గావించు భువి నధన్యులనేనిన్. 150

తే. తనకు మూఁడేఁటిపులకుఁ జాలుధనము గూర్ప
సర్వ మంతకు మిగుల ధనాశ వలవ

దదియు సత్ప్రాతర్వినియోగ మాచరింప
వలయుఁ బరలోకసుఖము కావలయునేని. 151

తే. మఱియు నన్యాయపులసంపదభివృద్ధి
నిలువ కప్పుడ యణఁగు సందియము లేదు
తగ నవశ్యాయసిక్త గాత్రములఁ జెందు
నివము వైశాఖనూర్యుచే నింకునట్లు. 152

ఉ. జీవ్రుల నొంచుపాతకము
చే మనుజుండు వినాశ మొందు న
య్యావిలచిత్తుఁ గాంచుయముఁ
డైనను భీతి వహించుఁ దద్భటుల్
వావిరి రోయుచుండుదురు
వానిభయానకలీల నొంచుచోఁ
గావున ధర్మవర్తన న
కల్మషవృత్తి మనంగ మే లగున్. 153

సీ. ఎవ్వఁడు చోరుల కెల్లను జోరుఁ డై
వ్వఁడు వంచకులకెల్ల వంచకుండు
సింగంబు గనుగొన్న జింకలగతి నృపుల్
పాఱుదు రెవ్వనిపేరు వినిన
మూర్ఖులలోపల మొదలిమూర్ఖుఁ డెవం డై
వండుహింసకులకు దండధరుఁడు

సిరిమీఱు నాత్మసంజీవనార్థంబుగాఁ
జోరు లెవ్వనియాన మీఱలేరు

తే. గహనమున నిర్భయాత్ముఁడై యహరహంబు
జాగరూకత నెవ్వఁడు సంచరించు
నట్టిచోరుండు నిఖిలధనాశ విడిచి
యుగ్రతప మాచరించుచు నుండెనొక్కొ. 154

చ. కనకమునీంద్ర రోసినను
గాంతలమీఁద విరక్తి గల్గునే
మునివరుమాన మైనను స
మున్నతయౌవనమత్తకామినీ
జనముఖదర్శనాంతముగ
సాగు యతీశ్వరులైన నొక్కచో
మనసిజుబారిఁ జిక్కుదురు
మానవతీతతిఁ గాంచిరేనియున్. 155

క. మున్ను రతిసౌఖ్య మెఱుఁగని
యన్నవవాఁడైన మోహితాత్ముం డగుచో
నన్నులఁ గనుఁగొనినంతనె
ము న్నెఱిఁగినపూరుషులకు మోహము లేదే. 156

తే. రూపయౌవనసంపద నేపుమీఱు
కాంతయును మగవాఁడు నేకాంతసీమ

నీలుచు నత్తఱిఁ జిత్తము ల్నిలుపలేరు
నిలిపిరేనియు వారువో నియతమతులు. 157

క. అని తలపోయుచు బాంధవ
జనములు చింతాబ్ధి మునిఁగి సత్వరగతి నా
తని సరయ విపినమునకుం
జని రందఱు నొక్కట ససంభ్రము లగుచున్. 158

వ. అప్పు డాశబరులు కబరుల వన్యకుసుమంబు లలంకరిం
చుకొని బర్హిబర్హగుంజాభూషణులై తనుత్రాణశిరస్త్రా
ణంబులు దొడిగి బాణబాణాసనముద్గరపట్టసాద్యాయుధ
పాణు లయి మృగయావ్యాపారదక్షంబులైన సాళువ
పృషతఋష్యృక్షగణంబులఁ గరంబులం దాల్చియుఁ
బదత్రాణంబులు మెట్టియు భక్ష్యభోజ్యంబులమూడియలు
వింటికొప్పలం గట్టియు శీతలజలాసవపూరితంబు లగు
నలాబూకీచకప్రముఖపాత్రంబులు వట్టియు నడచి కేసరి
హరి కరి హరిణ శ్వాపద ఋల్లీ కోలాహలముఖరితంబును
నానాద్రిమగుల్మలతాభిశోభితంబును నయిన ఘోర
కాననంబుఁ జొచ్చి వెదకుచు నెడనెడం బుళిందులు
తమ్ము నెదుర్కొని తోడ్కొని పోవం జని పక్కణం
బుల విశ్రమించుచుఁ దదుపదేశమార్గంబున నరిగి య
వ్వనం బంతయుఁ గ్రిమ్మఱుం గ్రిమ్మఱుచు విస్వరస్వర
సంపద వెలయుఁ బరస్పరంబు నిజకులోచితభాషావిశే

షంబుల సల్లాపంబు లాడుచుఁ బాడుచు శృంగంబులఁ
బూరించుచు సింగంబులగతి లంఘించుచు సారంగంబుల
తెఱంగున దాఁటుచు భల్లూకంబులపెల్లునఁ ద్రుళ్లుచుఁ
గొమ్మమెకంబులరీతిఁ గొమ్మకొమ్మలకు గంతు లిడుచు
నతిదూరం బరిగి బుభుక్షాపిపాసల నలసి సొలసి యంత
నొక్కపుణ్యనదీతీరంబున వివిధతరుషండమండితం బయి
మనోహరంబైన వనంబుఁ జొచ్చి పథశ్రాంతి యపన
యించి యనంతరంబ విమర్శించునెడ నచ్చేరువ ముని
వేషధరుండును గుశాసనసమాసీనుండును నై గురూక్త
క్రమంబునఁ దారకమంత్రంబు జపియించుచు నన్యచింత
లుజ్జగించి మనోబుద్ధులు పరమాత్ముం డగు రాఘవు
నందుఁ జేర్చి జ్వలజ్జ్వలనసంకాశుండై యున్నయచ్చోర
భూపతిం గని శబరవేషభీషణభాషణంబులు లేమించేసి
యగుం గాఁ డనుచింతం గొంతసేపు నిల్చి పెద్దయుం
బ్రొద్దునకు నగు నగు నని నిశ్చయించి తత్సమీపంబు
నకుం జేరి నమస్కృతియును స్తుతియునుం గావించి
యతనితోఁ నిట్లనిరి. 159

చ. కొమరులు నన్నదమ్ములును
గూఁతులు గోతులు బంధుమిత్రవ
ర్గములును నీపదాబ్జములు
గానఁగవచ్చిరి వీరి నందఱన్

సుమహితలీలచేఁ గరుణఁ
జూడుము దీనుల నీయధీనులన్
మముఁ బనిగొమ్ము లెమ్ము గరి
మం దప మేఁటికి నీకుఁ గానలన్. 160

క. బహుజనరక్షణదక్షుఁడ
వహహా తపమాచరింప నగునే నీకున్
మహితమహీసురవరు లి
మ్మహిఁ జేయుతెఱంగుసేయ మనకుం దగునే. 161

తే. దానధర్మము లొనరింప ధనము లేక
వ్రితములను దీర్థయాత్రోపవాసములను
గాత్రము కృశింప స్వర్గసౌఖ్యంబు గోరి
తపము సేయు దరిద్రుం డుదారనియతి. 162

క. క్షితి జనతతి నిరసించుట
నతులగతి న్మాటలాడ నర్హత లేమిన్
మృతునకు దరిద్రునకు సం
తతమతి గణుతింపఁ దారతమ్యము గలదే. 163

క. పరగేహములకుఁ బలుమఱు
దిరుగుచు నాఁకటికి నోరులఁ దిరియుదు రెపుడున్
దురితాత్ము లగుట శునకము
దరిద్రుఁడును నొక్కరూప ధర నూహింపన్. 164

చ. చెలఁగి యపాత్రదానములు
చేసి దరిద్రుఁడగుం జగంబులన్
బలియుదరిద్రభావమునఁ
బాపము లెప్పుడు నాచరించు న
క్కలుషదశార్తిచే నిరయ
గామి యగు న్నరుఁ డిట్ల వెండియున్
వెలయు దరిద్రుఁడై పరగు
వెండియుఁ బాప మొనర్చు నెంతయున్.

తే. వృత్తశీలతపఃక్రియాశ్రీవిభాసి
యై దరిద్రుఁడవంతసౌఖ్యంబుఁ గాంచు
నట్లు నేయక దుర్వృత్తుఁడయ్యెనేని
నాపదలఁ గుందు జన్మజన్మాంతరములు. 166

మ. ధనవంతుండు తపంబు సేయఁదగునే
దానలబు గావించి న
ద్వినుతిం జెందఁగరాదె తత్క్రియకు ను
ర్వీం దీర్థయాత్రల్ దపం
బును శీలంబును దేవపూజయు సమం
బుల్ గావు మత్యుగ్రుఁడు దా
ననవద్యస్థితిఁ బాత్రదానమునఁ బు
ణ్యాప్తిఁ గాంచుం దగన్. 167

చ. సురుచిరపాత్రదానమునఁ
జూవె ధనాఢ్యుఁ డగు నర్థనాథ్యవి
స్ఫురణ నొనర్చుఁ బుణ్యములు
పుణ్యమునం దివిదంబుఁ జెందు న
ప్పురుషుఁడు విత్తవంతుఁడును
భోగియు నై జనియించుఁ గ్రమ్మఱన్
సరసధనాఢ్యు లిచ్చటనె
స్వర్గసుఖంబులు గాంతు రున్నతిన్. 168

చ. అరుదుగఁ ద్యాగభోగముల
కర్థము రూపసి యైనయాలు నీ
శ్వరచరణాబ్జభక్తియును
సజ్జనసంగతియుం గులీనతా
గరిమయు సత్కవిత్వమును
గాతగ్రపట్టుత్వము గల్గువారిక్
వరుస మనోజ్ఞభోజనవి
వర్జితపూర్ణము స్వర్గ మేటికిన్. 169

చ. ఒడమె *గడించి యుంచితి వ
యో యది దాన మొనర్పరాదె యి
క్కడిఁదితపంబు లోకమునఁ
గల్గుకిరాతులు సేయువారలే

* కడిదిది—వ్రా. ప్ర.

తొడిఁబడ వేఁటలాడియును
దొంగిలియును న్మనువారుగాక యె
క్కడితప మేఁటిసత్యగుణ
గౌరవముల్ మనజాతి కియ్యెడఁ. 170

తరల. సవితృతేజులు నీతనూజులు సాధువృత్తసమన్వితుల్
దివిజసమ్మితు లార్యవర్యులు దీప్తమూర్తులు వారిచే
భువి దివిఁ సుఖ మబ్బు నీకుఁ దపోవిధిం గృశియించినన్
భువనమోహనసౌఖ్య మబ్బునె బుద్ధి లోనఁ దలంపుమా.

క. సుతహీనుఁడు గతిహీనుఁడు
సుతవంతునిఁ బూజసేయు సురగణ మెపుడున్
సుతవంతుఁ డుత్తముఁడు స
త్సుతవంతుం డుభయలోకసుఖములు గాంచున్. 172

తే. పుత్త్రిరక్షణ మొనరించుమాత్ర మెవ్వఁ
డధమవిధుల నుపార్జించు నర్థ మవని
నతనిఁ గల్మషనికరంబు లంట వెపుడు
నంబుకణములు పద్మపత్త్రంబుఁ బోలి. 173

సీ. సుతియింపుదురు గృహపతి మునిప్రవరులు
దేవతలును బితృదేవతలును
బధిరపంగ్వంధకబ్రహ్మచారుల కెల్ల
గృహమేధి కెలనితంగేటిజున్ను

ధారుణీశ్వరులైనఁ దస్కరవరులైన
నాశింపుదురుగో గృహాధినేత
గృహివృద్ధిఁ గోరుదు రెల్లవేళలయందు
నతిథులు యతులు దిగంబరులును
తే. నాశ్రమంబులలో గృహస్థాశ్రమంబు
మేటి యందు విరక్తులై మెలఁగుయతుల
వర్తనము శాతతరతరవారిధార
మీఁద నటియించు చందమై మెఱయుఁగాదె. 174
క. రుంద్రిగతి తురగములగతి
నింద్రియములు పరువు లిడ నిరీహతతి ని
స్తంద్రిమతి వాని నాఁగని
సాంద్రయశుం డైనయతియుఁ జను దుర్గతికిన్. 175
ఉ. కావున నాలసింపక య
ఖండితసౌఖ్యరమావిలాసివై
నీ విటు లేచి రమ్ము మహా
నీయజనస్తవనీయశౌర్య మా
భావము లుల్లసిల్లఁగ న
పారకృపారసధార మీఱ సం
భావనచేసి యేలుము శు
భంబులు చేకుఱు నీకు నెల్లెడన్. 176
వ. అని యిట్లు బోధించునప్పలుకులు చెవిం జేర్పక యతండు

బధిరుని తెఱంగున నుండుటయుఁ జింతాక్రాంతస్వాంతు
లై వారలు వెండియు నిట్లనిరి. 177

తే. చోరబాధానివృత్తి కై క్రూరబుద్ధి
నెవ్వఁడో మందుఁ బెట్టి నిన్నిట్లు పెట్టి
వానిఁ గావించె నక్కటా వానిఁ గనిన
నేము గురుపూజ సేయమే యిందఱమును. 178

తే. అతఁ డిక్కోన వెడలి యెం దరిగెనొక్కొ
యింక నెఱుఁగంగరా దయ్యె నెఱుఁగఁబడినఁ
దనువ్రగల యంతకాలముఁ దలఁచుకొనఁగ
నొనర సంభావన యొసంగి యనుపలేమె. 179

వ. అని పల్క తమలో నిట్లని యూహించిరి. 180

ఉ. మందులు మంత్రితంత్రములు
మందులుగా నొనరించుఁగాక ని
ష్పందతరోపలక్రియ న
భాషితభావులుగా నొనర్చునే
యెందును మున్ను విన్నయది
యేనియుఁ గన్నది యేనీఁ గా దిఁ కే
మందు మమందరోగగుణ
మయ్యెనొకో యిది వీని కయ్యెడ. 181

తే. తెవులుతప్పులై నఁ బడియుండి నవయకున్నె
భంగసంగతనిజరదంగయష్టి

బాలభానుప్రభాజాలభాసి యగుచు
నుండఁ బద్మాసనమునఁ గూర్చున్నవాఁడు. 182

వ. ఇట్టినిశ్చలత్వంబు భూతసంజాతవికారప్రకారంబు గాదు
గదా సర్వసుపర్వగణసమాశ్రయం బైన తుషారధరాధర
శిఖర ప్రాంతకాంతారాంతరంబున భూతంబులు చోరం
జాలునే యెట్లయినం బిశాచోన్మాద మద విధారణచణ
మంత్రప్రవణులయిన వైద్యులం దెచ్చి వీనివికారంబు
డిందం జేయుదము మఱేయును.

ఉ. కొందల మంద సందడిగఁ
గూఁత లిడుఁ మఱి యిత్తెఱంగునఁ
సందెజపంబు వేమమునఁ
జల్వనె యొండుగవంబు లైవ! నీ
చందము చూడ భూఁపనపి
సాసఫు వీనిని సోఁకఁబోలు ము
న్నందఱిలోన నెక్కు డని
యందురు పోరిడలు నేలవేలుపుఁ. 184

క. దయ్యములకు నొడయండవు
కుయ్యిడ ముగ్గిచ్చులను మన్నిగొన్నఁ జొచ్చితి వీ
వియ్యడవిలోన భూఁపున
దయ్యము మము నెమ్మిఁ బనుపు దండము వీఁపున్. 185

వ. అని పల్కు వారలపల్కులు రామనామామృతసంపూరి

తాంతరంగుండై బాహ్యాలోకంబు మఱచి పరమానం
దంబున నున్న యతనికర్ణంబులం బొరకయున్న దుఃఖతు
లై మరల నిట్లనిరి. 186

సీ. ఈమానమున ఫల మేమి గామించితి
మించి స్వర్గంబు గాంక్షించినావొ
యెట్టిదియో స్వర్గ మెఱుఁగుదువే దాని
నెటఁ గాంచి నీ కెవ్వఁ డెఱుఁగఁ జెప్పెఁ
గాలాంతరసుఖంబు గామించి యీయున్న
భోగసంపద వీటిఁబుచ్చఁ దగునె
యాఁకటి కొదవిన యన్నంబు మెసవక
విడిచి భిక్షకు నేఁగువెఱ్ఱి గలఁడె

తే. జపము లెచట నీ వెచ్చట స్వర్గ మెచట
దురితపరులకుఁ దిర్గిదివంబు దుర్లభంబు
కదిసి దుర్మార్గరతుల ఫక్కఁర్మతతియుఁ
జొటిభువి నిడుబీజములొ సమమ కావె. 187

తే. తనదుకులవర్తనమునకుఁ దగనిధర్మ
మాచరించుచు నుండు నరాధమునకుఁ
దక్కఁగీయలు నిష్ఫలతఁ జెందుఁ దప్తలోహ
కాండసంగత మగు జలకణముఁ బోలి. 188

క. ధర ననుచితకర్మపరి
స్ఫురణంబున నరులు స్వర్గముం జెందుదురే

వరిగింజల గోధూమాం
కురవితతి సముద్భవం బగునె యెందైన. 189

తే. నియతకర్మంబు లొనరించి నీచతముఁడు
స్వర్గసౌఖ్యంబు గాంచుట సందియంబు
చేరి మదగంధబంధురసింధురంబు
సూచిరంధ్రాంతరంబునఁ జొచ్చి చనునె. 190

వ. కావున నీవృథాపర్యాసంబున ఫలం బేమి గలదు
వల్కలాజినంబులు గట్టి నిరాహారుండవై శీతవాతద్యోత
మశకమక్షికాదిబాధితుండ వగుచు దుష్టమృగాకీర్ణం
బయిన యివ్వనంబున నవయనేల యూరక యింటికిం
జనుదెంచి యథేప్సితభోగంబు లనుభవింపుము చోరధర్మ
నిర్మాణప్రష్ట వగు నీవీకష్టంబునం జెందుటకారణంబుగాఁ
జోరవీరు లగుపుళిందు లందఱు నిరాశయభావంబునఁ
గుందుచుండుదు రని పెక్కుతెఱంగుల నతని బోధించు
క్రించుచెంచులం గనుంగొని యందు దేశకాలవిభావజ్ఞుం
డును మహాప్రాజ్ఞుండును నగు నొక్కజరచ్చబరుండతి
వారల కిట్లనియె. 191

ఆ. మీరు వచ్చుటయును మీ రనుపలుకులు
సీతఁ డెఱుఁగఁ డిప్పు డించుకయును
సంగ్రహానివృత్తి శమదమసంపత్తి
యెసఁగు దపము సల్పు చున్నవాఁడు. 192

తే. పదలె నైహికసుఖము సర్వంబు నితఁడు
వెలి మఱచె దేవతోధ్యానవిలసనమున
సురలనైనను గనుదోటి చూడఁ డింక
మాట లాడునె మనతోడ మౌన మెడలి. 193

ఉ. ఈతఁడు ధర్మవర్మితన
మిద్ధగురుపర్వరోదిష్టని
ఖ్యాతమనూత్తమోదయద
ఖర్వమహామహోన్నతగాత్రుఁడై
శీతరుచిమణీరమణుఁ
జిత్తసరోరుహపీఠి నిల్పి ని
ర్ధూతరజస్తమస్తముఁడు
దూరితకాముఁడు నయ్యెఁ గంటిరే. 194

వ. మునితకర్మసముద్భవంబు లగుభోగంబులు వెద్దగాలం
బనుభవించివిరక్తుండయ్యె నైరాగ్యవంతుఁడను ముక్తుండు
నగు నితనికతంబున మనకులరవు పవిత్రం బయ్యె నితం
డిట్లు తపంబు సేయుఁ గాక నిర్బంధించవలవ దీనియమం
బున కంతరాయరవు వల్పినఁ బ్రత్యవాయ మగు మరి
యుం డని తెల్పిన హరులమే బళ్ళాత్రావంబునఁ దమ్ము
వమకులంబును నిందించుకొని దుఃఖరచుచుఁ గ్రమ్మఱ
నిజనివాసంబులకుఁ బరిగి రని చెప్పి సూతుఁ డిట్లనియె.

తే. అడరి బడబాగ్ని నడులయు బ్బడఁచునట్లు
పాతకవ్రాతముల డింపు పటుచుచుండు
నెట్టిమంత్రంబులును సాటియే ధరిత్రి
రామనామమహామంత్రరాజమునకు. 196

వ. పరబ్రహ్మవాచకం బయిన రామనామంబు స్మరణమాత్రంబునఁ బాతకిజనంబుల పాతకసంఘాతంబులవలనఁ దరియింపంజేయు నిందులకుం బుల్లింమండ పరిమాణం బంతియ కా దీయర్థంబు దెలుపు నొక్కయితిహాసంబు గలదు వివరించెద వినుండు. 197

క. సోమార్పితమానసులై
రామకథామృతము గోరిరసికులు ధన్యుల్
రామకథ చెవులఁ జేర్పని
యామర్త్యునిజని నిరర్థ మగు మర్త్యజన్మ. 198

మ. సకలాగమాన్నాయపురాణపారగుఁడు ని
ష్ణాతుండు విద్వజ్జన
పరిపాకానందకరుండు సత్యవచన
[illegible]
త్యకలంకుండు జితేంద్రియుండు శరణా
యత్తైకచిత్తుండు నై
యొకవిప్రుం డొకయూర నుండు మృతో
ద్యోక్తం బర్థిం బల్కుచున్. 189

తే. అతఁడు కాశీపురంబున కరుగఁ దలఁచి
యగణితం బైన స్వాపతేయంబుఁ గొనుచుఁ
జనియె నిశ్శ్రేయసాపేక్ష కొనలుసాగ
ధర్మకర్మాభినిరతుఁ డై చారిఁబట్టి. 200

వ. ఇ ట్లొక్కరుండునుం జనిచని యమ్మార్గమధ్యంబున
నొక్కయెడ. 201

సీ .మరుతూపులో యివి మరుతూపు లగునేని
విగతరజోద్యుత్తి వెలయు నెట్లు
జక్కవలో యివి జక్కవ లగునేని
యళు కొంది యెగయక నిలుచు నెట్లు
శశిబింబమో యిది శశిబింబ మగునేని
నిష్కళంకస్ఫూర్తి నెగడు నెట్లు
పులినస్థలమె యిది పులినస్థలం బేని
నివ్వీవాహతటాప్తి నెఱయు నెట్లు

తే. లనఁగఁ గన్నుల చన్నులు నానసంబు
కటిభరంబును దనరార్చు గాంతుతోడి
బాల్యయులక నేఁగుదెఁ బోలు బ్రాఁతి నొకతేఁ
గనియెఁ గిసలయసుకుమారగాత్రి నతఁడు. 202

వ. అదియును. 203

చ. యువజనమర్మనిర్మథన
యుక్తికి వాఁడిగ నూఁగు భావసం

భవునిశిలీముఖంబు లసఁ
బొటిలి చూపులు రత్నకుండల
ప్రభావిమలశోణపాళికల
పై నొరయు న్మణిహారదీధితుల్
రవికిరణాచ్ఛదీప్తికిఁ ది
రంబుగ మూర్మలయ న్మెలంగుచున్. 204

చ. అవయవమంజులత్వమును
హారిసువర్ణసవర్ణమూర్తియు
న్నవనవయౌవనోన్నతియు
నాకమృగాక్షుల కైనఁ గోరికల్
దవులఁగఁజేయు నయ్యువిద
దారసిలె స్వలఁ జిక్కి జక్కవల్
మిపులఁ బెనంగులీలఁ జను
మిట్టలఁ గంచెల పిక్కటిల్లఁగన్. 205

ఉ. వేణి కటి న్నటింప నర
విందదళోదరనోదరప్రభం
బొణులు చెంగలింపఁ బద
వల్లవరక్తిమ సాంధ్యరక్తిమన్
గేణి యొసర్ప నొక్కమృదు
గీతము పాడుచు సంపీతిఁ బై

వీణియఁ జేర్చి వచ్చు నలి
వేణిఁ గనుంగొని మోహితాత్ముఁడై. 206

తే. ఇట్లు మోహించి విప్రుఁడయ్యింతితోడి
సరససల్లాపశోభాగ్యగరిమఁ గూడి
నడువ నుత్సుకుఁడయ్యె సుందరులఁ గాంచి
యెట్టిపారును బుది నిగ్రహింపఁగలరె. 207

వ. కొన్నియడుగులు నడచి యప్పడంతి కిట్లనియె. 208

ఉ. ఇందునిభాస్య యెచ్చటికి
నేఁగెద వెందులనుండి రాక నీ
యందముఁ జూచి నాతనువు
నర్థముఁ బ్రాణములుం గృతార్థతం
జెందెఁ నశేషరాజ్యకమ
చెందినచందము నొందె డెంద మా
నందరనార్ద్రితం బరఁగె
నాఁకొ మనోజునిశాతబాణముల్. 209

సీ. నీదరహాసకాంతికి సాటిగాక చం
ద్రిక మించుఁబోకన్నీరు నించు
నీదంతరుచిఁ బోల నెఱి వజ్రములు శోణ
కమణాపేక్షణ నొందిఁ గరిమఁ దొరఁగు
నీలోచనయుగంబుఁ బోలఁ జకోరికల్
వరిసి వెన్నెలఁ గోరి తపములుప్పు

నీ రదచ్ఛదదీప్తి గోరి బింబంబు ప
ద్మిజరాజు ననిశంబుఁ దృప్తి నూన్చు

తే. నీయలసయూనదశ పూన నేర్పులేక
సమదశుంభీంద్రిడింభంబు లమితలజ్జఁ
దూలి కేళీకళావ్యాజ దోహలమున
ధూళి యుద్ధూళనమునేయుఁ దోయజాక్షి. 210

క. మరుఁ డూర్వీడు పికవాణీ
నిరతము ననుఁ మనుపు నీలనీరదవేణీ
కరుణఁ గను మరుణపాణీ
పౌరి నీదగు నాజ్ఞఁ గడవఁ బులినశ్రోణీ. 211

వ. అనిన నవ్వనిత తీర్థయాత్రాప్రసంగవశంబున వచ్చితి
వారణాసికి నరిగెద నని చెప్పి యతని కిట్లనియె. 212

చ. సతతనిసర్గభీరువులు
సారసగంధులు దారు సాధుసం
గతిఁ జని రేని భీతిలరు
కాంతలు శీలగుణాదిరక్షణ
స్థితి విలసిల్లఁగావలయు
శీలవిహీనతఁ గుందునట్టి య
య్యతివలు సేయుపుణ్యము ని
రర్థము గున్ ధరణీసురోత్తమా. 213

సీ. జారులు చోరులు నారుల నర్థంబు
హరియింపఁ దలఁపుదు రట్లు గాన
జారచోరులతోడ సహవాస మొప్పదు
మిముబోంట్లసంగతి మెలఁగఁ జన్నె
నీపల్కు-పల్కులనెఱి చూడ నీయందు
జారత్వవిస్ఫూర్తి సహజ మయ్యె
నైరాగ్యయుతుఁడ నై వారణాసికిఁ జను
వాఁడ వింతులమీఁద వాంఛ దగునె

తే. జారులకు దూషకులకును చోరులకును
ధరణి నబ్బదు తీర్థయాత్రాఫలంబు
కృపణు దీను వ్రతస్థునిఁ గృశుని నైన
మరుఁడు బాధించుఁబో యింక మాట లేల. 214

తే. వనము నేకాంతగతియు జవ్వనము ధనము
తొలుత మదహేతువులు దల్లితోడ నైనఁ
దోడఁబుట్టువ్రతోఁ గూఁతుతోడ నైన
నెనసి యేకాంతమున వసియింపఁ దగదు. 215

తే. ఇంద్రియంబులు విద్వాంసునేనిఁ గుంచు
నవియుఁ గడు బలవంతంబు లగుటఁజేసి
యంగనాసుఖ మణుమాత్ర మైన సంగ
నదియు నిహపరములభీతి నావహించు. 216

తే. వేశ్య హరియించు నెటిమించు విత్తసమితి
దాసి ఓకార్చు ఘనతపోధనసమృద్ధి
విధవ యాయువు సిరియును వీటిఁబుచ్చు
నన్యరామ యీయన్నియు నపహరించు. 217

క. జారునకుం బరలోకము
దూరం బగు ధనము వొలియు దుఃఖము లొదవ్రఁ
జారుం డపూజ్యవృత్తి కిఁ
గారణ మగుఁ దచ్చరితము గాల్పనె విపశ్చి. 218

సీ. జారుని భూపతి గాటేయ నొందించు
జారుని నిందించు జనము దినము
క్షణికసుఖంబైన జారత్వమున మన
కిరుపురకును ఫల మేమి గలుగు
నైహికసౌఖ్యంబు లాసించెడేనియుఁ
బరలోకసుఖమైనఁ బరిహరింపు
మటఁ బరలోకసుఖాదరమతివేనె
యైహికసుఖములయాస మాను

తే. మీవు చంచలమతిని మహీసుపర్వ
వ్రితము లొనరించుచును బతివ్రితలలోన
ఖ్యాతి గాంచితి విపశ్చివంశాభిజాత
నేను ని న్నెట్లు వరియింతు నెఱుఁగఁ జెపుమ. 219

వ. అనిన విని విప్రుం డిట్లనియె నోమానిని నీ వనినయట్ల
క్షణమాత్రపర్వత సంబునఁ బ్రత్యవాయంబు సంభ
టిల్లుఁ బరలోకవిరోధి యగు నిది యథార్థంబ యిదియె
వివాహపూర్వకం బయ్యెనేని మనకీద్దఱకు నిర్భయనిరతి
శయానందంబు సెందు నీయాశయంబును నిదియ కదా
యని పల్కి యావజ్జీవంబునుం గూడి యుండుటకు
సమయంబుచేసి యొడంబఱచి విధ్యుక్తంబుగాఁ బాణిగ్ర
హణం బాచరించి దానిం గూడి సురతకేళీలోలుం డై
తత్పాకాన్నంబు భుజియించుచు సధమజనుండు నిధిఁ
గన్నచందంబున నానందసందోహనిమగ్నమానసుం డై
యుండె నిట్లు. 220

తే. అదియు నతఁడును దంపతు లగుచుఁ బ్రేమ
లిరువురకు నొక్కచందమై యింపునింపఁ
గూడి క్రీడించుచును జని వేడు కలరఁ
గాశిఁ జేరిరి ధనధాన్యకలితు లగుచు. 221

ఆ. అవ్విధమునఁ జేరి యతఁ డింతియును దాను
నుల్ల మలర నొక్కయిల్లు గట్టి
యందు నధివసించి యన్నదానముచేసె
వారణాసిఁ గాశివాసులకును. 222

తే. యతులకును మానివరులకు నతిథులకును
వ్రతపరాయణులకుఁ దీర్థవాసులకును

నతులభక్తిఁ జతుర్విధాహార మిడుచుఁ
గాఁపురముచేసె నక్కాశికాపురమున. 223

మ. అమితస్వర్ణసవర్ణసూపరుచి యా
హా సిద్ధసిద్ధార్థక
ర్దమసంమిశ్రితపాడబపర్పతతి యా
రా రామఠామోదవి
భ్రమసంభావితశాకసౌఖ్యము భళీ
రంజిల్లు హైయంగవీ
నమునాం పేమన నంచు మెక్కుదురు కాం
త న్మెచ్చుచుఁ భూసురుల్. 224

మ. కలమాన్నంబును గోస్తనీకదధికా
ఖర్జూరమాకందస
త్ఫలముల్ తేనియ జున్ను పానకములుం
బచ్చళ్లు నొబ్బట్లునుం
బులగంబు న్వడియంబు లప్పడములుఁ
బూరెల్ రసావళ్లుఁ జ
క్కిలముల్ వెట్టఁగ మెక్కి భూమివిబుధుల్
గీర్తింతు రత్యొయ్యలిన్. 225

మ. తగ వేఱొక్కనియింట నోదనమ *యే
తత్సామగాయంబు మె

* పాఠభేదము — ఏతత్సామగాయం నాస్తే" (నాస్తి శబ్దము గ్రాహ్యము.)

చ్చుగ నివ్విపు్రనియింటిభోజనము *తే
జోవా ♦పృణంతంచయున్
సాగసుల్ మీఱు కీయదశ్వమేధ యని యం
చుఁ వేదభాషావిశే
షగతిఁ భూమిసురవ్రజంబు రసనా
చాపల్య మేపారఁగన్. 226

ఆ. ఇట్లు తృప్తి నొంది హృదయంబు లలరార
దానిపాకచతురతామహిమయు
సతనిశ్రద్ధ తాల్మి యనుకంపయును నెంచి
పొగడు నన్వహంబు బుధజనంబు. 227

వ. ఇవ్విధంబున వార లతిథిసపర్య యొనరించుచుఁ బ్రసిద్ధు
లై యన్యోన్యానుకూ్తం బ్రవర్తిల్లుచుఁ గాశీపురంబునం
గాఁపురంబు సేయుచు నుండి రిట్లు పెద్దగాలం బరిగిన
యనంతరంబ యతండు దానివేషభాషావిశేషంబులవల
నను మజ్జనభోజనాలంకారాదికర్మంబులవలనను రతివ్యవ
హారకథాకథనంబులవలనను విప్రకులోచితవృత్తంబు
లేకుండు టరసి సందియంబు నొందుచుఁ జింతాక్రాం
తుండై యొక్కనాఁ డేకాంతంబున దానితో నిట్లనియె.228

---

* "తేజోవాఽజ్యం" (ఆజ్యము) ♦ "పృణన్తంచ పపురించ"(పప్వు)కీఁయద
శ్వమేధ స్సమృద్ధ్యై" (సమృద్ధి)

ఉ. సుందరి సీదువర్తనముఁ
జూచిన బ్రాహ్మణజాతిధర్మ మే
చందమునందు లే దిపుడు
సందియ మేల నిజంబు దెల్పు మీ
వెందుల నుందు ముందు కుల
మెయ్యది నీతలిదండ్రి లేగతిం
జెందిరి జాతి దాఁచినను
చెయ్వులు డాఁగునె మాట లేటికిఁ. 229

తే. ఎలయుచెయువ్వులచేఁ గులం బెఱుఁగఁ బాడి
తెలియ నగు శీలమున జన్మవిలసనంబు
భాషణంబుల విద్య యేర్పాటు నొందు
రూపమునఁ దెల్ల మగుచుండు రుచిరమహిమ. 230

తే. అనుడు నదియును విప్రకులాభిజాతఁ
గా నని యథార్థముగఁ బల్కఁ గని యతండు
వేఁడి నిట్టూర్పు నిగుడించి విన్నఁబోయి
పోయి యవ్విధ మెఱిఁగించె భూసురులకు. 231

శా. ఆకాశీపురవాసు లందఱును ము
న్నాదుష్టజాత్యంగనా
పాకాన్నంబు భుజించుచుండుటను ద
త్పాపిష్ఠదుర్భాషితం

వాకర్ణించి తదీయచర్యకు నితాం
తాశ్చర్యముం జెంది హా
హాకారం బొనరించుచుం బలికి రి
ట్లన్యోన్యముల్ దీనతన్. 232

సీ. కలుగు జాతిభ్రంశకరముఖ్యబహుళదో
షములు పరాన్నభక్షణముకతనఁ
గులశీల మెఱుఁగక కుడుచు నన్నముకంటె
గరళమాంసాదిభక్షణము లెస్స
యస్యపాకము మాని యాత్మపాకాన్నంబ
భుజియించువారలు పూజ్యతములు
మిగులఁ బరాన్నంబు మెసవువారలకును
గామాంధులకుఁ బుణ్యగతులు గలవె

తే. యహహ శ్రీకాశి యెచటఁ బరాన్న మెచట
బ్రాహ్మణాధముఁ డెచ్చట బవిసి యెల్లఁ
దూల మనబుద్ధి బూరెలపాలుచేసి
యెఱుఁగక భుజించితిమిగదా యిన్ని నాళ్లు. 233

తే. వీఁడు మదనాగ్నిఁ జెడియెఁ గొర్విపోఁడి దటిఁగి
మనము జఠరాగ్నిఁ జెడితి మిమ్మాయ దెలియ
కేమి సేయుదు మెచటికి నేఁగువార
మీయఘమునకు నిష్కృతి యెండు గలదు. 234

క. భోజననియమస్థితిచే
రాజిలుభూదేవుఁ డిహపరసుఖాఢ్యుఁ డగున్
భోజనము పరీక్షించిన
యోజ వధూజనపరీక్షయుం జేయఁదగున్. 235

మ. అని కాశీనగరాధివాసు లగు వే
దాంతార్థవేదుల్ తపో
ధనులున్ శ్రోత్రియులున్ యతుల్ వ్రతపరుల్
ధర్మిష్ఠులున్ శాస్త్రవి
జ్ఞనులున్ మహానులు బ్రహ్మచారులును దు
స్తారవ్యథం గుంది యొ
య్యనఁ దత్పాపము వాయఁజేయుటకుఁ బ్రా
యశ్చిత్త మర్థించుచున్. 236

తే. అచట శమదమసంపన్నుఁ డైన యొక్క
యతివరునిఁ జేరి వందనం బాచరించి
స్వామి యిది యొక్కపాపంబు సంభవించెఁ
దెలియ వినుఁ డని యిట్లని పలికి రపుడు. 237

సీ. ఈపట్టనమున మహీసురాధముఁ డొక్కఁ
డతిథిపూజారతి నన్నదాన
మొనరించుచుండ మీరును మేము వానింట
నెప్పుడు భుజియింతు మెఱుకమాలి

యాతనియాలు బ్రాహ్మణి గాదు సరసాన్న
మారగింపఁగఁ బెట్టె నదియు మనకుఁ
గుడిచినయన్న మప్పుడ జీర్ణ మగుఁ బోప
వితతి యంతంతకు వృద్ధిఁ బొందుఁ

తే. గలుగు నొకపరి చేసిన కలుషమునకుఁ
బ్రాచితము దుష్కృలాంగనాపాకశాక
పూపసూపాన్న సంతతభుక్తి జొక్కు
మనయఘమునకు నిష్కృతి యెనరఁగలదె. 238

క. నీచతరకర్మకరణత
నాచారవివర్జనమున నాలస్యమునన్
నీచాన్నభోజనంబున
నేచియుఁ జెడు భూసురుండు మృత్యువుపాలై. 239

ఆ. అఘవిశిష్ట మగుపరాన్నంబు భుజియింపఁ
గలుషపరులకైనఁ గా దనంగ
వ్రితతపోజపోపవాసాదినిర్మల
ధర్మకర్ములకును దగునె తినఁగ. 240

మ. అని పల్కి న్వాని యమ్మహామహుఁడు హా
హా యంచు నాదుష్టభా
మిని శ్రావించి యచంచలప్రతిభ నో
మీనాక్షి నీ వేకులం

బున జన్మించితి శీల మేకరణి నీ
భూమీసురుం డేవిధం
బున నిజ్జేరె నిజంబు దెల్పు మన న
ప్పూఁబోఁడి తా నిట్లనున్. 241

తే. తగనికార్యంబు సేయంగఁ దగదు బుధుఁడు
మొదల చేయకమానిన నదియె లెస్స
పూని యజ్ఞానమతిఁ జేసెనేని మరల
నది పరీక్ష యొనర్చు టనర్హ మండ్రి. 242

తే. నన్ను నవ్విపుఁ డొకకాననంబులోనఁ
గాంచి కామించి ననుమించఁ గలసిమెలసి
యంత నాచేతిపక్వాన్న మారగించె
నిపుడు నాజాతిఁ దడవిన నేమి గలదు. 243

సీ. ఈద్విజాధము నన్ను నిట్లు దంపతులుగా
దైవంబు గూర్చె నింతయు నిజంబు
రతికాంక్ష సేయుదు రతిపలు గావున
రతిఁ జొక్కుతనకు దుష్కృతము గలదె
సదమలద్విజజాతిసంజాతఁ గాను నే
నితఁడు మత్సంగతిఁ బతితుఁ డయ్యెఁ
గదిసి తదన్నభక్షణమున వారణా
సీవిపు లందఱుఁ జెడిరి పిశపఁ

తే. దాఁ జెడుటగాక జాతి కంతకు నితండు
చేటు గావించె నిం కేమి చెప్పఁ గలదు
మనకు నెవ్విధి నింకఁ బావనత గలుగు
నవ్విధానంబు గావింపు మనఘచరిత. 244

వ. అని పల్కిన విని దానిదుర్జాతిసంజాతఁగాఁ దెలిసి యతం
డు చింతించుచున్న సమయంబున. 245

సీ. కాశ్య పాత్రి వసిష్ఠ గాధేయ గౌతమ
జమదగ్ని వృద్ధగౌతమ పులస్త్య
శక్తి గాలవ పరాశర రోమ శాగస్త్య
కపిల భారద్వాజ కణ్వ పులహ
గార్గ్య విదర్భ మార్కండేయ దేవల
నారద పర్వత క్రూరపాణి
శృంగి మేధాతిథి బృహదగ్ని సంవర్త
కశ్యప వ్యాస మంకణ శమీక

తే. విజయ రుచిక విభాండక శ్వేత కేతు
గౌరముఖ ధౌమ్య జై మిని మారకాది
మునులు మణికర్ణికాతీర్థమున మునిగి
యందు మాధ్యాహ్నికక్రియ లాచరించి. 246

క. తత్తటి నిలువఁగ వారిం
దత్తఱమునఁ జేర నేఁగి తద్భూదివిజుల్

చిత్తములు గలఁగఁ బ్రాయ
శ్చిత్తం బర్థించి ప్రణుతిసేయుచు భక్తిఁ. 247

వ. తద్వృత్తాంతం బాద్యంతంబు వివరించి యి ట్లనిరి. 248

చ. సతతము వాక్తనూహృదయ
సంజనితాఘనిదాఘ మాఱ ని
ష్కృతి యొనరింపఁగావలయుఁ
జేరి విచక్షణుఁ డంతఁ బాయు దు
ష్కృతతతి దాన ముక్తి యగు
సిద్ధము గావున నార్యవర్యస
మ్మతమునఁ గర్మ మారసి గ్ర
మంబున నిష్కృతిసేయ నొప్పగుఁ. 249

ఆ. పాపరహితుఁడైన నోపిక నిష్కృతి
కాయశుద్ధికొఱకుఁ జేయవలయు
ననిన దురితచరితుఁ డనయంబు ఱా నది
సేయకున్న నెట్లు చెందు శుద్ధి. 250

సీ. అజ తురంగమ మృగ గజ మహిషాదిక
ఖరవధల్ సంకలీకరణ మయ్యె
మలినీకరణ మయ్యె మద్యపానంబును
నండజ కీమి కీటకాదివధలు
వాణిజ్య శూద్రసేవా ముష్టమితర్జిత
లట యపాత్రీకరణాఖ్యఁ బరఁగు

పుమైథునము దుష్టభోజనాదికము జా
తిభ్రంశకర మనఁ జేజరిల్లు

తే. నన్యదురితంబులు ప్రకీర్ణకాఖ్యఁ దనరుఁ
దగ రహస్యప్రాశ్చిత్తకృతంబు లగుచు
వఱలు సీరీతిఁ బాతకావళికి నెల్లఁ
గలదు నిష్కృతి దుష్కృతకర్మ్మలకును. 251

వ. కావున జాతిభ్రష్టుండగు నీకష్టవిపు్రనింటఁ గుడిచిన దురితంబువలన మమ్ము నందఱ నుద్ధరింప మీర కాని యీండు శరణంబు లే దని ప్రార్థించుటయు నఖిలపాప్రాయశ్చిత్తవిధిజ్ఞు లయ్యు నమ్మహామును లప్పాపంబు వాప నుపాయంబు గానక చింతించునవసరంబున నందు నొక్క ముసీందు్రండు తత్సభామధ్యంబున లేచి యందఱ కు వినఁ నిట్లనియె. 252

శా. ప్రాయశ్చిత్తముఁ జెప్పెదఁ వినుఁడు పా
పస్తోమనిస్తారకో
పాయం బైనది తన్మహామహిమ చె
ప్పం జిత్రి మె ట్లన్నఁ గా
యాయాసంబును విత్తహానియును లే
కామ్నాయవాగీడిత
స్థాయంబై భవముక్తిఁ బొల్చు నది సం
భావ్యంబు మర్త్యాళికిఁ. 253

మ. తతి శ్రీశబ్దము చెంత, నొక్క- జయ శ
బ్దస్ఫూర్తి చెంతన్, జయ
ద్వితయాంతంబున రామనామ మతిభ
క్తిం గూర్చి య శ్లోకవిం
శతివారంబు జపంబుసేయఁదగు ని
ష్టం దత్క్రియాభ్యాసికిన్
క్షితి గీర్వాణు వధించుపాపమును బ్ర
క్షీణం బగున్ గ్రిక్కునన్. 254

ఆ. దురితకర్మవితతి నిరసించుశక్తి శ్రీ
రామచంద్రదివ్యనామమునకు
నెంతగలుగు నవని నంతపాపము సేయఁ
గలఁడె యెట్టిదురితకర్మఁ డైన. 255

ఆ. అఖలకలుషములను హరియించు హరినామ
మునకు శక్తి యొక్కుఁ డనుచుఁగాదె
యపని విబుధవర్య లతిశేకభీతి ని
ష్కృతులు వేఱవేఱఁ జెప్ప రెలమి. 256

సీ. బ్రహ్మహత్యామద్యపానగుర్వంగనా
గమనువర్ణస్తేయకము లనంగఁ
గలుగుమహాపాతకముల దురన్నభో
జనదుష్ప్రతిగ్రహాజారకర్మ

పైశున్యచౌరతాపరిముఖోపపాతక
పరితతుల నడఁచు శ్రీరామనామ
మదియునుగాక శుకాదిసన్మునులును
యతులుఁ గృతుక్రియారతులు నగుల

తే. ధర్మకర్ములు నొనరించు కర్మములకుఁ
దుదిఁ బ్రిమాదంబుచే లోప మొదవెనేని
కీర్తి వెలయంగ నది హరికీర్తనంబు
కతనఁ బరిపూర్ణ మగు నని శ్రుతులు పలుకు. 257

తే. అన్వయభ్రిష్టులకును దుష్టాత్ములకును
వ్రాత్యులకును సదాచారవర్జితులకు
ఖలులకు నగమ్యకామినీకాములకులకు
శరణ మగు రామనామపంస్మరణ మవని. 258

తే. ఎట్టిదుర్మార్గవర్తనునేని ఘూని
పాపములఁ బాపి వైకుంఠపదముఁ జేర్చు
నఖిలమునిముఖ్యులకుఁ బరమాస్పదంబు
మహిత మగు రామనామాఖ్యమనుజపంబు. 259

క. రేయిటిపాపము రేయిటఁ
బాయంగాఁ జేయుఁ బగటిపాపము పగటిం
బాయంగఁ జేయు నెపుడున్
శ్రీయుత మగు రామజపము సిద్ధముసుండీ. 260

వ. అని పలికి యంత. 261

ఉ. అమ్మని యమ్మహీసురున
కమ్మదిరాక్షికి రామనామమం
త్ర మ్ముపదేశ మిచ్చి సత
తంబుఁ దదన్నముఁ దిన్నవిప్రవ
ర్గమ్ములఁ జేరఁ జీటి యను
కంప దలిర్పఁగ నిమ్మనూత్నమం
బిమ్ముల మీరు నిట్ల పఠి
యింపుఁడు పాపము దీఱు మీ కనన్. 262

తే. కొందఱు శిరంబు లూఁచుచుఁ గొంద ఱేది య
సంగతం బని నవ్వుచు సంశయింప
నమితవిత్తవ్యయపర్యాసములఁ గాని
కా దనుచుఁ గొంద ఱెంతయుఁ గలఁకఁబడఁగ. 263

వ. అయ్యవసరంబున. 264

సీ. నీలోత్పలచ్ఛాయ నేలు మేలునఁ జెన్ను
మీఱు నీలపుడాలుమేనితోడఁ
గర్ణాంతవిశ్రాంతకాంతంబు లై తెలి
దళుకొత్తుపద్మనేత్రములతోడ
సంపూర్ణపూర్ణిమాసాంద్రచంద్రిప్రభ
గ్రిమ్మ నిమ్మగు మోముఁదమ్మితోడ

సౌదామనీదామసచ్ఛామనై ఖరి
డంబై నకనకాంబరంబుతోడ

తే. కరతలాంచితశంఖచక్రములతోడఁ
గౌస్తుభాలంకృతోరువక్షంబుతోడఁ
దేజుగల పాఁపమేపరితేజి నెక్కి
యెలమిఁ బ్రీత్యక్షమయ్యె లక్ష్మీశ్వరుండు. 265

చ. సునియతభక్తియుక్త బల
సూదనముఖ్యసుపర్వకోటియున్
సనకసనందనప్రీముఖ
సన్మునులుం గపిలాదియోగులుం
దను వినుతింప భూషణవి
తానవిభావిభనాభిశోభియై
నరుహలోచనుండు భగ
వంతుఁ డసంతుఁడు చెంత నిల్చినన్. 266

వ. ఇట్లావిర్భవించిన చతుర్భుజుం గాంచి సాష్టాంగప్రణామం
బు లాచరించి యమ్మునీంద్రులు పులకాంచితాంగులును
నానందజలప్లుతాక్షులు నై యద్దేవు నిట్లని స్తుతియించిరి.267

భుజం. యమిస్తోమసన్మానసారామచైత్రీ
య మిత్రక్షపానాయకామేయనేత్రీ
య మేశాయ ధారాధరాభాయ తుభ్యం
నమస్సర్వలోకైకనాథాయ విష్ణో. 268

క. తగ జలచర సూకర నర
మృగ వామన పరశురామ మిహిరకుల బలా
ద్యగణితరూపంబుల నీ
జగములఁ బాలింతు వీవు జగదారాధ్యా. 269

నిరోష్ఠ్యకందగర్భితమణిగణనికరము.

జనిలయరహిత యజనరత
జసరంజన జలజనయన శేరనిధిశయనా
కనకనయనహర ఖరతర
హననా యసఘు కరివరద యజర హరసఖా. 270

(గోమూత్రికాబంధము.)

క. కరివరద దివిజరక్షా
దర వనధరధామగాత్ర దరచక్రికరా
గిరిభరణ దితిజశిక్షా
పర దినకరసోమనేత్ర పరచక్రహరా. 271

తే. శంఖచక్రిగదాఖడ్గశార్ఙ్గహస్త
పూరుషోత్తమ మముఁ గరుణారసార్ద్ర
దృష్టి వీక్షించి రక్షింపు దేవదేవ
యిదె సమస్కృతు లొనరింతు మిందఱమును. 272

మ. అని కీర్తింపఁగ నంత నాహరి యనం
తాదిత్యసంకాశుఁ డి

ట్లను శేషాదిరసాతలేశ్వరులు పృ
థ్వీదాదైత్యుల్ పసం
దనముఖ్యుల్పులు శక్రిముఖ్యసురబృం
దంబుల్ ప్రజానాథము
ఖ్యనిలింపేంద్రులు సావధానమతి నా
కర్ణింపుఁడా చెప్పెదన్. 273

తే. రామనామంబు తారకబ్రహ్మసంజ్ఞఁ
బరగుఁ దన్మహిమంబు శంకరుఁ డెఱుంగు
నమ్మహాదేవునామ మహత్త్వ మర్థి
నే నెఱుంగుదు వేఱొక్కఁ డెఱుఁగఁడరమె. 274

తే. విమలమతితోడ రామనామము జపింప
వలయు వెండియు జపియింపవలయు నదియ
ప్రణవపూర్వకముగ దానిఁ బఠనసేయ
వేదములు సాంగఫలమిచ్చు విప్రులకును. 275

క. తులలేనిసిరులు వఱలుం
గలుషంబులు దొలఁగు గర్వగ్నికి తవమాయా
కలితేర్ష్యావిముఖత ని
శ్చలరామజపంబు సల్పు సద్ధన్యులకున్. 276

తరళ. తొలుత మత్పదభక్తుఁడై శివదూషణం బొనరింప నే
సలరి ముక్తి యొసంగ వానికి నర్థి మత్పదసేవ దా

నలఁతి గాదు పరిశస్తవస్తువు లైన నిచ్చెద నుర్వి ని
మ్ములఁ బదూషకుఁ డైనవానికి ముక్తిమార్గము చేకుఱుఁ.

తే. వరుసఁ బక్షికులంబులో వాయసంబు
పొగ్డి నలుకాలిజీవుల రాసభంబు
యతులలోపలఁ గ్రోధియు నధము లవని
నిందకుఁడు సర్వచండాలుఁ డెందునైన. 278

క. శివనామము మన్నామము
భవతారణకారణములు పంచజననుతుఁ
భూవి విష్ణుఁడే శివుఁ డగు
శివుఁడే విష్ణుండు వాని శ్లేఖరులారా. 279

క. ననుఁ గొల్చుచు హరు నిందిం
చునతండును హరునిఁ గొల్చుచు న్ననుఁ దూషిం
చునతండు నిరయవాసతఁ
గను ఖరకరశిశిరకరుఁడు గలయందాఁకఁ. 280

వ. వెండియు హరిహరుల దూషించువారలపుణ్యం బంత
యు బలిం జేరు నబ్బలిదైత్యున్ బంధించునప్పుడువాని
తో నిట్లంటి. 281

సీ. మురహర పురహర గురుతరదూషణం
బులు సల్పువారలపుణ్యఫలము
నీచసేవయును వాణిజ్యంబు సలుపుచు
యాయజూకులు సేయు యాగఫలము

వేదోక్తమార్గంబు విడిచి వేఱొకదారిఁ
గర్మం బొనర్చు తద్ధర్మఫలము
శ్రద్ధావిహీనతఁ జలుపుదానజపాది
సకలకర్మంబుల సుకృతఫలము

తే. విష్ణుకథఁ జెప్పఁచుండంగ వినక చనిన
ద్రుతతఁ డొకయేఁడు సేయు పుణ్యంబుఫలము
నీకుఁ జేకుఱు నిందు సందియము లేదు
దాననిర్జితసురభూజ దనుజరాజ. 282

వ. అని వరంబొసంగితి నది గావున హరిహరహిరణ్యగర్భుల
నాక్షేపింపవలవదు విష్ణుం డన శివుండన నేన యవ్యయుం
డగుననన్నుఁ బేర్కొన్న సకలదురితవిముక్తి యగు సంది
యంబు లే దీదంపతులు మదీయనామస్మరణంబునఁ గృత
కృత్యులై పరిశుద్ధిం బొరసి రని యానతిచ్చి సకలలోక
నివాసులు గనుంగొన నయ్యిద్దఱను గరుడారూఢులంగా
వించుకొని యథేచ్ఛముగఁజనియెఁగాశీపురనివాసులును
డెండంబులఁ గొందలంబు మాని రని రామనామమహా
త్మ్యంబు దెల్పిన విని సూతునిం గాంచి నైమిశులు
తపంబుసేయం దొరఁకొనిన చోరునివృత్తాంతం బే
మయ్యె నని యడుగుటయు. 283

ఉ. శ్రీవరభాణ బౌణముఖ
సేవకరక్షణదక్ష దక్షయా

గావసరపరిదారితభ
గాచ్ఛవిలోచనపూషదంత దం
తావళకృత్త్యలంకృతని
తంబధృతాహిఫణామణిప్రభా.
భావితకాయకాంతిజిత
పారదనారదశారదాంబుదా. 284

క. భాలానలకీలాచల
కేలీహృతమదన రజితగిరివరసదనా
హాలాహలనీళగళా
జాలంధరగర్వదమన శక్వరగమనా. 285

స్వాగతము. అంబరాంబర కరాబ్జకురంగా
యంబుజాప్తమిహికాంశురధాంగా
యంబుజాసనశిరోంచితభూషా
చుంబితాంఘ్రినఖసుందరవేషా. 286

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యీఁదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
స్కందపురాణంబున ధర్మఖండం
బను పరిబంధంబునందుఁ
జతుర్థాశ్వాసము.

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము



పంచమాశ్వాసము



శ్రీ
ముద్వామాసంగత
వామాంగ యనంగభసితవాసితవక్షో
ధామ గిరిధామ భువన
క్షేమంకర చిత్ప్రికాశ శివ మల్లేశా.

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనప్రిఖ్యాతుం డగు సూతుండు శౌనకాదిమునిముఖ్యుల కిట్లనియె నట్లు చోరునియుగ్రితపోమహానుభావంబువలన.

సీ. కీరమయూరకోకిలశారికాకుల
మృదునినాదవినోదమేదురంబు
ప్రిసవనిష్యందమరందమత్తమిళింద
బృందగీతవ్రాతవేశలంబు

రంగదుత్తుంగచంక్రమణక్రమవిలోల
సారంగశాబకసంకులంబు
సారససంచరత్సారసక్రేంకార
సారకాసారవిస్ఫారితంబు

తే. సాలతాలతమాలరసాలబీజ
పూరఖర్జూరగో స్తనీనారికేర
పనసరంభాదితరువరభాసురంబు
నగుచు నతనితపోవనం బతిశయిల్లె. 3

క. కరవీరంబులు పొన్నలు
కురువకములు పొగడలు కలిగొట్లు తులసియున్
మరువకములు మొదలగు వి
స్ఫురితసుమారామకములు శోభిలె నచటన్. 4

సీ. వనముల భువనపావనముల నిర్మించి
సవని యై యవని నిశ్చలత నొందె
జీవనం బఖిలసంజీవనప్రతిభకు
ననువుగా నమృతవిఖ్యాతిఁ జెలఁగె
ఖరత చూపఁగ నోడి ఖరకరాగ్నులతేజ
మైందవకళలతోఁ బొందునెఱపె
జనత మెచ్చఁగఁ బ్రభంజనత మాని సమీరుఁ
డత్యంతమృదుగతి నతిశయిల్లె

తే. నంబరము మధుమధురస్వనంబు వినిచెఁ
జోరుఁడు దుర్వారఘోరతపము
సలుపుమహిమంబుకతమున సాధులీలఁ
బరఁగె నిట్లు మహాభూతపంచకంబు. 5

క. ఖగములు శిరమున గూల్లిడ
మృగములు శృంగములఁ గ్రుమ్మి మేనుల నొరయన్
నగముగతి కదల కాతఁడు
జగములు భీతిల్లఁ దపము సలుపఁగఁ దొడఁగెన్. 6

తే. మశకపఙ్క్తులు చీమలు మక్షికములు
కఱచి రక్తంబు గ్రోలుచు నెఱుచి దినఁగ
జర్జరితగాత్రుఁడయ్యు నిశ్చలత నతఁడు
సద్గురూక్తక్రమంబున జపముసేయు. 7

తే. ద్రుమము లనిశము కందమూలములు ఫలము
లగ్నిమున నిడి నతిసేయు నమ్మహాత్ముఁ
డెన్నఁడును భుజియింపమి యెఱిఁగి యెఱిఁగి
యంఘ్రిపంబులు జడబుద్ధు లగునొ కావొ. 8

తే. అట్లు శ్రీరామమంత్రార్ణతాత్ముఁ డగుచుఁ
దపము గావింపఁ బెక్కువత్సరము లరిగెఁ
బోయెఁ బెక్కుయుగాంతరంబులు ననేక
దివ్యవర్షాయుతములు నతిక్రమించె. 9

వ. అంత. 10

చ. త్రిదశులు తద్గభీరతయు
ధీరతయుం గని భీతచిత్తులై
యిది కడు నద్భుతంపుఁదప
మిమ్మహితాత్మునివాంఛ యెద్దియో
యది వెన సంఘటింపు మిపు
డట్లు ఘటింపక తక్కఁ తేని నీ
పదవికి నేత యీతఁ డని
పల్కరి శక్రునితోడ నందఱున్. 11

క. అపు డిందుఁ డమ్మహాత్ముని
తపంబు విఘ్నంబుసేయఁ దాఁ బిలిపించెం
జపలాభతనుల గానా
ద్యపరిమితకళావిదుషుల నచ్చరలఁ దగన్. 12

వ. రంభ తిలోత్తమ యూర్వశి మేనక సుకేశి చంద్రరేఖ
మదాలస చిత్రరేఖ సునయనమునిచిత్తప్రమాథిని చిత్రాం
గద సువేష వపుష్మతి పుంజకస్థల మొదలుగాఁగల
యప్సరఃకాంత లేతెంచి పనియేమి యానతిం డనినఁ
బురుహూతుం డిట్లనియె. 13

శా. ఆహూఢి న్విజయాఖ్యతస్కరుఁడు నీ
హారాచలప్రాంతకాం
తారాంతస్థలిఁ జేయసాగె దప ము
ద్యన్నిష్ఠచే దాన దు

ర్వారభ్రాంతిఁ గలంగె లోకములు మీ
రల్ దత్తపోవిఘ్ను మిం
పారం జేయుఁడు మీనకేతనవసం
తాదుల్ సహాయంబుగాన్. 14

ఉ. తక్కిన సాధనాంతరవి
తానసహాయత మీర లేఁగి సాం
పెక్కఁగఁ దత్తపోబలస
మృద్ధి హరింపుఁడు నేర్పుఁ బెంపునన్
నిక్కము దేవకార్య మిటు
నెమ్మి నొనర్చుట గారణంబుగాఁ
గ్రక్కునఁ జెందు నవ్యయసు
ఖంబు లశేషనిలింపకోటికిన్. 15

క. కోరిక నతఁ డమరత్వముఁ
గోరెనొ సురలోక మేలఁ గోరెనొ తత్తే
జోరూఢి జగము లన్నియు
సారెకు భీతిం గలంగె జవ్వనులారా. 16

ఉ. మానివరేణ్యపుణ్యఫల
మానతఫంబున కంతరాయసం
ధాన మొనర్చు దైవతవి
తానము లాత్మఫదావనార్థమై

మానుగ యట్టరాక్షసస
మాజ మకారణవైరిసంగతిన్
మానులధర్మకర్మతతి
మానుప విఘ్నమునేయు నెప్పుడున్. 17

తే. ధీరచిత్తుఁ డవిఘ్నముల్ చేరనీయఁ
డపరిమత్తతచే ధర్మ మాచరించు
సట్లు గావున నత్యంతయత్నపరత
నతనిసన్నిధికిని మీర లరుగవలయు. 18

క. అని శకుఁ డిట్లు పలికిన
విని హర్షం బొదవఁ ద్రిదివవేశ్యామణు ల
ప్పని కియ్యకొనుచు నపు డ
య్యనఘునకును మ్రొక్కి యింద్ల కరుదెంచి వెసన్. 19

చ. తమతమ భూషణాంబరవి
తానము కాపఘలందుఁ గట్టి యు
త్తమతమవాజివారణర
థ్రవ్రజముల్ దగ నెక్కి యాత్మన్న
త్తమతమ యూఁది తాపసుల
ధైర్యము లల్లలనాడ మానిస
త్తమత మదించు చోరవరు
దండకు నేఁగిరి కాంత లంధ్రులున్. 20

క. పల్లవులఁ గూడి కొందఱు
పల్లవపాణులు విమానవజ్రులు బరఁగన్
బల్లకు లెక్కి చనిరి సం
పల్లలనాసఖులుఁ బోలె బటువీభవమునన్. 21

క. నడుములు నకనకమనఁ జె
న్నడర భుజంగులభుజంబు లానికగొనుచున్
నడచిరి కొందఱు పణఁతులు
నడయాడెడులతల తెఱఁగున న్మందగతిన్. 22

వ. ఇ ట్లనేకదేవతాగణంబులును గంతువసంతులును సహా
యులుగా నయ్యప్సరసలు నతిదూరం బరిగి యెడనెడం
బదశ్రమంబు దీఱ విశ్రమించుచుఁ జనిరంత. 23

మ. అమితశ్రీయుతు లందుఁ గొందఱు విమా
నారూఢులై యేఁగుచో
దమసంభారము తారె మోచి జనుపే
ద ల్వారి వీక్షించి చి
త్తములం దాదృశభాగ్యహీనతకుఁ జిం
తం జెంది రాస్వర్గలో
కమునం దేనియుఁ బుణ్యహీనులకు సౌ
ఖ్యశ్రీలు చేకూరునే. 24

తే. ఎంతపుణ్యంబు ధరఁ జేయు నంతసుఖము
గలుగు నతునకు స్వర్గలోకమున నైన

శంకరావాసమున నైనఁ జక్రిధరుని
సదనమగునట్టి వైకుంఠజగతి నైన. 25

తే. పుణ్యగౌరవమున నాకమునకుఁ జనిన
సచట నరులకుఁ దారతమ్యమువఁ గలుగు
భోజనాంబరభూషాదిభోగసమితి
స్వర్గమున నందఱకు నొక్కసమత గలదె. 26

శా. ఆరాజీవదళాయతాక్షులు సురేం
ద్రాజ్ఞానుసారంబుచే
నారీతిం జని యంతరాంతరములం
దాహూతులై నిల్చుచున్
సారెం దన్మునిచంద్రమాశ్రమపదవృ
క్షాకాంక్షితాధీనతన్
వీరాలాపము లాడఁ జొచ్చిరి రణ
ద్వీణోల్లసత్పాణు లై. 27

శా. ఆమౌనీశ్వరు నెట్టులైన వెసఁ గా
మాయత్తుఁ గావించెదన్
రామా మామకహావభావములచే
రంజిల్లఁగాఁ జేసి వి
శ్వామిత్రాదుల నైన మోసపఱతుం
జర్చింప న స్మూచినం

బ్రేమం జొక్కనివాఁడునుం గలఁడె ధా
త్రీ న్మానిబృందంబులోఁ. 28

తే. పవనపర్ణాంబునీహారభక్షు లగుచు
బ్రహ్మచర్యవ్రతస్థులై పరగువారు
డంబుమీఱిన నాజవ్వినంబు గాంచి
సరసిజాక్షి నాకుఁ గింకరులు గారె. 29

వ. అని పల్కి రందు నొక్కతాయ్యలి యిట్లనియె. 30

చ. మహానితపోహతి సల్పఁగ
నేనే చాలుదును మీర లేఁటికి వినుఁ మ
న్మానితరూపముఁ గని శిల
యైన న్నడచి చనుదెంచు సంభోజముఖీ. 31

చ. మునిజనవర్యధైర్యధన
ముల్ హరియింప వలంతి నేను మ
ద్ఘనకుచకుంభవిభ్రమము
గాత్రవిలాసవిశేషముం గనుం
గొనిన ననంగుబారిఁ బడి
ఘోరతపఃక్రియ లుజ్జగించి యో
తనుతరమధ్య నాకు ఘటి
దాసులుగారె మునీంద్ర లందఱున్. 32

వ. అని పల్కి నంత. 33

సీ. అవతంససుమగంధ మానుతేఁటులగతిఁ
గదిసి వీనులఁ గటాక్షంబు లొరయ
ఘనసారధృతిఁ జూపు గజనిమ్మపండ్ల డీ
కొన నేచె నన గబ్బిగుబ్బ లుబ్బ
నాస్యసామ్యము గోరు హరిణాంకు నలరించు
మెలపున మృగనాభితిలక మమర
పగడంబు నిరసించు బంధుజీవమునకుఁ
బ్రిభఁ గూర్చు నరుణాధరంబు దనర

తే. సంగకాంతులు హీనభూషాపదేశ
కలన మించులచపలతఁ గని హసింపఁ
బలికె నెలఁతుక యోర్తు నెచ్చెలులతోడ
దశనహీరద్యుతులు దళత్తళలు గులుక. 34

చ. శుకపికశారికానికర
శోభిత మై నిఖలర్తుపల్లవ
ప్రకరలతాంతసత్ఫలవి
రాజితకల్పతరుప్రకీర్ణ మై
యకుటిలవేదవిత్తమమ
హాముని వర్యనివాసయోగ్య మై
యొకవన మొప్పుఁ జిత్రిమహి
మోన్నతి జహ్నుసుతాతటంబునన్. 35

తే. నరుఁడు నారాయణుఁడు నను పరమమౌను
లక్షలలోకహితార్థమై యచట ఘోర
తపము గావింప విబుధులు తత్తపఃకి
యాంతరాయంబున కుపాయ మాత్మఁ దలఁచి. 36

సీ. వాజపేయశతంబు వలనొప్పఁ జేసిన
పుణ్యులఁ గొఁగిటఁ బొదువువారి
జలరుహమిత్రిమండలమార్గమున వచ్చు
ధీరుల రతికేళిఁ దేల్చువారి
మొనసి యగ్నిష్టోమములు పెక్కు-చేసిన
ఘనుల వాతెఱ లిచ్చి మనుపువారి
హాయమేధపౌండరీకాదు లుంకువసేయు
నసఘులఁ గుచముల నదుమువారి

తే. హీనపుణ్యులఁ దముఁ జేరనీనివారి
ననుపమానతనుచ్ఛాయ సలరువారిఁ
గలశజలనిధిఁ దరువంగఁ గలుగువారి
నచ్చరలఁ బంచి రంబుజాతాక్షులార. 37

చ. పనిచిన నవ్వి లాసినులు
భావము లుల్లసిలంగ నేఁగి య
య్యనఘుల యాశ్రిమాంతికవ
నాంతరకాంతలతావితాననూ

తనసదనూనసూనసము
దగ్గిరజోవ్రిజచంక్రిమాతిశో
భనవిలసన్మరుత్పృథుక
పాళు లెదురొక్కన నిల్చి రచ్చటఁ. 38

తే. అంత సర్వాంతరవ్యాపి యవ్యయుండు
సంభవస్థితిలయకర్త శంఖచక్రి
పాణి శ్రీవిష్ణుఁ డాదితాపసవరుండు
నయిన నారాయణమునీంద్రుఁ డది యెఱింగి. 39

తే. నిజతపోవిఘ్ను మొనరింప నిగిడివచ్చు
నమరతరుణులయవలేప మణఁపఁ దలఁచి
నిఖిలలోకైకమోహననిరుపమాన
సుందరాంగుల నిర్మించె సుందరులను. 40

సీ. వారలపదపల్లవద్యుతి కోడి యూ
యిపురు లంతంతకు నెఱుపుఁ దోఁగ
వారలకుచగౌరవస్ఫూర్తి కొదిఁగి యూ
మేదిసీధరములు మెదల వెఱచె
వారలముఖకాంతి మీఱంగ లజ్జ న
య్యిందుఁ డెంతయుఁ గృశియింపఁదొడఁగ
వారలనైనిండువన్నియఁ గోరి యూ
హేమ మగ్నిని బడి యెత్తు దటఁగ

తే. వారలమృదూక్తులకుఁ దనవచనరచన
లీ డనుచుఁ గోకిలసమూహ మొంచి యందు
వాసిఁ గర్గొని యట వనవాసి యయ్యె
వారిసౌందర్య మెన్న నెవ్వారితరము. 41

ఉ. సారమృణాలచర్వణము
సల్పుచు సీటఁ దపంబుచేసినన్
సారసగర్భుఁ గొల్చినను
సద్గతివైభవ మబ్బకున్నఁ దా
రారమణీవతంసముల
యంఘ్రులపైఁ బడి భూమణాఖ్య చె
ల్వారుచుఁ దద్గతుల్ గఱచె
హంసకముల్ భువనప్రసిద్ధిగ. 42

తే. చెలువలవయస్సులంతులచెలువమునకు
వళులు మంజులవీచికావళులు నిజము
నాభు లావర్తమునకు ననాభు లరయ
తతజఘనతతి పులినసంతతివిభూతి. 43

తే. సతులభుజవల్లికలతోడ సమత నొంది
వెలయు బిసవిసరంబులవివర మరసి
యాబిసంబులు దిను రాజహంసతతులు
క్షీరనీరవిభాగసంసిద్ధమతులు. 44

చ. అవయ్యవసూనవాసనల
యందముచండము చిత్రపత్రమై
భవములరంగు లంగదవి
భావ్యవిలాసకళాసమృద్ధియున్
బ్రివిరి యనంగునిం ద్రిజగ
తీవిజయోధ్యునిఁ గా నొనర్పఁగా
భువనమనోజ్ఞవేషములఁ
బూనుదు రానవపద్మినీమణుల్. 45

వ. ఇట్లు నారాయణమునీంద్రుండు నిర్మించిన మించుఁబోఁ
డులు సర్వానయవసౌందర్యభాసితలును నిఖిలభూషణ
భూషితలును నై కంజకింజల్కనిభశుభతరాంగంబులఁ
గమ్మతావులుగ్రిమ్మ పదియోజనంబులు వలువ నచ్చటి
మునిగణంబులకు నుపచారంబులు సేయుచు సర్వానావళి
వెలింగింప వారలం గనుంగొని యమరనగరాయాత
లయిన యచ్చరవెలందు లమందమందాక్షావనతవదనలై
తమయందంబులు నిందించుచు. 46

ఆ. ఇట్టిరూపవిభవ మిట్టివిలాసంబు
గన్నవిన్నయదియె యెన్నఁడైన
నింతవింత గలదె యీనెలంతలసొబ
గెంచలేఁమువో విరించి యైన. 47

వ. అని పల్కుచు. 48

క. నెఱపుగ నత్తెఱవలమై
యెఱపులు గని దిగ్భ్రమంబు నొందిరి చెలుచన్
వెఱపింపఁబోయి వెఱచిన
తెఱఁ గొదవఁగ నపుడు వేల్పు తెఱవ లరుదుగన్. 49

తే. మౌనినిర్మితతనుతరమధ్యలకును
వరపుడులువోలెఁ బొల్చి యవ్వనజముఖులు
భాస్యగాంధర్వముఖ్యవిలాసకళలు
మారమున నిడి లజ్జచేఁ దొట్రుపడుచు. 50

వ. అప్పుడు గూడినసురగణంబులుఁ దారు నప్పురుషోత్తము
ని ట్లని స్తుతియించిరి. 51

చ. శతదళసంభవాదిదివి
షద్గణపూజితపాదపద్మ సం
శ్రితజనరక్షణక్షమ కు
శేశయలోచన భాసురసారని
ర్జితసురవైరివార ముని
శేఖర నీకు నజస్రము న్నమ
స్కృతు లొగి నాచరించెదము
సేవయొనర్చెద మాదరింపవే. 52

ఆ. అవనిభార ముడుప నంబుచర క్రోడ
నరమృగేంద్ర కుబ్జ పరశురామ

జలజమిత్రవంశజన్మ హలాయుధ
బుద్ధ కల్కి తనులఁ బొదలు దీశ. 53

క. శరణాగతులను మమ్మిం
గరుణారసభరితవీక్షఁ గనుఁగొనుము భవ
చ్చరణాంబురుహస్మరణా
దరణంబులు దురితవార్ధితరణంబు లిలన్. 54

వ. అని యనేకప్రకారంబులం బ్రస్తుతించిన నమ్మహాత్ముం
డి ట్లని యానతిచ్చె. 55

క. ఏమికతంబున వచ్చితి
రేమిటికిఁ బరాజయాప్తి నేపఱుకరణిన్
మీమోము లొప్పకున్నవి
తామరసదళాక్షులార తథ్యము చెపుఁడా. 56

వ. అనిన నయ్యింతు లిట్లనిరి. 57

సీ. అవధారు దేవ నీయవ్యయభవ్యత
పోహతి సల్పఁగఁ బూని యేము
నముచిశాసనుశాసనమున నివ్వనమున
కే తెంచి యిచటిపర్వేందుముఖులఁ
గని మోహితుల మైతి మెనసి వీరలఁ గాంచు
పురుషులు విభ్రాంతిఁ బొందు టరుదె
యివ్వెలందుల కేము తృణకణాకృతులమై
యోడితి మెంతయు వీడ్కిఁ జెంది

తే. యిదె శరణుచొచ్చితిమి నిన్ను నిందఱమును
హీనమతులను మముఁ గృపాదృష్టిఁ జూచి
తప్పు సైరింపు మింక నీతపము చెఱుపఁ
దరము గా దెవ్వరికి నైనఁ బరషపురుష. 58

వ. అని పల్కి రంత దేవత లిట్లనిరి. 59

క. దేవా నీవు సృజించిన
యీ వెలఁదుల నమరపురవిహారార్థముగా
నీవలయు వారికతమున
దేవేశ్వరురాజ్యలక్ష్మి తిరమగుఁ దలఁపన్. 60

క. కుందనమునందు వాసన
యందినచందమున బదరికాశ్రమ మిపు డీ
సుందరులపొందుచేఁ గడు
నందంబై సర్వజనముదావహ మయ్యెన్. 61

తే. వీర లిందుల నుండుట కారణముగ
నింద వసియింపఁగోరుదు రెల్లజనము
లీలతాంగులు లేకున్న నేఁటితిదివ
మిందుఁ డాపట్టనం బేమి యేలఁగలఁడు.* 62

ఉ. ఈరమణీశిరోమణుల
నియ్యకతక్కిన నాకలోకముం

* చేలయేలఁదలఁచు —పాఠాం.

జేరక నీపదాంబురుహ
సేవ యొనర్చుచు నుండు మిందు నీ
సారసగంధులం దొఱఁగఁ
జన్నె మునీశ్వర వీరిచెంతఁ జె
న్నారఁగ నుండెనేని శిల
యైనఁ గరంగఁడె మాట లేటికిన్. 63

వ. అని యిట్లు ప్రార్థించుటయు నమ్మహాత్ముండు త్రిలోక తిలకం బగుతిలోత్తమయు రంభయు నూర్వశీయు ననుమువ్వురు జవ్వనుల నొసంగి యనుప నద్దేవగణంబులును నితాంతప్రీతులై వారలఁ దోడుకొని యమరావతీ నగరంబున కరిగి సుఖం బుండి రని చెప్పి యప్పడంతి యిట్లనియె. 64

తే. అఖిలసుందరవస్తువులందు ముందు
ప్రౌఢిమఁ దిలప్రమాణరూపముల నేర్చి
మించువేడుక ముని వినిర్మించినట్టి
యాతిలోత్తమఁ బోలు నేయంబుజాక్షి. 65

క. మునిమానసహారిణి యన్
ఘనబిరుదము గలుగుదానఁ గలికి వినుఁ ననుం
గనుఁగొనియెనేని యమ్మును
తనతపముఁ దొఱఁగి కుంభదాసుఁ డగుఁజుమీ. 66

వ. అని యిట్లెఱింగింపఁ దేఱుగంటితేటలు తమలో సల్లాపంబు

లాడుచు మహానుభావుం డగు నమ్మునీంద్రునితపోవనంబు
చేరంజని యప్పుడు. 67

ఆ. అఖిలజంతుతతికి నానాసయోగ్యమై
చైత్రరథముతోడ సాటి యగుచుఁ
బ్రసవఫలశోభాటుభరితమై యొప్పు న
వ్వనివిలాస మరసి వనిత లంత. 68

మత్త. అత్తఱిన్ సుమగంధబంధురహారధీరసమీరముల్
మొత్తమై తమసేద దీర్పఁ బ్రమోదమేదురచిత్తలై
మత్తకోకిలశారికాశుకమంజులస్వనవైఖరుల్
చిత్తముల్ గరఁగింప నందు వసించి రుబ్బున నందఱున్. 69

వ. అంత. 70

చ. చెలువుగఁ గ్రిమ్మఱఁ మరు సృ
జించువిరించి దయం బికాళికిం
బలుకులు నేర్పు నొజ్జ శుక
పంక్తులకోరిక దీరఁజేయ స
ల్ఫలము లొసంగుదాత యళి
పంక్తులకు న్మధు విచ్చునెయ్యపుం
జెలి ఋతురాజు మాధవుఁడు
చేరె వనావళికిన్ వయాళిగన్. 71

చ. చలదళిరావగానమును
సారపికారవకాహళిధ్వనుల్

మలయసమీరణేరితసు
మచ్యవమానపరాగపూగస
ల్లలితవితానముల్ శుకకు
లచ్ఛవితోరణముల్ సెలంగి శో
భిలె వనలక్ష్మి సమ్మహుఁడు
పెండిలి యీ శుభవేళ గావునన్. 72

చ. అలికుల మంబుదాళిగ శు
కావళి యైందశరాసనంబుగా
నెలమి మరందబిందువులు
వృష్టిగ నుండ సమీరణాహతిం
గలయఁగ రాలు పూలు వడ
గండ్లగ నెంచుమఁ బ్రావృడాగమో
త్కలికఁ జెలంగి కేకులు ము
దంబున లాస్య మొనర్చె నామనిన్. 73

ఉ. జాతివిహీనుఁడై మధుప
జాతులఁ బీతులఁ జేయువానిచే
ఘాతశరంబు లంది పెలు
చ న్నిము నేఁచఁగఁ బూని వారట
ల్కేతనుఁ డేఁగుదెంచె సుద
తీకుచదుర్గము లాశ్రయింపుఁడీ

యీతఱిఁ బాంథు లన్యఁ రణి
నింపుగఁ బల్కఁ శుకేషికావళుల్. 74

చ. మొనసి పలాశజాలలయ
మ్ము న్నుమనోనికరాభివృద్ధియున్
ఘనతరమాధవోన్నతిఁ బ్ర
కాశితమై విలసిల్లె నెల్లెడన్
మొనసి పలాశజాలలయ
మ్ము సుమనోనికరాభివృద్ధియున్
ఘనతరమాధవోన్నతిఁ బ్ర
కాశిత మూ టది చిత్రమే ధర. 75

ఉ. ఆమనికమ్మఱిఁడు తరు
ణారుణపల్లవతల్లజాగ్ని *దా
నామునఁ బేఁటిబొగ్గుగమి
నాఁగి పతత్రిపతత్త్రిమారుత
స్థేమముతోడఁ గాఁచి నియ
తిం గుసుమాస్త్రము లందుఁ జేసి యు
ద్దామగతిన్ జయార్థముగ
దర్పకభూపతి కిచ్చె మక్కువ. 76

తే. విరహిజనములపై దండువెడలు మరుని
సైన్య రజ మన పుష్పరజంబు దన్నఁ

* వానామను—షాఠాం. ఘనన రచ్యఁ(ర్థవ్యఁ)పుష్పరజంబు—వ్రా ప్ర.

నెఱిఁ దదాతామ్రపటకుటీనికర మనఁగ
మలసెఁ బల్లవితాగ్రముక్తమాయుహములు. 77

క. పరికించి పంచబాణుఁడు
విరహులడెందములఁ జించి వెస నిల్పిన నె
త్తురుతోడి వంకకత్తుల
కరణి న్విలసిల్లెఁ గింశుకప్రసవంబుల్. 78

ఇంద్రవజ్రము. ఈరీతిఁ బేరామని యింపు నింపన్
గీరాళి యాసొంపులు గేరుచుం గై
వారంబు సల్పఁ వసనాటిగాంచన్
వారాంగనల్ చేరి వన్నెమీఱఁ. 79

ఉ. అందుఁ జరించి రిందుముఖు
లందమువం గవల్గై మెలంగుచుం
గెందలిరాకులం దిని పి
కీతతి పె ల్లఱవం దొలంగుచుం
జిందుమరందబిందువుల
చే నగు చిత్తడికి న్మలంగుచున్
మందసమీరవారము శ్రీ
ముంబు హరించుటకుం జెలంగుచున్. 80

క. పరిమదమున విరులు గో
పరిమదలు పయ్యెదలు దొలఁగఁ బటుతరభ్రమమునన్

సుమగుచ్చము లని మత్త
భ్రమరంబు లుల్లోజగిరులపై వ్రాలంగన్. 81

క. రమణీమణితతి యీగతి
సుమాపచయకేళిఁ దేలుచున్ మృదులోక్తిం
దమలో నిట్లని పల్కిరి
కొమరుంబొగ్గియంపుసొంపు గుబ్బల నుబ్బన్. 82

తే. వెలఁది భవదీయగీతికావిలసనమున
ఘనతరంబుగ నలరెఁ బేంకనపుఁదరువు
లకట వీనులు గలుగ నెం తలరునొక్కొ
యజుఁడు వీనికిఁ గల్పింపఁ డయ్యెఁగాక. 83

చ. పదములఁ దాఁచి పై నుమియ
భావములో నది యొక్కవిభ్రమా
స్పదముగ నెంచు దుర్వ్రిటుల
చాడ్పున నోలలనాలలామ నీ
పదములఁ దాఁచుచున్ మధువు
పై నుమియం బులకించెఁ జూచితే
పొదలి యశోకమున్ వకుళ
ము రసవత్ప్రసవచ్ఛలంబునన్. 84

తరళ. తరళలోచన నీవు కొంగిటఁ దార్చినం బులకించు నీ
కురువకంబులు మున్ను నిన్నెదఁ గూర్చువారలఁ గాంచి య

స్వారసుఖాగమలబ్ధికై యపవాదభీతి మునిత్వముఁ
దోరఁగుమానులు సుమ్ము పుణ్యమతుల్ సమస్తజగద్ధితుల్.

ఉ. అక్క భవత్కరాబ్జమున
నంటుటచే సుమనోమనోజ్ఞమై
యిక్కజ మక్కజంబుగ మ
హిన్ సురసాలసమాఖ్యఁ జెందెఁబో
చొక్కము నీవు గన్గొనఁ బ్ర
సూనము లిచ్చినభాగ్యరేఖచే
గ్రక్కున నొక్క భ్రమాను తిల
కంబయి పొల్చె వనద్విలక్ష్మికిన్. 86

ఉ. ఇంపు ఘటిల్ల నీవు మొగ
మెత్తఁగ మెత్తఁగఁ బల్కరింపఁగాఁ
జంపకకర్ణికారములు
సారెకుఁ గొన్నిన లిచ్చు టొప్పె నో
చంపకగంధి తత్ప్రియలు
సల్పినమాత్రఁ జెలంగి పొంగి నె
య్యంపుభుజంగు లిచ్చుకన
కాంబరసంపదసొంపు పెంపునన్. 87

తే. అనుచు నొండొరుఁ బల్కుచు ననలు చిదిమి
యిందువదనలు వావిలిక్రిందఁ, జేసి

యలసి యూరుపు నిగుడింప నదియుఁ బూచె
నపగ్రయత్నశుభావాప్తి సతిశతుల్లి. 88

తే. పున్నువోఁడులనచ్చులు పువ్వు లనుచుఁ
బలుకుసరసులమాటలు పాటి యనఁగ
వన్నె గదురంగ నున్న లేఁబొన్నగములు
హారినచ్చులఁ బువ్వులై వఱలె నపుడు. 89

తే. మధుపసంగతపున్నాగమండలంబు
వింత గనుఁగొను మని యొక్కయింతి నగిన
మద్యపులఁ గూడు పురుషసమాజ మచటఁ
దమ్ముఁ గా నెంచి లజ్జచేఁ దలలు వంచె. 90

క. ఆరామామణు లీగతి
నారామవిహారకలన సలరారి మన
స్సారసము లచ్చతరకా
సారసలిలకేళిఁ దేల సంభ్రమపడఁగన్. 91

హరిణీ. కనిరి హరిణీనేత్రల్ నీరేజకైరవసంచర
ద్ఘనరుచిరభృంగీసంగీతంబు క్రొంచబకాదిప
క్షినికరగరుద్ధ్వానోద్యద్ధ్వాద్యకీలితమై స్వకీ
వనమధూరభోగం బొంచు సీమ వనవ్యతీకారమున్. 92

చ. సరసవచోవిలాసవిల

సత్కవిసంఘసమాగమలబు బో

సరసులజీవనస్థితికిఁ
జాల నలంకృతి యీఁ దలంపఁగా
సరసవచోవిలాసవిల
సత్కవిసంఘసమాగమంబు దా
సరసులజీవనస్థితికిఁ
జాల నలంకృతి యీట చిత్రమే. 93

క. కర మొప్ప ధార్తరాష్ట్రో
త్కరమానితలీల నలరి కరిపురి కెనయై
పొరి బకసంశ్రయమహిమన్
సరి యయ్యెఁ సరసి యేకచక్రినగరికిన్. 94

తే. మీనకర్కటమిథునసమ్మిళితవృత్తి
నాకసమునకు నుద్దియై యతిశయిల్లి
పద్మకచ్ఛపమకరసంభరిత మగుట
నక్కొలను యక్షపతిపోలి ననుకరించె. 95

తే. స్వచ్ఛతరనీరపూరవిస్తారగరిమ
నభ్రలక్ష్మికి నిద్ధంపుటద్ద మనఁగ
నలరుపద్మాకరమునఁ బొచ్చి రబ్జముఖులు
వీచికావళి వధులతో వియ్యమంద. 96

ఉత్సా. ఓలయోల యనుచుఁ బలికి యోసరిల్లఁ బాయుచున్
హోలిమీఱఁ దిరిగి యంబుజాళి గేలి వ్రేయుచున్

మేలు మేలు బాల యనుచు మేలములకు డాయుచుఁ
జాలకేళి సల్పి రందు జలము కేలఁ ద్రోయుచుఁ. 97

క. తరుణులకుచగంధముఁ గ
స్తూరియుం గుంకుమముఁ గరఁచి సొంపొంది సరో
వర మది గంగాయమునా
సరస్వతీసంగమంబుచందము నొందెఁ 98

ఉ. అంచిత కేశపాశనిచ
యంబులయందముచంద మెంచి రా
యంచలు మేఘబృంద మని
యూదటఁ బాఱఁగ గుబ్బగుబ్బలుల్
గొంచుచుఁ జంపకప్రసవ
గుచ్ఛము లంచు మదాళిమాలికల్
వంచనఁ బాఱ నీకరణి
వారివిహారము సల్పి రంగనల్. 99

సీ. చాంచేయమంజరీస్తనియోర్తు పుప్పొడి
నెఱపి తుమ్మెదమూఁకఁ బఱవఁజేసి
చందాస్య యొక్కఁ తె చంద్రికాస్మితరుచి
పరగ జక్కవగవఁ బాఱనూఁకెఁ
గరియాన యొక్కఁ తె కరమునఁ బెకలించి
యంబుజాతంబులందంబు మాన్చె

ఘననీలవేణి యొక్కతె జలంబులు సల్లి
కలహంసవిసరంబు తొలఁగఁ దోలెఁ

తే. బ్రకటతరలీల నాత్మీయచికురనికర
చకచకద్రుచికుచయుగావికలముకుళ
చకితహరిణేక్షణప్రభాపరికరసుకర
గమనసామ్యపరిస్పర్ధ గందళింప. 100

సీ. కంకణాహతులచేఁ గంకణంబులు మ్రోఁది
కెగయింపఁ దొడఁగె సీమగువ యనుచు
నూర్మికపరితతిపై నూర్మికల్ నటియింపఁ
జేయ్మోత నేర్చు నీచెలువ యనుచు
నుత్పలపత్త్రాళి నుత్పలపత్త్రములో
గదిసె నేఁ డీయిందువదన కనుచు
వేణిలోపల నదె వేణి శైవలలీల
వఱలెడు నీకీరవాణి కనుచుఁ

తే. గర్ణికఁగఁ దాల్చెఁ గర్ణిక గలికి యనుచు
నళికి నీకంబుకంఠి దా నళికె ననుచు
సారసాక్షులు సారకాసారసీర
కేళిఁ దేలుచుఁ బలికిరి గేలి సల్పి. 101

వ. ఇట్లు విహరించి కొలంకులు వెలువడి వచ్చి. 102

ఉ. తీరధరిత్రి నిల్చిరి ర
తిప్రభుఁ డీభువనంబు గెల్వ నిం

పారఁగ నీరఁ బు ల్లడిగి
నట్టి శతంబు లనంగ సంగనల్
వారకచంబులం దొరఁగు
వాఁడిక్షణంబులు ఘంబుమ్రోఁత న
వ్వారిధరంబులం బొడము
వట్టివమున్తెపుఁజొత్త మో యనఁ. 103

వ. యథోచితవివిధాలంకారంబుల నలంకృతలై మరలి చను
డెంచు నవసరంబున. 104

చ. తిర మగునర్మకోపములు
దీఱనియోరనె తెల్లవాఱుటఁ
సురతమహాశ్రమే గలఁగు
సుందరులన్ వరులం బాసంగఁ దా
నిరవుగఁ గూర్చువేడ్క నన
హేళి జగద్ధితభావ మేర్పడం
గిరణము లొయ్య నొయ్య ఘుడిఁ
గించుచు నేఁగెఁ బ్రతీచిచెంతకున్. 105

కం. జలజిని గలసిన యలయిక
మెలపారఁగఁ దీఱ విశ్రమింపఁగనో నా ని
మ్ములు నవరాత్రి నిలిచె వెలుఁ
గులగని తడశోకతమము గుచ్ఛముకరణిన్. 106

తే. సమదమందేహదేహముల్ సమరధరణి
నద టడఁచి రక్తసిక్తాంచితాంగుఁ డగుచు
నడరి యానల్ల గడిగికో నరిగె ననఁగఁ
గమలమిత్రుఁడు పడమటికడలి మునిఁగె. 107

చ. అడరు తమోనిశాటునకు
నంజి దివాకరుఁ డోఁగె నియ్యెడం
దడసిన మోసమా నిచట
దాయలమాయల నంచు నెంచుచుం
గడుఁ గృశియించి నెవ్వగఁ గ
కావికలై సతులం దలంచి లో
నడలెడు కోకలోకవిర
హోగ్ని యనం దగె సాంధ్యరాగముల్.108

క. అరిగె నినుం డిదె దోషా
కరుఁ డగు నొకరాజు వచ్చుఁ గనుఁ డనుగతిఁ బ
క్షిరవంబు చెలఁగ భీతిని
సరసీరుహములు మునిఁగె జలధుర్గములన్. 109

ఉ. వారక లోనఁ జొచ్చుతఱి
వారిజరాజి ముడుంగ నందు వే
సారుచుఁ జిక్కఁ జేటిగమి
సాముశరీరము లొప్పె నయ్యెడన్

వీరుఁడు మారుఁ డధ్వగుల
వేమఱు నేమఱ కేయ నెత్తు పం
కేరుహ బాణకోణపరి
కీలితలోహశలాకలో యనఁ. 110

సీ. ధవసమాగమసముత్కంఠితకై రవి
ణీవిభూషితహరిసీమణులు
విరహిభయంకరస్మరచాపనిర్గత
ఘనమృగీమదగుళికాగణములు
పద్మినీవిరహావిభ్రీమనవ్యశిఖిశిఖా
బృందసంభవధూమకందళములు
*హేళిహితాన్వేషణేచ్ఛాంధకారసం
పరిహితనిశాచరపరిషిధివితతు

తే. లమృతకరసంగవిముఖతావాప్తరచిత
మూర్తిమత్కంజపుంజదుష్కృతలతలు
సలిలలక్ష్మీకనీనికాసముదయములు
మెదలెఁ గొలఁకుల నపుడు తుమ్మెదలగుదులు. 111

ఉ. అంత నిశావిలాసిని పి
యాగమనోత్కలికానుమోదిత
స్వాంతమునం గురంగమద
చర్చితయై యటఁ తారహారముల్

* హేళి (తి)—పాఠాం.

వింతగఁ దాల్చెనో యనఁగ
విన్ననుఁ మన్ననుఁ నొక్కచాయగా
ధ్వాంతము నిండఁ బర్వెఁ బయిఁ
దారకలు న్విలసిల్లె నల్లన. 112

చ. తిమిరము చుక్కచాలుఁ బొడ
తెంచుట గానఁగనయ్యె నయ్యెడం
గొమరుగ రాజు వచ్చు నిదె
కొల్వున కంచు వెసం బితృపక్షసూ
సమయభుజిష్య మి న్ననుహా
జారము కస్తురిపూత నల్కము
త్తెము లను రంగవల్లికలు
దీర్చె ననం గడు రంగుమీఱుచున్. 113

సీ. దేవతాంతరభావనావిదూరద్విజ
తతికి నిష్టముఁ గూర్చు మతి చెలంగ
నరిసముచ్చయగర్వనిరసనపోషిచేఁ
దనసుదర్శనదీప్తి తాండవింప
నమరావనక్రియాయత్తమై విలసిల్లు
ఘనకరవిభవంబు గందళింప
నిజయోగబలమున నిఖిలజగత్తమఃప్ర
కటనోద్ధతి వకావకలు గాఁగఁ

తే. జంద్రికామందహాసంబు చొక్కళింప
నిచ్చలంబుగ సురమునీ మచ్చ దనరఁ
గువలయానందసంధానగుణనిరూఢి
విధుఁడు పాల్గిశఁ గనుపట్టె విధునికీరణి. 114

తే. మెండుగా నబ్జజాండకరండమునకు
సారఘనఘనసారంబుచంద మొంది
పండువెన్నెల కన్నులపండు వగుచుఁ
దనరెఁ గుముదంబులకును ముదంబు గదుర. 115

క. జీవజీవచయంబుల
జీవము లలరించి చంద్రశిలలు గరఁచి రా
జీవములతోన పాంథుల
జీవంబులు గుందఁజేసె శిశిరకరరుచుల్. 116

వ. అయ్యవసరంబున నచ్చర లేమ లవ్వినంబున నొక్కసమ
స్థలంబునఁ గనకప్రాకారగోపురాంచితంబును మణినిస్తం
సంభృతసుందరమందిరాన్వితంబును బ్రతోళివేదికాయు
తంబును నగు నొక్కపురంబు నిజమాయాబలంబున
నిర్మించి యందు నిల్చి పరాస్వాలంకారసంయుతలై వల్ల
వులం గలసి యుల్లంబు లుల్లసిల్ల యథేష్టదివ్యభోగంబు
లనుభవించుచుఁ గ్రీడించుచుండి రంత. 117

తే. ఘోరి సద్గణములసిరుల్ గొనుచు రాజు
చక్రిపాలన మొనరింపఁ జాల కరిగెఁ

గోరి సద్గణములసిరుల్ గొనుచు రాజు
చక్రిపాలన మొనరింపఁ జాలు నెట్లు. 118

ఆ. పరిణయకలహకుపితరమణీమణీకర్ణ
కులిశ మగుచుఁ దనరి కుక్కుటార
వంబు చెలఁగెఁ జక్రివనజాతములకు మి
త్రాగమంబు దెల్పు నదియుఁబోలె. 119

శా. అంతం భాపతరంగిణీతరణి న
వ్యాంభోజమిత్రుండు దు
ర్దాంతధ్వాంతవనీవిభావసుఁడు దై
త్యవ్రాతచేతస్తమో
దంతిస్తోమవికర్తనుండు ఖచర
త్పక్షిఖ్యాతహంసుండు భా
స్వంతుం డల్లనఁ దోఁచెఁ బూర్వగిరిపైఁ
జక్రివనప్రక్రియన్. 120

వ. ఆసమయంబున నఖలకపటకళావిశారదలును వీణావాదన
ప్రవీణలును లాస్యతాళలయాభిజ్ఞలును నైన యప్సరఃకమలాస్యలు బంగరురంగు లీనుమెఱుంగుమేనుల రవణంబులు డంబుగాఁ దొడివి జాంబూనదాంబరంబులు గట్టి కుంభికుంభంబుల నుల్లసంబాడు కుచకుంభంబుల గంధసారఘనసారకస్తూరికాద్యనులేపనంబు లలవరించి నిద్దంపు టద్దంబులు సూచి మధురమధురఫలాహారంబునం దృప్త

లై కీరంబులకు నేర్పులు గఱపుముద్దుపల్కుల సహాం
పూర్వికాగర్వాలాపంబులు ప్లుక్షు మేళంబులం గూడి
చని యమ్మునీంద్రితపోవనంబుం బ్రవేశించి రంత. 121

క. కరుణాకరుండు రఘువరుఁ
డరిభీకరుఁ డవనిజాసహాయుం డపు డా
తరుణుల భ్రమయించుటకుం
గర మరుదుగ నొక్కమాయ గల్పించె వెసన్. 122

క. ఆదేవదేవు మాయా
యూదోరాశి న్నిమగ్ను లై యంబుజగ
ర్భాదులు చొక్కఁగ నొరులకుఁ
గా దని యమ్మాయ యెట్లు గడవఁగవచ్చున్. 123

వ. అమ్మాయామహిమంబుకతంబున నిందీవరదళప్రభుండును
జగత్ప్రభుండును గోటికందర్పవిలాసుండును బీతవాసుం
డును మందహాససుందరవదనారవిందుండును గోవిందుం
డును వనమాలికాశోభితుండును సీతాలక్ష్మణసమేతుం
డును నైన రాఘవుం డాజవ్వనులఁ గవ్వనంబునం బ్రతి
దిమంబునం గనుపట్టుటయ్యు. 124

పంచ. సురేంద్రనీలసీరదాభశోభనాంగునిఁ ధను
ర్ధరుం గృపాకరుఁ ఖరాదిదైత్యరాజభీకరుఁ
సరోజపత్రనేత్రు రామచంద్రుఁ గాంచి తన్మనో
హరాంగసంగమంబుఁ గోరి రంగజా ర్తి నంగనల్. 125

తే. ఇతనిఁ గౌఁగిటఁ గదియించి రతులఁ దేలి
యతులసౌఖ్యంబుఁ జెందుదే మని తలంచి
తరువుతరువున కరిగిరి తరుణు లపుడు
తరువుకొఁ డయి మరుఁడు తత్తఱము సేయ. 126

తే. సనకముఖ్యమునీంద్రులు గనని రామ
చంద్రు వీక్షించి రాపూర్ణచంద్రవదన
లొరులకార్యార్థముగఁ బూని యరుగుదెంచి
తార కాంచిరి లాభం బుదారనీయతి. 127

క. కలుములచెలువకు నైనం
గలుగని యారామదేవకొఁగిలి దమకుఁ
గలుగునె తరువులచెంతకు
బిలబిలలుగఁ జనినమాత్రి బింబోష్ఠులకున్. 128

వ. అని చెప్పి సూతుం డిట్లనియె. 129

తే. ఆవెలందులభాగ్య మే మనఁగవచ్చు
నఖలవేదాంతసంవేద్యుఁ డయినరాముఁ
గాంచికృతకృత్య లయిరి జగంబునందు
వఱలునే యిట్టివిభవ మెవ్వరికి నైన. 130

క. లలనామనోజ్ఞు రాముం
లలనామణు లాత్మలం దలంచుచు యోగీం
ద్రులకైనఁ దుర్లభ మగు
నలఘుసుఖాంబునిధి నోలలాడిరి వేడ్కన్. 131

చ. అప్పుడు నెలంత లీకరణి
నాత్మపురాతనపుణ్యభూతిచే
నపరిమితానురాగమున
నారఘువీరునిఁ జూచి యాపురా
ణపురుషు నవ్యయుం దనమ
నంబున నిల్పి గరిష్ఠనిష్ఠచేఁ
దప మొనరించుచున్నముని
తల్లజుఁ జెంతకు నేఁగి రందఱున్. 132

వ. ఇ ట్లేఁగి. 133

మ. భసితోద్ధూళితగాత్రుఁ బాటలజటా
భారాంచితున్ శాంతు ధై
ర్యసమగ్రున్ నియతుం ధృతాక్షవలయుం
రామాంఘ్రిసంసిక్తమా
నసుఁ గృష్ణాజినవల్కలావృతతనుం
న్నాసాగ్రదృష్టి న్నిర
స్తసమస్తాఖు జితేంద్రియుం గనిరి య
త్తన్వంగు లాతాపసున్. 134

వ. మఱియు ననేకనియమంబులు నడపుచు సర్వభోగంబుల
యందు విరక్తుం డయినకతంబునఁ బ్రతిపచ్చంద్రునిభంగిఁ
గృశాకారుండై ఘోరతపంబు సేయుటంజేసి జ్వలజ్జ్వల
నసంకాశుండై నివాతస్థితదీపకళిక తెఱంగునఁ జలింపక

తపఃప్రభావంబునఁ జతుర్దశభువనంబులు భీతిల్ల స్వస్తికా
సనంబునం గూర్చుండి రామనామజపాసక్తుఁడై యున్న
యవ్విజయాఖ్యమునీంద్రునకు నంటియంటి యంజలిచేసి
యక్కఁంజవదన లతనిం బరివేష్టించి వేణువీణామృదంగ
తాళాద్యపూర్వవాద్యంబులు వాయించుచు సురగణం
బులు మెచ్చ నఖిలప్రాణిమనోహరంబుగా గానంబు
సేయుచుండి రగ్గానాదికళ లహస్కరునియందు సీహార
వారంబునుంబలె నమ్మహాత్మునియందు వ్యర్థంబు లగు
టయు ననంతరంబ. 135

చ. నెలఁతలు రంగమధ్యమున
నిల్చి విలాసవిశేషవైఖరుల్
వెలయ మృదంగతాళముఖ
విశ్రుతవాద్యరవంబు గీతికా
విలసనముం బ్రివర్తలఁగ
వేడుక నాంది తగం బఠించి తా
ళలయసమన్వితప్రితిభ
లాస్యము సల్పఁదొడంగి రుద్ధతిఁ. 136

చ. పదములఁ దాళవైభవము
భావము కన్నవ మేన గానసం
పదయును దద్వరాభినయ
పద్ధతి పాణులఁ జెంగలింపఁ గం

జదళవిలోచనల్ తపసి
చక్కి- నటించిరి మించి వేలుపుల్
చదలున గుంపులై భరత
భాస్త్రవిధిజ్ఞులశేష మెచ్చగ. 137

క. తెఱపి గనరాక యెంతయుఁ
దఱచుగ వనవై భవాంబుదవ్రిజమున న
త్తటిఁ జెలువొందెం దొలకరి
మెఱపులయెఱపు లయి వేల్పుమెలఁతలమేనుల్. 138

ఆ. కందుకములరీతిఁ గడువడి నెగయుచుఁ
బుడమిఁ జడుచుఁ దిరిగి యెడి నెగయుచు
భామ లపుడు చక్రిబంధలఘుత్విప్లు
తాదిగతులు వెలయ నాడి రంత. 139

ఉ. చెక్కుల ఘర్మబిందువులుఁ
జెన్నగుభూషణమౌక్తికంబులుం
బెక్కుతెఱంగులం గలయ
భేదము గానక భేదభావకుల్
చొక్కఁగఁ దారహారములు
చొక్కపుగుబ్బలఁ దాండవింపఁ దా
రక్కజమైనలీలఁ గమ
లాస్యలు లాస్య మొనర్చి రింపుగ. 140

ఉ. ఏపున నంగవైకృతియు
హెచ్చును గుందును జెంద కీగతిం
జూపఱు లెంచి యెంచి మదిఁ
జొక్కఁ నటించి మునిన్ భ్రమింపఁగా
నోపక గీతనర్తనస
మున్నతు లెల్ల నిరర్థకంబులై
యేపఱఁ జూచుచుండి రపు
డెంతయుఁ జింతఁ గలంగి యంగనల్. 141

వ. పరబ్రహ్మదర్శనంబు సిద్ధింపనివానికి శుక్తియందు రజ
తంబును మరుమరీచికయందు సలిలంబును దోఁచునట్లు
విషయంబుల సుఖభ్రమంబు గలుగుంగాక పరబ్రహ్మ
రసాభిజ్ఞునకు మిథ్యాభూతంబులగుసుఖంబులు నిక్కంబు
లని భ్రమ గలుగనేర్చునే యితండు రామబ్రహ్మరస
జ్ఞుండు విషయసుఖంబులఁదగులునే వృథాపరియాసంబు
నొందితి మనుచుఁ దలంచుచు. 142

సీ. అంబరాభరణమాల్యానులేపనములు
లాస్యసంగీతవిలాపకళలు
భాసురతరహావభావాదిచేష్టలు
ఫలసహితానంబు ధృగ్విలసనంబుఁ
గచకుచయుగనాభికటివిస్ఫూర్తియు
మహనీయమృదువచోమధురతయును

మెఱపులు నెఱపు నెమ్మేనిబెడంగులు
మొలకనవ్వులును గెమ్మోవిరంగు

తే. లంబుజాతాక్షులకు నాయుధంబు లుర్వీ
నవియు విజయాఖ్యహాసీందు నలఁపలేక
కుంటువడుటయు లజ్జించి కువలయాక్షు
లొయ్య నెడగిలఁ జని నిల్చియుండి రంత. 143

వ. ఇట్లు సురసాధారణకాంతలు నృత్యంబు సల్పి చాలించి సభయై కూర్చుండిరి తదనంతరంబ. 144

తే. మంజుఘోష సుకేశియుఁ బుంజకస్థ
లయుఁ దిలోత్తమయును మదాలస మనోర
మయును రంభయుఁ జిత్రలేఖయును మొదలు
గల్గు నచ్చర లాటకుఁ గణఁగి రపుడు. 145

మ. వనితల్ చందనవారిసిక్తమును ది
వ్యదృషత్సూనాంచితం
బును గృష్ణాగరుధూపదీపితమునై
పొల్పొందురంగస్థలం
బునకున్ వచ్చిరి సొంపుమీఱ మధుఁడుం
బూవిల్తుఁడుం దోడ రా
ఘనతం బాదసరోజనూపురరణా
త్కారంబు దోరంబుగన్. 146

చ. అలరులతావిఁ బూని జల
జాకరముల్ తెగ నీఁది కపర్ధిపుం
బలుకుల మెట్టి పుభ్భాడులఁ
బాఱఁగ నూఁకి మరందబిందువుల్
పలుమఱు నాని యూర్తిదివ
పద్మదళాక్షులమ్రోఁత సల్లసన్
నెలకొని వీచెఁ జందనవ
సీకపసీయమరుత్కిశోరముల్. 147

సీ. కాల మార్గ కిర్రియాంగ గ్రహా జాతి క
ళా యతి పస్తార లయ లనంగఁ
గలుగు దశప్రాణకలితమై తాళంబు
విలసిల్లు గాన తద్విధము దెలిసి
చంచత్పుటంబును జాచపుటోద్ధట్ట
*షట్పితాపుత్రకసంజ్ఞ లనఁగ
నెసఁగెడుతాళంబు లేకోత్తరితంబు
దనరారఁ గుండలీదండలాస్య

తే. కందుకాహ్వాయ హల్లీసకము లనంగ
వెలయు నృత్యంబులను దేశివిధముఁ గూర్చి

*షష్ఠితా—అని వ్రాతపర్తి- సట్పుట—భుత్తిక అనియు సంగీత శాస్త్రములంను భిన్న నామములు గానవచ్చుచున్నవి.

లాస్య మొసరించి రక్కసలాస్య లెలమి
భరతశాస్త్రప్రవీణత పరిఢవిల్ల. 148

వ. వెండియుఁ బతాక త్రిపతాకార్ధపతాకకర్తరీముఖ మయూ
రార్ధచంద్ర కపిత్థ కటకాము ఖాద్యసంయుతహస్తంబు
లిరువదియేడును *బుష్పపు టాంజలీచతురశ్ర స్వస్తికాది
సంయుతహస్తంబులు పదియాఱును మెఱయించి గీతప్ర
బంధంబుల యర్థంబు లభినయించుచు షడ్జ మధ్యమ
గాంధారాది సప్తస్వరంబులఁ జెన్నొంది పాడ వోడవ
సంపూర్ణంబు లన వెలయు స్త్రీపురుషభేదంబులం బరగు
ద్వాతింశదాగంబులుం దన్మితంబులును వేళానిర్ణ
యంబు లెఱింగి పచరించుచు స్థాయి సంచారి వ్యభిచారి
సంజ్ఞ ల నొనరు దృగ్భేదంబు లభినయించుచుఁ గుంచి
తావనత కంపిత సమాఖ్యలం జెలఁగు శిరోభేదంబులును
నెఱయఁ జకాదిభ్రమణవిశేషంబులు గల నృత్యంబు
ద్రుత మధ్య విలంబితరీతుల నేత్రిశోత్రశుభావహంబుగా
ననేకగతులం జూపి రంత. 149

క. మృగపక్షితరులతావలి
యగణితహర్షమును జెందె నయ్యాశ్రమ మిం
పుగ సమరావతి కెవడిఁ
బొగడొందె న్నృత్యగీతములయున్నతుల. 150

* పుష్పపుటాంజలీ—వాగ్వి. పత్రి.

తే. అపుడు రంభోర్వశీపరిముఖాప్సరోవి
లాసినులలాస్యగానవిలాసకళల
జంతుసంతతి మోహావిభ్రాంతిఁ జెందె
నొనర విజయాఖ్యమానీంద్రుఁ డొకఁడు దక్క. 151

వ. ఇట్లు బ్రహ్మానందసందోహానిమగ్నుండై నశ్వరంబులైన
సుఖంబులం దగులక నిశ్చలభావుండైన యమ్మునిని
వంచింపనేరక యత్తలోదరులు దమలోన. 152

క. ధృతియుతుఁ డగు నితని తపో
హతిఁ జేయఁగ నేరమైతి మహరావతి కే
గతి మరలం జని యలసుర
పతిమెదుటను నిల్చి యెట్లు పల్కుదుము తగన్. 153

తే. హీనజనములపోలికి నింపుదఱఁగి
యకృతకార్యులమై యెట్లు లరుగవచ్చు
బలనిషూదనుఁ డెమ్మెయిఁ బలుకునొక్కొ
యనుచు నొండొరుఁ బల్కు నయ్యవసరమున. 154

వ. మున్ను వారలచే నవమానిత యైన యొక్కమానిని
యిట్లనియె. 155

క. గానాదికళలఁ ద్రిజగ
న్మానితరూపమున నలరుమగువలు మీరే
మానిభ్రమయింపనేరక
పూని మిగుల వగల నొగలఁ బోలునె మీకున్. 156

అ. ఇతనితపముఁ జెఱుపఁ జతురత లేదె మీ
కీతఁడు కాశికాధిపతినిభుండె
ననుఁ దిరస్కరింపఁ జనుఁగాక మీ కొండు
పనుల నేర్పు గలదె మునితలార. 157

క. ధనపర్వంబున నవయో
ధనధర్వంబునఁ జెలంగునార లెదిరిఁ ద
మ్ము నెఱుంగక నిందింపుదు
రనిశము మీ తెఱఁగునర్థ దురాగ్రహవృత్తి నొ. 158

వ. అని యిట్లు కలహరించి కలకంఠులకలకలంబు వారించిన
నొక్కమహామతి యగు హేలావతి వారల కిట్లనియె. 159

తే. సంగయుతుఁ డయి యతి చెడు సంగహీనుఁ
డగుచు విజ్ఞానసంపన్నుఁ డయ్యెనేని
కళల రేరాజు పూర్ణతఁ గాంచుకరణి
నవ్యయానందసంపూర్ణుఁ డయి వెలుంగు. 160

వ. గృహస్థుండు దక్కఁ దక్కినయాశ్రమస్థులకు సంగంబు
వర్జింపవలయు విశేషించియు నిస్సంగవృత్తి మెలంగక
మెలంగు యతీశ్వరుండు సంగగుణంబున గృహియు
యతియుం గాక యుభయభ్రష్టుండై మృత్యువశంబును
బొందు నీయర్థంబుఁ దెలుపు నితిహాసంబు నొక్కటి
గలదు వివరించెద వినుఁడు. 161

తే. ఒక్కవిప్రుండు వైరాగ్యయుక్తచిత్తుఁ
డగుచు సంసారసుఖముపై నాత్మ రోసి
సర్వవస్తువికారాళి పన్నసించి
యరిగె భిక్షాశి యగుచు దేశాంతరంబు. 162

తే. అతఁడు డెబ్బదిరెండేఁడు లతుగుకతన
సకలభూపాలయంబును సంచరించె
నియతభోజియు నిర్జితేంద్రియుఁడు నై ని
జాశ్రమోచితవృత్తిచే నశ్రమమున. 163

క. ఈవిధిఁ జని భువిఁ గలతీ
ర్థావళి యఖిలంబు దిరిగి యాతం డొకచోఁ
దేవార్చనంబు సలిపెడు
దేవాభుని నొక్కధరణిదేవునిఁ గాంచెన్. 164

ఉత్పా. కాంచి యిట్లు పూజసేయఁ గల్గు మోక్షలక్ష్మి వా
కంచు వార్ధకమునఁ దిరుగ నగునె యిక నంచు లో
నెంచి యొక్కయూరఁ జేరి యెలమి నందు మఠము గా
వించి దేవపూజసల్పు మేఱ్క చెంగలింపఁగన్. 165

తరువోజ. వలను మీఅఁగఁ బట్టు వస్త్రసంగ్రహము
వాఱకచేసి యవారితభక్తి
నలరు మనీషచే నయ్యతివర్యుఁ
డట నొకనాఁటిరే యయ్యంశుకంబు

నెలుకలు గొఱికిన నీక్షించి చింత
యెసఁగంగఁ జేష్టావిహీనతఁ గుంది
కలుషీకృతాత్ముఁడై కడు వగఁ జెంది
కర్తవ్య మేమియుఁ గానక పారలె. 166

వ. ఇట్లు మూషకదూషితంబైన యవ్వస్త్రంబుం గాంచి
శోకించి మార్జాలవర్ధనంబున నెలుకలం బిలుకుమార్చిన
నిమ్మఱంబు నిర్భయావాసం బగు నని వితర్కించి యతండు.

సీ. మూషకప్రతతిపై రోషంబు గదుర బి
డాలకిశోరంబు నోలిఁ బెనిచె
నయ్యాఖుభుక్కిశోరావనార్థము పాలు
పిదుక నిమ్మగు నొక్క మొదవుఁ గొనియె
నాసారభేయిఁ గాయఁగఁ గట్ట దక్షుని
నొక్కగోపాలకు నొనరఁ గూర్చె
నావల్లవ్రజకు నెయ్యంబున నన్నంబు
గావింప నొకవిప్రకాంతఁ దెచ్చె

తే. వంటకట్టియల్ దేరఁగ వలను మిగుల
సారబలు నొక్కభూజుని సంగ్రహించె
నిందఱుకుఁ బని గఱపఁగ నిర్ధబుద్ధి
యైన భూసురు నొక్కని నలవరించె. 168

ఆ. అపుడు లబ్ధభిక్షుఁడై వీరి నందఱి
నెట్లు మనుపువాఁడ నే నటంచుఁ

గుశలులైన కర్షకులఁ గూర్చి యరిగోలు
విడుచుకృషి యొనర్పఁదొడఁగె నతఁడు. 169

తే. వీతరాగత యంతయు వీటిఁబోయె
సంగసంపదఁ దొల్లిటిచందముననె
కలిగె నొకపట్టువస్త్రంబుకారణముగ
నిరయగతుఁ డయ్యె నయ్యతి తరుణులార. 170

తే. అర్థ మొనగూర్చుకతన మోహాంబు వొడముఁ
దాన స్మృతివిగ్రహంబగు దాన బుద్ధి
తొలఁగుఁబో దాన దుర్గతి దొడరుఁ గాన
యతికి నర్థార్జనాదికృత్యములు గీడు. 171

వ. వెండియు. 172

చ. ధన మొనగూర్చి మానవుఁడు
త్యాగము భోగము సల్పఁజేని యు
ద్ధన మొరుపా లగుం బిదపఁ
దానును బన్నము నొందు మక్షికల్
పనుపడ సంగ్రహించి తమఁ
బాఱఁగ నూఁకిన మాక్షికంబుఁ దా
రెనయక డించి ముచ్చిరుచు
నేఁగినకైవడిఁ గాననష్టలిఁ. 173

ఆ. ధర్మ రాజ వహ్ని తస్కరుల్ నలువురు
భ్రాత లర్థమునకుఁ బాలివార

లందు సగ్రజాతు నవమాన మొనరింపఁ
గినుక వొడము మువ్వు రనుజులకును. 174

తే. ధర్మహీనుఁడై గృహియును ధనము సంగ్ర
హించి యతియును జెడిపోదు రిది నిజంబు
కాన నిస్సంగులై జితకాము లగుచు
యతులు చరియింపవలయు మోక్షానుర క్తి. 175

మ. అనఘుం డీతఁడు రామభద్రభజనా
యత్తైకచిత్తాబ్జుఁడై
మును తాపత్రయిఁ బోవ మీఁటి కనుడ
మ్ములూహ్యాసి నిస్సంగవ
ర్తనఁ జేయఁదొడఁగెం దపం బిటులు ని
ర్వాణాంగనం గోరు నీ
ఘనుఁ డాశించునె యన్యకామినులసం
గం బంగజభ్రాంతుఁడై. 176

క. రాముఁడె కర్తయు భోక్తయు
రాముఁడె యనుమోదకుండు ద్రష్టయు శ్రీమ
ద్రాముఁడె సర్వేశుఁ డని తా
నీమని గూర్చున్న వాఁ డహీనసుఖేచ్ఛ. 177

వ. కావున నితని మోహితునిం జేయ మనతరంబు గాదు
పోవుద మని తెల్పిన నాసుందరు లందఱు నతండు
శాపం బిడునో యని వెఱచటఁచి సురనగరంబున కరిగి

యూవృత్తాంతం బంతయు విన్నవించినఁ జిత్తగించి దివ
స్పతి బృహస్పతినిం జూచి యిట్లనియె. 178

తోటకము. ఈనియతాత్మని నేగతి గెల్తు
మానుగ దేవగణంబుల కెమ్మె
మానితహర్షసమగ్రిత గ్గెల్తు
ధీనయసంపదఁ దెల్పు మహాత్మా. 179

వ. అనిన నతం డిట్లనియె. 180

తే. అతనికత నీకు భయ మేల యమరరాజ
యతఁడు వేల్మీకమునఁ బుట్టి యతులతేజ
మమర వాల్మీకి యునఁగ బ్రహ్మర్షి యగుచు
నెలసి రామాయణము సేయుఁగలఁడుసుమ్మి. 181

వ. అనిన నిందుఁ డిట్లనియె. 182

అ. తనదుమేనితోడ మనుజుఁ డచ్చెరువుగ
నెట్లు పుట్టఁ బుట్టు నిదియుఁ గాక
బహుశరీరజన్మపుర్లభం బగు విప్రత్వ
మెట్లు గలుగు నతని కెఱుఁగఁజెపుమ. 183

వ. అనిన శతమఖుకి గురుఁడు డిట్లనియె. 184

ఉ. చీమలు పాము లీఁగలును
జేరఁగఁ జెందఁగ రానియట్లుగా
నామహిఁ దోత్మమేనిపయి
సొరణంబుగ నొక్కపుట్ట (శీ)

రాముఁ డొనర్చు భక్తజన
రక్షణదక్షుఁడు గాన వాతవ
ర్షామితబాధ నొంద కతఁ
డందు వసించు ననేకవర్షముల్. 185

తే. అతఁడు కారణదేహపర్యంత మట్ల
డగ్గకల్మషుఁ డై యందుఁ దపము సల్పి
యంతఁ గైమ్మఱి దివ్యదేహంబు దాల్చి
పుట్టు బ్రహ్మర్షి యగుచు సప్తుట్టయందు. 186

వ. కులశీలాదిధర్మంబులును విధినిషేధంబులును స్థూలదేహం
బునందుఁ గలుగుం గాని లింగదేహంబునందుఁ గలుగ
నేరవు పరమాత్మం డయ్యెశరీరంబులఁ బ్రవేశించి యజ్ఞా
నావృతుండయి జీవుం డనంబరగు నద్దేహాదిబంధంబులు
జ్ఞానంబునంగాని కర్మంబునం దెగ వజ్ఞానంబునం జేయు
కార్యంబులు జ్ఞానంబున నిర్వర్తింపందగు లింగశరీరభం
గంబున సర్వోపాధివర్జితుండయి జీవాత్ముండు ముక్తుం
డగు సత్యానందసంయుక్తుండై న యతనికి స్వరూపసంస్థి
తియే ముక్తి యనంబడు జ్ఞానేంద్రియంబులును గర్మేం
ద్రియంబులును బ్రాణంబులును మనంబునుగూడ నీపది
యూఱును జీవోపాధి యనంబరగు మహాత్ములయిన మును
లును దపోధనులును బరలోకభీతులై తదుపాధిభంగంబు
నకై తపోనియమాదికర్మంబు లాచరింపుదు రయ్యు

పాధియే సంసారకర్మదేహాలు నూర్ధ్వాధోలోకంబులఁ
దిర్పించుండు నని తెల్పిన విని వానవుం డిట్లనియె. 187

తే. అట్లు సంసారకారణంబగునుపాధి
మతి తపోనియమాదికర్మములఁ జెడఁగ
స్వర్గమును నిరయంబును సంఘటించు
పుణ్యపాపంబు లెద్దానఁ బొలియుఁ జెపుమ. 188

వ. అనిన గురుం డిట్లనియె. 189

ఆ. అఖిలజన్మకృతము లయినకర్మంబులు
పొసఁగి గోడమీఁది పూఁతమోలె
నంటియుండు జీవు నవియు జ్ఞానంబునఁ
బోవవలయు నుల్లిపొరలమాడ్కి. 190

క. ఎప్పుడు సమ్యగ్జ్ఞానం
బుప్పతిలు న్నరున కద్వయోర్జితమతిచే
నెప్పుడు విడుచు న్నియమం
బప్పుడె తత్కర్మనాశ మగుఁ దిర్పివేశా. 191

వ. మఱియుఁ బ్రారబ్ధంబులును సంచితంబులును నాగాములు
ననఁ గర్మంబులు మూఁడువిధంబులై పరగు జ్ఞానంబు
వొడమెనేనియు దేహనాశంబునఁ బ్రారబ్ధంబును జ్ఞా
గ్నివలన సంచితంబునుం జెడు స్థూలసూక్ష్మదేహనాశం
బున నాగామికర్మంబుమొద లింక లే దని తెల్పిన విని
శక్తిం డిట్లనియె. 192

ఆ. సకలకర్మనితతి జ్ఞానాగ్నిఁ జెడునేని
యనఘ జ్ఞాన మెట్టిదనినట్టివాఁడు
నాచరింపుదురు శుభాశుభకర్మముల్
వారి కెట్లు ముక్తి వనులు జెపుమ. 193

వ. అనిన గురుం డిట్లనియె. 194

సీ. జ్ఞానవంతుం డగువాని కెల్లప్పుడు
సుఖము దుఃఖమ్మును శోకకుండు
కాలినచేలంబుకరణి విస్మృతమై
యమ్మహామహాని దేహాంబు దనరు
మఱి బాలులీల నున్మత్తునిగతిఁ బిశా
చమువోలె నాతఁడు సంచరించు
సలిలకణంబులు జలజపత్త్రముఁబోలెఁ
బుణ్యపాపంబులు పొదయ వతని

తే. జ్ఞానసంపదఁ గొనియాడు మౌనిగణము
జ్ఞాన మెవ్విధమున్నైన సంగ్రహింప
వలయు నది వెలిగా నఘవర్గలక్ష్మి
కల్పకోటిశతంబులఁ గలుగ దనని. 195

వ. జ్ఞానంబు వేదాంతశ్రవణంబునంగాని గలుగదు కావున
వేదాంతవంతుండు పవిత్రచరిత్రుండును విగతకల్మషుం
డును భూజార్చ్యుండును ముక్తిభాజనుండును నగు నతనికి
స్ఫుటాస్ఫుటద్రోహంబులు లేకయుండు నెండియగు. 196

తే. పన్నెతక్కువ హోమంబు పఱ్ఱెయోగ
మహిమఁ గుండన మగుగతి మహితరామ
మనుజపంబున నఘకదంబములఁ దోలి
యాపుళిందుండు ద్విజుఁ డగు పరమతపస్వి. 197

క. దురితనిపినాగ్నిశిఖి యై
పరగెడు శ్రీరామమంత్రిభజనపరుం డే
ధర వసియించుం ధర్ధర
సారిదిం బదియోజనములు శుద్ధతఁ గాంచన్. 198

ఆ. రామ యనిన యక్షరద్వయం బెపుడుఁ బ
లించుఁజంతువిఱతి గాంచు ముక్తి
కలుషమానసులకుఁ గలియుగవేళలఁ
గలుగ దితరధర్మకర్మములను. 199

చ. ఇరువదియొక్కమాఱు నరుఁ
డేపున రామజపంబు సల్పినఁ
ధరణిసురు న్వధించుదురి
తంబు ధొలంగు నిరంతరంబు సు
స్థిరనియమోన్నతిఁ జపమునుఁ
జేసి యభిపక్షుఁడుండు విపక్షా
గరిమఁ జెలంగు విప్రుఁడు సు
ఖస్థితి ముక్తిఁ గనుం బురందరా. 200

తే. నిత్య మష్టోత్తరశతంబు నియతి రామ
జపము సల్పిన నరుని దోషములు డిందు
నయ్యనఘుఁడు జీవన్ముక్తుఁ డతని కబ్జ
రామసారూప్యము క్తి పులోమదమన. 201

వ. అనిన నిందుఁ డిట్లనియె. 202

క. రాముఁ డనఁగ నెవ్వఁడు త
న్నామవ్యత్యస్తజప మెనర్చి పులింద
గ్రామణి ద్విజుఁడై యెనరుచు
రామాయణపుణ్యకథ లెఱుం గెట్టిదయో. 203

వ. ఆరామాయణపారాయణంబు చేసినవారికి నెట్టిఫలంబు
చేకూరు నిది యంతయు వివరింపు మనిన బృహస్పతి
యతని కిట్లనియె. 204

సీ. మౌక్తికతోరణమాలికాచ్ఛచ్ఛవి
పరికరచంద్రాతపరాజితంబు
సకలరత్ననిబద్ధసదనసమంచిత
వీథికాసాహస్రవిలసితంబు
పరివిమలానందవైభవశోభితశ్రీశ
సారూప్యజనలోకసంకులంబు
ననిరుద్ధసంకర్షణాహ్వాయపరిద్యుమ్న
వాసుదేవవ్యూహభాసురంబు

తే. కంజరాగాదినవరత్నకనకఖచిత
సాలవిరజానదీఖేయసలలితంబు
దురితకృత్పంచజనవర్గదుర్గమంబు
గురుతరానందకరము వైకుంఠపురము. 205

ఆ. ఆపురంబునందు హరిభక్తులను గర్మ
మరసి శిక్షసేయు ననుదినంబు
సర్వధర్మవిదుఁడు సంకర్షణుఁడు కామ
దాయకుండు దండధారి యగుచు. 206

చ. స్థిరమతిఁ బూర్వజన్మములఁ
జేయు తపోనియమాదికర్మన
త్కరణతఁజేసి మానవు ల
ఘప్రకరంబులఁ బాఱ మీఁటి శ్రీ
హరిచరణాబ్జభక్తి జెలు
వారుదు రమ్మహిమంబునఁ రమే
శ్వరనిలయంబుఁ జేరుదు ర
వారణదివ్యవిమానయానులై. 207

తే. అమ్మహాత్ములు లోభమోహాదికలనఁ
జేయుదురితంబు లరసి శిక్షించుచుండు
ఘనతరప్రాభవుండు సంకర్షణుండు
పుణ్యపాపంబు లెఱిఁగినపోడి గాన. 208

వ. అని తెల్పిన విని యిందుఁ డిట్లనియె. 209

క. శమనుండు పాశికోటులఁ
దమియింపఁగఁ గర్త యగుచుఁ దపరారఁగఁ బొ
పములయెడ శిక్ష యిడ నే
ర్చిమమున సంకర్షణుండు గర్త యగుచు రహిం నే. 210

వ. అనిన నతనికి గురుం డిట్లనియె. 211

క. హరిమంత్రోపాసకులుఁ
హరిపూజారతులు నిర్మలాచారులు శ్రీ
హరినామపాఠకులు దం
భరహితు లనహంకృతులును బరహితయుతులుఁ. 212

తే. మతియు సంసారసంతాపమగ్ను లయ్యుఁ
బూతమతులయి కుమ్మరపురుపులట్లు
తనరు సత్పథరతులు సూత్తరపదమున
నరుగుదురు హరిపదమున కసురదమున. 213

ఉ. ఎచ్చటఁ బూరుషోత్తము లు
నింతులు సంతతమున్ శుభాకృతిన్
మిచ్చలు నుండు రెచ్చట మి
నిర్మలచండిక శర్మహేతువై
యచ్చపుఁదెల్వి నింపమఱు
నట్టియుడగ్గిళ సుండులోకములో
గర్చ్చర దాఁటిపోవుదురు
కంబదళాక్షునిభోలి కుబ్బునఁ. 214

వ. ఇట్లు దివ్యవిమానంబు లారోహించి వైకుంఠంబునకుం
జని యందుఁ బుణ్యపాపపరీక్షకుం డైన సంకర్షణదేవు
చేత శిక్షితులై పరిశుద్ధిం బొరసి నిత్యానందమయం
బైన విష్ణుమందిరంబునఁ బునరావృత్తిరహితులై సుఖం
బుండుదురు వెండియు. 215

సీ. హరిహరదూషకు లయినపాషండులు
నిజకర్మవిముఖులై నెగడుగృహులు
దేవభూదేవతాదీనహింసకులు ని
ష్టాపూర్తకర్మముల్ సలుపుఘనులు
దానశీలురు పరద్రవ్యంబుచే ధర్మ
మాచరింపఁ దొణంగు నట్టినరులు
మర్యాద విడిచి కామక్రోధనంగతిఁ
దామసవర్తనఁ దనరుయతులు

తే. నంధకారావృతము ధూమబంధురంబు
నయిన దక్షిణమార్గంబు నందు నరిగి
యటఁ దమోమయలోకస్థు లనుపఁ దోవ
నార్తిఁ బడి చేరుదురు సమవర్తిపురము. 216

వ. అందుఁ జిత్రగుప్తసహాయుండైన యమునిచేఁ బుణ్యపా
పంబు లేర్పరింపంబడి యంత. 217

తే. పుణ్యగౌరవమున స్వర్గమునవసించుఁ
గల్మషాధిక్యకలన దుర్గతులఁ జెందుఁ

బుణ్యపాపసమస్థితిఁ బురుషసమితి
మెండి భూలోకమునఁ బ్రభవించుఁ జూవె. 218

వ. అనిన విని యిందుఁడు యతీంద్రు లెట్టిగతిఁ జెందుదు
రని యడిగిన నతనికి గురుం డిట్లనియె. 219

తే. సర్వజీవదయాఢ్యులై శాంతిదాంతి
నిష్ఠులై వీతరాగులై నెగడుయతులు
సత్యలోకంబునకును దత్సరణి నరిగి
యంత వసియింతు రజునినభాంతరమున. 220

వ. అందు వేదాంతశ్రవణంబు సేయుచుండి యవ్విరించితోఁ
గూడఁ గైవల్యంబుఁ జెందుదు రని చెప్పి గురుం డిట్లనియె.

క. ఆద్యవ్యూహపరిభుఁడున్
సద్యుమ్నుఁడు నయిన యాదిసంకర్షణుదం
డోద్యక్తిన్ శుద్ధతఁ గని
ప్రద్యుమ్నవ్యూహమునకు భక్తిం చనుఁగా. 221

క. ప్రద్యుమ్నుఁడు వారలకున్
సద్యస్స్నానాద్య మొసఁగి సకలాగమసం
వేద్యం బగు నిజపదమున
నుద్యత్కరుణావిభూతి యొనరఁగ నునుచున్. 223

ఉ. చక్రగదాసిశంఖములు

శార్ఙ్గము పాణులఁ జెంగలింప ని

ర్వకర్బిపిశంగచేలమును
వారిజనేత్రములున్ బళాహక
పర్బికమనీలగాత్రమును
భాసిలఁ గౌస్తుభభూషితాంగులై
చక్రిస్వరూపముక్తిఁ గని
శక్రి వసింపుదు రిందు నాఘనుల్. 224

ఉ. ఒక్కొకవేళ దానవస
ముత్కరముల్ సురలం గలంచి పే
రుక్కున నొంచి తత్పదము
లొక్కమొగిం గొనఁ గాందిశీకులై
యక్కటిలాసురాధమకృ
తామితబాధలు విష్ణుఁ డున్న బల్
దిక్కున కేగి చెల్లుదురు
దేవత లం దనిరుద్ధుతోడుతన్. 225

క. దివ్యలచందంబు తృతీ
యవ్యూహాధీశుఁ డైనయనిరుద్ధుం ధా
కర్బివ్యాదిహార్దయును లో
కవ్యాపియు నైన హరికిఁ గ్రమమునఁ దెల్పున్. 226

క. ఆహరియానతిచేఁ బల
లాహారులఘోరదర్ప మడఁచి చతుర్థ

వ్యూహపతి వాసుదేవుం
డాహవమునఁ దిగ్విదశేశ్వరుల నందఱ మనుపున్. 227

తే. బలవిభేది! యావైకుంఠపట్టనమున
నంబుజాయతలోచనుఁ డనఘుఁ డజరుఁ
డమరగణపూజితుఁడు విష్ణుఁ డధివసించు
మదిఁ జతుర్దశభువనముల్ మనుపఁగోరి. 228

మ. వనజాతాక్షుఁడు రామరూపమున భే
వం గ్రీడ గావింప నో
య్యనఁ జిత్తాబ్జమునం దలంపఁగఁ దదీ
యప్రేరణంజేసి పా
వనచిత్తుల్ సనకాదిసన్మునివరుల్
వైకుంఠముం జేరఁగాఁ
జని రంభోరుహజన్మమానసభవుల్
సద్వంద్యు లిచ్ఛాగతిన్. 229

క. వేదాంతవిదులు సూస్మృతి
వాదులు *నిర్మములు దీనవత్సలులు సనం
దాదిమునిపరివరులు చని
రై దేఁడులప్రాయ మమర ననఘతరాత్ముల్. 230

వ. ఇట్లు సనకసనందనసనత్కుమారసనత్సుజాతులు చను
దెంచుచు. 231

---

* నిర్మలులు—పాఠాం.

చ. కనుఁగొనఁగల్గె నేఁడు హరిఁ
గౌస్తుభశోభితవక్షు యోగిహృ
ద్వనజనివాసుఁ జక్రధరు
వారిజనేత్రుని నంచుఁ బల్కుచున్
వనరుహనాభమందిర మ
వారణఁ జొచ్చి పరిమోదసంపదల్
దనుకఁగ నమ్మునీశ్వరులు
ద్వారము లేదును దాఁటి రిమ్ములన్. 232

చ. భయదగదాధరుల్ విమత
భంజనతీవ్రపరాక్రము ల్ప్రభా
మయు లరుణాబ్జలోచనులు
మందరమేరునగోపమాంగు ల
వ్యయబలశోభిదీర్ఘభుజు
లంబుజనాభునిద్వారపాలకుల్
జయవిజయాఖ్యు లానియమ
సాందుల్రిలఁ గన్గొని విస్మితాత్ములై. 233

మత్త. వీర లెచ్చట నుండి వచ్చిరొ విశ్వమోహనమూర్తులై
శ్రీరమాధిపపట్టనస్థలిఁ జేరఁ గైతవలీలచే
ద్వారకాకృతి నేఁగుదెంచిన దైవతాసురవీరులో
నీరజూప మహామహోమహనీయు లుగ్రితపోమయుల్. 234

ఉ. వీరలు బాలురయ్యు శత
వృద్ధులపోలిక నున్నవార లి
క్కారణ మేమియో యరయఁ
గాఁ దగు స్వామిహితంబు దప్పఁగా
నేర మటంచు నొండొరులు
నెట్టనఁ బల్కుచు దండహస్తులై
యీరస మొప్ప వారిఁ జన
నీయ కడల్చుచు నాఁగి రుక్కునఁ. 235

క. అమ్మాడిక్కి నివారితులై
యమ్మానులు రాగమత్సరాన్వితులుబలెన్
మ మ్మిపు డీవిష్ణునిఁగే
హమ్మునకుం బొరఁగసీయ కాఁగం దగునే. 236

వ. అని పల్కి వారలం జూచి. 237

తే. అవని మీరలు రక్కసు లై జనించి
కోపకామాదియుక్తులై కుటిలవృత్తి
నఖిలలోకంబులకు బాధ యాచరింపుఁ
డని శపించిరి క్రోధతామ్రాక్షు లగుచు. 238

క. అపుగిడిఁ శాపం బిడి
యాపుణ్యులు క్రోధ ముడిగి యాదటఁ బశ్చా
త్తాపసమన్వితులై చిం
తాపరవశు లగుచు నిటు దలపోసి రొగిఁ. 239

మత్త. సారధీరతఁ జారుచర్యల జ్ఞానసంపద మీఱి సం
సారసాగర ముద్ధరించిన సజ్జనాళియు విష్ణుమా
యారసాబ్ధిఁ దరింప నోప రయారె జ్ఞానసమృద్ధిఁ బెం
పారియుం దగఁ గోధవంతుల మైతి మేమిపు డక్కటా.

తే. పళయమున నంబుమయము లై పరగుమాడ్కి
జగము లన్నియు హరిమయం బగుట యెఱిఁగి
యేల వచ్చితి మిచటికి నేల దండ
వారణం బబ్బెఁ గోధంబు వటుల నేల. 241

సీ. మానావమానముల్ మఱిపుణ్యపాపముల్
సుఖదుఃఖవృత్తులు క్షుత్పిపాస
లతులనిదాసంగమాహారకలనలు
త్రివయను విధినిషేధములు భయము
భోగసంపద మూఢబుద్ధియు గురుశిష్య
భావంబులును మహాప్రజ్ఞతయును
నీచజన్మంబును నెఱిఁగినతయును
రూపవైభవముఁ గురూపతయును

తే. సకలవర్ణాశ్రమాచారసంగ్రహంబు
గలుగుచుండు నహంకారకారణమున
వెస నవిద్యామదోన్నతి విద్యఫలనఁ
బాపఁదగు శుద్ధబుద్ధులై పరగువారు. 242

తే. విడిచిపెట్టినపూదండ నెండి గొనిన
గతి సహంకృతిఁ గ్రమ్మఱ మతి వహించి
శాప మొసఁగితి మత్యంతచాపలమున
నేమి సేయుదు మీకఁ దెరువేది మనకు. 243

మ. అని చింతింపఁగ శంఖచక్రధరుఁ డు
ద్యత్ప్రీతవాసుండు స
ద్వినమాలాంచితుఁ డవ్యయుండు నిఖలాం
తర్యామి లక్ష్మీశ్వరుం
డసఘుం డచ్యుతుఁ డింద్రనీల*మణిసీ
లాంగుండు శ్రీవిష్ణుఁ డా
ఘనులం గన్గొనవచ్చెఁ గౌస్తుభవిభా
కాంతాఖలాశాంతుఁడై. 244

వ. అంత. 245

తే. ఎవ్వఁ డేనియు నొకవృద్ధుఁ డేఁగుదేర
యువజనప్రాణములు చను నూర్ధ్వమునకు
నెదురు చని వారలకు దండ మిడిన మగుడ
నవి యథాస్థానముల నిల్చు ననిరి గాన. 246

క. అపు డాశ్రీనాథుఁ బురా
ణపురుషు నీక్షించి యాసనందాదిమునుల్

---

* ఘన—పాఠాం.

విపులభయభక్తి మొగిక్కిరి
యపరిమితజ్ఞానవంతు లగుచు సుఖేచ్ఛన్. 247

వ. అంత వ్యూహనాథులను వైకుంఠసద్వాసులను నిజభృ
త్యులను విలోకించి యవ్విష్ణుం డిట్లని యానతిచ్చె. 248

సీ. అఖిలలోకములకు నవనీసురోత్తము
లాచార్యు లారాధ్యు లనఘులార
జగతి వారలఁ బూజ సల్పి యాపిమ్మట
మత్పూజ సల్ప నేమంబు గల్గు
వారలఁ దొఱఁగి యెవ్వరిఁ బూజచేసిన
నాపూజ నిష్ఫలం బగుఁ దలంప
భూసురముఖమున భుజియింతు నెపుడు నే
వారిపూజలఁ దృప్తి వఱలు నాకు

తే. విప్రవరులను ననుఁగ భావింపవలయు
వారలకు నాకు నెన్నఁడు వేఱు లేదు
స్థాపరాదికపూజల సంతతంబు
నేను భుజియింపుదునె వారి కిడినకరణి. 249

క. అపరాధరహితులై స
త్యపరాయణు లయినయట్టి ధరణీసురులం
గృపలేక బాధ సల్పిన
కపటాత్మునివంశ మెల్ల ఖండింతు వెసన్. 250

తే. ఏను గోర్కించి నొంపంగ నేల యందు
వృజిన మంతంత కెక్కు డై వృద్ధినొందు
మారవులకును విపర్వమానవహ్ని
యేడుకులములదాఁక దహించుఁజుండి. 251

ఆ. శాంతచిత్తుఁ డయిన సద్విపుర్వి నవమాన్యుఁ
జేసి నిరయమున వసించు నరుఁడు
సిరియు నాయు వణఁగుఁ జెడు ధైర్యసంపద
మహదతిక్రమమున మాన్యులార. 252

ఉ. కావున విపర్వర్యుల. క
ఖండితభక్తి నమస్కరింతు నే
నీవిధి మీరు మొర్కిక్కుఁ డని
యేర్పడ వారల కెల్లఁ దెల్పి యా
శ్రీవరుఁ డమ్మహామునులఁ
జేరి నమస్కరణం బొనర్చి సం
భావన చేసి యి ట్లనుచుఁ
బలెక్కను సాంత్వనసుస్వనంబున. 253

శా. ఈవేళ న్నిఖలాగమాంతవిదులై
యింపొందు మీరాకచే
నీవై కుంఠ మకుంఠపావనతచే
నేపారె మీపాదరా

జీవాపారపరాగయోగమహిమం
జెన్నొందె మన్మందిరం
బోవాచంయములార నాయశము నేఁ
డొప్పారె లోకంబులఁ. 254

తే. పాద్మజపాదపరాగసంప్రాప్తికలన
ననిశపావనమహిమచే నలరు నెద్ది
యదియె భవనంబు తత్ప్రాప్తి నలరదేని
యది భకారంబు దొఱఁగినయదియె తలఁప. 255

తే. భవసహస్రసముద్రసేతువును ఘోర
విపదనూనతమిస్రవిచ్ఛనియును
గోర్కి లిడుకామగవియు నై కొమరుమిగులు
విపద్విపదభూళి నన్నుఁ బవిత్రిఁజేయు. 256

క. అవనీసురు నిందించుట
యవమానముసేత నన్ను హరునిఁ మిము ని
ట్లవమాన్యులఁ జేసిన య
య్యవమతితప మేల జపము లవి యేఁటి కిలఁ. 257

వ. అని పల్కి విష్ణుండు వెండియు. 258

ఉ. నాయపరాధముల్ క్షమ యొ
నర్పుఁడు నాదగుభృత్యు లియ్యెడఁ
మీయెడఁ దప్పుఁ జేసి రవ
నీస్థలి భృత్యులదుర్వినీతిచేఁ

బాయక తోడు దుర్యశము
పా లగు నోయతులార యోతప
శ్శ్రీయుతులార నన్నిపుడు
చెందవె భృత్యకృతాపరాధముల్. 259

చ. పతిహితవర్తియుం జతురు
పాయసమర్థుఁడు నైన భృత్యుఁ డీ
క్షితిపయి నుత్తముండు పతి
కిం బ్రతికూలము లాచరించి నం
తతము స్వతంత్రకృత్యుఁ డగు
దారుణభృత్యుఁడు భృత్యమాత్రుఁడే
కృతమతి యైనయప్పతికిఁ
గేవలమృత్యువు గాక యారయన్. 260

క. మిత్రుండు కళత్రంబును
బుత్రుఁడు భృత్యుండు సుగుణభూషితు లయినం
బాత్రం డగు సుఖపతికి
ధాత్రి న్నరుఁ డాపదబ్ధి దరియించు వెసన్. 261

క. క్షమియింపందగు మీరలు
క్షమ సత్యము క్షమ తపంబు క్షమ గల్గినయా
విమలుఁడు పూజ్యం డతనికి
క్షమయే స్వర్గంబు క్షమయె జగములు మనుపున్. 262

క. ఎలపాయము ధనవిద్యలు
గులము న్నిరయగతిఁ జేర్చుఁ గ్రోధాంధుల న
య్యెలపాయము ధనవిద్యలు
గులముఁ స్వర్గంబుఁ జేర్చుఁ గోధరహితులఁ. 263

ఉ. పూని క్షమాయుతుల్ భువన
పూజ్యులు వారు నసించుధారుణి
న్నేను నజుండు శంభుఁడును
నెమ్మి వసింతుము సంతతాక్షముల్
స్నానము సంధ్యయుం జపము
సల్పిననేని నిరర్థకం బగుఁ
జ్ఞానులకుఁ. ద్విజాతులకు
క్షాంతియె పెన్నిధి యెల్లభంగులఁ. 264

వ. కావున భృత్యకృత్యం బయిన మదీయాపరాధంబు క్షమి
యింపవలయు ననిన సనకాదు లిట్లనిరి. 265

సీ. స్వామి భవద్భృత్యవరుల శపించిన
యపరాధవంతుల మక్షములము
దండసీయుల మేము త ప్పానరించితి
మిాగతి నుతిసేయ నేల మమ్ము
వైకుంఠనగరికి వచ్చియు ని ట్లక్ష
త్యము సేయనలసెఁ గ్రోధంబుకతన

ధర నకృత్యంబు కృత్యముగతిఁ దోఁచుఁ గృ
త్య మకృత్యరీతిచే నమరుఁ గ్రోధి

తే. కందఱికుఁ గ్రోధి రక్కసునట్ల తోఁచు
నట్లు గావున నిఖలలోకాపకారి
యైన క్రోధంబు విడువంగ నగు మనీషి
యంత్యజుని దూరముగఁ బాయునట్టికరణి. 266

వ. అనిన వారికి భగవంతుం డిట్లనియె. 267

తే. కలుగుఁగా కేమి క్రోధంబు గడఁక నది య
కాలకీలితముగఁ జేయఁ గాదుగాక
యుచితవేళఁ బ్రియోగింప నొప్పుఁ నదె
దీనిఁ దెలియంగవలయుఁబో ధీరమతులు. 268

తే. శాంతి మందుకు నైన నావంత లేక
యెవ్వనికిఁ గ్రోధ మనయంబు నివ్వటిల్లు
శమనుఁ గనుఁగొనునట్టిచందమున వానిఁ
గని జగంబులు భీతిల్లు ననఘులార. 269

వ. ఈయర్థంబునకు దృష్టాంతం బగు నొక్క యితిహాసంబు
వివరించెద వినుండు. 270

శా. శర్వాంశప్రభవుండు పాటలజటా
జాలుండు తేజోమయుం
డుర్వాగ్నిప్రతిమానకోపకలితుం
డచ్ఛాచ్ఛభస్మాంచితా

ఖర్వాంగుండు త్రినేత్రభాసురుఁడు ది
గ్వాసుండు నై యెప్పుడున్
దుర్వాసుండు చరించు లోకముల శా
ర్దూలాజినాచ్ఛాదియై. 271

శా. సర్వానుగ్రహనిగ్రహప్రతిభుఁడై
శశ్వత్తపోరాశియై
దుర్వాసుండు చరింపఁ గాంచి బెగడొం
దున్ శాపశంకాప్తిచే
నుర్వీభృత్సరిదర్ణవార్క-శశితా
రోగ్రహాహీంద్రగం
ధర్వాధీశసురాసురప్రభృతినా
నాజంతుసంతానముల్. 272

క. గర్వంబు దొఱఁగి నేను సు
పర్వజ్యేష్ఠుండు హరుఁడు భయకలితులమై
దుర్వాసుఁ గనినయప్పుడు
దుర్వారవ్యథఁ గలంగుదుము మునులారా. 273

వ. వెండియు నతండు సర్వభోగంబులయందు విరక్తుండై
తపఃప్రభావంబునఁ గామంబు గెలిచి క్రోధంబు నవలం
బించి యఖలలోకసంచారంబు గావించు చుండు నతని
శాపాగ్ని నజాండభాండంబులు సీ అగు నట్టిప్రభావం

బునం దేజరిల్లుచు వమ్మహాత్ముం డొక్క-నాఁ డిట్లని
చింతించె. 274

క. మునులును దివిజగణంబులు
మనుజులు నాగాధిపులును మతోత్కృష్టాగ్నిం
మునిఁగిరి దీనిఁ దొఱఁగి నే
ననుపమసౌఖ్యాబ్ధిఁ దేల్తు నన్నిజగములఁ. 275

వ. అని క్రోధపరిత్యాగంబునందుఁ గృతనిశ్చయుండై క్రోధా
ధిదేవత నాకర్షించిన నదియు నతనిదేహంబు వెడలి వచ్చి
యెదుట నిల్చి గడగడ వడంకుచుఁ గృతాంజలియై యి
ట్లనియె. 276

క. మునికుంజర నను నిపుడే
పనికిఁ బ్రపించితిరి కృపామతిచేఁ గ్రి
క్కు-న నానతిండు మీశౌ
సనమున వసియింతు నే నజస్రము భీతిన్. 277

తే. భువనములు మద్వశంబునఁ బొలిచియుండు
సంయమీశ్వర భవదీయశాపపవన
సఖశిఖాళికి వెఱచి మీచాయ నుంటిఁ
గాని తడ వొక్క-చో నుంట గాదు నాకు. 278

వ. అనిన నమ్మునీంద్రుండు నీవు నాదేహంబున నుండక వెడ
లిపొమ్ము నిన్ను విసర్జించి శాంతుండనై సుఖంబున
నుండెద ననినఁ గ్రోధాధిదేవత యిట్లనియె. 279

తే. నేను వసియించుకతమున నిఖిలలోక
పూజితుఁడ వయి సుఖసిద్ధిఁ బొందలె దీవు
కలిగె నాకారణమునఁ బ్రఖ్యాతకీర్తి
యేల విడిచెదు నన్ను మునీంద్రచంద్ర. 280

వ. అనిన నతండు నిన్ను విసర్జించుటయ నాకు నత్యంతసు
ఖావాప్తి సీవు గ్రిక్కునం జను మని పల్కిన నదియు
నప్పుడ యంతర్ధానం బొనరించె నంత. 281

క. నిరహంకృతిచేఁ గోపి
ద్ధురతఁ దొఱఁగె శాంతుఁ డయ్యె దుర్వాసుఁడు బం
ధురకరుణాంచితమతి యను
నరుదగు నివ్వార్త మ్రోసె నఖిలజగములఁ. 282

వ. అంత నద్దుర్వాసుండు. 283

ఉ. ఆవిధి శాంతిదాంతియుతుఁ
డై యమరావతి కేఁగ మ్రొక్కి సం
భావనసేయఁ డయ్యె బల
భంజనుఁ డంతఁ దొలంగిపోయి య
బ్భావిబుధుండు వెండి యొక
పోలికి వేగమె యేగి యచ్చటఁ
వారిరి ద్వారపాలకని
వారితుఁ డయ్యె మహాద్భుతంబుగఁ. 284

వ. ఇట్లు కామక్రమంబునఁ జతుర్దశలోకంబులుం దిరిగి
యొందునుం బూజగానక యతండు చింతించుచుండె నంత.

తే. దండమొక్కరుఁ డొకఁడు కమండలువును
గొనిరి వల్కల మొకరుండు గొనుచుఁ బాఁతెఁ
బరిహసించె నొకండు చప్పట్లు గొట్టె
నుమిసె నమ్మూనియెదుట వే ఱొక్కరుండు. 286

తే. భుక్తి యిడువార్త దూరమైపోయె నతని
కెచటి కేఁగిన నిర్భీతి నచటివార
లపహసింపంగ వనమున నైన నిలువ
నెడము లే దయ్యెఁ గోధంబు విడుచుకతన. 287

వ. ఘట్టఖిలక్లేశంబులం బొంది యతం డొక్కనాఁడు తన
మోసంబునకుఁ జింతించి వెండియుఁ గోధాధిదేవత
నాకర్షించి దాని కిట్లనియె. 288

శా. దేవీ నీవు దొఱంగి చన్నకతనం
దేజోవిహీనుండనై
యీవిశ్వంబునఁ జుల్కనైతి వగ నెం
తేఁ గుందితిం గమ్మఱన్
నీవాసందమున న్వసింపు మిదె నా
నెమ్మోము నీయుండుటఁ
నే విఖ్యాతి వహింతుఁ బూర్వగతిచే
నిర్వ్యాజతేజోమయీ. 289

క. అని పలుకఁగ విని యపు డా
యనగాత్రము సొచ్చి వెలిఁగె నదియుఁ దదాజ్ఞ
మునుపటికన్న నిక్కి–లి
మునియును దేజఃప్రదీప్తమూర్తి జెలంగెన్. 290

వ. అది గావున. 291

ఆ. ఉచితకాలములఁ బ్రియోగింపఁబడు కోధ
మలరుఁ గామధేను వగుచు నదియ
యనిశసంపద్యుక్త మై క్లేశకర మగు
జగతిలోన మానిచంద్రులార. 292

మ. మీర లర్చించిన సర్వాసత్క్రియలు నె
మ్మిం జేయుట ల్మాని యీ
ద్వారాధ్యతు లనల్పదర్పకలసన్
వారించి యిచ్ఛి రయో
వీరల్ చేసినతప్ప లోఁగొని జగ
ద్విఖ్యాతకారుణ్యత
మీ రీశాపవిముక్తికి నిమతి విని
ర్మింపం దగుం జెచ్చెర. 293

వ. అని విప్రశాపంబు నివారింప సమర్థుం డయ్యు భావికా
ర్యంబుకతంబున నిట్లు పల్కి–నహారిం జూచి సనకాదు
లిట్లనిరి. 294

క. కడలేనిభవన్మాయా
జడధిం దిరుగుదురు కమలజపర్వముఖులు సాం
పడరఁగఁ గీల్బొమ్మలకై
వడి నే మది దాఁట నెంతవార మనంతా. 295

ఆ. నిఖలలోకములు వినిర్మించి మనిచి హ
రించులీలఁ బొదలి మించునట్టి
నీదుభృత్యవరుల నియమింపఁగలమె నీ
కింకరులము జలచరాంకజనక. 296

వ. అనిన విష్ణుం డిట్లనియె. 297

ఉ. వీరలు దైత్యజాతిఁ బ్రభ
వించి సురద్విజకోటి నొంచి వ
ల్మాఱు జగత్త్రయిం గడుఁ గ
లంచి జనిత్రయిఁ దాల్చి యందు నా
చే రణభూమి నీల్గి యటఁ
జేరుదు రవ్వల మత్పదంబు నే
నారసి వీరి కిట్లు మరి
యాద యొసర్చితి శాపము కిట్లా. 298

తే. వీర లుద్ధతులై జగద్వితతి కెల్ల
నా ర్తి యొనరింపఁగలరు నే నట్టివేళ
రామకృష్ణాదిరూపముల్ వేగమఁ దాల్చి
హింససేయుదు వీరల నెఱిఁగికొనుఁడు. 299

వ. అని యానతిచ్చిన నట్ల యగుంగాక యని సనకాదు
లద్దేవునకు మ్రొక్కి యథేచ్ఛం జని రంత వైకుంఠవాసు
లెల్ల హాహాకారంబుసేయుచుఁ గనుంగొన నాజయవిజ
యు లచ్చటనుండి పడి దితియందుఁ గశ్యపునకు హిర
ణ్యాక్షహిరణ్యకశిపులై జనియించి బ్రహ్మదత్తవరంబు
నఁ గ్రొవ్వి లోకంబులకు బాధయొనరింపుచుండి రంత. 300

మ. మదమత్తాసురు లీసురాలయము శుం
భద్ధర్వసంరంభతం
గదియ న్వాసవ సీవు సీసురలు ఘూ
కప్రాయులై - పోయి భీ
తి దలిర్పన్ హిమమేరుపర్వతగుహా
దేశంబులన్ డాఁగ న
య్యదనన్ యజ్ఞవరాహమై హరి హిర
ణ్యాక్షు న్వధించెఁ గహిఁ. 301

వ. అనిన నింద్రుండు వరాహం బెచ్చట జనియించె నేకా
ర్యంబు సాధించెఁ దెలుపు మనిన బృహస్పతి యి ట్లనియె.

చ. సలిలమునందు నొక్కయుగ
సంధిని గుమ్మరసారెవోలె ని
య్యిల భ్రమఁ జెందుచు న్మనుఁగ
నెంచి విరించి తనుం దలంచినఁ

బొలుపుగ నవ్విధాత కను
బొమ్మలమధ్యమునన్ జనించె భూ
వలయసముద్ధరార్థి భగ
వంతుఁడు కోడికిశోరమూ ర్తియై. 303

ఉ. ఈనెలి నుద్భవించి జగ
దీశ్వరుఁ డంతఁ గ్రమక్రమంబునం
దా నతివృద్ధిఁ బొంది కల
ధౌతధరోన్నతమూ ర్తి యై జగ
న్మానితుఁ డై రసాతల మ
మందగతిం దగఁ జొచ్చి యచ్చటం
బూని చరించుదానవునిఁ
బొంకమడంచె హిరణ్యలోచనున్. 304

తే. ఇత్తెఱఁగున హిరణ్యాక్షు నే పడంచి
యవని నవలీల నెత్తె నయ్యజభవాది
భువియుఁ దత్పాండుదంష్ట్రాగ్రమునఁ జెలంగెఁ
జందమధ్యస్థనీలలాంఛనముకరణి. 305

తే. జలధు లేడును నక్కటిస్వామిరోమ
కూప మొకటియు నింపఁగ నోప వయ్యె
నంత మన్వాదు లవనికిఁ నవతరించి
ధృతి యథాపూర్వగతిఁ బ్రవర్తిల్లి రందు. 306

క. భూచారపరతఁ దనరియు
భూదారాకృతి నహించి పొదలెడుహరి చె
ల్వొది రసాతలగత మగు
నాదిరసాతలము నెత్తు టది చిత్రంబే. 307

క. యజ్ఞవరాహముకథ వినుఁ
బ్రాజ్ఞులకు సంతుకృతవిపజ్జాల మటుల్
సుజ్ఞానకలితమతి స
ర్వజ్ఞత్వము గాంతు రెపుడు వనజాక్షుకృపన్. 308

క. అని గురుఁడు దెల్పె ననుచున్
వినుపించిన సూతుఁ గాంచి విస్మయవార్ధి
న్మునుఁగుచు మును లవ్వలికథ
యనఘవచస్సరణిఁ దెల్పు మని యడుగుటయున్. 309

శా. నిర్వాణప్రమదామనోహర హరా
నీహారతారాసుధా
పర్వేందుప్రతిమల్లపాండురరుచి
స్ఫారాంగ వ్యాసాదికాం
తిర్వాణిస్తుత సేవకార్తిజలజా
తవ్రాతజీమూత స
ద్గీర్వాణావళిమౌళికీలితమణీ
కీమ్మీరితాంఘ్రిద్వయా. 310

క. దర్వీకరకంకణ *(సమి
దర్వీకృతనిగమనికర యచ్యుతశర) కిం
కుర్వాణసురాసుర శ్రీ
పర్వతశిఖరాగ్రరుక్మభవనవిహారా. 311


మత్త. కుండలీప్రభకుండలాంచిత
కోమలాచ్ఛకపోల వే
దండదేవవిరోధిదుర్దమ
దర్పశిక్షణదక్షదో
ర్దండశూల పదశ్రితప్రజ
ైవతద్రుమ శైలలో
దండదండలసత్కరాంబుజ
దండితాంగజదుర్మదా. 312

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యీఁదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
స్కందపురాణంబున ధర్మఖండం
బను పరిబంధంబునందుఁ
బంచమాశ్వాసము.

---

* సముదుర్వాంచితకర.....కిం—అని తాటియూరువారిప్రతులు.
"సముదర్వీకృతసముచితచతురాగముకరకిం" అనివూరింపఁబడిన కాగితపుప్రతి.

సవరణపట్టిక



పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
105	8	సంకేలితంబు	సంకీలితంబు
114	12	ఋత్రియ	ఋత్రియా
122	19	మందారు	మందార
146	11	తునేండును	నేత్రుండును
183	3	స్రిగర	మహాస్రగర
187	6	సంశుద్ధి	సంశుద్ధ
226	17	యతిథుల	నతిథుల
241	7	వేద	దేవ
296	3	మాన	మాణ
301	3	మాలిని	మానిని
308	1	మరు	మర
349	4	యుత	యత
364	6	వరోదిష్ట	వరోపదిష్ట
407	3	గతు	గత
412	14	పత్రి	పత్ర
418	18	గవ	కవ
428	13	సంసి క్త	సంసక్త

(కొన్నియర్ధబిందువులు)

ముఖ్య పాఠ భేదములు

———:o:———

పుట.	పంక్తి.	పాఠ భేదము.
14	16	నొప్పారు
87	3	గతిగాఁ బలుకుట
118	13	వారికి, యేవము
134	14	యూచించుటయును
156	6	చరియించుపోల్కి–
181	1	నవియుఁ బుష్క–రసముం బగుటఁ బుష్క–రతీర్థ
300	19, 20	క. సుందరతరవరకంధర, మందర శిఖరీంద్రనిలయ
338	9	వఱలు భవద్దయా వైభవమున, నెయ్యది ... ... చెచ్చెద.
391	1, 2	ధరాచ్ఛవిలోచన